బొడ్డిచర్ల చెన్నకృష్ణకవి విరచిత

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము


పరిష్కరణ - పీఠికా రచన

డాక్టర్ పి. శ్రీనివాసులు, ఎం.ఏ., పిహెచ్.డి.,


1995

బొడ్డిచర్ల చెన్నకృష్ణకవి విరచిత

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

పరిష్కరణ - పీఠికా రచన

డాక్టర్ పి. శ్రీనివాసులు, ఎం.ఏ., పిహెచ్.డి.,
నెం. 17/666, పద్మనివాస్,
తిలక్ నగర్, గుంతకల్-515801.

1995

ప్రథమ ముద్రణ : 1995

ప్రతులు : 1000

© రచయిత

"తిరుమల తిరుపతి దేవస్థానముల ధార్మిక గ్రంథ ప్రచురణ ఆర్థిక సహాయ పథకం క్రింద ముద్రించబడింది."

వెల రు. 60/-

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
53550
TIRUPATI

ప్రతులకు :

డా॥ పి. శ్రీనివాసులు

17/556, పద్మనివాస్

తిలక్ నగర్, గుంతకల్-515801.

ముద్రణ

లక్ష్మీ గ్రాఫిక్స్,

48-బి, రామానుజ అయ్యర్ వీధి,

మద్రాసు-600 021.

శ్రీ

# ప్రణుతి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో డా. గార్లపాటి దామోదరనాయుడు పర్యవేక్షణలో "తెలుగులో అలంకార శాస్త్ర సమీక్ష" అనే అంశంపై పిహెచ్.డి. పట్టా పుచ్చుకున్నాక, మరేదయినా అంశాన్ని ఎన్నుకొని పరిశోధన చేయాలని అనుకున్నాను. ఆ సమయంలో మా యింట్లోని 'సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయం' వ్రాతప్రతి కంటబడింది. అదే పేరుతో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధనా సంస్థలో ఒక కాగితపు ప్రతి ఉన్నట్లు గ్రంథసూచిలో కనుక్కున్నాను. రెండు ప్రతుల్ని అలాగే ఎప్పుడో 1888 లో ముద్రితమైన ఈ పుస్తకాన్ని దగ్గరుంచుకొని పరిష్కరించాలని అనుకున్నాను. నా ప్రయత్నానికి ప్రోత్సాహం కలిగించిన నా శ్రేయోభిలాషి అయిన డా॥ జి. దామోదరనాయుడుగారికి,

పరిశోధనలో పరిశీలనలో నా కెన్నో అమూల్యమైన సలహాలను ఇచ్చిన వారు సహృదయులు, సాహిత్య మర్మజ్ఞులు డా॥ ముదివేడు ప్రభాకరరావుగారికి,

ఈ గ్రంథం కాగితాలలో ఉంటే చాలదు అచ్చు పడవలసి ఉందని ఆదేశిస్తూ ఆశీస్సులు పలికినవారు తిరుపతి కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్. బి. రఘునాథాచార్యులవారు, తెలుగు అధ్యయనశాఖ అధ్యక్షులు పూజ్యులు ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి,

ఈ గ్రంథానికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి,

నా సాహిత్య వ్యాసంగాన్ని అభినందిస్తూ అన్ని విధాల సహకరించిన నా తల్లిదండ్రులు శ్రీమతి ప్రభావతీదేవి, పి. దత్తాత్రేయులు, అన్నలు శ్రీ పి. విజయ భాస్కరరావు, నాగరాజుగార్లకు, బావ క్రిష్ణపాటి కళ్యాణరామశాస్త్రిగారికి,

నా సాహిత్య వ్యాసంగంలో సహకరించిన నా సహాధ్యాయిని శ్రీమతి ఎ. సుమతి,

ఎల్లప్పుడు నా అభివృద్ధిని ఆకాంక్షించిన గుంతకల్లు నా ప్తవ్యులు శ్రీమతి & శ్రీ అరుణాచలంగారికి, శ్రీ నరసింహులుగారికి, శ్రీమతి & శ్రీ గుంటా కృష్ణయ్యగారికి,

ఈ పుస్తకాన్ని అతి తక్కువ కాలంలో అందంగా ముద్రించి ఇచ్చిన లక్ష్మీ గ్రాఫిక్స్, మదరాసు-21. అధినేత శ్రీ వీరబ్రహ్మంగారికి,

అందరికీ —

నా హృదయపూర్వక కృతజ్ఞతాంజలి.

—శ్రీనివాసులు.

# శ్రీ సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

## పీఠిక

ప్రరోచన :

అలంపురం సీమ కృష్ణా తుంగభద్ర నదుల నడుమ గల ప్రదేశం. దానికి కేంద్రమైన అలంపురానికి పూర్వం హలంపురం, హతంపురం, హేమలాపురం, ఎల్లమ్మపురం అని నామాంతరాలున్నాయి ఇది తుంగభద్రా తీరంలో ఉంది. ఇది ప్రసిద్ధ క్షేత్రమే కాక తాలూకా కేంద్రంగా ఈ నాడు మండల కేంద్రంగా ఉంది. పూర్వం దీనికి 'అయిజెనాడు' అని వ్యవహారం

ఇది భారతదేశంలోని పది భాస్కరక్షేత్రాలలో పద్దెనిమిది శక్తి పీఠాలలో ఒకటై, శ్రీశైలానికి పశ్చిమద్వారంగా దక్షిణకాశిగా ప్రసిద్ధి చెంది, పాలమూరు జిల్లాకు ఎల్లగా ఉంది.

ఆంధ్రదేశంలో యెక్కడ వున్నన్ని ఆలయాలు మరెక్కడా లేవు. కాబట్టి దీన్ని ఆంధ్రదేశం యొక్క భువనేశ్వరం అనవచ్చు.

కాశిలో గంగాతీరం వెంట ఉన్నట్లు యిక్కడ తుంగభద్ర తీరం వెంట అరువదినాలుగు స్నాన ఘట్టాలున్నాయి వానిలో 48 మొదలు 60 వరకు తీర్థాలు, 11 మొదలు 18 వరకు మహాతీర్థాలని స్థలపురాణాలు చెబుతున్నాయి.

మన దేశంలో బ్రహ్మకు పుష్కరిణి (అజ్మీర్)లో, సరస్వతీ నదిలో తప్ప మరెక్కడా ఆలయాలు కనిపించవు. కాని యిక్కడ నవబ్రహ్మల పేర ఆలయాలు వెలయడం ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత.

ఈ నవబ్రహ్మలు పురాణనవబ్రహ్మలు కాక వేరుగా ఉండడం, వారికి మూర్తికల్పన లేక ఆ పేర లింగప్రతిష్ఠ ఉండడం మరో ప్రత్యేకత. ఇవి గాక యిక్కడ చతుర్ముఖ బ్రహ్మమూర్తులు గూడ ఉన్నవి.

ఇక్కడి నవబ్రహ్మలలో విశ్వబ్రహ్మ ఒకరు. కాశిలో విశ్వేశ్వర లింగం, భువనేశ్వరంలో విశ్వకర్మ లింగం, అజంతాలో విశ్వకర్మ గుహ—యివి ఆ నాడు విశ్వకర్మలకు గల ప్రాధాన్యాన్ని చాటుతున్నాయి.

ఈ క్షేత్రంలో జోగులాంబా, బాలబ్రహ్మేశ్వరులు ప్రధాన దేవతలు. జోగులాంబ యోగినీశక్తి. ఆమె రూపం కూడ సుందరంగా గాక భీకరంగా ఉంటుంది. ఇక బాలబ్రహ్మేశ్వర లింగం శివమూర్తి కాదు. అది సాలగ్రామాలు రుద్రాక్షలు కలిపి అష్టబంధం వంటి పదార్థంతో చేయబడిన మూర్తి. ఈ మూర్తిపై చిన్న చిన్న గుంటలున్నాయి.

శ్రీశైలంలోని వృద్ధ మల్లికార్జునిపై, నివృత్తి సంగమేశ్వరంలోని సంగమేశ్వరునిపై, మహానందిలోని నందీశ్వరునిపై, శ్రీకాళహస్తిలోని ముఖలింగేశ్వరునిపై కూడా యిటువంటి గుంటలే ఉన్నాయట! ఇవి రసవాదానికి సంబంధించినవని పరిశోధకుల మతం. పూర్వం ఆలంపురంలో శైవంలోని రసేశ్వర సంప్రదాయం ఉన్నది.

ఆలంపురంలోని శివలింగంపై చిన్న గుంటలు కాశీవిశ్వనాథునిపై నాగ చిహ్నాలు వాని ప్రత్యేకతలు.

ఈ క్షేత్రానికి సంబంధించిన స్థలపురాణంలో స్కాందంలో ద్వాదశ ఖండ పరిమితంగా ఉంది. దానిప్రకారం యిక్కడి బ్రహ్మేశ్వరాలయాల నిర్మాణ వృత్తాంతం ఈ విధంగా ఉంది.

"పూర్వం కాశీవిశ్వేశ్వరుని ఆజ్ఞానుసారం ఒక రససిద్ధు డిక్కడ తపస్సు చేశాడు. అప్పుడతనికి బ్రహ్మ శిరస్సు నుండి, జోగులాంబ ముఖం నుండి, గణేశ్వరుని నాభి నుండి, పార్వతి వామపాదం నుండి, భైరవుని దక్షిణభాగం నుండి ఒక దివ్యరసం లభించింది. దానితో అతనికి రసవాదం సిద్ధించింది. ఆ రసప్రభావం చేతనే అత డిక్కడ నవబ్రహ్మాలయాలు నిర్మించినాడు. అప్పుడది చూచి ఆ ప్రాంతాన్ని పాలించే విలసద్రాజు అనే ప్రభువు ఆ సిద్ధుని మహిమకు అసూయపడి ఆ రసాన్ని ఏ విధంగానైనా కాజేయదలచి దండెత్తి రాగా అది తెలిసి ఆ సిద్ధుడు బాలబ్రహ్మేశ్వరాలయంలోనికి వెళ్ళి ఆ స్వామిమూర్తిలో అదృశ్యమై పోయాడు.

ఈ విధంగా రససిద్ధుని ప్రయత్నానికి విఘాతం కలిగించటంతో విలసద్రాజా రాజ్యభ్రష్టుడై అనవులపాలైనాడు. అప్పుడొక అతిమనుష్య వాక్కులతో అతని దుర్గతికి కారణం, దాని విమోచనం చెప్పింది. అది విని అతడు తన తప్పు తెలిసికొని అలంపురానికి వచ్చి ఆ క్షేత్రానికి మహాద్వారం కట్టించి దానిపై తన గాథను కూడా చెక్కించి శాపవిముక్తుడైనాడు.

ఆ నాడు రససిద్ధునిపై దండెత్తిన విలసద్రాజా ఆ కాలంలో పూడూరును పాలించిన త్రిభువనమల్లుని సామంతుడు హల్లకరుసు కావచ్చునని ఆంధ్రదేశ సంస్కృతి, శిల్ప, చరిత్ర పరిశోధకులు శ్రీ గడియారం రామకృష్ణశర్మ చెబుతున్నారు.

హల్లకరుసు జైనుడు. జైనులు స్యాత్ స్యాద్వాదులు గనుక విలస వృత్తంలోని 'స్యాత్' శబ్దం అతడు స్యాద్వాదానికి చెందిన వానిగా సూచిస్తుందని అతని అభిప్రాయం.

పురాణకథనం తప్ప యింతవరకు యిక్కడి ఆలయాలు ఏ ప్రభువులు కట్టించారో తెలియటంలేదు. శాతవాహనుల పిమ్మట ఈ ప్రాంతం పల్లవులు, కదంబులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, కల్యాణి చాళుక్యులు, కాలచుర్యులు, కాకతీయులు, విజయనగర పరిపాలన క్రిందికి వచ్చింది. కాబట్టి ఆ యా కాలాలలో ఎందరో ప్రభువులు, వారి సామంతులు యిక్కడ ఎన్నో ఆలయాలు ప్రతిష్ఠించారు. ఆ కారణంగా యిక్కడ షణ్మతాలకు, వాని అంతర్భాగాలకు చెందిన ఆలయాలెన్నో వెలిశాయి.

క్రీ.శ. ఏడవ శతాబ్దం నాటికే యిక్కడి బ్రహ్మేశ్వరాలయాలు ప్రసిద్ధాలు. వానికి క్రీ.శ. 704 లో వినయాదిత్యుని కుమారుడు విజయాదిత్యుడు ప్రాకారం కట్టించినట్లు శాసనాలు చెబుతున్నాయి. కాని ఈ నాడా ప్రాకారం లేదు. దాని స్థానంలో కోట వుంది.

అలంపుర క్షేత్రాన్ని గూర్చి స్కాందోప పురాణంలోను, స్కాందపురాణం లోని సనత్కుమార సంహితలోని శ్రీశైల ఖండంలో ఉమామహేశ్వర సంవాదాత్మకంగా శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపురక్షేత్ర మాహాత్మ్యం రెండు

అధ్యాయాల్లో వివరించబడింది. ఈ రెండు అధ్యాయాలే తర్వాతికాలంలో పన్నెండు అధ్యాయాలుగా విస్తరించి వ్రాయబడింది. దీనికి బ్రహ్మేశ్వర పురాణమని పేరు. దీనిని తెలుగులోనికి అనువదించినవారు దోమా వెంకటస్వామి గుప్తగారు.

అలాగే 'గోకర్ణ మాహాత్మ్యం' అనే సంస్కృత గ్రంథంలో అలంపుర క్షేత్ర ప్రస్తావన ఉంది. 'ఆనందకందకం' అనే సంస్కృత గ్రంథం కూడ అలంపురాన్ని పేర్కొంటోంది. ఇంకా, రసరత్నాకరం, జోగుళాంబాష్టకం, సర్వాపదార విచారం, లలితా సహస్రనామ వ్యాఖ్య, బాలబ్రహ్మేశ్వర సుప్రభాతం, ఉత్తరాది పాపయారాధ్యుని శ్రీశైల ఖండం, పోతుకుచ్చి సుబ్రమణ్యశాస్త్రిగారి శ్రీశైల స్థల పురాణం, గడియారం రామకృష్ణశర్మగారి, శ్రీమదలంపుర క్షేత్ర మాహాత్మ్యం, కపిలవాయి లింగమూర్తిగారి పాలమూరు జిల్లా దేవాలయాలు, శివలంక శ్రీరామచంద్రమూర్తిగారి ఆంధ్రప్రదేశ్ దేవాలయ శాసన సమీక్ష, డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డిగారి ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు మొదలైన గ్రంథాల్లో అలంపుర క్షేత్ర ప్రశంస విరివిగా చోటు చేసుకొంది.

ఇవన్నీ ఒక యెత్తు. క్రీ.శ. 18వ శతాబ్ది ఉత్తరార్ధంలో జీవించిన బొడ్డిపర్ల వెన్నకృష్ణ కవి రచించిన శ్రీ "సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము"నే మూడు అశ్వాసాల కావ్యం మరో యెత్తుగా ప్రస్తుతం ఆ కావ్యాన్ని పరిష్కరించి దాని కథ. పౌరాణిక, కావ్యసమీక్షలనే అధ్యాయాల్లో, విపులంగా సమీక్షించబడుతుంది.

## అలంపురం - చారిత్రక, శాసన నేపథ్యం

అలంపురంలోను, అలంపుర పరిసర ప్రాంతాలలోను ప్రాచీనావశేషాలు చాల బయటపడ్డాయి. అలంపుర క్షేత్రాధిదేవత జోగుళాంబాదేవి కోటలో పురాతత్త్వ శాఖవారు త్రవ్వకాలు జరిపినప్పుడు, శాతవాహనుల కాలంనాటి నాణాలు, దక్షిణావర్త శంఖంతో కూడిన అందమైన గాజులు, నలుపు ఎరుపు రంగు పూత పూయబడిన మట్టి పాత్రలు, ఇటుకలు బయటపడ్డాయి.

### మౌర్యుల యుగం :

అలంపురం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నప్పటికీ, యిది కర్నూలు పట్టణానికి సమీపంలో ఉంది. తుంగభద్రా నదికి అటువైపు అలంపురం, యిటువైపు

కర్నూలు వెలసివున్నాయి. కర్నూలు జిల్లాలో పత్తికొండ దగ్గర ఉన్న జొన్నగిరి, ఎఱ్ఱగుడి మొదలైన చోట్ల అలంపురం సమీపంలోనే ఉన్నాయి ఈ ప్రదేశాలలో అశోకుని లిపులు మనకు లభించాయి. ఒకనాడు అలంపురం రాయచూరు జిల్లాలోది. రాయచూరు జిల్లాలోని మాస్కిలో అశోకుని శిలాశాసనాలు లభించాయి కాబట్టి అలంపురం కూడ మూడవ శతాబ్దంలో మౌర్యుల ఏలుబడిలో ఉండివుండవచ్చని ఊహించవచ్చు

శాతవాహనుల యుగం

అలంపురానికి 6 మైళ్ళ దూరంలో శాతనకోట ఉంది. ఇక్కడ ప్రాచీన అవశేషాలు కన్పిస్తున్నాయి. శాతనకోట శాతవాహనులకు ముఖ్య కేంద్రమై ఉండేది. అలంపురం పరిసర ప్రాంతాలలో శాతవాహనుల నాణాలు దొరుకుతున్నాయి.

ఇక్ష్వాకు యుగం :

అలంపురాన్ని యిక్ష్వాకులు పరిపాలించినా రనడానికి గురజాలలో దొరికిన బ్రాహ్మీలిపి శాసనం ఆధారమని చెప్పవచ్చు. ఇక్ష్వాకుల మొదటి రాజు శాంత మూలుని కాలంలో విశాల స్కందనాగుడు అలంపుర ప్రాంతానికి పరిపాలకుడుగా ఉండినాడని తెలుస్తున్నది.

బాదామి చాళుక్యుల యుగం :

ఇక్ష్వాకుల తర్వాత పల్లవులు, కదంబులు శ్రీశైలం ప్రాంతానికి అధిపతులైనారు. వీరి మూలస్థానాలు అలంపుర ప్రాంతంలోనే ఉండవచ్చని 'అలంపుర క్షేత్రం' అనే గ్రంథంలో శ్రీ గడియారం రామకృష్ణశర్మగారి అభిప్రాయం. పల్లవులతో జరిగిన యుద్ధాల తర్వాత కదంబులు వనవాసి రాజధానిగా ఈ అలంపుర ప్రాంతాన్ని పాలించారు. వీరిని ఓడించి బాదామి చాళుక్యులు ప్రభువు లయ్యారు. వైదిక మతోద్ధరణకై చాళుక్యులు, పల్లవులు ఒకరిని మించి ఒకరు స్పర్థతో అనేక దేవాలయాలను, విద్యాపీఠాలను స్థాపించారు. బాదామి చాళుక్యుల కాలంలోనే అలంపురంలో నవబ్రహ్మాలయాలు కట్టబడి వుంటాయని చారిత్రకుల అభిప్రాయం. బ్రహ్మేశ్వరాలయ శాసనంలో బాదామి ప్రభువైన విజయాదిత్యుడు వేయించిన

శాసన మున్నది. వ్యర్థ బ్రహ్మణయ ద్వారపాలకుని వద్ద విజయాదిత్యుని కాంపు లేఖనం కన్పిస్తుంది ఈ లేఖనంలో యింతవరకు చరిత్ర కందని ఒక లోకాదిత్యుడు కనిపిస్తున్నారు. అలంపురంలోని నవబ్రహ్మాలయాలు చాళుక్య వాస్తు పద్ధతిలో నిర్మించబడ్డాయని పలువురు చారిత్రకుల అభిప్రాయం. అలంపురం తాలూకా అమదేలపాడులో ఒకటవ విక్రమాదిత్యుని తామ్ర శాసనం లభించింది.

రాష్ట్రకూటుల యుగం :

రాష్ట్రకూట ధారావర్షుని ప్రథమ రాజ్యకాలంలో వేయించిన ఒక శాసనం మహాద్వారంలోని గోడలపై చెక్కబడి వుంది. సేనాపతి చాళుక్యబలవర్మ ఈ మహాద్వారాన్ని కట్టించినట్లు తెలుస్తున్నది.

కల్యాణి చాళుక్యులు :

రాష్ట్రకూట ప్రభువైన కక్కలుని కాలంలో చాళుక్య వంశీయుడైన రెండో తైలపుడు రాజ్యాన్ని ఆక్రమించాడు. బాదామీ చాళుక్యులకు, కల్యాణి చాళుక్యులకు చాల దగ్గర సంబంధ మున్నది వీరు కల్యాణిని రాజధానిగా ఏలడంవల్ల కల్యాణి చాళుక్యులైనారు 10-11 శతాబ్దాలలో దక్షిణభారతదేశంపై తమ అధిపత్యాన్ని సాధించడానికి కల్యాణి చాళుక్యులు తంజావూరు చోళులతో అనేక యుద్ధాలు చేశారు. ఈ యుద్ధాలకు రాయచూరు, మహబూబ్ నగర్, నల్లగొండలు రంగస్థలాలైనాయి. అలంపురంలో ఈ యుద్ధాలకు సంబంధించిన శాసనాలు కనబడనప్పటికీ కల్యాణి చక్రవర్తులైన త్రైలోక్యమల్ల, భువనైకమల్ల, త్రిభువనమల్ల చక్రవర్తుల కాలాల్లో సామంత మండలేశ్వరులు, ప్రధానులు, రాణులు, వర్తకశ్రేష్ఠులు, ఇతరులు వేయించిన అనేక దానశాసనాలు కన్పిస్తాయి. కల్యాణి చాళుక్యులు పరమ మాహేశ్వరులై శైవమత వ్యాప్తికి విశేష కృషి చేశారు. వీరి కాలంలో కాలాముఖ శైవం ప్రచారంలో వుండేది. ప్రతి దేవాలయం, ప్రతి శైవమఠం చాళుక్యుల కాలంలో విద్యాస్థానాలై విరాజిల్లాయి. వీరి కాలంలోనే వాస్తుశిల్ప నృత్య సంగీతాది కళలు పోషించబడ్డాయి. అలంపురం పరిసర ప్రాంతాల్లో కనిపించే ఎర్ర రాతి శిల్పం వీరి కాలంనాటిదే. అలంపురంలోని నరసింహ, సూర్యనారాయణ ఆలయాలు, తుంగభద్రా నది తీరంలోని ఘట్టాలు వీరికాలం నాటివిగా ప్రసిద్ధి చెందాయి.

కాలచుర్యులు :

అలంపురంలోని సూర్యనారాయణ దేవాలయ స్తంభంపై బిజ్జలుని కొడుకు కుమారమల్లుని కాలంలో ఒక వర్తకసంఘంవారు చేసిన దానాన్ని తెలిపే శాసనముంది. కాలచుర్యుల కాలపు వరగల్లులు కూడ అలంపురంలో కన్పిస్తాయి.

కాకతీయులు :

అలంపురం మ్యూజియంలో ప్రతాపరుద్రదేవుని కాలంలో 'వీర బాంజు సమయధర్మ' ప్రతిపాలకులైన వర్తకశ్రేష్ఠులు వేయించిన శాసనముంది. కాకతీయుల కాలంలోనే యిప్పటి జోగులాంబాలయం ప్రక్కన ఉన్న వీరభద్రాలయం కట్టబడింది. కాకతీయుల కాలంలోనే 'వీరపూజ' అనే కొత్త ఆచారం వాడుకలోకి రావడం జరిగింది. రాజ క్షేమం కోరి శైవవీరుల విగ్రహాలనే 'వీర కలు', 'వీర కల్లులు' అంటారు ఇవి అలంపుర పరిసర ప్రాంతాలలో కనిపిస్తాయి.

షా అలీ పహల్వాన్

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం అలంపుర ప్రాంతం అల్లకల్లోలంగా ఉండినది. ఈ సమయంలో మత ప్రచారాసక్తి దక్షిణదేశానికి అనేకులైన ముస్లిం ఫకీరులు రావడం జరిగింది. వీరిలో షా అలీ పహల్వాన్ ఒకరు. ఇతడు తన అనుచరులతో కలిసి అలంపూరు దేవాలయాల్ని నాశనం చేయడానికి పూనుకున్నారు. అప్పుడు అలంపూరు స్థానికులకు, యితడికి జరిగిన సంఘర్షణలో షా అలీ మరణించారు (ఆలియో మెకెంజీ - కర్నూ చరిత్ర) ఇతని సమాధి ఆలయ మహాద్వారం వద్ద కట్టబడింది. ఇతని పేర ప్రతి సంవత్సరం వైశాఖ బహుళ అష్టమి మొ.ది మూడు రోజులు ఉర్సు జరుగుతుంది. కాకతీయుల అనంతరం ఏర్పడిన అరాచకాన్ని, అల్లకల్లోలాన్ని అరికట్టడానికి ముసునూరు నాయకుల నేతృత్వంలో ఆంధ్ర జాతీయోద్యమం సాగింది ఆ ఉద్యమ నిర్వాహకుల్లో ఒకరైన అర్వీటి సోమదేవరాజు తన సైన్యంతో ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని శాంతిని స్థాపించగలిగాడు (సోమదేవ రాజీయము) ప్రబంధంలో ఉప్పొంగిన దుర్మాతిమానమే అలంపుర క్షేత్రం ధ్వంసం కాకుండా రక్షించబడింది.

విజయనగర రాజుల యుగం :

క్రీ.శ. 1336 లో విజయనగర సామ్రాజ్యం క్రీ.శ. 1347 లో బహమనీ రాజ్యం స్థాపించబడ్డాయి వీరిరువురు తమ ప్రాబల్యం కోసం పోరాటాలు సాగిం

దారు నిరంతరం కృష్ణా, తుంగభద్రా నదుల మధ్య యుద్ధాలు సాగేవి. క్రీ.శ. 1521 లో శ్రీకృష్ణదేవరాయలు రాయచూరును జయించి చిన్నపాడు మీదుగా అలంపురం చేరుకున్నాడు. బాలబ్రహ్మేశ్వరస్వామికి, నరసింహస్వామికి కొన్ని దానాలు చేసినట్లు యిక్కడి శాసనాలు తెలుపుతున్నాయి. అప్పటి నుండి శ్రీకృష్ణదేవరాయల ప్రతినిధిగా అలంపురాన్ని మండలేశ్వర బసవరాజు పరిపాలించాడు. రక్షసతంగడి యుద్ధం వరకు (క్రీ.శ. 1565) అలంపుర ప్రాంతం విజయనగర చక్రవర్తుల ఏలుబడిలో వుండి తర్వాత కుతుబ్షాహీల అధీనంలోకి వెళ్ళింది.

## అర్వాచీన యుగం

నవాబుల ప్రతినిధులుగా బీజాల వంశీయులు అలంపుర ప్రాంతాన్ని పరిపాలించారు. క్రీ.శ. 1672-88 మధ్యకాలంలో బీజాల తిమ్మభూపాలుడు అలంపురాన్ని పరిపాలించాడు. ఈయన గొప్పపోషకుడు కవి మురారికవి సంస్కృతంలో నాటకంగా వ్రాసిన 'అనర్ఘరాఘవాన్ని' తెలుగు పద్య కావ్యంగా అనువదించాడు. ఔరంగజేబు దండయాత్రతో వీరి పాలన అంతరించింది.

ఔరంగజేబు పరిపాలనలో క్రీ.శ. 1688 నాటికి దక్కన్ ముస్లిం రాజ్యాలన్నీ మొగల్ సామ్రాజ్యంలో కలిసిపోయాయి. కృష్ణానదికి దక్షిణాన గల ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోవడానికి గియాసుద్దీన్ ఖాన్ పంపబడ్డాడు. ఇతడు ఏకంగా కర్నూలును పట్టుకున్నాడు. అతని కాలంలోనే కర్నూలుకు "ఖమర్నగర్" అని పేరు పెట్టబడింది. తర్వాత నిజాం వారు కర్నూలు సీమను గుత్తకు తీసుకున్నారు. ఇంతలో చండశాసనుడైన ఆలంగీరు మరణించడంతో దక్కన్ సుబేదారుడైన నిజాం-ఉల్-ముల్క్ అసఫ్జా, క్రీ.శ. 1724 వ సంవత్సరంలో స్వతంత్రుడై ఈ ప్రాంతాన్ని ఏలాడు. దీంతో ఢిల్లీవారి అధికారం పూర్తిగా అంతరించింది.

క్రీ.శ. 1821 వ సంవత్సరం అలంపురం షాహురుర్ మల్కుకు జాగీరుగా ఇవ్వబడింది. ఇతని తర్వాత రొనఖలీఖాన్ కొన్నాళ్ళు పరిపాలించాడు. ఏ కారణంచేతనో క్రీ.శ. 1851 లో అలంపుర ప్రాంతం తిరిగి నిజాం సర్కారులో కలిసిపోయింది.

క్రీ.శ. 1854 వ సంవత్సరంలో రాయచూరును బ్రిటిష్ వారికి నిజాం ప్రభువు సైనిక సహాయార్థం యిచ్చారు. క్రీ.శ. 1857 లో జరిగిన సిపాయీల

తిరుగుబాటులో బ్రిటిష్ వారికి నిజాం ప్రభువు సహాయం చేశారు. ఈ కృతజ్ఞత కారణంగా బ్రిటిష్ వారు క్రీ.శ. 1860 లో రాయచూరును తిరిగి నిజాంకు యిచ్చి వేశారు. అప్పటి నుండి అలంపురం నిజాం సర్కారులో ఉండిపోయింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం క్రీ.శ. 1948 లో హైదరాబాదులో పోలీసు చర్య జరిపినపుడు హైదరాబాదు నిజాం పాలన నుండి విముక్తమై స్వతంత్రమైంది. క్రీ.శ. 1956 లో రాష్ట్ర విభజన జరిగి నప్పుడు రాయచూరు మైసూరు రాష్ట్రంలో చేర్చబడింది. ప్రస్తుతం అలంపురం మహబూబ్ నగర్ జిల్లాలో వుంది.

## అలంపురం బాలబ్రహ్మేశ్వరాలయ శాసనాల

శైవక్షేత్రాలలో దక్షిణ వారణాసిగా ప్రసిద్ధికెక్కిన అలంపురం మహబూబ్ నగర్ మండలంలో ఉన్నది. అలంపురం తాలూకాకు ఇది ప్రధాన కేంద్రం. చారిత్రకంగా ఎంతో ప్రాచీనమైన ఈ అలంపురం శ్రీశైలక్షేత్రానికి పశ్చిమ ద్వారంగా పరిగణింపబడుతున్నది. మిగిలిన మూడు ద్వారాలైన త్రిపురాంతకం (తూర్పు. ప్రకాశం జిల్లా) సిద్ధవటం (దక్షిణం కడప జిల్లా) ఉమామహేశ్వరం (ఉత్తరం మహబూబ్ నగర్ జిల్లా)లకు క్షేత్ర మహిమలో ఇది ఏ మాత్రం తీసి పోదు. ఇక ఆలయ సంపదలోను, శిల్పసంపత్తిలోను అలంపురం మిగిలిన వాటి కంటె నిస్సంశయంగా ఎంతో గొప్పది. త్రిపురాంతకాది శైవక్షేత్రాలు శ్రీశైలానికి ద్వారాలుగా క్రీ.శ. 8, 9 శతాబ్దుల నాటికే ప్రసిద్ధి కెక్కినవని పరిశోధకుల అభిప్రాయం.[1] క్రీ.శ. 9 వ శతాబ్ది నాటి గురజాల (గుంటూరు జిల్లా) శాసనం అలంపురాన్ని హలంపురంగా పేర్కొంటున్నది.[2] ఇచటి గ్రామదేవత యగు ఎల్లమ్మ పేరుతో ఎల్లమ్మపురముగా ఉండి రాను రాను అల్లంపురమై అలంపూరుగా మారియుండవచ్చును. స్థలపురాణములోని హేమలాపురము ఎల్లమ్మ పురమునకు సంస్కృతీకరణమైయుండు ననుటలో సందేహము లేదు. అని శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు అలంపురం గ్రామనామోత్పత్తిని గురించి అభిప్రాయ పడినారు.[3]

బ్రహ్మేశ్వర క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన అలంపురంలో నవబ్రహ్మేశ్వ రాలయాలు ప్రధానమైనవి. ఈ ఆలయాలలో ప్రతిష్ఠింపబడియున్న శివలింగాలే

శక సంవత్సరం 1448 (క్రీ.శ. 1526) నాటి శ్రీకృష్ణదేవరాయల శాసన మొకటి ఈ నవబ్రహ్మలను పేర్కొంటున్నది. ఆ శాసనం ప్రకారం నవబ్రహ్మలు వీరు: గరుడబ్రహ్మ, వీరబ్రహ్మ, పద్మబ్రహ్మ, విశ్వబ్రహ్మ, కుమారబ్రహ్మ, స్వర్గబ్రహ్మ, తారకబ్రహ్మ, సూర్యబ్రహ్మ, బాలబ్రహ్మ. ఈ నవబ్రహ్మలలోని సూర్యబ్రహ్మకే అర్కబ్రహ్మ అని కూడ వ్యవహారం ఉంది. తారకబ్రహ్మేశ్వరాలయ మిప్పుడు నష్టమైపోయింది. మిగిలిన అష్టబ్రహ్మేశ్వరులకు ఆలయాలున్నాయి. వీటిలో బాలబ్రహ్మేశ్వరునికే ప్రాధాన్యం ఎక్కువ.

ఈ ఆలయాలన్నీ ఒకేసారి కట్టబడినవి కావని వాతాపి చాళుక్యులు రాజ్యమేలిన రెండు శతాబ్దాల కాలంలో యివి నిర్మింపబడివుంటాయని శ్రీ రామకృష్ణ శర్మగారి అభిప్రాయం. ఈ నవబ్రహ్మేశ్వరుల ఆలయాలే కాక కంచి కామాక్షి, ఏకాంబ్రేశ్వరుల ఆలయాలు, నరసింహాలయం, సూర్యనారాయణస్వామి ఆలయం, ఆలంపురానికి దక్షిణంగా అరమైలు దూరంలో ఉన్న పాపనాశి తీర్థంలోని పాపనాశేశ్వరస్వామి ఆలయం మొదలైనవి కూడ ప్రాచీనాలు, ప్రసిద్ధాలు కూడ. ఆలంపుర క్షేత్రాధి దేవత, అష్టాదశ మహాశక్తులలో ఒకటయిన జోగులాంబకు కూడ యిక్కడ ఒకప్పుడు ఆలయం వుండేది. కాని, ఆ ఆలయం ఎప్పుడో శిథిలం కాగా జోగులాంబా శక్తిని బాలబ్రహ్మేశ్వరాలయంలోనే ఒక గదిలో ప్రతిష్ఠించారు.

ఆలంపురం, పాపనాశి తీర్థాల నుండి దాదాపు వంద శాసనాలు యింత వరకు లభ్యమైనాయి. వాతాపి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కల్యాణిచాళుక్యులు, కాలచూర్యులు, కాకతీయులు, విజయనగర చక్రవర్తులు ఈ దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధికి ఎంతగానో దోహదం చేసినట్లు యిక్కడి శాసనాల వలన అవగతమౌతుంది. అంటే ఈ శాసనాల వలన వేయి సంవత్సరాల (క్రీ.శ. 7వ శతాబ్ది నుండి 17వ శతాబ్ది వరకు) కాలంలోని ఈ దేవాలయాల సుదీర్ఘచరిత్ర అవగతమౌతున్నదన్నమాట. ఈ శాసనాలు కన్నడం, తెలుగు సంస్కృత భాషల్లో వున్నాయి. ఇక్కడి శాసనాలను అవి లభించిన స్థలాల ననుసరించి ఈ క్రింది విధంగా వింగడించవచ్చు.

| శాసనాలు స్థలం | AREp. సంవత్సరం | | సంఖ్య |
|---|---|---|---|
| | | Nos | |
| 1. మ్యూజియం | 1959-60, | B | 110-35 |
| (పురావస్తు ప్రదర్శన శాల) | 1960-61, | ,, | 60-71 |
| | 1962-63, | ,, | 160-69 |
| | 963-64, | ,, | 52 |
| 2. దేవద్రోణి వద్ద కోటగోడ | 1959-60, | ,, | 136 |
| 3. బాలబ్రహ్మేశ్వరాలయం | 1959-60 | ,, | 153-60 |
| | 1960-61, | ,, | 41-42 |
| | 1962-63, | ,, | 172-79 |
| 4. స్వర్గబ్రహ్మ ఆలయం | 1959-60, | ,, | 159 |
| | 1960-61, | ,, | 47-55 |
| 5. కుమారబ్రహ్మ ఆలయం | 1962-63, | ,, | 170-71 |
| 6. సూర్య (అర్క) బ్రహ్మఆలయం | 1960-61, | ,, | 43-46 |
| 7. తారకబ్రహ్మ ఆలయం | 1960-61, | ,, | 56-58 |
| 8. విశ్వబ్రహ్మ ఆలయం | 1960-61, | ,, | 59 |
| 9. పద్మబ్రహ్మ ఆలయం | 1964-65, | ,, | 74 |
| 10. యోగ నరసింహాలయం | 1958-60, | ,, | 138-42 |
| 11. మహా దేవాలయం | 1959-60, | ,, | 143-45 |
| 12. సూర్యనారాయణ ఆలయం | 1959-60, | ,, | 157 |
| 13. చండేశ్వరి ఆలయం | 1959-60, | ,, | 146-52 |
| 14. కంచి కామాక్షి ఆలయం | 1959-60, | ,, | 158 |
| 15. పాపనాశనం | 1960-61, | ,, | 71-80 |

పై పట్టిక వలన అలంపురంలోని ఆలయాల సంఖ్య అందలి శాసన సంపత్తి మనకు స్పష్టమౌతున్నాయి. ఒక్కొక్క ఆలయాన్ని గురించి విపులంగా వర్ణించడానికి ఈ 'పీఠిక'లో అవకాశం లేదు కాబట్టి బాలబ్రహ్మేశ్వరాలయ శాసనాలను మాత్రం పరిశీలిద్దాం. ఇలా పరిశీలించడానికి ముందు యిక్కడ లభించిన ముఖ్యమైన మూడు శాసనాలను వర్ణించటం అవసరం. ఆ మూడు శాసనా లివి:

1. దేవద్రోణి తీర్థ శాసనం*

ఈ శాసనం చెక్కబడిన రాతిపలక దేవద్రోణి తీర్థం వద్ద కోట గోడకు బిగించబడి ఉంది. సంస్కృతభాషలో ఉన్న ఈ శాసనం క్రీ.శ. 8 వ శతాబ్దినాటి తెలుగు కన్నడ లిపిలో వుంది. ఈ శిలాఫలకంమీదనే దీనికి మరొక ప్రతి సిద్ధమాతృక లిపిలో ఉండటం విశేషం. క్రీ.శ. 4, 5 శతాబ్దంలో వాడుకలో వుండిన గుప్తకాలపు బ్రాహ్మీ లిపి మరికొంత మార్పును పొంది క్రీ.శ. 6 నుండి 8 వ శతాబ్ది వరకు ఉత్తరభారతదేశంలో "సిద్ధమాతృక" లేదా "కుటిల" లిపి అనే పేరుతో ప్రచారంలో ఉండినది. దక్షిణభారతదేశంలో కూడ సిద్ధమాతృక లిపిలోని శాసనాలు అక్కడక్కడ లభ్యమైనాయి. లభ్యమైనవాటిల్లో సిద్ధమాతృక లిపిలో వున్న అతి ప్రాచీన శాసనం యిదే. ఈ శాసనం వలన చాళుక్య కులాలంకరిష్ణుడైన పులకేశివల్లభుని వంశంలోనివాడు, వినయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథ్వీవల్లభుని ప్రియసూనుడు అయిన విజయాదిత్య సత్యాశ్రయ శ్రీ పృథ్వీవల్లభుని ఆజ్ఞానుసారంగా భగవదీశానాచార్యస్వామి శక సంవత్సరం 635 (క్రీ.శ. 713) లో ప్రాకార బంధాన్ని నిర్మించినట్లు తెలుస్తున్నది. అంతేకాక, కన్నడభాషలోని "నిరవద్య ప్రాకారమనీశానాచార్యర్పమెసి దోరెశిత్తగె" (నిరవద్య ప్రాకారాన్ని ఈశానాచార్యులు నిర్మించారు. శుభమగు గాక) అన్న వాక్యంవల్ల ఈశానాచార్యస్వామి విజయాదిత్యుని బిరుదమైన "నిరవద్య" పదంతో ఈ ప్రాకారాన్ని "నిరవద్య ప్రాకార"మని వ్యవహరించినట్లు స్పష్టమౌతున్నది అంటే క్రీ.శ. 8 వ శతాబ్దిలో నిర్మితమైన ఈ ప్రాకారానికి ఆ కాలంలో విజయాదిత్యుని పేర నిరవద్య ప్రాకారమనే వ్యవహారం ఉండేదన్నమాట.' అయితే ఈ ప్రాకారం ఏ దేవాలయాలకు కట్టారనేది ఈ శాసనంలో పేర్కొనబడలేదు. కాని, యీ శాసనం ఉన్న శిలాఫలకం నవబ్రహ్మేశ్వరాలయాల చుట్టు కట్టబడివున్న కోటగోడలో బిగించబడి వుండటంవలన విజయాదిత్యుని ఆజ్ఞానుసారం యీశానాచార్యస్వామి కట్టించిన

నిరవద్య ప్రాకారమంతా ఒకటేనని స్పష్టమౌతున్నది. దీనినిబట్టి స్వర్గబ్రహ్మేశ్వరాలయంలో బాలబ్రహ్మేశ్వరాలయం క్రీ శ 7వ శతాబ్ది చివరికాలానికే ప్రసిద్ధి పొంది ఉన్నదని నిస్సంశయంగా భావించవచ్చు.

## 2. బాలబ్రహ్మేశ్వరాలయ శాసనం

ఈ శాసనం బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ ముఖమండపంలోని ఒక స్తంభంమీద మూడు పక్కల చెక్కబడివుంది. ఇందులో 71 సంస్కృత శ్లోకాలున్నాయి. చాళుక్య చక్రవర్తులైన మొదటి విక్రమాదిత్య, వినయాదిత్య విజయాదిత్యుల పరిపాలనకు సంబంధించిన విశేషాలు ఈ శాసనంలో పొందుపరచబడినాయి. విక్రమాదిత్య చక్రవర్తి (క్రీ శ. 654-81) పల్లవరాజులనే కాక, సింహళ, కేరళ, చోళ, పాండ్యరాజ్యాలను కూడ జయించిన పరాక్రమశాలి. తండ్రి సాధించిన ఈ విజయపరంపరలో తనయుడైన వినయాదిత్యుడు (క్రీ శ. 681 96) కూడ పాల్గొన్నాడు. ఇతని పుత్రుడు విజయాదిత్యుడు (క్రీ శ 696-734).

అలంపురం దేవాలయ సముదాయ నిర్మాణానికి అభివృద్ధికి కారకులైన చాళుక్య చక్రవర్తులలో ఒకడైన విజయాదిత్యుని గురించి ఈ శాసనం ఏమి తెలుపుతున్నదో మరికొంత వివరంగా తెలుసుకోవటం ఒక విధంగా చాళుక్య ప్రభువులకు కృతజ్ఞతాంజలి ఘటించడమే అవుతుంది. ఈ శాసనంలోని విజయాదిత్య ప్రశస్తి విలక్షణమైనది, వినూత్నమైనది.

విజయాదిత్యుని జీవిత విశేషాలను బాల్యాదిగా 22 శ్లోకాలలో ఈ శాసనం అభివర్ణిస్తున్నది. ఇందులో మొదటి మూడు శ్లోకాలు రాయి పూర్తిగా అరిగిపోయినందువల్ల నష్టమైపోయాయి. తర్వాతి ఏడు శ్లోకాలు బాలుడుగా, యువరాజుగా, విజయాదిత్యుని మనకు పరిచయం చేస్తున్నాయి. చివరి 14 శ్లోకాలు చక్రవర్తియైన విజయాదిత్యుని గుణగణాలను, ప్రజావాత్సల్యాన్ని, వివిధ మతాలకు వాస్తు శిల్ప కళలకు అతడిచ్చిన ప్రోత్సాహాన్ని, అన్నిటినీ మించి మానవత్వంగల మహా మనీషిగా అతని గొప్పతనాన్ని వెల్లడిస్తున్నాయి. స్పష్టంమైన, నోరులేని జంతువులమీద అతనికి గల దయను, జాలిని, వాటికి చేసిన సేవను, శైవ, వైష్ణవ, బౌద్ధ, జైన మతాల యందు అతనికి గల సమాన ప్రతిపత్తి ఈ శ్లోకాలు సహస్ర ముఖాల ప్రస్తుతిస్తున్నాయి. చివరి 14 శ్లోకాలలో మొదటిది విజయాదిత్యునిని ఈ క్రింది విధంగా అగ్గడిస్తున్నది.

దుర్ధరో నిరవద్యశ్చ సమస్త భువనాశ్రయః ।
కృత్వా ద్యుతిమయాం కాంతిం వ్యతానద్భువి విస్తృతామ్।

అప్రతిహతుడు, కళంకరహితుడు, సమస్త భువనాశ్రయుడు అయిన విజయాదిత్యుడు కాంతిని స్థాపించడమేగాక, ఆ కాంతిని భూమి అంతటా విస్తరింప చేసినట్లు ఈ శ్లోకం పేర్కొంటున్నది. విజయాదిత్యుని ఈ 'నిరవద్య' బిరుదాన్నే తాను నిర్మింపజేసిన ప్రాకారబంధానికి ఈశానాచార్య స్వామి పెట్టినట్లు పైన గమనించివున్నాము. ఈ చక్రవర్తి ధర్మ సంపాదనార్థమై బ్రాహ్మణులకు, వేలకొలది దీనులకు, అనాథులకు, దరిద్రులకు ఎన్నో మహాదానాలను చేసినట్లు ఈ దిగువ శ్లోకం తెలుపుతున్నది.

ధర్మార్థం వ్యసృజ ద్భూరి బ్రాహ్మణేభ్యః సహస్రశః ।
దీనానాథ దరిద్రేభ్యః మహాదానాని స ప్రభుః॥

స్వయంగా శైవమతానుయాయియైన యీ ప్రభువతంసుడు పరమత సహిష్ణుతకు పెట్టింది పేరు. ఈ నృపుడు భాగవత (వైష్ణవ) బౌద్ధ, జైన మతాను యాయులను రక్షించి తన ధర్మకార్యాలవల్ల పృథివినే పునీతం చేసినట్లు క్రింది శ్లోకం వెల్లడిస్తున్నది.

సోఽవ్యాద్భాగవతాన్ బౌద్ధాన్ జినేంద్రమత మాశ్రితాన్ ।
స్వధర్మ క్రియయా విశ్వం శిక్షయన్ సంతర్ప యన్నృపః॥

జాలి గుండెగల యీ మహారాజు దరిద్రులూ, అనాథలూ అయిన మానవులకేగాక అద్భుపష్టి పశువులకు కూడా అనేక స్థలాలలో ఆశ్రయగృహాలను వైద్యశాలలనూ నిర్మింపజేశాడు

స్థానే స్థానే చ సత్రాణి దరిద్రానాథ తృప్తయే ।
పశూనాం రోగతప్తానాం ప్రీత్యా చా స్థాపయన్నృపః॥

ఎంతో కాలం నుండి పాడుపడివున్న దేవాలయాల పునరుద్ధరణకే గాక ఆలయాలలో సంగీతాదులను సక్రమంగా నిర్వహించే నిమిత్తంగా ఎన్నో గ్రామాలను విజయాదిత్యుడు దానం చేసినట్లు యీ శ్లోకం ప్రకటిస్తున్నది.

చిర సంప్రాప్త శీర్ణానాం ఖండస్ఫుటిత సంస్కృతే ।
సంగీతార్థం చ యో గ్రామాన్ ప్రాదాద్దేవకులేషుచ॥

ఈ శ్లోకంవల్ల విజయాదిత్యుని దానం కారణంగా ఎన్నో దేవాలయాలు తిరిగి మాత్మ కళతో తుపిని పోసికొని సంగీత నృత్యాది కార్యక్రమాలలో కలకలం లాడుతూ ఉండేవని విశ్వయించవచ్చు సప్త సంతానంలో దేవాలయ నిర్మాణంతో బాటు తటాక నిర్మాణం కూడా ఒకటిగా పేర్కొనబడింది. వాతాపి చాళుక్యులు తటాక నిర్మాణానికి ప్రథమ స్థానాన్ని యిచ్చారు వారు తవ్వించిన చెరువులు అసంఖ్యాకాలు ఈ విషయాన్ని ఎన్నో శాసనాలు నిర్ద్వంద్వంగా పేర్కొంటున్నాయి విజయాదిత్యుడు కూడా వివిధ స్థలాలలో ఎన్నో తటాకాలు నిర్మింపజేశాడు (తటాకా బహవ స్తేన దేశే దేశే చ కారితాః) *

దానధర్మాలలో నేమి, ప్రజాహిత కార్యాలలో అయితే నేమి విజయాదిత్యుడు పూర్వరాజులను ఎంతగానో అధిగమించాడు ఒక్కమాటలో చెప్పాలంటే అతనికి పూర్వులైన రాజులందరూ కలసి చేసినన్ని పుణ్యకార్యాలను అతనొక్కడే చేశాడు.

ఈ విధంగా చాళుక్య విజయాదిత్యుని దానధర్మ తత్పరతకు, ప్రజావాత్సల్యానికి, భూతదయకు, నిరాడంబరతకు ఈ అలంపురం బాలబ్రహ్మేశ్వరాలయ శాసనం అద్దం పడుతున్నది. ఈ చిత్రపట్టి ఎదిరాంగలో అలంపురం క్షేత్రం ఎంతటి వైభవాన్ని అనుభవిస్తూ వుండేదని మనం ఊహించవచ్చు

మ్యూజియంలోని ఒక శాసనం *

నాగ లిపిలోనైన ఈ శాసనం ఒక మంటప స్తంభంపై చెక్కబడింది కోట వాకిలి గోడలలో దొరికిన ఈ మంటప స్తంభం ప్రస్తుతం మ్యూజియంలో భద్రపరచబడి వుంది శక సంవత్సరం 982 (క్రీ.శ 1060) నాటి ఈ శాసనం కల్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్లదేవుని ప్రస్తుత దామ… పవిత్రగోదాదోత్సవ సందర్భంగా నకరేశ్వర… భూదానం చేసినట్లు తెలుపుతున్నది … శాసన పాఠంలో "జోగేశ్వరదేవి" (శాసనంలోని పెద్దింగు) ప్రస్తావన ఉంది శాసనం శిథిలం అయి ఉండడంవల్ల శాసన విషయాలు స్పష్టంగా తెలియటం లేదు అలంపుర క్షేత్ర దేవత జోగులాంబ, ఈ శాసనంలోని జోగేశ్వరీదేవి ఒకటే అయి వుండవచ్చును జోగులాంబ ఆలయం క్రీ.శ 1060 నాటికే ఉన్నట్లు స్పష్టమౌతున్నది. జోగులాంబను యోగాంబ అనియు వ్యవహరిస్తారు ఈ మహాశక్తి భారత దేశంలో ప్రసిద్ధమైన అష్టాదశ శక్తిపీఠాలలో వర్ణించబడినది.

లంకాయాం శాంకరీదేవీ కామాక్షీ కాంచికా పురే,
ప్రద్యుమ్నే శృంఖలాదేవీ చాముండీ క్రౌంచపట్టణే॥
అలంపుర్యాం జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్లాపురే మహాలక్ష్మీ మాహూరే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠ్యాంచ పురుహూతికా
ఓఢ్యాణే గిరిజాదేవీ, మాణిక్యా దక్షవాటికే
కురుక్షేత్రే కామరూపీ ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ గయే మాంగల్య గౌరికా
వారాణస్యాం విశాలాక్షీ కాశ్మీరేతు సరస్వతీ
అష్టాదశేషు పీఠేషు శక్తయో మునివందితాః.

స్థలపురాణంలోని ఈ క్రింది స్తుతి శ్లోకం ఈ దేవతయొక్క స్వరూపాన్ని యిలా వర్ణిస్తున్నది.

లంబ స్తనీం వికృతాక్షీం ఘోర రూపాం మహా బలాం,
ప్రేతాసన సమాయుక్తాం జోగులాంబాం నమామ్యహం.

ఈ దేవి ఆకారం చాల భయంకరంగా ఉంది. ప్రేతాసనం, లంబ స్తనాలు, వికృతాక్షులు, చతుర్భుజాలు, రుండమాల, దిగంబరత్వం, ఊర్ధ్వకేశాలు, తలపై బల్లి, కపాలం, గుడ్లగూబ, మంత్రగిన్నె కన్పిస్తాయి. ఈ అమ్మవారికి ప్రత్యేకంగా దేవాలయం ఉంది. అది మహమ్మదీయసుల్తానుల కాలంలో పాడైనందున అందలి విగ్రహం బాలబ్రహ్మేశ్వరాలయంలో ఒక గదిలో ఉంచబడింది.** ఇక్కడి శాసనాలలో జోగులాంబ ప్రసంగం గల శాసనం యిదొక్కటే.

బాలబ్రహ్మేశ్వర దేవాలయ శాసన విశేషాలు

బాలబ్రహ్మేశ్వరాలయాన్ని గురించి దాదాపు 26 శాసనాలు మనకు వేర్వేరు విషయాలను వెల్లడిస్తున్నాయి. ఇక్కడి తదితర ఆలయాల్లో దేనిలోనూ శాసనాలు యింత అధిక సంఖ్యలో లేవు. అందుకు కారణం ఈ బాలబ్రహ్మేశ్వరాలయానికి గల ప్రాముఖ్యమే. విజయనగర చక్రవర్తుల కాలానికి ముందుగల శాసనాలన్నీ ఇక్కడి స్వామిని బాలబ్రహ్మేశ్వరుడని కాకుండ కేవలం "బ్రహ్మేశ్వరుడు"నే పేర్కొంటున్నాయి.

రాష్ట్రకూట చక్రవర్తి ధ్రువమహారాజు (క్రీ.శ. 983-84) ప్రథమ రాజ్య సంవత్సరం నాటి శాసన మొకటి, ఆ కాలంలో అలంపూరును పరిపాలిస్తున్న బలవర్మరసరు (బలవర్మ మహారాజు) "శ్రీనాగి" (మహాద్వారం)ను నిర్మించినట్లు తెలుపుతున్నది.[11]

శక సంవత్సరం 978 (క్రీ.శ. 1057) నాటి ఒక శాసనం సమస్త భువనాశ్రయ శ్రీ పృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర పరమ భట్టారక త్రైలోక్యమల్ల సోమేశ్వరుడు రాజ్యం చేస్తుండగా తత్పాద పద్మోపజీవి మహామండలేశ్వర ఇరుగ చోళమహారాజుల సుంకపెగ్గడె (సుంకాధికారియైన ప్రెగ్గడ) లోకమాణిక్యసెట్టి బ్రహ్మేశ్వర దేవుని అఖండదీపానికిగాను నాలుగు వాడల నుండి వివిధ వస్తువులపై వచ్చే సుంకాన్ని దానం చేసినట్లు తెలుపుతున్నది.[12]

కల్యాణి చాళుక్య చక్రవర్తి త్రిభువనమల్ల విక్రమాదిత్యునికి సామంతుడుగా ఉండి మున్నూరు మండలాన్ని పాలిస్తున్న మహామండలేశ్వర వైదుంబ భరణ మల్లమహారాజు రెండవ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1078)లో అంగనవాలి గ్రామాన్ని[13], నాల్గవ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1080)లో మొనెయూరు, పదుమవాడె గ్రామాలనూ[14] బ్రహ్మేశ్వర దేవర అంగభోగానికి దానమిచ్చినట్లు రెండు శాసనాలు తెలుపుతున్నాయి.

కల్యాణి చాళుక్య చక్రవర్తి ఆరవ విక్రమాదిత్యుని రాణి మలయమతిదేవి తుంగభద్ర నది ఒడ్డునగల చిల్లర అనే గ్రామాన్ని బ్రహ్మేశ్వర దేవునికి సమర్పించినట్లు 28వ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1103) నాటి శాసనం పేర్కొంటున్నది.[15] ఈ మహారాజు పట్టపుదేవి అభినవ సరస్వతి బిరుదాంకితురాలు చందలదేవి స్వామి అంగభోగానికై ఐదు గ్రామాలను,[16] భూమిని కొంలను[17] సమర్పించినట్లు యిక్కడి శాసనాలు వెల్లడిస్తున్నాయి.

శక సంవత్సరం 1221 (క్రీ.శ. 1298) నాటి ఒక శాసనం, "సమస్త భువన విఖ్యాత పంచశత వీర శాసన లబ్ధానేక గుణగణాలంకృత సత్యశౌచాచార చారు చరిత్ర నయ వినయ విపుల విజ్ఞాన వీరబలంజ సమయధర్మ ప్రతిపాలకులైన" ముమ్మడి బ్రహ్మసెట్టి, వృషభనయ పట్టణస్వామి అవలిసెట్టి మొదలైన అలంపూరి స్థలంలోని "సమస్త పెక్కండ్రు" 32 సేరం కొంకో కొలిచే 6 మత్తరుల భూమిని బ్రహ్మేశ్వర దేవునికి దానం చేసినట్లు తెలుపుతున్నది.[18]

విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలనాటి శాసనమొకటి (శక సంవత్సరం 1443, క్రీ.శ. 1521) రాయదుర్గ రామాజీ (యాదగిరి రాయచూరు, కర్ణాటక)ని జయించి సంపూర్ణ వసుసు గోవిందరాయ కంబన్నవయ్యకు అమర నాయంకరముగా యిచ్చిన సందర్భంగా చిన్నయ్య ఆనతి ప్రకారం రాయలకు ధర్మంగాను, చిన్నయ్యకు పుణ్యంగాను బాలబ్రహ్మేశ్వర దేవర అమృతపడి, అంగరంగ వైభవ వినియోగ, మాసోత్సవ, పక్షోత్సవ, సంక్రాంతి, రథోత్సవాదులకు బెస్నూరిపాడు గ్రామాన్ని స్వామివారికి అభిషేకం చేసే బ్రాహ్మణులకు, వస్త్రం ఎత్తే బ్రాహ్మణులకు, శోత్రియులకు మొత్తం 2 మండికి — వెంపాడు గ్రామాన్ని గోరదండనాయక నారాయణయ్య దానం చేసినట్లు తెలుపుతున్నది.[10] బ్రహ్మేశ్వర దేవుని బాలబ్రహ్మేశ్వరునిగా పేర్కొన్న మొట్టమొదటి శాసనం యిదే

బాలబ్రహ్మేశ్వరాలయానికి సంబంధించిన శాసనాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన అనేకాంశాలు వెల్లడి కాగలవు. ఈ స్వామికి బాలబ్రహ్మేశ్వరుడన్న పేరు విజయనగర చక్రవర్తుల కాలంనుంచి వచ్చిందని, అంతకు పూర్వం 'బ్రహ్మేశ్వరు'డన్న పేరే వ్యవహారంలో ఉండేదని శాసనాలవల్ల విదితమౌతున్నది. కాకతీయుల కాలంవరకు ఆలయానికి సర్వాధికారులుగా మహా విద్వాంసులైన కాలాముఖ శైవాచార్యు లుండేవారు. శాసనాలు వీరిని 'మహా స్థానాధిపతు'లని పేర్కొంటున్నాయి.

పంచరాశి భట్టారకులు (క్రీ.శ. 1051)

సోమేశ్వరరాశి భట్టారకులు (క్రీ.శ. 1064, 1078)

బ్రహ్మరాశి భట్టారకులు (క్రీ.శ. 1057, 1067, 1073, 1076 1080, 1087-88.)

మౌని పండితులు (క్రీ.శ. 1103)

చరితేంద్ర రాశి పండితులు (క్రీ.శ. 1107-08, 1112).

వీరిలో ముఖ్యులు ఎంతటి గొప్ప అధికారులైనా వీరి పాదప్రక్షాళనం చేసి ధారాపూర్వకంగా బ్రహ్మేశ్వర దేవునికి దానాలర్పించేవారు. కల్యాణి చాళుక్య చక్రవర్తుల సామంతరాజైన మహామండలేశ్వర సిద్ధన చోళమహారాజా మహా

స్థానాధిపతి బ్రహ్మరాశి భట్టారకుల పాదప్రక్షాళనం చేసి ధారాపూర్వకంగా స్వామికి "ఎలువగేరి" గ్రామాన్ని దానం చేశాడు.[**] ఈ మహాస్థానాధి పతులను మహా ప్రభువులతో సమానంగా పరిగణించేవారు. "స్వస్తి హాతంపుర ప్రశస్తి మహో దయ పరశ భుసైకనాధ శ్రీ బ్రహ్మేశ్వరదేవర మహాస్థానాధిపతి శ్రీ మత్సోంద రాశి భట్టారకరి రాజ్యదస్తు" ("బ్రహ్మేశ్వర దేవుని మహాస్థానాధిపతి శ్రీమత్సోంద రాశి భట్టారకుల రాజ్యంలో") అని శాసనాలు పేర్కొనటంలో ఉద్దేశ్యం బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఒక రాజ్యం వంటిదనీ, దానికి ఏలిక మహాస్థానాధిపతి అనీ తెలుస్తున్నది. దీనినిబట్టి ఆలయ పరిపాలనాది వ్యవహారాలకు సంబంధించినంత వరకు మహాస్థానాధిపతి సర్వాధికారి అని విదితమౌతున్నది. క్రీ.శ. 1288 కి ముందుగా ఈ వ్యవస్థలో మార్పు జరిగినట్లు ఊహించవచ్చు క్రీ.శ 1288 నాటి ఒక శాసనం పెదముమ్మడి రాజును బ్రహ్మేశ్వరదేవర మహాస్థానాధిపతిగా పేర్కొంటున్నది.[**] అంటే అప్పటికే మత పరంపరకు సంబంధించిన వ్యక్తి లకు బదులుగా ఇతరులు మహాస్థానాధిపతిత్వాన్ని వహించటం ఆరంభమైందన్న మాట. ధార్మిక పరంపరకు చెందిన వ్యక్తులు విపత్కర పరిస్థితులలో దేవా లయాన్ని, దేవాలయం ఆస్తుల్ని పరిరక్షించడానికి సమర్థులు కాకపోవటంవల్ల స్థానిక అధికారులనే మహాస్థానాధిపతులుగా నియమించటం జరిగివుండవచ్చని అబ్దుల్ వహీద్ ఖాన్ అభిప్రాయపడుతున్నారు.[**]

కాంబ్రహ్మేశ్వరాలయానికి దానం చేయబడిన గ్రామాల సంఖ్యను బట్టి ఆలయం ఎంత ప్రాముఖ్యాన్ని పొందినదో, ఎంత వైభవంగా ఉండేదో సులభంగా ఊహించవచ్చు దేవాలయానికి యివ్వబడిన దానాలవల్ల స్వామికి పూజాదికాలు ఏ అంతరాయం లేకుండ క్రమబద్ధంగా జరగటానికి అవకాశం ఉండేది. అంతే కాదు, అవసరమైనప్పుడల్లా వెంటనే జీర్ణోద్ధరణ చేయటానికి నిర్ణీత వ్యవధిలో సక్రమంగా సున్నం కొట్టించడానికి కూడా ఈ దానాలవల్ల ఏర్పాటు జరిగింది స్వామి ఆలయానికి గావించబడిన దానాలను గురించి తెలిపే శాసనాలలో దాదాపు ప్రతి ఒక్క శాసనమూ దానం యొక్క ప్రయోజనాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నది.

దేవాలయానికి సంబంధించిన పరిచారక వర్గం యొక్క జీవనభృతికిగాను భూమిని దానం చేయటం జరిగేది. వాటిలా అనబడే కాంసిగుడికి (కాంస్యకారుడికి)

భూమి దానం చేయబడిన విషయం, స్వామికి అభిషేకం చేసే బ్రాహ్మణులకు వస్త్రం పట్టే బ్రాహ్మణులకు, జ్యోతిష్కులకు ఒక గ్రామం దానం చేయబడిన విషయం తెలుస్తున్నది. ఈ శాసనాలవల్ల దేవాలయానికి ఉండిన ఆదాయం గురించి, అధికారులను గురించి, పూజారులను గురించి మన కెన్నో విశేషాలు తెలుస్తున్నాయి.

## పాద సూచికలు

1. Dr P U Parabrahma Sastry, Srisailam, Its History and Cult (Hyderabad 1982 P-23 )
2. E I Vol xxvi, PP 123 ff
3. అలంపుర క్షేత్రం — గడియారం రామకృష్ణశర్మ, 1962 పుటలు 8-9.
4. తెలంగాణ శాసనములు, Vol II పుటలు 146-47.
5. అలంపుర క్షేత్రము — పుట. 20
6. AREP. 1959-60 B 136, E I Vol, 35 PP. 121 ff.
7. E I లో ఈ శాసనాన్ని పరిష్కరిస్తూ Or, Os, Gai గారు నిరవద్య ప్రాకారమన్న పదానికి 'దోషరహిత ప్రాకారం' (Faultless enclosure) అని అర్థం చెప్పారు. కాని విజయాదిత్యునికి గల 'నిరవద్యుడ'నే బిరుదు ననుసరించి ఈశానాచార్యస్వామి యీ ప్రాకారాన్ని 'నిరవద్యప్రాకార' మని పేర్కొన్నట్లు భావించడమే యుక్తమనిపిస్తుంది.
8. విజయాదిత్యుని పిగ్గాంవ్ తామ్ర శాసనం (శక సంవత్సరం 680). ఇందులోనే 11 తటాకాల పేర్లు యివ్వబడ్డాయి. E I., 32, PP 317 ff దీనిబట్టి అతడెంత విస్తృతంగా తటాక నిర్మాణం చేసిందీ ఊహించవచ్చు
9. తెలంగాణ శాసనములు, Vol II. పుటలు 24, 25.
10. గడియారం రామకృష్ణశర్మ — అలంపురం, హైదరాబాదు 1976, పుట. 19.

11. AREP. 1959-1960 No B, 143, తెలంగాణ శాసనములు Vol 2, P 11

12. తెలంగాణ శాసనములు, Vol II, P 175

13 AREP 1959-60 No B 119, Stone Sculpturs No 11

14 AREP 1959-60 No B 120, Stone Sculpturs No 12

15 AREP. 1959-60 No B 124 Stone Sculpturs No 16

16 AREP 1959-60 No B 125 Stone Sculpturs No 18. (క్రీ. శ. 1107).

17 AREP 1959-60 No B 126 Stone Sculpturs No 19 (క్రీ. శ. 1108).

18 AREP 1960-61 No B 60, Stone Sculpturs No 22

19 AREP 1959-60 No B 129, Stone Sculpturs No 24

20 AREP 1959-60 No. B 123, Stone Sculpturs No 14

21 AREP 1960-61 No. B 60, Stone Sculpturs No. 22

22. AREP Stone Sculptures. No 22.

# పౌరాణిక నేపథ్యం

సర్వసాధారణంగా స్థలపురాణాలన్నీ ఎక్కువగా స్కాంద, బ్రహ్మాండ పురాణాంతర్గతాలని చెప్పబడుతున్నాయి. ఆలంపురానికి సంబంధించిన స్థలపురాణం కూడ స్కాందపురాణాంతర్గతంగా చెప్పబడే రచనలు రెండు కన్పిస్తున్నాయి. అన్ని పురాణాల్లాగే స్కాందపురాణం కూడా వ్యాసప్రోక్తంగా మహాపురాణం ఒకటి, ఉపపురాణం మరొకటి విడి విడిగా కన్పిస్తున్నాయి.

ప్రస్తుతం ముద్రితమై మనకు లభిస్తున్న స్కాందపురాణం పదమూడు ఖండాలుగా వుంది. రెండోది అయిన స్కాందోపపురాణం ఆరు సంహితలుగా ఉంది. ఇది అముద్రితం. దీని తాళపత్ర లిఖిత ప్రతులు వివిధ ప్రాచ్య లిఖిత పుస్తక గ్రంథాలయాల్లో ఉన్నాయి[1]. స్కాందోప పురాణమందలి ఆరు సంహితలు ఖండాలుగా విభజింపబడి వున్నాయి. స్కాందపురాణంలోని సనత్కుమార సంహితలో శ్రీశైల ఖండంలో ఉమామహేశ్వర సంవాదాత్మకంగా శ్రీశైల పశ్చిమ ద్వారమైన ఆలంపురక్షేత్ర మాహాత్మ్యం రెండు అధ్యాయాల్లో వివరించబడింది. ఈ శ్రీశైల ఖండాన్ని తెలుగులో పద్యకావ్యంగా ఆంధ్రీకరించిన కవి అత్తలూరి పాప రామ్యగు. ఇది అముద్రిత కావ్యం. దీని తాళపత్ర ప్రతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థలో ఉంది[2]. ఇది మనోహరమైన శైలిలో రచించబడిందని పండితుల అభిప్రాయం[3].

స్కాంద ఉపపురాణం శ్రీశైల ఖండ పశ్చిమద్వార మాహాత్మ్యంలో ఆలంపురక్షేత్ర స్థలపురాణం మరొకటి పన్నెండు అధ్యాయాల గ్రంథం ఉన్నది. అందులో—

ప్రథమాధ్యాయంలో పశ్చిమద్వార (ఆలంపుర) మహిమాభివర్ణనం.

ద్వితీయాధ్యాయంలో తీర్థ విశేషవర్ణనం.

---

1 ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీ—మద్రాసు.
అడయార్ లైబ్రరీ—మద్రాసు.
ఆంధ్ర సాహిత్య పరిషత్తు—కాకినాడ.

2 ఈ పద్యకావ్యం డా॥ ముదివేడు ప్రభాకరరావుగారి విపుల పీఠికతో పరిష్కరణతో త్వరలో వెలువడబోతున్నది.

3 శ్రీ మదలంపుర క్షేత్ర మాహాత్మ్యము—గడియారం రామకృష్ణశర్మ పీఠిక, పుట. ౨.

తృతీయాధ్యాయంలో ఊదేవి మహిమాభివర్ణనం.

చతుర్థాధ్యాయంలో పాపవినాశన తీర్థ మహిమాభివర్ణనం.

పంచమాధ్యాయంలో వాంతీర్థ మహిమాభివర్ణనం.

సప్తమాధ్యాయంలో అంతర్గంగాది తీర్థ మహిమాభివర్ణనం

అష్టమాధ్యాయంలో అష్టాదశ తీర్థ మహిమాభివర్ణనం

నవమాధ్యాయంలో బ్రహ్మేశ్వర మహిమాభివర్ణనం.

దశమాధ్యాయంలో నకలం మహిమాభివర్ణనం.

ఏకాదశాధ్యాయంలో రససిద్ధ ఆఖ్యానం

ద్వాదశాధ్యాయంలో వింద్రాణాఖ్యానం.

వర్ణింపబడ్డాయి.

మొదటి స్థల పురాణంలోని విషయమే ఈ రెండో స్థల పురాణంలో విస్తృతంగా వ్రాయబడింది. మొదటి స్థల పురాణంలో లేని ఊదేవి మహిమ, పాపవినాశన తీర్థ మహిమాభివర్ణనం, రససిద్ధ చరిత్రలు ఈ రెండో స్థల పురాణంలో చోటు చేసికొన్నాయి

రెండు అధ్యాయాలు గల మొదటి స్థల పురాణం ఎప్పుడు రచింపబడిందో తెలియజేసే ఆధారాలు లభ్యంకావు కాని అది ప్రాచీనమైంది. ఇక పన్నెండు అధ్యాయాలు గల రెండో స్థల పురాణం రచనాకాలం స్పష్టంగా తెలియకపోయినా ఇతర ఆధారాలవల్ల అది పద్నాలుగో శతాబ్ది తర్వాత రచింపబడిందని చెప్పవచ్చు. ఈ విషయాన్ని నిర్ధారించే ప్రబలమైన ఆధారాలివి —

అలంపుర క్షేత్రంలో పశ్చిమ మహాద్వారంలో కామాక్షి విగ్రహ మున్నది. దాని ప్రక్కన ఆ కామాక్షి విగ్రహాన్ని 14 వ శతాబ్దంలో హెమ్మడిరాయుని మంత్రి అయిన ఆయతరాజు ప్రతిష్ఠించినట్లు శిలాశాసనం ఉంది. రెండో స్థల పురాణంలో తొమ్మిది, పది అధ్యాయాల్లో కంచి కామాక్షిదేవి ప్రస్తావన ఉంది. క్రీ.శ. 14 వ శతాబ్దంలో ప్రతిష్ఠింపబడిన కామాక్షి విగ్రహ ప్రస్తావన ఈ రెండో స్థల పురాణంలో ఉన్నందువల్ల ఈ రెండో స్థల పురాణం క్రీ.శ. 14 వ శతాబ్దంలో లేక ఆ తర్వాతనో రచింపబడి ఉంటుందని స్పష్టం.

ఈ పన్నెండు అధ్యాయాల స్థల పురాణం శ్రీ బాలబ్రహ్మేశ్వరాలయ సమితి అలంపురం వారిచే శ్రీ గడియారం రామకృష్ణశర్మగారి పీఠికా సమన్వ-

రణంతో సాధారణ శివరాత్రి సంవత్సరాన ప్రచురించబడింది. ఇది ప్రచురించబడక పూర్వం దీని లిఖితప్రతి ఆధారంగా డోమా వెంకటశర్మ గుప్తగారు ఈ 12 అధ్యాయాల అలంపుర స్థల పురాణాన్ని బ్రహ్మేశ్వర పురాణం అనే పేరుతో ఆంధ్రీకరించారు.

గోకర్ణ మహాత్మ్యం

సంస్కృత భాషలో రచించబడ్డ గోకర్ణ మహాత్మ్యంలో అలంపుర క్షేత్ర ప్రస్తావన వుంది. భారతదేశంలో భాస్కర క్షేత్రాలు పది ఉన్నట్లు తెలుపుతారు. అవి 1. కాశి, 2 పుష్పగిరి 3. కాంచి, 4 సేతురామేశ్వరం, 5 విస్మృతి సంగమేశ్వరం, 6 అలంపురి, 7. శ్రీశైలం, 8 విరూపాక్షం, 9 కేదారం, 10. గోకర్ణం. ఈ భాస్కర క్షేత్రాల్ని గూర్చి చెప్పే సందర్భంలో అలంపుర, గోకర్ణ క్షేత్ర ప్రస్తావన ఈ విధంగా చేయబడింది.

పర్వతాగ్రే నదీతీరే బ్రహ్మ విష్ణు శివైః శ్రితే ।
దుర్గాది బహుదేవైర్యుక్తే స్తద్భాస్కర ఇతీర్యతే ॥

కాశీ పుష్పగిరిః కాంచీ విస్మృత్యాఖ్యాహ్యలంపురీ ।
శ్రీశైలం శ్రీ విరూపాక్ష సేతుః కేదార ఏవ చ
గోకర్ణంచ దశైతాని భాస్కరాణ్యాహురుత్తమాః ॥

—గోకర్ణ మహాత్మ్యం, అధ్యాయం-38

పర్వతాగ్రం పైనగానీ, నదీ తీరంలోగాని బ్రహ్మ-విష్ణు మహేశ్వర-దుర్గ-కుమారస్వామి మొదలైన దేవతలతో కూడిన స్థలం భాస్కరక్షేత్రం అని చెప్పబడింది. అలంపురంలో ఈ దేవతలంతా ఉండడంవల్ల గోకర్ణ మాహాత్మ్యంలో చెప్పబడిన పది భాస్కర క్షేత్రాల్లో అలంపురం కూడా చోటు చేసుకొంది

ఆనంద కందం

దాదాపు వేయి సంవత్సరాలకు పూర్వం మంథాన భైరవుడు పార్వతీ పరమేశ్వర సంవాదాత్మకంగా సంస్కృతంలో రచించిన "ఆనందకందం"లో శ్రీశైలం విశిష్టత పేర్కొనబడింది. అందులో అలంపుర ప్రస్తావన కన్పిస్తుంది.

తాంత్రికులైన శైవులు ఈ గ్రంథంలో అలంపురంలో వెలసిన జోగులాంబను 'యోగీశ్వరి' అని పేర్కొన్నారు[1]

రసరత్నాకరం

క్రీ॥శ॥ 1360 ప్రాంతంలో శ్రీశైలం నివాసియైన విశ్వనాథ సిద్ధుడు రచించిన రసరత్నాకరంలో అలంపుర ప్రస్తావన కన్పిస్తుంది. ఇందులో కూడ అలంపురంలో వెలసిన జోగులాంబ "యోగీశ్వరి"గా పేర్కొనబడింది.

"యోగీశ్వరీతి విఖ్యాతా దేవతాయాత్రాలంపురే"[2]

అలంపురంలోని లింగం స్పర్శ లింగమని, యిక్కడి మట్టి కూడా అద్భుతమని రసరత్నాకరంలో యిలా చెప్పబడింది[3]

శ్రీశైలం పశ్చిమే ద్వారే నామ్నా బ్రహ్మేశ్వరేశ్వరః।
తల్లింగం స్పర్శ మిత్యాహు ర్దుర్గా శక్తిర్వరాన్వితా॥

అలంపురంలోని బ్రహ్మేశ్వరునికి నైఋతి దిక్కులోని చింతచెట్ల కోపులో గం కుండంలో ఒక పందిక ఉంది ఒంటికాలిపై చింతచెట్టు కింద నిలబడి ఆ వృక్షం నుంచి ఆకు కోసి ఒక పాత్రంలో మూటకట్టి కుండంలో వేసి ఆ మూట బయటికి తీయగా అవి వేప ఆకులౌతాయి వాటిని కాష్ఠంతో పచనం చేసి కంఠం-తం-లోక వచలి, ఒక భాగం దేవతలకు రెండో భాగం అతిథికి సమర్పించి మూడో భాగం భక్షించాలి. తజ్జకాలం మూర్ఛితుడై వెంటనే మేల్కొని సిద్ధుడవుతాడు. భూమిలోని నిధుల్ని తెలుసుకుంటాడు జరామరణ భయం లేకుండా జీవిస్తాడు దేవతలు కూడా అతణ్ణి బాధింపలేరు అలంపుర మందలి యోగీశ్వరి దేవత ముందు భాగంలోని గుహమధ్య భూమిని త్రవ్వితే కప్పలవంటి ఆకారంగల రాళ్లు కొన్ని కనిపిస్తాయి వాటిని పిల్లి మలంతో గ్రహించి ఆ రెంటిని కలిపి తగరంలో కరిగించి అందులో వేస్తే అది వెండి అవుతుంది" అని యిత్యాది రస శాస్త్ర స్పర్శవేది విషయాదులు అలంపురక్షేత్ర సంబంధితాలను రసరత్నాకరంలో విశ్వనాథసిద్ధుడు గ్రంథస్థం చేశాడు[4]

1 అలంపుర క్షేత్రం — గడియారం రామకృష్ణశర్మ, పుట - 28.
2 రసరత్నాకరః — ఉపదేశం - 8, శ్లో 84.
3. రస రత్నాకరః — ఉపదేశం - 8, శ్లో. 56
4. శ్రీశైలం స్థల పురాణంలోని శ్రీశైలం స్థల పురాణామృతం. రస రత్నాకరం కొన్ని సిద్ధయోగాలు - షష్ఠప్రకరణం - పుటలు 221-222. క ర్త పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి

జోగుళాంబాష్టకం:

మహాయోగ పీఠస్థలే తుంగభద్రా
తటే సూక్ష్మ కాశ్యాం సదా సంవసంతీం
మహాయోగి బ్రహ్మేంద్ర వామాంక సంస్థాం
శరచ్చంద్ర బింబాం భజే జోగులాంబామ్

అంటూ శ్రీ శంకరాచార్యుల వారు జోగుళాంబాష్టకాన్ని రచించగా శ్రీ రామ వేంకటస్వామి గుప్తగారు దీన్ని తేటగీతి పద్యాల్లో అంగీకరించారు.

సదా ప్రచార విచారః :

20 వ శతాబ్దంలో అలంపుర క్షేత్ర ఆలయ జీర్ణోద్ధారణ చేసిన ప్రౌఢ సరస్వతి గండ్రకోట కుమారశాస్త్రి దీన్ని రచించారు సంఘసంస్కరణను నిరాకరించడం యిందలి ప్రధాన ఇతివృత్తం. ఇందులో శ్రీ జోగులాంబా బాలబ్రహ్మేశ్వరుల కీర్తన ఉన్నాయి.

శ్రీ జోగులాంబా లింగ స్తుంగభద్రా
ప్రత్యక్షితేలాపురియం సదాయాత్
నైజాం రాజ్యే రాయచూరాయతే ద్రాక్
నిత్యం బ్రహ్మణః ప్రసాయానపాయాత్.

అనేది యిందు ఉదాహరణగా చెప్పవచ్చు.

లలితా సహస్రనామ భాష్యమ్

శ్రీ లలితా సహస్రనామావళికి వెలువడ్డ "సౌభాగ్య భాస్కర భాష్యమ్" లో 'విశృంఖలా' అనే నామం యిలా వ్యాఖ్యానించబడింది "విశృంఖలాయై నమః" ఇతి విగతశృంఖలా యస్యాః విధి నిషేధానామ విద్యావద్విషయత్వాత్, నగ్నేతివా - అలంపురాది పీఠేషు తాదృశ దేవీమూర్తి దర్శనాత్—శృంఖలాభావాత్ కటీవస్త్ర బంధేఽపి విగతేఽపి చ ఇతి విశ్వః"

బాలబ్రహ్మేశ్వర సుప్రభాతం

దీని కర్త సాహిత్య శిరోమణి బ్రహ్మశ్రీ శేశవసంతుల నరసింహశాస్త్రి గారు. ఈ లఘుకృతిలో మొత్తం 28 శ్లోకా ఉన్నాయి. మూడు అనుష్టప్ శ్లోకాలు,

వసంత తిలకావృత్తాల్లో 24 శ్లోకాలు - సుప్రభాతం—చివరి మూడు భుజంగ ప్రయాత శ్లోకాల్లో బాలబ్రహ్మేశ్వర స్తుతి చివరి రెండు అనుష్టుప్పుల్లో మంగళాశాసనం ఉంది.

శ్లో॥ జోగుళాపాంగ పీయూష ప్లావితాశేష సంకుల ।
ఉత్తిష్ఠాలంపురీ నాథ త్రైలోక్యం మంగళం కురు,

శ్లో॥ శ్యామా పులంపుర నిరాలయ శిల్పశోభాం
సంద్రష్టు మాగత జనావళిం శిల్పసంఘః ।
తద్ద్వార దేశ మధితిష్ఠతి సేవనాయ
శ్రీ జోగుళాప్రియ విభో! తవ సుప్రభాతమ్॥

శ్లో॥ ఏషా తుంగభద్రాం పవిత్రం పవిత్రమ్
ఏషా జోగుళాంబాం సదేవీం సదేవీమ్ ।
ఏషా బాలసిద్ధ సుసిద్ధో ససిద్ధో
ఏషా వృద్ధలింగ నళంఠుర్ణకందుః,

శ్లో॥ మహా జ్యోతిర్మయా యాలంపురీ క్షేత్ర విరాజితే ।
జోగుళా శక్తి యుక్తాయ బ్రహ్మేశానాయ మంగళమ్॥

శ్రీశైల ఖండం :

ఇది శ్రీశైలం స్థల పురాణాన్ని తెలిపే రచన. ఇది స్కాంద పురాణాంతర్గత మని చెప్పబడింది. ఈ అముద్రిత గ్రంథ తాళపత్ర ప్రతులు మద్రాసు, కాకినాడ ప్రాచ్యలిఖిత గ్రంథాలయాల్లో లభిస్తున్నాయి. ఇందులో శ్రీశైలానికి పశ్చిమ ద్వారమైన అలంపురాన్ని గూర్చి ప్రస్తావించబడింది. ఆ సందర్భంలో అలంపుర క్షేత్ర దైవాన్ని వర్ణించడం జరిగింది.

చతుర్భిర్గిరి భుక్తం చతుర్ద్వారేషు పార్వతి
జ్యోతిర్వటై శ్చతుర్భిశ్చ లక్షితైర్ద్వార గోచరమ్ ।
త్రిపురాంతక సిద్ధేశ బ్రహ్మమహేశ్వరాహ్వయైః
ఏవం గుణ మహోదర్కం మర్కకోటి ప్రభాధికం
శ్రీపర్వత మిమం దేవి విద్ధయే స్థావరం వపుః॥

—శ్రీశైల ఖండం, 9 వ అధ్యాయం

శ్రీశైలానికి గల నాలుగు ద్వారాల్ని గూర్చి చెబుతూ ఆ ద్వారాల వద్ద నాలుగు గిరులున్నట్లు శ్లోకద్వయాన ఉన్నట్లు చెప్పబడ్డాయి. ఆ నాలుగు ద్వారాల్లో బ్రహ్మేశ్వరం ఒకటని అర్థం

శ్రీశైల ఖండంలో అలంపుర భోగనాంబ యోగినిగా పేర్కొనబడిందని ఈ క్రింది శ్లోకపాదం వల్ల తెలుస్తుంది.

"యోగిన్యశ్చ ప్రతాపంత బ్రహ్మేశస్యాపి వైభవమ్"

—శ్రీశైల ఖండం, అధ్యాయం-64.

శ్రీశైల ఖండంలోనే అష్టాదశ శక్తి పీఠాల్ని గూర్చి వివరించే సందర్భంలో అలంపుర భోగనాంబ సహితం ఒక శక్తి వ్యూహానంగా చెప్పబడింది.

## ప్రస్తుత కావ్యానుశీలనం

ప్రస్తుత కావ్యమైన నతీశాలంబ్రహ్మేశ్వర వైభవాన్ని పరిశీలించడానికి ముందు తెలుగు సాహిత్యంలో శ్రీ కొద్దిదర్ల చెన్నకృష్ణ కవికి పూర్వ కవులు అలంపురాన్ని ఏ విధంగా ప్రశంసించారో దిఙ్మాత్రంగా పరిశీలిద్దాము

తెలుగు సాహిత్యంలో తొలిసారిగా అలంపుర ప్రశస్తి పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలో కనబడుతుంది

"బ్రహ్మ యలంపూర శక్తితో నిల్పి
బ్రహ్మేశ్వరుని గాదె పాయక కొల్చె" (పాదాలు 1871-72)

అలంపురం "కోటిలింగ క్షేత్రం"గా కూడా ప్రసిద్ధమైన క్షేత్రం. అక్కడి శివలింగాలను వర్ణించిన కవి పాత్రములంగా "ఇట్లు సూపంగవలెనని చూపితిగాని యావురి, యాపురి లింగ సహస్రార్బుదముల్ గాన చెప్పంగ శేషునకు వశ్యంబు" అంటారు అతడు చెప్పిన కొన్ని శివలింగాలు, తీర్థకుండాల ప్రశస్తి ఈ ద్విపదల్లో వుంది.

పశ్చిమద్వార ప్రతాపంబు గాను
తుంగ భద్రాంకితో త్తుంగ భద్రా త
రంగిణీ చారుతీరమున మోక్ష ప్ర
దంబు దేవ ద్రోణి తత్పశ్చిమమున

బింది శ్రీ వారాహి బ్రహ్మేశ్వరములు
వేదవావాదతి వృత్రమద్య క్రవ
వారిత స్నాన విభ్రమ వం త్రిలోచ
నమరు తీర్థాది ఛాయా పల్లి కార్ద
నము గణికా సిద్ధనాథ హాటకేశ్వ
రమును భుజంగేశ్వరము వారదేశ్వ
రమును బ్రహ్మేశ్వర రాజరాజేశ్వ
రంబు నగ్నీశ్వర రమ్య భోగీశ్వ
రంబును సోమేశ్వరంబును గంక
ళేశ్వరంబును వాగ నెక్కంగలుజనున
నశ్వరైరావత నవ్య తీర్థంబు
లాది శ్రీరుద్రపాదాది తీర్థముల
కాది మూలస్థాన బ్రహ్మేశ్వ
రము, బలభద్రేశ్వరము గమలేశ్వ
రమును బాపవినాశమును యాగేశ్వ
రమును, నగస్త్యేశ్వరమును నాగేశ్వ
రము న త్రకోటీశ్వరము గుక్కుటేశ్వ
రము నర్మదేశ్వరము లకులేశ్వ
రమును శ్రీరామేశ్వరము, లవణేశ్వ
రంబును దక్షేశ్వరంబు ధర్మేశ్వ
రంబును విమలేశ్వరంబు ఇంద్రేశ్వ
రంబును గర్తేశ్వరంబు వ్యాసేశ్వ
రంబును వరుణేశ్వరంబు మలక
యేశ్వరంబును, మత్రరేశ్వరము నన
రేశ్వర మేరేశ్వ రేశ్వర పంచ
లింగాపటలు న త్రలింగము బకయు
వంగమేశ్వరములు నకలేశ్వరంబు
గవకేశ్వరంబు స్వర్గద్వారసీమ
ధనదు బ్రహ్మశిలా త్రిపురాంత

కాదుల చిలుమల్లి కార్తకుంటుమరి
పాటిక తిప్పేర వరవరామేశ్వ
రంబుల సోమకుండంబు సిద్ధేశ్వ
రంబు మంకియ కపకుండ యుగము
క్యాపికలిం నొక్కటిలాను చిల్లు
పూవంగఁ శివని చూపిత గాని
యా పురిలింగ సహస్రార్చ్యదముఁ
లావఁ జెప్పంగ నేనెరు నక్కజము
అది లింగ పర్వతం బది లింగ నగర
మది లింగ మందిరం బది లింగ వార్థి
యది లింగ మంటపి యది లింగ రాశి
యది లింగ మరభూజ మది లింగ సరసి
గూర నల్లొప్పు శ్రీకంధర పత్రము
పీఠిక ద్వార మహాస్తీర్థ ప్ర
కరము (పర్వత ప్రకరణము 637-640 పుటలు)

మొదట అలంపురం, తర్వాత ప్రాకటూరు రాజధానిగా అలంపుర సీమను ఏలిన రెడ్డిరాజులు విజ్జలవంశం వారు. విజ్జల తిమ్మభూపాలుని రచన 'అనర్ఘ రాఘవ కావ్యం'. ఈ కావ్యంలో కనిపించే తెలుగువాడులోని ప్రదేశాలు, వరుస- అలంపురి సీమ, దక్షిణ కాశీ క్షేత్రం కందనవోలి దేశం, కృష్ణానదీతీర సీమ, చింతకుంట, ప్రాకటూరు ప్రాకటురు/ప్రాగటూరు, మొంటవాడ, కృష్ణానది/శ్రీకృష్ణ కల్లోలిని, తుంగభద్రానది.

ఈ రాజకవి పితామహుడు విజ్జల పెదతిమ్మ భూపాలుడు. అతడేలిన సీమ పొందిన గౌరవాలు క్రింది పద్యంలో చెప్పబడినాయి

కమనీయ దక్షిణ కాశీ క్షేత్రంబు రహిమించు నెవ్వని రాజధాని
తుంగాఖ్య గంగా తరంగ రంగన్మౌళి బ్రహ్మేశు దెవ్వని పాలివేల్పు
పాదుకా దత్తకుంతద్ధతి హయముఖ్య వస్తు లెవ్వనియింట విస్తరిల్లు
దరనంతు కెక్కు కందనవోలు దేశంబు గణుతింప నెవ్వని కాణయాచి
సిరుల నొప్పు నలంపూరి సీమ కెల్లనాథ గౌడుమ దేశాయి వారకరణ
మనెడు విఖ్యాతి యెవ్వాని కంటె నతడు వాల్చె విజ్జల పెదతిమ్మ
భూవిభుండు. (1-78)

విజయనగర సామ్రాజ్యపతనం తర్వాత బీజాపుర సామషా కర్నూలు, బళ్ళారి జిల్లాలలోని కొన్ని ముఖ్య ప్రాంతాలను ఆక్రమించి పరిపాలించారు. ఆ దండయాత్రలో 'బీజాపుర నవాబు అభిమానం సంపాదించి బిజ్జల పెదతిమ్మ భూపాలుడు అలంపూరు, కందనోలి (కర్నూలు) సీమలను నర్ నాడగౌడు, సర్ దేశాయి పదవులను సంపాదించి పాలకులుగా ఉండినారు. ఇలా జమీందారీగా క్రీ.శ. 1653 లో వీరికి యీ భూములిచ్చినట్లు ఆ వంశం వారి వద్ద ఉండే రికార్డుల వలన తెలుస్తున్నది. ఈ కావ్యం ప్రాగటూరి రామేశ్వర స్వామికి అంకితం. కవి తనను "ప్రాగటూరు నగర రామేశు కిష్టన్ పినర్" అని కోరుకొన్నాడు.

## తెలుగు సాహిత్య చరిత్రలో విస్మృత కవివర్యుడు:

### బొడ్డిచర్ల చెన్నకృష్ణ కవి

తెలుగు సాహిత్య చరిత్ర కెక్కిన కవుల కంటె విస్మృతులైన కవుల సంఖ్య ఎక్కువ. ఈ వాక్యం కొంత ఆశ్చర్యజనకంగా ఉండవచ్చునేమో కాని ఇది ఎంతైనా యథార్థం ఎందుకంటే, మన కవులు వ్యవహారసిద్ధంగా స్వోత్కర్షకు పోలేని భగవత్సంబంధమైన రచనలు చేయటం. ఉన్నంతలో తృప్తిపడి ఆడంబరాలు లేని అజ్ఞాతజీవితం గడపడం, గ్రంథ రచనానంతరం అగ్రహారాదులను ఆశించకుండా తాళపత్ర ప్రతులతోనే తృప్తిపడడం అంటే గ్రంథాన్ని భగవదంకితం చేయడం. ఈ మూడు ప్రముఖ కారణాలవల్ల తెలుగువారు ఎందరో కవులు, కవయిత్రులు విస్మృతులై, అజ్ఞాతులై అనామకులైపోయారు. వీటన్నింటికి మించి — ప్రాంతీయాభిమానవర్జితులైన కావ్యాలు వ్రాయడం, మతపరమైన వైషమ్యాలవల్ల పూర్వకవిస్తుతిలో చేర్చకపోవడం, ప్రచారలోపంవల్ల కవికి అనుయాయి వర్గం లేకపోవడం — ఈ మూడు కూడా అనుషంగిక కారణాలుగా చెప్పవచ్చు.

పై లక్షణాలన్నీ చోటు చేసుకొన్న అజ్ఞాత విస్మృత కవియే ప్రస్తుత ప్రబంధకర్త బొడ్డిచర్ల చెన్నకృష్ణ కవి. తెలుగులో తొలిసారిగా 'ఆంధ్ర కవుల చరిత్రము' వ్రాసిన శ్రీ కందుకూరి వీరేశలింగంగారు కాని, ఎన్నెండు, పదమూడు సంపుటాలలో "ఆంధ్ర కవితరంగిణి"ని నిర్మించిన శ్రీ చాగంటి శేషయ్యగారు కాని, పన్నెండు సంపుటాలలో 'సమగ్ర ఆంధ్ర సాహిత్యా'న్ని టీకా చేసిన శ్రీ ఆరుద్రగారు గాని, ఇతర సాహిత్య చరిత్రకారులు గాని ఈ కవిని నామ మాత్రంగానైనా స్మరించకపోవడం అత్యంత శోచనీయమైన విషయమే.

వీటిలో కందుకూరి వారిది తప్పైతే, తక్కిన వారిద్దరికీ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి ఆధ్వర్యంలో ఆంధ్రపత్రికా ప్రచురణాలయం, చెన్నపురి, 1928 లో ప్రచురింపబడిన "ఆంధ్ర వాఙ్మయ సూచిక" అందుబాటులో లేక పోయిందా? అందులో ముద్రితాంధ్ర గ్రంథముల పట్టికలో "సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము—బొడ్డిచర్ల చెన్నకృష్ణ కవి గ్రంథం 1882 లో ప్రచురింపబడినట్లు నమోదు (Register) అయివుండగా దానిని తమ సాహిత్య చరిత్ర నిర్మాణంలో పరిగణనలోనికి తీసుకోక పోవడం కవిదోషం కాదు దీని కంతటికీ కారణాలు వెదకడం యిప్పుడు అనవసరం. ముద్రణ యంత్రాలు భారతదేశంలో అప్పటికే ప్రవేశపెట్టబడినప్పటికీ, అంత విరివిగా తెలుగు గ్రంథాలు ముద్రితంకాని 19 వ శతాబ్దిలో, ఆంధ్రదేశంలో వెనుకబడిన (యిప్పటికీ) ప్రాంతమైన రాయలసీమలో పుట్టిన కవి, తాను వ్రాసిన గ్రంథాన్ని తానే స్వయంగా మద్రాసు మహానగరానికి వెళ్ళి ముద్రించినాడంటే పోటిమాటలు కావు భగీరథుడు దివినుండి భువికి గంగను దింపించడం లాంటిది

ముద్రిత గ్రంథ ముఖపత్రం.

శ్రీరస్తు

శ్రీ సతీ బాలబ్రహ్మేశ్వరాభ్యాం నమః

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

ఈ గ్రంథము గోపాలకృష్ణస్వామికి సమర్పితంబుగా
విలసితైశ్వర్యాల వాలంబగు కర్నూలు జిల్లా
మార్కాపురం తాలూకాలో చేరిన, బండినాయుని వీడు గ్రామ
నివాసుండగు బొడ్డిచెర్ల చెన్నకృష్ణ కవి చేత
రచియింపబడి పండిత పరిష్కృతంబై
శ్రీమచ్చెన్నపట్టణమందు పెద్దినాయని పేట
పెరుమా మొదలివీధి నెం ౧౫ గృహంబున
వే. వేంకట సుబ్బాశాస్త్రుల వారి
సరస్వతీ విలాస ముద్రాక్షరశాల యందు
సదరు చెన్నకృష్ణకవి చేతనున్నూ కోట వీరరాఘవయ్య చేతనున్ను,
అచ్చువేయింపంబడి ప్రకటింపబడియె.
౧౮౮౨ సం॥

## కవి జీవిత విశేషాలు

శ్రీ బాల బ్రహ్మేశ్వర పరిణయ మనే ఈ మూడు ఆశ్వాసాల ప్రబంధాన్ని రచించిన వారు బొడ్డిచర్ల చెన్నకృష్ణ కవి. క్రీ. శ. 18 శతాబ్ది పూర్వార్ధంలో వెలసిన కవి. ఈ ప్రబంధం యొక్క గద్య భాగాన్నిబట్టి (Colophon) యితడు నందవర వంశోద్భవుడని, కుత్సత గోత్రానికి చెందిన వాడని, బాలయామాత్యుని పుత్రుడని, రంగయామాత్యునిచే పెంచబడినవాడని, ఆర్య సేవాధురంధరుడని తెలుస్తున్నవి. కావ్యావతారికనుబట్టి ఈ కవి కుల గోత్రాది వివరాలు మరింత విస్పష్టంగా తెలుస్తున్నాయి

ఇతడు బాలయ్య, సుబ్బమాంబలకు పుత్రుడు. కాని, రంగయ్య, క్రమరాంబలకు దత్తపుత్రుడైనాడు. బ్రాహ్మణభక్తి కలవాడు. దేవతాభక్తి కలిగి గురుసేవ చేసియున్నారు. తన పినతల్లిపై అతని కెనలేని భక్తిప్రపత్తు లున్నట్లు అవతారిక-14 వ పద్యంవల్ల తెలుస్తోంది.

బాల్యంబునందు నే బాధలంటగనీక నే తల్లి గరుణ నెత్తి పెంచె
నాటగాయం దోర నాదరివ్వక ప్రీతినే తల్లి యిమవు నాకెవడు నేర్పె
దగ కారకాది సద్గ్రంథార్థములఁ దెల్పి యే తల్లి నన్ను విబుధుఁ జేసె
భాషలోన ప్రబంధ రూపసేర్పరఁ, బాపి యే తల్లి నన్నుఁ గవీశుఁ జేసె

రాజితంబైన యమనస్క రాజ మందు
దవిలి వర్తింప మనుచు నే తల్లిఁ దెప్పె
నా మదంబకు క్రమరాంబ కమదితంబు
వందన మొనర్తు ముక్తికిఁ దెందుకోరకు.

ఇతని దత్తతల్లియైన క్రమరాంబ బాల్యంలో చదువు చెప్పి కారకాది గ్రంథాల అర్థం చెప్పి అమనస్క రాజయోగాన్ని బోధించినట్లు పై పద్యం వల్ల తెలుస్తున్నది. ఈ విధంగా "అమనస్క యోగాన్ని" బోధించి తల్లి "ముక్తి"కి మార్గం చూపగా, ఈ కవికి సంస్కృత కావ్యనాటకాలను బోధించిన గురువు రామాచార్యులనే వైష్ణవుడు (అవ. 6 వ) కామునాటి గురుమూర్తి శాస్త్రిగారు ఈ కవికి శివమంత్రాన్ని ఉపదేశించారు. ఇక రాజయోగాన్ని ఉపదేశించిన గురువు సత్యచిదానంద యోగి (అవ. 16, 17 వ.) ఈ కావ్యం కవి ఇష్టదైవమైన శ్రీకృష్ణుని కంకితము. గ్రంథాంతములో కవి అంకితాంక పద్య మిట్లున్నది—

నిరంతరంబు సుజ్ఞానవిఖ్యాతుఁడై బాగపొందు విదురుం డొసర్చిన విందునందుఁ
గోపురాంగన భక్తిచేఁ గుబ్జ యొసంగిన లలితమౌ గంధమాల్యముల యందుఁ
గోర్కె నారాధించి గోపిక లర్పించు ఘనమైన వెన్నమీగడల యందు
మోదమ్ముతోడ యశోదమ్మ యిచ్చిన లాసురంబునఁ జను బాలయందు

వలెఁ గుచేలుఁ డొసంగిన యటుకు లందు
వెంతఁ బ్రియముంచితివొ యప్పుడే నొసంగు
వరసముగు నీ ప్రబంధ పావనమునందు
నంత ప్రియముంచి ధరియింపు మయ్య! కృష్ణ! (అశ్వా. 8-187)

ఈ కావ్యాంకితం వల్ల కవి కోరింది పునరావృత్తిరహితమైన మోక్షము. కావ్యాది లోను, కావ్యాంతంలోను కవి స్వోక్తిగా చెప్పిన పద్యాలవల్ల యిది రూఢిగా తెలుస్తోంది. ఆ పద్యాలివి —

శ్రీవిద్యాలి పదంబుఁ గోరి మదిలో సేవించెదన్ భక్తలో
కానంద ప్రదు గోపికాజన మనోజ్ఞాకారునిన్ శౌరిని
జ్ఞానోత్తంసుని దుష్టరాక్షసచమూసంహార చాతుర్యునిన్
దీనాధారుని నందనందనుని సద్విద్యాఢ్యునిన్ కృష్ణునిన్ (అవ 2)

"శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై చింతించెదన్ "

అని ప్రారంభం చేసిన పోతన భాగవతాన్ని తలపిస్తోంది పై పద్యం. గ్రంథాంత పద్యం యిలా వుంది.

తరళ॥ కువలయప్రియ సన్నిభానన కోటి మన్మథ సుందరా!
నవ సుధారస మంజుభాషణ నవ్యకౌస్తుభ కంధరా!
భువనమోహన నిన్ను నెప్పుడుఁ బూనినే భజియించెదన్
భవ వినాశన! నా కొసంగుము భవ్యమోక్ష మహోన్నతిన్ (8-171)

'కావ్యావతారిక'లోని యిష్టదేవతా స్తుతిలో విష్ణుమూర్తిని, శ్రీకృష్ణుని, బ్రహ్మను, గణేశుని శంభుని, లక్ష్మిని, భారతిని, పార్వతిని—8 పద్యాలలో స్తుతించినాడు

పూర్వకవి స్తుతిలో వ్యాసమహర్షిని, వాల్మీకిని, కాళిదాసుని, భాస్కరుని, తిక్కన సోమయాజిని, పోతనను, అల్లసాని పెద్దనను, ప్రౌఢకవి మల్లనను

కంకంటి పాపరాజును, తెనాలిరామకృష్ణుని ప్రత్యేకంగా తేటగీతిలో అభినవ నన్నయ్యను ప్రస్తుతించినాడు సంస్కృత కవుల్ని మూడు పద్యాల్లో, తెలుగు కవుల్ని ఒక సీసపద్యం, రెండు తేటగీతుల్లో ప్రశంసించాడు.

ఆరు కందపద్యాల్లో షష్ఠ్యంతాలు శ్రీకృష్ణపరంగా ఉన్నాయి

## కావ్యరచనకు ప్రేరణ - కథావస్తు స్వీకరణ :

ఈ కవి కావ్యానికి పెట్టిన పేరు 'సతీ దాంబ్రహ్మేశ్వర పరిణయము'. చారిత్రకంగా పరిశీలించితే, విజయనగర చక్రవర్తుల కాలానికి పూర్వం అంటే క్రీ.శ. 1621 కి పూర్వం అలంపురంలోని స్వామికి బ్రహ్మేశ్వరుడనే పేరు శ్రీకృష్ణదేవరాయలనాటి క్రీ.శ. 1621 నాటి శాసనంలో ప్రథమంగా మనకు "దాం బ్రహ్మేశ్వరు" డనడం ఎలా సంభవించింది. అలంపురంలోని స్వామి పేరు దాం బ్రహ్మేశ్వరుడు. శక్తి పేరు 'జోగుళాంబ'. ఏ ప్రభువుకే దక్షయజ్ఞవిధ్వంసా నంతరం సతీ శరీరాన్ని భుజంపై ధరించిన శివుడు తాండవ నృత్యం చేయగా ఆమె అంగాలు భారతదేశంలో 18 చోట్ల పడి అవి అష్టాదశ శక్తిపీఠాలైనాయని పౌరాణిక ఐతిహ్యం కాబట్టి కవి ఆ నేపథ్యాన్ని మనసులో పెట్టుకొని జోగు ళాంబా శక్తికి పూర్వనామం 'సతి' కాబట్టి సామ్యరూపిణియైన ఆ దేవితో దాం బ్రహ్మేశ్వరునికి పరిణయమైన గాథను కావ్యీకరించినాడని తలంపవచ్చును అందుకే ఈ ప్రబంధానికి కవి 'సతీ దాంబ్రహ్మేశ్వర పరిణయ'మని నామకరణం చేశాడని, దీని వెనుక పౌరాణిక ఔచిత్యమున్నదని చెప్పవచ్చును

కవికి ఈ పౌరాణిక గాథా పరిజ్ఞానం మనసులో ఉండగా, ఆయనకు పూర్వ కవుల్లో 'భాగవత పురాణాన్ని' ఆంధ్రీకరించిన పోతనపై మిక్కిలి భక్తి ఉండడం మూలంగా ఆంధ్ర భాగవతాన్ని చదువుతున్న సందర్భంలో కవికి ఈ సతీశివుల వైవాహిక గాథను ప్రబంధీకరించాలనే ప్రేరణ కలిగింది. కవికి కల్గిన ఆ ప్రేరణ ఎలాంటిదో ఆయన మాటల్లోనే విందాం.

"ఈ వృత్తాంతం (సతీశివుల వివాహం) ఒకనాడొక సుత్యుండును, బ్రహ్మ విద్యావిశారదుడును, పిన్నవయసుదైనను పరాకారుండుచు నగు పోతన కవీంద్రుండు శ్రీమద్భాగవతంబను మహాపురాణంబున చతుర్థ స్కంధంబునందు దక్షుండు తన కూతురగు సతి యను కన్యకను ఈశ్వరునకిచ్చి విస్తృతుండగు

నటవునకుం బెండ్లి చేసెనని సంక్షేప రూపంబుగ నుపన్యసించి యా వృత్తాంతంబుఁ బ్రపంచ క్రమంబునఁ జరిగియుండునని నా మనంబున నూహించి, యయ్యీశ్వరుని బాంబ్రహ్మేశ్వరునిగా భావించి, లోకంబునం దార్యజనంబుల వంతసింప నీ క్రమంబున బహుళంబుగ నీ ప్రబంధంబు భవత్కటాక్షంబున ( శ్రీకృష్ణదేవుని కటాక్షంబున) మదీయస్వాంతంబునం దోచినంత రచియించితి."
(8-166)

ఈ విధంగా కావ్యరచనకు ప్రేరణను, కథావస్తు స్వీకరణ విధానాన్ని చెప్పిన పూర్వకవులు చాల అరుదు

మన భారతీయ సంప్రదాయంలో – రామాయణం ధర్మకామాన్ని, మహాభారతం అర్థకామాన్నీ, మహాభాగవతం మోక్షాన్నీ ప్రపంచిస్తున్నాయి. కాబట్టి పోతన భాగవతాన్ని ఆంధ్రీకరించి మోక్షాన్ని కోరాడు. శాంతరస వ్యూహస్థుడైన శివుడు మోక్షప్రదాత కాబట్టి కవి సతీశివుల కల్యాణాన్ని అభివర్ణించి 'భవవిదారక'మైన శివుని 'భవ్యమోక్ష మహోన్నతి'నే కోరాడు. ఈ విధంగా పోతనకూ, ఈ కవికీ సామ్యం సిద్ధిస్తున్నది.

## శివ పురాణం - సతీశివుల వివాహ వృత్తాంతం

తన గురువు కానులవారి గురుమూర్తిశాస్త్రిగారిచే శివమంత్ర రాజాన్ని ఉపదేశం పొందిన బొడ్డివర్ల చెన్నకృష్ణకవి అష్టాదశ మహాపురాణాలలో శైవులకు పరమపవిత్రమైన శివపురాణాన్ని చూడలేదని చెప్పజాలము కదా! ఆ మహాపురాణంలో రెండవ సంహిత పేరు రుద్రసంహిత. దీనిలో ప్రథమాధ్యాయంలో సతీ సంక్షిప్త చరితము చెప్పబడినది తరువాత, దశమాధ్యాయం మొదలుకొని 41 వ అధ్యాయం వరకు 'సతీఖండ'మని పేరు ఇందులో సతీదేవి జననం మొదలుకొని దక్షాధ్వర ధ్వంసం—ఫలప్రాప్తి పర్యంతం చెప్పబడింది. చెన్నకృష్ణకవి ఈ శివపురాణంలో చెప్పబడిన—

14 వ అధ్యాయం—సతీజన్మ, బాల్యక్రీడలు
15 వ అధ్యాయం—నందావ్రతము, శివస్తుతి
16 వ అధ్యాయం—బ్రహ్మవిష్ణు కృత శివప్రార్థనము
17 వ అధ్యాయం—సతీ వర లాభము

18 వ అధ్యాయం—సతీ శివ వివాహము

19 వ అధ్యాయం—శివలీలా వర్ణనము

20 వ అధ్యాయం—సతీ వివాహ మహోత్సవం

21 వ అధ్యాయం—సతీ శివ విహారము

22 వ అధ్యాయం—వర్షాకాల వర్ణనము

23 వ అధ్యాయం—భక్తిప్రభావము.

ఇలా 14 వ అధ్యాయం — నుండి — 23 వ అధ్యాయం వరకు గల కథను గ్రహించి ప్రాబంధికమైన అష్టాదశ వర్ణనలు చేర్చి ఒక మహాప్రబంధంగా సతీ పరబ్రహ్మేశ్వరుల వివాహాన్ని కవి ఈ ప్రబంధంలో అభివర్ణించినాడని చెప్పవచ్చు.

పౌరాణిక కథ ప్రకారం శివశక్తియే తన గృహంలో ఆవిర్భవించిందని దక్షునికి తెలుసు. మన ప్రబంధంలోను దక్షుడు బ్రహ్మ చెప్పిన మాటలను స్మరించడం ఉంది. ప్రస్తుత ప్రబంధంలో వివాహానికి పూర్వమే శివుడు స్వప్న గతంగా సతికి కనిపించి అధ్యాత్మయోగాన్ని ఉపదేశించినట్లుంది. ఇది చాల గొప్ప విషయం. ఈ కల్పన ప్రబంధకవి చేయదగిన గొప్ప మార్పు ఇది. కాని శివ పురాణంలో వివాహానంతరం శివుడు సతీదేవి భక్తితత్త్వాన్ని చెప్పినట్లుంది. దీన్ని వివాహపూర్వమే తీసుకొనివచ్చి సతీదేవికి తన జన్మకారణ ధ్యేయాన్ని, ఉపాస్యాన్ని ప్రబోధించే విధంగా కవి స్వప్నంలో శివుని ముఖతః అధ్యాత్మ విద్య బోధింపజేయడం అత్యంతం ఔచితీవంతమైన మార్పుగా పరిగణించాలి. కవి దానిని చెప్పిన తీరు కూడా ఎంతో ప్రశంసావహంగా వుంది. 'పోతన'ను గురించి కవి గ్రంథాంతంలో చెప్పిన "బ్రహ్మవిద్యా విశారదత్వం" ఈ కవికి కూడ అన్వర్థ మౌతున్నది. ప్రథమాశ్వాసంలోనే కవి తన బ్రహ్మవిద్యా విశారదత్వాన్నంతా శివుని ముఖతః (తల్లియైన) సతికి బోధింపజేసి, గ్రంథాంతంలో ప్రకృతాంశంబున మరియుప్రాంతంబున 'తోచినంత' రచియించితి ననడం పోతన చెప్పిన—"విబుధవరుల వలన విన్నంత, కన్నంత

తెలియవచ్చినంత తేటపఱతు."

అనే మాటతో సంవదిస్తున్నది

ఈ కవి ఎందుకు సతీశివుల వివాహం వరకే వర్ణించి అష్టాదశ శక్తి పీఠాలను ప్రకటింపించినారనగా, కవి శివునికిగల సౌమ్య స్వరూపాన్నే శక్తికిగల సౌమ్యత్వాన్నే అభివర్ణించడం ధ్యేయంగా గలవారని స్పష్టమౌతున్నది. జోగులాంబా శక్తి మహా భయంకరమైనది కరాళమైనది. ఈ దేవీమూర్తి మిక్కిలి భయావహముగా ఉండగా శ్రీ శంకరాచార్యులు ఈ మూర్తియొక్క కొన్ని కళలు తగ్గించి పునః ప్రతిష్ఠించినారని చెబుతారు. కాబట్టి సౌమ్యమూర్తులను ఆరాధించడమనేది అద్వైత సంప్రదాయం. ఆదిశంకరుడు కాలాముఖులను, గాణపత్యులను, వామాచార విధానాన్ని రూపుమాపినవారు కాబట్టి కవి ఉగ్రస్వరూప వర్ణన, అర్చనను ప్రబంధంలో అభివర్ణించక, ఆ కథా భాగాన్ని కూడ సంక్షేపించి, వివాహానంతరం శివ శక్తులు అలంపుర క్షేత్రంలో ఏర్పడినట్లు చెప్పడంలో ఎంతో సంయమనం, పౌరాణిక కథా సంక్షిప్తీకరణం, సంప్రదాయ రహస్యవేత్తృత్వం ప్రదర్శించినా దనడం నిర్వివాదాంశం.

కవి శివమూర్తిని అలంపురంలో వెలసిన బాలబ్రహ్మేశ్వరునిగా భావించడంలో కూడ ఎంతో ఔచిత్యాన్ని, ఆంధ్ర దేశీయస్థమైన శైవక్షేత్ర మాహాత్మ్య వ్యక్తీకరణ సామర్థ్యాన్ని, అనేకమైన పేర్లు ఏకైకమైన శివతత్త్వ సూచకాలేననే పరమార్థాన్ని స్థాపించే విధంగా సమన్వయం చేయడం కనిపిస్తుంది. ఇవి కవి యొక్క లోతైన సంప్రదాయ రహస్య వేత్తృత్వాన్నేగాక పౌరాణిక పరిజ్ఞానాన్ని తేటపరుస్తున్నాయి.

ఒక ప్రబంధం మానవ జీవితాన్ని దృష్టిలో పెట్టుకొని తీర్చిదిద్దబడుతుంది. జననం - బాల్యక్రీడలు - వనవిహారాలు - యౌవనం - వివాహ ప్రయత్నాలు - వివాహం - పుత్రలాభం. ఇది సాధారణ మానవజీవితమైతే సరిపోతాయి. ఒక్కోసారి సరిపోవు కూడా. మరి దేవతా వివాహాలు మానవ వివాహాలవలె సాదృశ్యాన్ని వహించి పుత్రలాభ పర్యంతం కొనసాగితే వాటికీ వీటికీ తేడా ఏముంది? దేవతల వివాహాలు మానవ జగత్కల్యాణార్థం కోసమే జరుగుతాయని 'పుత్రప్రాప్తి' లేని సతీదేవి వివాహ వృత్తాంతాన్ని కవి ఈ ప్రబంధంలో అభివర్ణించి అలంపురంలో శివునితో శక్తిగా వెలసిన సతి జోగులాంబకు మాతగ ఈ జగత్తులోని స్త్రీ పురుషులందరూ సంతానమేనని వారి రక్షణార్థమే భువికి అవతరించిందని కవి వాచ్యంగా చెప్పక వ్యంగ్యాంతరంగా వివాహం అయిన వెంటనే అష్టాదశ శక్తి పీఠ వర్ణన చేయడంలోని ఔచిత్యమిదే. అందుకే కాళిదాసు — "జగతః పితరౌవందే పార్వతీ

పరమేశ్వరీ" అన్నారు. "ఈ జగత్తుకు తల్లిదండ్రులు సతీ చాంద్రబ్రహ్మేశ్వరులని" కవి ఈ ప్రబంధ రచన ద్వారా పాఠకునికి స్వాతంత్ర్య సందేశాన్ని అందిస్తున్నారు. సతియే హిమవంతుని కుమార్తె పార్వతిగా జన్మించి శివుని వలచి వలపించి వివాహమాడి అర్ధశరీరాన్ని పొందినది. దీనిని కాళిదాసు కుమారసంభవ కావ్యంగా సంస్కృతంలో వ్రాయగా, శ్రీనాథుడు హరవిలాసంలో దీనిని హృదయంగమంగా అనువదించాడు.

ఇలా ఒక పౌరాణిక గాథలో సగభాగాన్ని మాత్రమే గ్రహించి దాని తాత్పర్యార్థం దెబ్బ తినకుండా ప్రబంధీకరించటంలో తన సంప్రదాయ రహస్య వేత్తృత్వం ప్రదర్శించిన కవి ఎంతో ధన్యుడు.

కావ్యకథా సంగ్రహం:

ఈ కృతిని కవి ఆశ్వాసాంత గద్యల్లో మహా ప్రబంధంగా పేర్కొన్నారు. ఇది మూడాశ్వాసాల ప్రబంధం. ఆశ్వాస క్రమంగా కావ్యకథ ఇలా వుంది.

ప్రథమాశ్వాసంలో దక్షుడు తన కూతురైన సతీదేవిని శివునికిచ్చి వివాహం చేసిన కథను తెలుపమని నైమిశారణ్యంలోని మునులు సూతుని ప్రార్థిస్తారు. అప్పుడు సూతుడు మునులకు సతీ చాంద్రబ్రహ్మేశ్వరుల పరిణయం ఇలా చెప్పడం ప్రారంభించారు.

దక్ష ప్రజాపతి స్వాయంభువ మనువు కూతురైన ప్రసూతి యందు 16 మంది పుత్రికలను కని, వారిలో 13 మందిని ధర్మునికి, ఒకరిని అగ్నిహోత్రునికి మరొకరిని పితృదేవతలకు ఇచ్చి పెళ్ళి చేస్తాడు. చివరి కూతురైన సతీదేవికి శివుడు స్వప్నంలో సాక్షాత్కరించి అధ్యాత్మ, వేదాంత విషయాలను బోధించి విశ్వరూపం చూపుతాడు. సదాశివుని రూపాన్ని స్వప్నంలో చూసిన సతీదేవికి శివునిపై వలపు కలుగుతుంది.

ద్వితీయాశ్వాసంలో సతీదేవి తన స్వప్న వృత్తాంతాన్ని చెలులకు చెప్పి విరహంతో మూర్ఛపోతుంది. అప్పుడు కీరవాణి అనే చెలికత్తె ఇలా చెబుతుంది "కామరూప ధరత్వంబు, నభః సంచారంబు మహాత్ములకుదక్క ఇతరులకు గానరాకుండుట, ఏ దేశమందైన కనుంగొను శక్తి" మొదలైన విద్యలు మహా తపోధనుడైన నా తండ్రి అనుగ్రహంవల్ల నాకు తెలుసు. కాబట్టి నేను సదాశివుని జాడ తెలుసుకొని సతీదేవి వృత్తాంతం అతనికి తెలియచేస్తానని చెబుతుంది. ఈ

మాటలు విన్న చెలికత్తెలు కీరవాణికి ఆ విద్య లెలా తెలుసునని అడుగుతారు. ఆమె వారికి యిలా చెబుతుంది. "నా తండ్రియైన సుచంద్రుడు నారదుణ్ణి గూర్చి తపస్సు చేయగా, నారదుడు సంతోషించి, సుచంద్రా! నీకు ప్రేమావతివల్ల కీరవాణి అనే కుమార్తె కలుగుతుంది. ఆమె సతీ శివుల వివాహార్థమై రాయబారం జరుపుతుంది అందు కుపయుక్తమైన విద్యలు నీకు ఉపదేశిస్తాను. ఆ విద్యలు నీ ద్వారా నీ కూతురు పొందగలదు—అని చెప్పి నారదుడు ఆ విద్యలు బోధించగా నా తండ్రి నాకా విద్యలు నేర్పించినాడని" కీరవాణి చెబుతుంది. తర్వాత కీరవాణి శివుని వద్దకు రాయబారం కోసం గగనమార్గాన వెళుతుంది. చెలికత్తెలు సతీదేవికి శిశిరోపచారాలు చేస్తారు. దక్షుడు శివుని ప్రార్థించి సతీదేవి మూర్ఛను పోగొడతాడు. కీరవాణి రాయబారం ముగించి సతీదేవి వద్దకు తిరిగి వస్తుంది తన రాయబార విశేషాల్ని వివరిస్తుంది. మార్గంలో నారదు డెదురై, తన పూర్వజన్మ వృత్తాంతాన్ని తెలియజేయడం, తాను తుంగభద్రా నదిని చూసి ధర్మవిదుడనే మహాత్మునివల్ల తుంగభద్రా నదిలోని తీర్థాల్ని తెలుసుకోవడం, తాను అలంపురాన్ని దర్శించి అక్కడి బాలబ్రహ్మేశ్వరుని ఆలయానికి వెళ్ళి తాను వచ్చిన వృత్తాంతాన్ని బాలబ్రహ్మేశ్వరునికి విన్నవించడం మొదలైన వివరాల్నీ కీరవాణి సతీదేవికి చెబుతుంది

తృతీయాశ్వాసంలో దక్షుడు అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరుని వద్దకు శుభలేఖతో బ్రాహ్మణులను పంపుతాడు. సుమిత్ర, సుదేవు లనే బ్రాహ్మణులు అలంపురం నుండి దక్షుని దగ్గరకు వెళ్ళి అలంపురంలో జరిగే శుభశకునాలను దక్షునికి విన్నవిస్తారు. ఆ తర్వాత వివాహసంరంభం ప్రారంభమౌతుంది. సతీదేవి బాలబ్రహ్మేశ్వరునకు పరిణయమౌతుంది. కవి అష్టాదశ శక్తిపీఠముల వర్ణనతో కావ్యాన్ని ముగించారు. కృతికర్తయైన శ్రీకృష్ణుని ప్రశంసించారు.

కావ్య కథా కల్పనపై ప్రభావాలు :

మహాభారతంలోని నలదమయంతుల కథలో "సంగమకారణ మాత్రమైన కలహంస" అనేదన్న విషయం పురాణాలవల్ల మిక్కిలి ప్రసిద్ధమైనది. దీన్ని ఆధారంగా చేసికొని పింగళి సూరన క్రీ.శ. 16 వ శతాబ్దంలో "ప్రభావతీ ప్రద్యుమ్న"మనే ప్రబంధంలో ప్రభావతీ ప్రద్యుమ్న వృత్తాంతాన్ని కొత్తగా సృష్టించడమే కాక నల దమయంతుల కథలో కలహంస వంటి 'శుచిముఖి' పాత్రను

సృష్టించి గొప్ప కీర్తిని సంపాదించారు. ఈ ప్రభావతీ ప్రద్యుమ్నాన్ని దృష్టిలో పెట్టుకొనియే మన కవి శ్రీ దొడ్డివర్ల చెన్నకృష్ణయ్య సతీదేవికి స్వప్నంలో శివుడు సాక్షాత్కరించడం, ఆమె వలపు, విరహాన్ని ప్రాబంధిక రీతిలో తెలిపి, "శుచిముఖి"వంటి పాత్రనే "కీరవాణి" అనే చిలుక ద్వారా నిర్వహింప జేశాడు. నలదమయంతుల మధ్య హంసే కమనీయంగా రాయబారం నడిపించగా, సతీశివుల ప్రణయం పరిణయంగా, పరిణమించడానికి కీరవాణి తన వాక్చాతుర్యంతో శివుని మనస్సును తెలిసికొని సతీదేవికి విన్నవించడమే కాదు ఆమె తండ్రియైన దక్షునికి చెప్పి వివాహానికి సమ్మతింపజేసిన కార్యదక్షురాలుగా కవి చిత్రించడం ఈ ప్రబంధంలోని గొప్ప విశేషం ఈ కథావస్తుకల్పనలో -- ప్రాబంధికమైన అష్టాదశ వర్ణనల్లో చెన్నకృష్ణ కవికి పింగళి సూరన మార్గదర్శకత్వం వహించినాడని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**అష్టాదశ వర్ణనలు :**

మహాప్రబంధ మనేటప్పటికి అష్టాదశ వర్ణన లుండాలన్న సామాన్య వాక్య మొకటి అందరూ చెబుతారు. ఆ వర్ణన లేవేవి? అవి కావ్యంలో ఎందు కుండాలి? వాటి స్వరూప, ఔచిత్యా లేమి? ఈ కవి ఏయే వర్ణనల్ని మాత్రం స్వీకరించి ఏవేవి వదిలేశాడు? ఈ విషయాలు విచారింపదగినవి.

నాట్యశాస్త్రం. నాటకంలో పంచ సంధుల్ని చెప్పింది భామహుడు సర్గ బంధం మహాకావ్యమని చెప్పి అందులో మంత్ర-దూత-ప్రయాణ-ఆజి నాయకాభ్యుదయాలు పంచసంధు లన్నాడు ఆయన ననుసరించే ఆచార్యదండి కావ్యాదర్శంలో సర్గబంధంలో అష్టాదశ వర్ణన లుండాలని చెప్పాడు ప్రతాపరుద్రీయము అలాగే చెప్పగా విశ్వనాథుడు సాహిత్యదర్పణంలో, మహాకావ్యంలో ముప్పై వర్ణన లుండాలన్నాడు. ఇలా ఈ సంఖ్య పెరుగుతూపోయింది దండి చెప్పిన దానినే ప్రబంధ కవులంతా అనుసరించారు

నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనైః।
ఉద్యానసలిల క్రీడా మధుపాన రతోత్సవైః।
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః।
మంత్ర దూత ప్రయాణాజి నాయకాభ్యుదయై రపి"

—కావ్యాదర్శము 1-16, 17 శ్లో.

నంది చెప్పిన అష్టాదశ వర్ణనల్లో ఒక్క యుద్ధ, కుమారోదయ మధుపాన రతోత్సవ వర్ణనలు తప్ప తక్కిన పదునాల్గు వర్ణనలు ఈ కావ్యంలో చోటు చేసుకొన్నాయి. ఈ కథ దేవతా విషయక వివాహ వర్ణనం కాబట్టి యుద్ధప్రసక్తి లేదు. ముందే చెప్పినట్లు లోకకల్యాణార్థం శివుడు శక్తి సమేతుడగుట యిక్కడి పరమార్థం కాబట్టి మధుపాన రతోత్సవ కుమారోదయ వర్ణనం కీ కథలో తావు లేదు యుద్ధ సంబంధమైన మంత్ర, దూత, ప్రయాణ, నాయకాభ్యుదయాలు వివాహ పరంగా యిక్కడ అన్వయించబడ్డాయి. శివుడు శక్తిసమేతుడు కావడమే నాయకాభ్యుదయం. 'శివశ్శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం' అని శ్రీ శంకరులు సౌందర్యలహరిలో చెప్పారు. శివుడు శక్తి సహితుడు కాకుంటే స్వయంగా ఏమీ చేయజాలడు. శక్తికి అంతటి ప్రాధాన్యముంది. శివుడు ప్రకాశాంశ! తల్లి శక్తి విమర్శాంశ! ప్రకాశం విమర్శతో కూడినపుడే జగత్తులో చైతన్యం ఏర్పడుతుంది. లేకుంటే అది నిర్జీవ పదార్థమే! అదీ 'శక్తి' యొక్క వైశిష్ట్యం! సతీదేవి శక్తిస్వరూపిణి కావడం ఈ కావ్యేతివృత్త పరమార్థం? అని శివుని వివాహానంతరం జరిగిన కథ—కాని వివాహపూర్వం ఆమె అందరు నాయికలవలె స్వప్నంలో నాయకుని దర్శించి విరహానికి లోనై మన్మథ చంద్రాదుల దూషించి చెలికత్తెను రాయబారం పంపి శివుని వివాహమాడింది కదా! ఆ కథలో అష్టాదశ వర్ణనలు వచ్చాయి. కవి చెప్పిన కథ వివాహం వరకే! ఆ తర్వాతి కథలో ఆమె అష్టాదశ స్థానాలలో వెలసిన శక్తిస్వరూపిణి కావడం జగత్కల్యాణార్థం! అని ఆధ్యాత్మికయోగ రహస్యం? శివుడు శక్తిసమేతుడు కావడం — అన్న మాట!

ఇప్పు డీ కావ్యంలో వచ్చిన పదునాల్గు వర్ణనలు చూద్దాము. ప్రథమాశ్వాసంలో—వసంతకాల వర్ణనం, వనవిహార వర్ణనం, జలక్రీడా వర్ణనం, సూర్యాస్తమయ వర్ణనం, చంద్రోదయ, చంద్రికా వర్ణనం, చంద్ర మన్మథ సమీరణాల దూషించడం – విరహ వర్ణన, ప్రభాతకాల వర్ణనం, సూర్యోదయ వర్ణనం.

ద్వితీయాశ్వాసంలో సతీదేవి విరహంవలన మూర్ఛ పొందడం, కిరాతి దౌత్యం, అలంపురీ పట్టణ వర్ణనం.

తృతీయాశ్వాసంలో ప్రావృట్కాల వర్ణనం, దక్షుడు సతికి వివాహమంత్రాలోచనం చేయడం, అలంపురానికి బ్రాహ్మణు లిద్దరిని పంపడం, శివుడు (బ్రా

బ్రహ్మేశ్వరుడు) దక్షనగరానికి ప్రయాణమై వచ్చుట, వివాహ వర్ణనము. శివుడు సతీసహితంబుగా అంతర్గృహంబు చేరుట—ఇవి వస్తువార్త వర్ణనలు

## స్థలమాహాత్మ్య కావ్యం :

ఒక స్థలమాహాత్మ్య కావ్యానికి తీర్థం, క్షేత్రం, దైవం ఈ మూటి యొక్క ప్రశంసలు అనివార్యం. 'సతీ దాంబ్రహ్మేశ్వర పరిణయ' మనే ఈ మహా ప్రబంధంలో క్షేత్రము—అలంపురం, దైవం—జోగులాంబ రూపంలో వెలసిన శక్తి, సతీ—దాంబ్రహ్మేశ్వరుడై వెలసిన శివుడు తీర్థం—తుంగభద్రానది, దానిలోని 64 తీర్థాలు. ఇవి ధర్మవిదురనే మహాత్ముని చేత కిరవాతకి చెప్పించడంలో కూడా కవి వక్త్రౌచిత్యాన్ని పాటించారు. ఆ పట్టికలు కావ్యంలో విస్పష్టంగా చెప్పబడ్డాయి. కాబట్టి యిక్కడ చర్వితచర్వణం చేయడంలేదు ఇక, క్షేత్రమాహాత్మ్యం అష్టాదశ శక్తిపీఠాలలోనే యిమిడి వుంది. కాబట్టి కవి కావ్యాంతంలో సతీ దాంబ్రహ్మేశ్వరుల వివాహానంతరం అంతర్గృహంబు చేరిన తర్వాత "మహాశక్తి యగు ప్రకృతి అష్టాదశ నామధేయంబుల నష్టాదశ పీఠంబులందు విహారాన్ని చెప్పడంతో క్షేత్రమహాత్మ్య కావ్యం యొక్క ధ్యేయం సంపూర్ణంగా నెరవేరింది ఇది కూడ సంస్కృత మూల శ్లోకాంతో, తెలుగు వచనానువాదంతో కావ్యంలో తృతీయాశ్వాసంలో చెప్పబడడంచేత యిక్కడ పునరావృత్తి చేయడంలేదు.

## సాంఖ్య తత్త్వదర్శనం

ఈ కావ్యంలో ప్రథమాశ్వాసంలో సదాశివుడు సతీదేవికి స్వప్నంలో సాక్షాత్కరించి ఉపదేశించిన అధ్యాత్మ యోగము సాంఖ్య తత్త్వమే దీనిని కవి శ్రీమద్భాగవతంలో వ్యాసుడు, పోతనలు ప్రథమ స్కంధంలో, కర్దమ ప్రజాపతి, దేవహూతులకు పుట్టిన కపిలుడు, తన తల్లియైన దేవహూతికి ఉపదేశించిన సాంఖ్య తత్త్వం నుండి గ్రహించినట్లు చెప్పవచ్చు ఇది ప్రత్యేకించి పరిశీలించవలసిన అంశం. కవి తాత్త్విక దృష్టి కిది నిదర్శనం

ఛందః శిల్పం:

చంపూ పద్ధతిలో రచింపబడిన ఈ కావ్యంలో సాధారణంగా కవులు ప్రయోగించే ఉత్పలమాల, చంపకమాల మత్తేభం, శార్దూలం, వంటి వృత్తాలే కాక, సీసము, తేటగీతి, ఆటవెలదుల్ని కూడ విరివిగా వాడినారు మధ్యమధ్యన వచన భాగాలు పద్యాల్లో చోటు చేసుకొన్నాయి. సాధారణంగా పుష్పవరయ పద్యంలో 'రగణం'ను ప్రయోగించటం ప్రబంధ కవులకు పరిపాటి కాగా ఈ కవి ఇంద్రిదా వర్ణాన్ని 'రగణ'లో చేర్చారు. వేదాంత బోధలోను వచనాన్ని వాడటంలో ఈ కవి తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వేదాంత బోధను వచనం చక్కని వాహిక అనటంలో సందేహం లేదు. అశ్వాసాంత పద్యాల్లో సుగంధి కవిరాజ విరాజితం, మాలిని, పంచచామరం, మత్తకోకిల, తరళ, భుజంగ ప్రయాతం వంటి విశేష వృత్తాలు వాడడమేకాక సందర్భోచితంగా అయ్యవార్ల స్తుతులలో కందపద్యాష్టకం, దండకం, వివాహ సందర్భంలో 'శుభశోభనం'ను నేటి పద్ధతిలో వ్రాయటం వంటివి కవి యొక్క ఔచితీ పరిజ్ఞానానికి నిదర్శనాలు. కావ్యాంతంలో కావ్యరచనకు ప్రేరణను చెప్పటం, కృతికర్తను ప్రశంసించటం కూడ ఒక కొత్త పద్ధతిగానే చెప్పవచ్చు. శోభనవలె అంత్యాను ప్రాసలు, యమకాలు, విరివిగా వాడకపోయినా ఈ కవి రచన సరళమై, సరసమై, సుబోధకంగా ఉందని చెప్పవచ్చును.

కవి ఔచిత్య పరిజ్ఞానం - లోకజ్ఞత.

లోకజ్ఞుడైన, తన్నయవలె ఈ కవి కూడ ఈ కావ్యంలో తన 'లోకజ్ఞత'ను ప్రదర్శించి, ఔచిత్య పరిజ్ఞానాన్ని చాటినారు. ఇందులో అవాంతర కథగా శివుడు, శర్వాణికి చెప్పిన 'పురాతనమైన యితిహాసం' 'కాంచనాంగి మాంత్రికుల కథ'లో సతీదేవికి స్వప్నం వచ్చిందని, శివుడు సాక్షాత్కరించారని, ఆమె వలచిందని, విరహం పొందుతోందని చెలికత్తె వచ్చి చెప్పిన వెంటనే శివుడు దాన్ని ఒప్పుకొని వివాహ ప్రయత్నాలు చేయటం అనౌచిత్యంగా భాసిస్తుంది కాబట్టే, శివుడంతటి అంత ఇంద్రియ నిగ్రహం కలవాడు అలా చేయటం ఔచిత్యం కాదు కాబట్టి, శివునిచేత కవి ఈ అవాంతర కథను చెప్పించి శర్వాణి వాదాన్ని త్రోసి పుచ్చారు. ఆ కథలోని నీతి ఏమనగా— అతిరూపవతులగు యువతుల మనస్సులను నమ్మి సంచరించి కాముకులు కావద అరుదెంచు తాత్పర్యంబె?"

తే. గీ. మాన్య లేకఁగినఁ గాటిల్లు మానహాని
ప్రభువు లేకఁగినఁ గాటిల్లుఁ బ్రాణహాని
గానఁ జనఁగూడ దిటువంటి కార్యమునకు
వాణి నానస, విను పెట్టి వారికైన

కం. ఎక్కడి పతి యెక్కడి నీ
వెక్కడి వృత్తాంత మెవ్వ రెఱుఁగుదు రిపుడన్
నిక్కమని నీవు పల్కెడు
ముక్కువతో నమ్మఁదగదు మాకు మృగాక్షీ! (2, 166–168)

అని వినిన, "ఓ శర్వాణీ! నీ మనోభావంబుఁ దెలియుటకై యట్లు బలికితిమి గాని నీ వచనంబులు దథ్యంబులగు" నన్నాడు బాలబ్రహ్మేశ్వరుడు. వింత పతిలో నేమ నీ కార్యము. నీకు నీ కుమారు దన్న శకుంతలకు దుష్యంతు దేమి సమాధాన మిచ్చాడో, ఆ విధంగా 'సర్వజ్ఞుడై'న శివుడే 'లోకజ్ఞత' లేక ప్రవర్తిస్తే యిక సామాన్య ప్రజల మాట ఏమి? అని కవి శివుని ఉదాత్తశీలాన్ని పై అవాంతర కథ ద్వారా ప్రతిపాదించి, "నాయకుడైన శివుడు కాముకుడు కాడు. ఇంద్రియ నిగ్రహం కలవాడు" అని ఔచిత్యవంతంగా పై అవాంతర కథను శివుని ముఖతః చెప్పించినాడు.

## ఉదాత్తమైన ప్రబంధం

శివమహాదేవునికి సౌమ్య ఉన్నట్లే, శక్తికి కూడ సౌమ్య, ఉగ్రమూర్తు లున్నారు. సతీదేవి కథ ఉగ్రమూర్తి ప్రాదుర్భావానికి సంకేతం కాగా పార్వతీదేవి కథ సౌమ్యమూర్తి ప్రాదుర్భావానికి ప్రతీక! శివాలయాల్లో పార్వతితో కూడిన శివుడు సౌమ్యమూర్తి. దేవి యొక్క ఉగ్ర లేక కరాళరూపం శక్తి! అది వేరుగా దేవాలయాల్లో ఉంటుంది. అందుకే వైష్ణవులు కూడ ఉగ్రనరసింహుని ప్రహ్లాదుడు శాంతింపజేశా డంటారు. ఆ సౌమ్యమూర్తి లక్ష్మీనృసింహుడు. ఇలా దేవతా సంబంధమైన కథల్లో మానవ సంబంధమైన వివాహానంతర జీవితం వర్ణింపబడదు.

వారి వివాహం కేవలం లోకకల్యాణార్థమే. అముక్తమాల్యదలో గోదా శ్రీరంగేశుల వివాహానంతరం గర్భగృహంలో ప్రవేశించినట్లుగా, సతీ బాలబ్రహ్మేశ్వరుల కూడ వివాహానంతరం అంతర్గృహాన్ని ప్రవేశించినట్లుగా చెప్పబడింది. అంటే ఏమి? వారు తిరిగి దేవాలయంలో ప్రవేశించారన్న మాట! కాబట్టి కవి వెంటనే అష్టాదశ శక్తిపీఠ వర్ణన చేశారు. అలంపురంలో 'జోగుళాంబ' వెలసిందన్నారు. కవి ఎందుకు దక్షాధ్వరధ్వంసాదులు వర్ణించలేదంటే పోతనగారు ప్రత్యేకంగా 'వీరభద్ర విజయం' వ్రాసియుండగా తాను తిరిగి ఈ ప్రబంధంలో చర్విత చర్వణం చేయడం అనవసరమని తలచడంలో ఎంతైనా ఔచిత్యం వుంది. పైగా కవికి 'సతీ బాలబ్రహ్మేశ్వరుల పరిణయ వృత్తాంత వర్ణనమే ప్రబంధ ధ్యేయం కాబట్టి యుద్ధవిధ్వంసన కాండను, శివుని ఉగ్రమూర్తిని వర్ణించలేదు. అలాగే వివాహానంతరం సతీదేవి రూపమే కవికి ఆరాధ్యం, ఉగ్రస్వరూపిణియైన జోగుళాంబ కాదు.

# శ్రీ సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

## విషయ సూచిక

### ప్రథమాశ్వాసము


| | |
|---|---|
| ఇష్టదేవతా స్తుతి | 1 |
| పూర్వ కవి స్తుతి | 3 |
| గురు స్తుతి | 4 |
| స్వీయవంశాభివర్ణనము | 5 |
| షష్ఠ్యంతములు | 5 |
| నైమిశారణ్య వర్ణనము | 6 |
| వసంతకాల వర్ణనము | 14 |
| సతీదేవి చెలికత్తియలతోడ వనవిహారంబునకు వెళ్ళుట | 17 |
| వనవిహార వర్ణనము | 18 |
| జలక్రీడా వర్ణనము | 21 |
| సూర్యాస్తమయ వర్ణనము | 25 |
| చంద్రోదయ వర్ణనము | 28 |
| చంద్రికా వర్ణనము | 29 |
| సతీదేవి స్వప్నమందు సదాశివుని గాంచుట | 31 |
| సతీదేవికి స్వప్నమందు సదాశివుండదృశ్యయోగం బుపదేశించుట | 33 |
| సదాశివుండు సతీదేవికి సంచితకళా లక్షణం బెఱింగించుట | 34 |

సదాశివుండు సతీదేవికి భగవద్విరాడ్రూప విషయంబు చెప్పుట 36

శివుండు సతీదేవికి వ్యష్టి సమష్టిరూపంబులకు సాక్షియగు
పరబ్రహ్మము లక్షణంబులను చెప్పుట 38

సతీదేవి సదాశివుని విశ్వరూపంబునుం గని స్తుతించుట 39

సతీదేవి కోకిల చంద్ర మన్మథ సమీరణుల దూషించుట 43

ప్రభాతకాల వర్ణనము 45

సూర్యోదయ వర్ణనము 46

ఆశ్వాసాంతము 47

గద్య 48

## ద్వితీయాశ్వాసము

సూతుండు భగవంతుని ధ్యానంబు చేసి కథఁ జెప్ప నారంభించుట 49

సతీదేవి దన స్వప్నవృత్తాంతంబుఁ జెలికత్తియలకుం జెప్పి
విరహంబు నొందుట 51

సతీదేవి విరహంబున మూర్ఛనొందుట 56

కీరవాణి దా నభ్యసించిన విద్యల తెలుంగు సఖులకుం జెప్పుట 57

చెలికత్తియలు సతీదేవి వృత్తాంతంబు వశిన తెలంగించుట 61

మూర్ఛ నొందియున్న సతీదేవిని శుకుండు గాంచి చింతించుట 61

శుకుండు సఖుల విరహతాపం దానెఱిఁగిన వాక్యంబు సఖివారికిం
జెప్పుట 62

శుకుండు సదాశివుని మనంబున స్మరించి తదనుగ్రహంబున సతీదేవిని
మూర్ఛవలనం బాపుట 63

కీరవాణి సదాశివు సన్నిధి నుండి సతీదేవి దగ్గఱకు వచ్చుట 67

కీరవాణి తాను సదాశివు పాలికిం బోయి వచ్చిన వృత్తాంతంబు
నతిదేవికిం జెప్పుట 68

నభోమార్గంబున గీరవాణికి నారదుం డెదురై సంభాషించుట 70

కీరవాణికి నారదుండు పూర్వవృత్తాంతంబు చెప్పుట 71

కీరవాణి సుందరభద్రావతిం జేరుట 73

కీరవాణికి నభోమార్గంబున ధర్మవిదుండను నొక మహాపురుషుం
డెదురుగా వచ్చుట 76

కీరవాణికి ధర్మవిదుండు సుంగరభద్రయందుండు తీర్థంబుల జెప్పుట 77

కీరవాణి సుంగరభద్రావతిం గొనియాడుట 81

అలంపురి పట్టణ వర్ణనము 83

కీరవాణి చంద్రబ్రాహ్మణేశ్వరుని గృహంబునకుం బోవుట 86

కీరవాణి యొక యుపాయంబున సదాశివుని నిద్ర లేపుట 87

సదాశివుండు గీరవాణిం జూచి పలుకుట 88

కీరవాణి సదాశివుని నుతించుట 89

కీరవాణి సదాశివునితోఁ దాను వచ్చిన వృత్తాంతంబుఁ జెప్పుట 90

కీరవాణికి సదాశివుం డొక్క పురాతనంబగు నితిహాసంబుఁ జెప్పుట 92

అరుణాద్రిమను పట్టణంబున నొక మాంత్రికుండు వచ్చుట 93

చందనాంగి యను రాజకన్యక మాంత్రికుండగు బ్రాహ్మణునిం
జూచి మోహంబున్ బరితపించుట 94

మంత్రవాది యగు బ్రాహ్మణుండు మతిబోరంబున్ గాంధారాంగి
న్గూడియుండుట 96

కీరవాణి శివుని ప్రశ్నంబున కుత్తరంబు లిచ్చుట 97

సతీదేవి సదాశివ ధ్యానానందయై యుండి పుణ్యాత్ముల కవేళ దానంబులు
చేయుట 98

ఆశ్వాసాంతము 100

గద్య 100

## తృతీయాశ్వాసము

సూతుండు సర్వేశ్వరుండగు భగవంతుని స్తుతించుట 102

ప్రావృట్కాల వర్ణనము 104

దక్షుండు సతీదేవికి వివాహంబు సేయ నూహించి యుపలాలింపుచు
శాస్త్రోక్తంబులగు వివాహ లక్షణంబులు దెల్పుట 106

శిరవాణి తాను శివుని సన్నిధికిం బోయి వచ్చిన వృత్తాంతంబు
దక్షునకుం జెప్పుట 108

వసిష్ఠ కణ్వ కశ్యపాది మహామునులు దక్షుని సన్నిధికి వచ్చుట 109

దక్షుండు మహర్షులతోడ సతీ వివాహాలోచనంబు సేయుట 111

దక్షుం డలంపురంబునకు శుభలేఖాయుక్తంబుగా బ్రాహ్మణులం బంపుట 112

శుభలేఖ 112

దక్షుండు భగవంతుడగు నారాయణు నారాధించి స్తోత్రంబు సేయుట 113

పౌరజనులు దక్షనగరం బలంకరించుట 118

సుమిత్ర సుదేవులను బ్రాహ్మణు లలంపురమునుండి యేతెంచి
దక్షుని గాంచుట 118

బ్రాహ్మణు లలంపురంబునం జరుపు శుభోద్యోగాది లక్షణంబులు
దక్షునకుం జెప్పుట 119

కళానందుండు సకలదేవతాసహితుండై నారాయణుని సన్నిధికిం జనుట 121

బ్రహ్మాది దేవతలతోడ నారాయణుండు వెడలి దక్షనగరంబునకు వచ్చుట 122

సూతుండు పూర్వ పురాణ వృత్తాంతం బొకటి చెప్పుట 124

బాల బ్రహ్మేశ్వరుండు గంగాస్నానం బాచరించి స్నాతక హోమం బొనర్చుట 125

విష్ణుండు వటురూపంబున బాలబ్రహ్మేశ్వరు సన్నిధిం బొడసూపుట 1.6

సువాసినీజనులు బాలబ్రహ్మేశ్వరు నలంకరించుట 127

బాలబ్రహ్మేశ్వరుం డఖిల పరివార యుక్తుండై పెండ్లికి దక్ష నగరంబునకుం దరలిపోవుట 128

బాలబ్రహ్మేశ్వరుం డఖిల పరివార యుక్తుండై దక్షనగరోద్యానంబు ప్రవేశము 131

దక్షుం డఖిల పరివార యుక్తుండుగా సదాశివుని గల్యాణ మంటపంబునకుం దోడితెచ్చుట 134

సతీ బాలబ్రహ్మేశ్వర కల్యాణము 135

దక్షుండు సదాశివున కనేక రథ గజాశ్వముల నిచ్చుట 137

సతీ బాలబ్రహ్మేశ్వరుల కందఱుం దాము దెచ్చిన కానుకలు సమర్పించుట 139

సతీ బాలబ్రహ్మేశ్వరులం గూడి యందఱు భోజనంబు సేయుట 140

సదాశివుండు సతీసహితుండై దక్షాదులతోడ నలంపురంబునకు వచ్చుట 142

| | |
|---|---|
| కాల్బ్రహ్మేశ్వరుండు సతి సహితంబుగా సంతర్గ్రహంబున అవ్వేశించుట | 143 |
| కాల్బ్రహ్మేశ్వరుండు మదవార్థిరవ పురందరాదులతోడ సభా మంటపంబునం దాసీనుండగుట | 145 |
| సదాశివుండు నారాయణుల నభినుతించి దక్షుని మాహాత్మ్యంబెన్నుట | 145 |
| సదాశివుం డందఱకు దివ్యాంబరా భరణంబు లొసంగుట | 146 |
| సభవారలందఱుఁ గొల్వుకూటంబున సదాశివుం గొనియాడుట | 1 8 |
| కాల్బ్రహ్మేశ్వరుని యనుజ్ఞవడసి యందఱుఁ దమ తమ నివాసంబులకుం జనుట | 149 |
| మహాశక్తియగుఁ బ్రకృతి యష్టాదశ నామధేయంబుల నష్టాదశ పీఠంబులందుండు విధంబుఁ జెప్పుట | 150 |
| కృతినాయకుండగు శ్రీకృష్ణుని గ్రంథకర్త ప్రార్థించుట | 152 |
| గద్య | 155 |

ఘొడ్డిచర్ల చెన్నకృష్ణకవి ప్రణీతంబైన

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

## ప్రథమాశ్వాసము

శా. శ్రీ కాంతాకుచకుంభ లగ్నమగుచున్ చెన్నొందు కస్తూరికా
స్తోకాంకంబనురక్తిలిన్ మెఱయ సుశ్లోకుల్ నిరీక్షించి వృ
ష్ణీ కాంతామణి నా రమాసతి కరన్ ప్రీతిన్ తగన్ తాల్చె నం
చేకాంతంబున ప్రొక్కఁ గన్గొను హృషీకేశుండు నన్ ప్రోవుతన్. 1

శా. శ్రీనిర్వాణ పదంబుఁ గోరి మదిలో సేవించెదన్ భక్త లో
కానందప్రదు గోపికాజన మనోజ్ఞాకారునిన్ ధీరు వి
జ్ఞానోత్తంసుని దుష్టరాక్షస చమూ సంహార చాతుర్యునిన్
దీనాధారుని నంద నందనుని సద్విద్యాఢ్యునిన్[1] కృష్ణునిన్. 2

ఉ. హోమముల వేదముల్ మొఱయ ముందు మరచి మును ప్రజాపతుల్
నేమముతో భజింప మును ప్రకరంబు మతింప సంతత
శ్రీమహిమోన్నతిన్ తనరఁ జెల్వగు సంకమునందు భారతీ
భామఁ జెలంగ లోకములఁ బాలన సేయు విధాతఁ గొల్చెదన్. 3

ఉ. ఎవ్వఁడు సర్వకార్యముల నెల్ల జగంబున నగ్రపూజితుం
డెవ్వఁడనంత విద్యలను నింపుగ భక్తుల కిచ్చు సద్గురుం
డెవ్వఁ డమేయ విఘ్నముల వేసడగించి శుభంబు లిచ్చు వా
డెవ్వఁ డజేయుఁ డట్టి విబుధేశు గణేశు నుతింతు నెప్పుడున్. 4

చ. అరుదుగ నద్రిరాట్ తనయ సర్వ శరీరము నందుఁ దాల్చి భా
సుర శిరమందు గంగనిడి సోమునిఁ బుష్పముగా ధరించి సు

1. మూలప్రతిలో, "స, ద్విరాఢ్యు, నిన్" అని 'జగణం'బే గణ భంగం, పైగా ముద్రారాక్షసం, 'తగణం' రావలసివుంది కాబట్టి, "స; ద్విద్యాఢ్యు, నిన్" అనేది సరియైన పాఠం.

స్థిరముగ రత్నపీఠమునఁ జెల్వుగ నుండి జగంబులేలు నుం
దర భుజగేంద్ర భూషణుఁడుదారుఁడు శంభుఁడు మమ్ము నేలుతన్ 5

చ. ఇహపరలోక సౌఖ్యముల నెల్ల నొసంగెడుఁ గర్మరాశికిన్
బహుతర కారణంబగుచుఁ బ్రాజ్ఞులు మెచ్చ వఠాంత మంత్రులన్
బహుళ ధనంబులం దనిపి బంధురలీల మురారిఁ గౌఁగిటన్
విహితముగా వెలుంగు సిరి వేడుక మా కొసఁగున్ సుసంపదల్. 6

ఉ. మానుగ నక్షర స్ఫటికమాలిక వ్రేళ్ళ నమర్చి వేదశాం
శా వివహంబుఁ గొల్వఁ బలు దక్షత విద్యలకెల్ల విల్లసం
గా, నవపుష్పహారము సిగన్ దనరొంద విధాత చెంగటన్
గాన మొనర్చు భారతి సుఖంబుగ నా మది నుండు నెప్పుడున్. 7

సీ. ఘనరత్న ఖచితమౌ కర్ణకుండల కాంతి
గగనంబునకు మేలుకట్టొనర్ప
కుదురుగాఁ దీర్చిన నుదుటి కుంకుమ రేఖ
దీప్తి దిక్పతులకుఁ దేజ మొసఁగఁ
దరళమై యొప్పారు తారహార ద్యుతిఁ
జెలరేగి పుష్పవర్షంబుఁ జేయ
నధరంబుఁ గుల్కెడు మందహాసచ్ఛవి
లలితమై రేయెండ నలవరింప

విబుధకాంతలుఁ దనచుట్టు వేడ్కఁ గొలువ
ఘనతరంబుగ మందార వనమునందు
వంతసంబున విహరించు శర్వరాణి
మించు దయతోడ మమ్ము రక్షించుఁగాత! 8

మ. ఘనమై, సుందరమై, నిరంతర జగత్కల్యాణమై, భూరి స
జ్జన సేవ్యంబగు భారతంబను మహా సంతాన భూజంబునన్
వినుతింపందగు పర్వశాఖలను, జెల్వీన్ క్రీడ గావించు మో
హన తేజోనిధియైన వ్యాస శుకులన్ హర్షంబుతోఁ గొల్చెదన్. 9

## పూర్వ కవి స్తుతి

తే. గీ. లలితకాంత తరంగ సంకలిత మగుచుఁ
ప్రబల రామాయణామృత వార్ధి యందు
సంచితానందమున విహరింపుచున్నఁ
ఘను వాల్మీకి రాజహంసంబుఁ గొలుతు 10

తే. గీ. విమల గీర్వాణ భాషా ప్రవీణుఁ డగుచు
భాసురంబుగఁ గవిసార్వభౌముఁ డగుచు
మాదితంబుగ బుధలోక మాన్యుఁ డగుచు
సొంపుఁ దులకించుఁ గాళిదాసును స్మరింతు 11

సీ. రామాయణ గ్రంథరాజంబుఁ దెనుగున
విరచించినట్టి భాస్కరునిఁ బొగడి
హరిహరార్పణముగా నైదవ వేదంబు
నాచరించిన సోమయాజిఁ గొలిచి
భగవత్ప్రియంబుగా భాగవతము భక్తి
నొనరించినట్టి పోతనకు మ్రొక్కిఁ
దగనాంధ్ర కవితా పితామహుం డలసాని
పెద్దనార్యునకు సంప్రీతి నెఱఁగిఁ

ప్రౌఢ కవి మల్లనార్యునిఁ బ్రస్తుతించిఁ
భావరాజ కవీంద్రునిఁ బ్రణుతి చేసి
వరసకవి రామకృష్ణుని సంస్తుతించిఁ
మరియుఁ దక్కిన కవుల నెమ్మదిఁ దలంచి 12

తే. గీ. ఆంధ్రభాషా మనోహర హారమునకు
దివ్యరత్నంబనాఁ దగిఁ దేజ మెసఁగ
నెల్ల కవులకు నాదికవీంద్రుఁ డగుచు
ఘనత నొప్పారు నన్నయార్యుని భజింతు. 13

## గురు స్తుతి

సీ. బాల్యంబునందు నే బాస లంటగ నీక
నే తల్లిఁ గరుణను న్నాత్తి పెంచె
[1]నాటగాయంలలోద వారి దివ్వకఁ బ్రీతి
నే తల్లిఁ జదువు నా కెనయవేర్పెఁ
దగ భారతాది సద్గ్రంథ ర్థములఁ దెల్పి
యే తల్లి నన్ను వివేకిఁ జేసెఁ
జాపులోవ నతంత రూవ మేర్పరఁ జూపి
యే తల్లి నన్నుఁ బవిత్రుఁ జేసె
రాజితంబైన యమవక్కరాజముందుఁ
దవిలి వర్తింపు మమచు నే తల్లిఁ జెప్పె
నా పదంబుల బ్రమరాంబ కనుదినంబు
వందన మొనర్తు ముక్తినిఁ జెందు కొరకు. 14

మ. కరమొప్పారెడు వైష్ణవాన్వయ మహాకల్యాణ వారాశికిన్
గరిమన్ పూర్ణ శశాంకుఁడై ప్రవిలసత్కారుణ్య సంయుక్తుఁడై
పరుసన్ వ్రద్రమునంత, మాఘ ముఖ కావ్యగ్రంథ పాఠంబు నా
కరుదారన్ దగఁ జెప్పినట్టి గురు రామాచార్యులన్ గొల్చెదన్ 15

మ. ధరణిన్ కాముల పాటి వంశవన మందారంబునై, వత్పలా
భరణంబై శివ మంత్రరాజమును వత్ప్రీతిన్ కటాక్షించినన్
ధరఁ బుణ్యాత్ముఁడిగా నొవర్చిన మహాధన్యాత్ము దంచద్దయా
పరుఁడౌ సద్గురుమూర్తి శాస్త్రిల మదిన్ వర్ణింతు నక్రాంతమున్ 16

గీ. వేదశాస్త్ర పురాణార్థ వేది యగుచుఁ
బ్రబల సద్గ్రాజయోగ విరాజి యగుచు
విరువమానంద విజ్ఞాన విలయమగుచు
నొప్పు సత్య చిదానందయోగిఁ గొలుతు 17

1. వాతశాయుల తోత—అని ఉంతరరం లెప్ప.

## స్వీయ వంశాభివర్ణనము

సీ. పరమలా లొదివర్ల కాల్వయ్య సుబ్బమాం
బలకుఁ బుత్రుండనై పరగినాఁడ!
రహిఁ బెంపొందిన రంగయ్య ప్రముఖాం
బికలకు దత్తుండనై వెలసినాఁడ!
సమవమాన్ప్రౌఢి సకల భూసురులకు
నధిక భక్తుండనై యమరినాఁడ!
గురుసేవఁ గావించి కొంచెరొప్ప లక్షణ
శాస్త్రంబు భక్తితోఁ జదివినాఁడ!
బాల్యమాదిగ దేవతాభక్తిఁ గలిగి
కష్టజములఁ గరుఁ జెల్మిఁ జేసినాఁడ!
అన్న కృష్ణాఖ్య కవియందుఁ గన్నవాఁడ!
బొనఁగ నీ గ్రంథమునుఁ జేయఁ బూనినాఁడ! 18

వ. అని యివ్విధంబున నిష్టదేవతా ప్రార్థనంబునుఁ బురాతన సుకవిజన
స్తోత్రంబును, సద్గురు వందనంబును, స్వకీయ వంశాభివర్ణనంబునుం జేసి 19

## షష్ఠ్యంతములు

క. శ్రీపతికి, వసన జిత తా
రాపతికి, సువమర విజిత రాజిత రిపు గో
త్రాపతికి, రక్షితాఖిల
గోపతి కాశిక్య గోప గోగణపతికిన్ 20

క. అంతజ వాహనునకు, కో
దండ గుణారావ విసరదారిత దిగ్వ్రి
హ్మందునకు, శత్రుభీకర
తంతమునకుఁ, గురిశ శిష్టదాతాందునకున్. 21

క. శ్రీకరునకు, సకలలోక ది
వాకరునకు, యోగిరాజ వందితునకు, తా
పీకర చేలునకు, మురా
రీక దయాకునకు, నిఖిల రీతి విదునకున్. 22

క. ధీరునకు, సర్వ జగదా
ధారున కసురేంద్ర వంశదహనునకు, సుకో
ద్ధారునకు, నిఖిల సుగుణో
దారున, కసమాన విజయ దారాళునకున్. 23

క. శ్రీదునకు, వార్య జన సం
మోదునకు, నఖండ సమర మురదానవ సం
చ్ఛేదునకు, కల్మషాపహ
పాదునకు, సురేంద్ర నిఖిల పరిపాలునకున్. 24

క. శూరునకు, నందగోప కు
మారునకు, నశేష భువన మాన్యునకు, జగ
త్కారణునకు, విలస దలం
కారునకు, సమస్త గోపికాలోలునకున్. 25

వ. సమర్పణంబుగా నే నొనర్పం బూనిన సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయం
బను మహా ప్రబంధంబునకు కథాక్రమం బెట్టిదనిన. 26

## నైమిశారణ్య వర్ణనము

క. శ్రీదంబై విదళిత ముని
ఖేదంబై వేదమంత్ర కృతయజ్ఞంబై
మోదమున నరణ్యంబుల
కాదియనం దనరు నైమిశారణ్యమున్. 27

వ. అది మరియు ననంతకాంతంబులైన విజాయత మణి సముదయ ప్రభా
పుంజంబుల రవి శశాంక రుచిప్రకరంబుల నపహసించుచు మహోన్న
తంబులైన శిఖర నికరంబుల నభ్రంబు నొరయుచు నహోరాత్రంబుల
నొక్క చందంబునం దేజరిల్లు మహా పర్వతంబులును, మహా పర్వతాగ్రం
బుల వెలువడి తరతరంబులైన పాషాణంబుల నొరసి మ్రోగుచుఁ జెల్లఁ
జిందెడు బిందు బృందంబుల నెల్లయెడలం జల్లఁజేయుచు సకల జంతు
జీవనాధారంబులై నేత్రానంద కరంబులై ప్రవహించు సెలయేళ్ళును, సెల

యేళ్ళ కొంతలం బోయిగా చెంగి హారిపీ మల్లికా లతా గృహంబుల కాధార
స్తంభంబులై, దీయని రసంబులన్ జిలుకుఁ దీయ మామిళ్ళుమఁ, దీయ
మామిళ్ళ కొమ్మలన్ గ్రమ్ముఁ దొమ్మిసేసి, కిసలయంబుల వశనంబులుగా
గొని మదంబున మదనకదనంబు సలుపుచున్ బరవశంబులైనఁ గోకిల
మిథునంబులను, గోకిల మిథునంబు లొనర్చు సుస్వరంబుల కానం
దింపుచు, నవనవనిఁ దల లూచుచు నిజ భ్రమరా సరస ప్రసంగంబు
లకుఁ మెచ్చుచుఁ, గుసుమ మాలికా బద్ధంబులైనఁ గేశ ధమ్మిల్లంబు లంద
రాగంబులన్ బొరలఁ గుచ కుంభంబుల పయిన్ గదలు చిత్రహారంబుల
రోచులఁ బరంబులన్ గ్రమ్ముకొని మించు గమనంబున విహరించు విబుధ
కామినీ బృందంబులకుఁ జల్లని నీడ లొసంగు ద్రాక్ష పందిళ్ళను, ద్రాక్ష
పందిళ్ళ కిరుదెసలన్ గ్రమ్ముకొని యుమ్మ ఘుమ్మని తావుల నెల్లెడలన్
గ్రమ్మఁజేయుచు, సమ్మరంబులగు నేదఁకు బనంటుల నుండి గుబ్బ
గుబ్బున విరిసి పలుదెసల నద్భుతంబుగా బడి గొబ్బున కమ్మలకు సుబ్బ
సేయు కపుర్రంపు దిబ్బలను. కపురంపు దిబ్బల నొరసి మెల్లమెల్లన
మెలంగఁ జల్లనిఁ బిల్ల తెమ్మెరల తాకున గదలుచుఁ గెలంకుల నుండు
వేంకి లవంగ లుంగ లతాంతానంబులన్ గ్రోపపేయుచు, మరకత మయంబు
లగు సోపాన మార్గంబుల డురులుచుం దిగజారు మధురస ప్రవాహంబు
లను, తన్ప్రవాహ శీకరంబులం బొవపి రంగుమీటిన బంగారు బిళ్ళలన్
దిరస్కరించి మిసిమిగల పసిమితో దులకించు కుసుమ విసరంబులం దూగి
యాడుఁ జేమంతి తరువికరంబులను, తరువికిర పరివృతంబులై వజ్ర
వైడూర్య స్ఫటిక సోపాన దీర్ఘికాసనంబులంబు సాధ్యాదించి విజనాథులం
గూడిఁ జెన్నగు మన్ననల మన్ననంబులగు విమానంబు లెక్కి దిన్న
దిన్నగ విహరించుచు వేల్పుటన్నుల కనుంగవలకు మిరుమిట్లుఁ గొలు
పుచు, ఝుమ్మ ఝుమ్మని రొదలుపేయు గండు తుమ్మెదల దొమ్మిచే
సొలపి మెల్లనన్ గదలుచున్న యెమ్మెలగు తమ్ముల నుండి యల్లనల్లనం
దిగజారు మధురసబిందు బృందంబులన్ గలసి యమృతోపమానంబులైన
యుదకంబులం జెన్నుమీరి దర్శన మాత్రంబున సకల జంతుపాప విధ్వం
సంబు సేయు సరోవరంబులను, సరోవర తటంబుల నిలిచి పిలుగు కేళ

పీఠన్ దగు తమ మొగంబును, చెక్కులు, కన్నులు, చన్నులు, వళిం బులుఁ గతంబును, బాహువు లూరువు మొదలగు సకలావయవంబులం బాడుగాని గీంకిల నప్పుడు నొకరి నొకరు మెచ్చక గేరడ ములాడు యక్ష కిన్నర కాంతా జనంబులును, గాంతా జనముల వెంట నంటి దిట్ట బగు వైడూర్యంపు కట్టలం బని చని గన్నులకు విందొనర్చు పొన్న పొన్న గున్నల దంతలంతేరి, యచట సజెంబుగు గన్నువిల్తుని బాణమ్ముల బ్రాణమ్ములు సొమ్ములు వోప సద్వేయుల కడ్డంబు వచ్చి బిట్టరాని తమ తంబునన్ గవిసి, యప్పట్టున పమ్ము గావం దగునని బాహువుల గదియం బట్టి యిట్టట్టు జననీయక దిట్టతనంబునఁ దనదంపు పొదచుకు నెట్టుకొనిపోయి పుట్టోది దుమారంపు తిప్పలం జేర్చు నన్నజాతివిరుల నరుల్ దురంగ ించు కొప్పులం బట్టి చెక్కుటద్దంబుల ముద్దులాడుచుఁ జిత్తజక్రీడలన్ దేలు పన్నెకాండ్రును, పన్నెకాండ్రు మెచ్చ నపరిమిత సుందరంబులైన రతనంపు చరుల నగణితమ్ములగు కిమ్మతాపుల నలుదెసలన్ గ్రుమ్మరించు పేర్చు ప్రాతుల సీడల వింపు గుల్కు జంద్రకాంతపు టరుగులం గూర్చుండి మెల్లమెల్లన హస్తంబుల వీడల నమర్చి తాయా మీద నర మొద్దు కనుంగన యల్లపిల్ల గానంబులు సేయు గంధర్వ భామినీ మణులును, భామినీ మణుల కుచ కుంభ లిప్తంబులగు కుంకుమ గంధ కస్తూరికా పంకంబుల జలక్రీడా వినోద కాలంబులం బైకొంబుఁ జేసుకొని, తరళంబగుఁ బరిమళంబుల నరళంబుగ వెదజల్లుచు మణిమయంబులైన దరులం దొట్టి చల్లని పయ్యెదల తాకునన్ దురంగలించు వీచీ సముదయంబులం దివ్వు జివ్వనం దూలు కమల కువలయంబులం జొట్టి విహరించు హంస, కారండవ, బక, రథాంగాది జలవిహంగ నివహ కలరవంబుల వింపు గుల్కుచు స్నానమాత్రంబున సకల జనుల ధన్యులం జేయు పుణ్య నదీ ప్రవాహంబులును, నదీ ప్రవాహంబుల చెంతల నపరిమితంబుగా పెరిగి గొప్పలగు వాణి ముత్యంబులు గుప్పలుగా గురియుచు నెవ్వరికిన్ దోవఁద్రోవలేక నానాలతావీక పరివేష్టితంబులై గిఱ్ఱు కిఱ్ఱునం గనలు వెదురు గుములును, వెదురు గుముల నావ్రాదితంబులై యేరికిం దేరి చూడరాక మహావాయు హతిన్ మొర మొర మ్రోగుచు భయంక

రంబులైన గుహా సముదయంబులును, గుహా సముదయంబులఁ దండోప
తంతంబులై వెడలి సహజ వైరానుబంధంబు మాని సమత్వంబున నానా
మార్గంబుల సంచరింతు సింహ శరభ వ్యాఘ్ర వరాహ వేదండ ఖడ్గ భల్లూక
చమర గండక శల్య మహిష మర్కట హరిణాది మృగ సమూహంబు
లును, మృగ సమూహంబుల కెలకుల నక్కడక్కడ దండి మీర విరిసిన
పొందుఁ దొలై వనంబులన్ మంద గమనంబుల సంచరించుచు విందు వేడు
కలం బుప్పుఁడుఁ గోయు ముని కన్యకా నివహంబులును, గన్యకా నివ
హంబులు వెంటనేతేర ముద్రాశ స్తంబులగు హస్తంబుల గనక కలశంబులన్
బూని కప్పు కొప్పుల నొప్పుఁ గుల్కు పేర్పు పూదండల దండివావనల
కఱదండి గుప్పు గుప్పున వ్రాలఁ దేటి తంతంబుల రవంబులకుఁ జడి
యుడుఁ జక్కనగు కెమ్మోవుల నొక్కనవ్వు చక్కఁదనంపు తటుముల
నెక్కనక్కెంబునం పుచు పిచ్చంబిడి వదులకుం జని దమ తమ వధుల
సంధ్యావందనాది కృత్యంబుల కుదకంబులఁ దెచ్చు తాపస భార్యా సముద
యంబులును, భార్యా సముదయంబు తోడ నియమంబు లూని పరమేశ్వ
రార్పణంబుగా సకల సుకృతంబులు సలుపుచు నిత్యసంతోషంబునం
దేఁగు ముని సంఘంబులును, ముని సంఘంబులకు సుంత విరవులై
నిరంతర కుసుమఫల భరితంబులగుచు సొంపు మీఱిన జంబు జంబీ
రంబ వటాశ్వత్థ కదళీ కపిత్థ నారికేళ రసాల పనస బదరీ వకుళ
కదంబ పూగశాల ఖర్జూరాది తరు సంతాన విరాజితంబులైన యాశ్రమ
వనంబులును, ఆశ్రమ వనంబు లందుండి బున్నాగవంబు లాపి మిక్కి
టంబులగు కాంతులన్ దిక్కులెల్ల చక్కని పత్త్రపంబులన్ చందమునం
జించి పేసంబుల గ్రాసంబులుగా గొని మహానందంబున శ్రీరామ నారా
యణ మాధవ కృష్ణాది నామంబులన్ బలియించు శుక పిక శారికాది
విహంగ వ్రాతంబులును, విహంగ వ్రాతంబుల మధుర నినదంబులకు
మెచ్చుచు నాశ్రమ వృక్షమూలంబుల వెడఁగు లీలంపు బరుగులం
గూర్చుండి స్వరలాలిత్యంబులన్ దాముదు లంకరింప వేదశాస్త్ర పురాణా
ధ్యయనంబు సేయు మునికుమారులును, మునికుమార పాలితంబులై పచ్చ
రాగముల పిచ్చన్ బెరిఁగిన పసిమిగల పచ్చికల మేయుచు మల్లెంబులు
రంజిల్ల నల్ల వల్లన వట్టులెత్తి పెంగ్రమాతుల, జిగురుఁ దినుచు వత్సం

బుల తోడ నాశ్రమసమీప కాంతంబుల సంచరించు కామధేనువులును, గామధేను ప్రవర్షితాజ్య క్షీర దధ్యన్నాద్య లేహ్య చోష్యాది సమస్త పదార్థ కూటంబులైన యజ్ఞవాటంబులును, యజ్ఞవాటంబులం దేజరిల్లు కుండం బుల వెడలెడి యనంతంబులగు నాకాశంబుల దిగంతంబులన్ గ్రమ్ముచు నాఘ్రాణ మాత్రంబున సకలప్రాణి సముదయంబుల కనిమిషత్వంబు నొసంగం జాలు మాహాత్మ్యంబున సంబరంబు వెంట వెడలెడు హోమ ధూమ తతంబులును, ధూమ తతంబులు మేఘ తతంబులని సంత సంబునన్ బొదలి గొవ్వలగు పింఛంబులు విప్పి కప్పుల నొప్పు గుబ్బ- కంతంబు లల్లనల్లన నెత్తి తటిల్లతల వలె తుటుములఁ దీరి నర్తనంబులు సేయు మయూర మిథునంబులును, గలిగి శ్రీహరి వక్షంబునుం బోలె కమలాంకృతంబై, స్వర్గంబు వగిది దివ్యవాహినీ సుందరంబై, భారతంబు రీతి నర్జునకాంత రాహాళ్యంబై, భాగవతంబు వడువున శుకవాక్య బృంద మాధుర్యంబై, బ్రావృట్కాలంబుకరణి ఘనసార నికర భాసురంబై, శ్రీరామసైన్యంబు తెఱంగున సుగ్రీవ, శరభ, గవయ, భల్లూక, నాయక సంయుతంబై, కైలాసంబు చందంబున శంకరార్యాలంకృతంబై, కృష్ణ హస్తంబు పోలిక రథాంగ శ్రీముఖ మండితంబై, యాకాశంబు భంగి గురు బుధ కవి విరాజమానంబై, రామాయణంబు సొంపున బహుకాండ విసర రమ్యంబై, దినంబుగతి రవికాంతి కిరణ నికర రుచిరంబై, మహార్ణవంబు కరణి ననేక గోవాహినీ సకులంబై యొప్పు నయ్యరణ్యంబు నందు. 28

తే. గీ. జీవు నీవను భావంబు వీడఁజేసి
భేద భావంబులను వాటి మొదలఁ జెరిచి
సర్వవస్తువులను మాట సమయఁ జేసి
సన్నుగా శివుఁడను మాట సున్నఁ జేసి. 29

తే. గీ. సొరిది విజ్ఞానమున మనశ్శుద్ధిఁ జేసి
శమదమంబుల నాత్మను సమత నిల్పి
కాంచనది యంత బ్రహ్మంబుగాఁ దలంచి
మహితమగు రాజయోగ సమాధి నొందె. 30

తే.గీ. నిర్మల జ్ఞాన దృష్టిచే నేర్పుఁదనర
సకల శాస్త్ర పురాణార్థ సమితిఁ గనుచు
సచ్చిదానందమూర్తి బ్రహ్మసమున
సొంపు దళుకొత్తఁ గూర్చున్న సూతుఁ జూచి. 31

చ. అనఘులు శౌనకాది మునులచ్యుత పాదసరోజ యుగ్మసం
జనిత మరందపాన మున సమ్మదులై యుచితాసనంబులన్
అనువుగ నుండి హస్తములఁ జయ్యన మోడ్చి కథాసరక్తులై
వినయముఁ దోఁప నిట్లనిరి వేడ్క మనంబుల నందడింపగన్. 32

క. సూత! జగన్నుత! సుగుణో
పేత! పరిష్కృత సమస్త వృత్తుల పురాణ
వ్రాత! నిరంతర లోక
ఖ్యాత! బుధాళీక తాత! ఘనవాగ్జాలా!! 33

వ. మహాత్మా! వాసుదేవ ధ్యానామృతంబున మనోవికార పంకంబులన్ గడిగి వైచి ప్రశాంత చిత్తుండవై ధూమరహితంబైన వహ్ని చందంబునన్ వెలుఁగుచు భగవచ్చరితంబులగు ననేక పుణ్య పురాణ కథ లుపన్యసించుచు మమ్ము నెల్లకాలంబుఁ గృతార్థులం జేయుచున్నవాడవు. అనఘాత్మా! సర్వాంతర్యామియగు నారాయణుని కథామృతం బెంత గ్రోలినం దనివి దీఱదు గదా! ఇప్పుడొక ప్రశ్నం బాచరించెదము. సర్వలోకోత్కృష్టుం డగు దక్షుండు తన కూతురగు సతి యను కన్యకను భగవంతుండు నాత్మారాముండునగు పరమశివున కొసంగి వివాహం బొనర్చెనని యింతకు మున్నుఁ బలికితివి. తద్వివాహ క్రమంబంతయు నానతీయవలయు ననవుడు సూతుండుఁ బరమహర్ష సమేతుండై దివ్యగుణగరిష్ఠులైన యమ్మునిశ్రేష్ఠులం గనుంగొని యిట్లనియె. 34

ఉ. భూరిదయావరుల్ మహిత పుణ్యులు దివ్యమునీంద్రు లందఱో
దారతపోనిధుల్ విగత కామము లార్యులు నైన మీరలున్
గోరికఁ జేయఁ బ్రశ్నమును దీనయులార బరిష్కరింది నే
పారమశివ్ దగన్ బలుక శక్తుఁడ నౌదునె యెన్ని భంగులన్. 35

వ. అయినను నన్ను మన్నించు తలంపున మీరలిరిగినది యెట్లనిన, లోకంబున మనోహరంబగు వాక్యంబులఁ జిలుకలం గరపి మురల శుకి సంభాషింప నానందించు జనంబుల చందంబున మీ కృపావలోకంబున ధన్యుండనై చెప్పిన నన్నాసించి మద్వాక్యంబుల వినం గోరెదరు. మహాత్ములారా! విశ్వలోక సంస్తుత్యంబును, మహాపాపక్షయకరంబును, మోక్షప్రదాయకంబును, నిత్యకల్యాణంబునైన జగద్వల్లభుండగు భర్గుని కల్యాణ మహోత్సవంబుఁ గ్రమంబున మిమ్ము పావనంబుగా వివరించెద, పావనమతులై వినుండని సర్వస్వరూపకుండును, సర్వాంతర్యామియు, సర్వాధారుండును, సర్వేశ్వరుండునునైన భగవంతుని యందుఁ జిత్తంబు చేర్చి హర్షానంద మగ్నుండగుచు నిట్లని చెప్పఁదొడంగె.

సీ. ఘనుఁడు స్వాయంభువ మనువుకుఁ గూఁతురౌ
సుగుణాఢ్యయైనఁ బ్రసూతి యందు
దక్షప్రజాపతిఁ దగ పదునాఱ్వుర
విమల పుత్రికలను వెలయఁ గాంచిఁ
గ్రమముగాఁ బదమువ్వురను ధర్మునకు నిచ్చె
నగ్నిహోత్రున కొక్క యతివ నొసఁగెఁ
బ్రియముగా నొక కన్యఁ బితృదేవతల కిచ్చె
నంత నొక్కతి సతి యను లతాంగి

చిన్న తన మొంటఁ గూర్మితోఁ బెంచుచుండె
నంత నా సతి నానాటి కళిక యల్లి
తల్లిదండ్రుల యుల్లముల్ పల్లవింప
పొంగి యాడుచు నుండె నెచ్చెలులఁ గూడి 37

ఉ. సుర గరుడోరగ ప్రముఖ సుందరు లాసతి నెమ్మనంబులన్
గర మరుదంది లోకములఁ గన్గొన మిట్టి కురాంగి వందు పా
దరమునఁ బుష్పవర్షము లుదారతఁ బ్రీతిఁ గురిపించు రింపుగన్
వరగుణులార! యా సతిని వర్ణనసేయఁగ నాకు శక్యమే! 38

క. తర తళకములు నొరయఁగఁ
జరణాంచిత నూపురములు ఝుణ ఝుణ మ్రోయన్

ఉరమున మణి పతకంబులు
మెరయఁగ నిజ జననిప్రేమ మెప్పుగ నాడున్ 39

వ. మఱియు బాల్యంబు నందు 40

సీ. చెలికత్తియలఁ గూడి కలకముల్ సేసంచి
బొమ్మపెండ్లిళ్ళఁ జెప్పి పిలుఁ బోయు
భామామణుల తోరఁ బాటలఁ బాడుచుఁ
బ్రియముతో బొమ్మలపెండ్లి సేయు
పేరోగిరంబులు మెప్పుగా వండించి
చెలులకు ననురక్తి వెలయఁబెట్టు
ముద్దు గుమ్మలఁ గోల్వ ముదమొప్ప బంగారు
గొలుసుల తూగు టుయ్యాల నూగు
మెరయఁ గర్పూర గంధంబు పూసి నలఁదు
దినము నొక వింత రవణంబుఁ దివిరిదాల్చు
దల్లి పొత్తున నన్నంబుఁ దగ భుజించు
బాల్యమున నిట్లు మెలఁగు నప్పద్మనయన! 41

వ. అంత. 42

ఉ. కాలిమిఁ బాని తండ్రియగు దక్షుని సన్నిధిఁ జేరి భక్తితో
నా లలితాంగి నేర్చుమర సంచిత శాస్త్ర పురాణరాజముల్
లీలఁ బఠించి యర్థ మవలీల గ్రహించి జగంబు లెన్నగా
చాలక గాంచి సద్గుణ విశాంత నొప్పఁ జెలంగె నెంతయున్. 43

సీ. శృంగారవనములఁ జిలుక లానందింపఁ
జెంరేగి పద్యముల్ చదువుచుండుఁ
గోమరు మీరిన గండుఁ గోయిల లరుదంద
స్వరయుక్తి గానంబు సలుపుచుండు
రహిఁ గొలంకుల మందు రాజహంసలు మెచ్చ
నటనతో మెల్లన నడచుచుండు
హరిణంబు లలర బిటగుఁ జెక్కు చూపులఁ
జెలికత్తెలకుఁ భయముల్ దెలుపుచుండుఁ

దల్లిదండ్రులు బంధువు లెల్లపిల్ల
నిఖిల విద్యల నేర్పుల నెరపుచుండు
సాధుగుణ బృందముల కెల్ల సదన మవ్వఁగ
నెఱమి విహరించుచుండు నయ్యిందువదన! 44

వ. ఇట్లు జగత్కారిణియు, జగన్మోహినియు, జగన్మాతయు, జగదీశ్వరియు, జగచ్ఛక్తియునైనఁ దత్పతిం దాను సకల జనులకు నీ రూపంబున దర్శనం బొసంగి కృతార్థులం జేయు తలంపున నిఖిల కార్యదక్షుండైన దక్షుని గృహంబు నందు శుక్లపక్షంబునం గళల వృద్ధిఁ బొందు చంద్రబింబంబు చందంబున నానాటికి బాల్యకౌమారంబుల నతిక్రమించి మోహనం బగు యౌవనంబునన్ బొదలుచుండె; నయ్యెడ— 45

సీ. అరచందమామతోఁ బదునంబు లొనరించు
నరవిందముల ఠీవి నవహసించు
మహిమఁ జెన్నొందు బల్ మల్లెమొగ్గలఁ
గేరు కంఠ సౌందర్యంబుఁ జక్కఁజేయుఁ
దామరతూండ్లతోఁ దారతమ్యము మీరు
గజనిమ్మపండ్లతోఁ గలహమాడుఁ
గిసలయంబుల చెల్వుగెలిచి గుట్టుఁ బెట్టు
సరటుల పొంకంబు పడఁగఁ జేయుఁ
బలిత విటలంబు నేత్రముల్ బల్వరువయుఁ
గంఠమును బాహు యుగళంబు ఘనకుచములు
హస్త యుగ్మంబు నూరువు లధిక గరిమఁ
గొమరుఁ దులకించు యౌవన సమయమందు. 46

## వసంతకాల వర్ణనము

వ. అనంతరంబ 47

ఉ. మావులఁ బల్లవింపఁ గుసుమంబులు తావులఁ గ్రుమ్మరింప న
గ్రావములన్ విహంగ నికరంబులు రంజిల భృంగ పంక్తు లిం
పావ హెలన్ బ్రసూన రస మానఁగఁ బాంథ జనంబు లిమ్ములన్
భావజు ధాటికిన్ గలఁగఁ బ్రాపయి వచ్చె వసంతకాలమున్. 48

సీ. కమ్మవిత్తుల వాడి తద్గంధముల మించి
  తెలుపైన గిసలయంబులు దనర్చె
సిరి మద్దు కొమరుల జికిలి మఱుపులవంగ
  కుసుమ సందోహముల్ గొమరు మీరె
యల తతంతుల సువన్యంపు దర్పింపఁ
  బటువైన బింకంపు ఘటము లమరె
వరలక్ష్మి యాడుఁ బల్కెడు కంపు చెండ్లనఁ
  జొక్కు మా ఫలములుఁ జిక్కటిల్లె
ఘుమ్ము ఘుమ్మని తావులు గ్రమ్ముకొనఁగ
పెండుఁ దెలరేగి పుప్పొడుల్ విందుకొనియె
సంచితముగ నిట్టి వనాంతరముల
భాసురంబైన యా మధుమాసమందు 48

వ. మరియు దిన దిన ప్రవర్ధమానంబై యగణితంబులగు పుష్పఫల పరిమళ సముదయంబుల వనాంతంబు నిండింపుచు, నంతనంతకు సేంద్రంబులై యతిశయిల్లు మరుత్ప్రసంగంబుల నెల్లెడల నావరింపఁజేయుచు, మించు పుప్పొరిగల వింపుఁగులకు హంసతూలికా తల్పంబులఁ బన్నించి చెఱకు విలుకాని తఱుకుటమ్ముల చురుకులకు నెఱనెఱ మనంబులఁ గరంగఁ దమకంబునన్ బొదివికొని కరచరణంబులన్ గ్రాలు కంకణకటక నూపురంబులు ఘుణం ఘుణ మ్మొరయ సురతక్రీడ లాచరించు రాజదంపతుల గాత్రంబు గాత్రంబుఁ దకతక మరిగించి పుక్కిలించు బృందంబులఁ దోగం జేయుచు, వికసిత కమల కువలయ లలితంబులైన సరోవర నికరంబులం జల్లని విమల సలిలంబులఁ దేఱిల్లం జేయుచు, పదంబులూని నంతు గొందుల మందగమనం బెడఁదుచుఁ దెందంబులు బల్లటిల్ల సొటసొటలఁ బటుల గతి మిట మిటం దిరుగు విటకాంత్ర నధిక విరహజ్వరంబునన్ దూలింపుచు, సుందరంబులగు మందిరంబులన్ జెన్నొందు చంద్రకాంత వేదికలమంది వాతాయన వివరంబులైనఁ బరిమళ గంధవహ నివహంబుల వల్లన నంతరంగంబులు గలంగ విదేశగతులగు తమ పతుల కెదురు చూచుచు మన్మథవికారపుత్తూప్పులు విగుడించు మెఱుంగుబోడుల గుబ్బిగుబ్బ

లన్ దులకించు వెల యొక్కుడగు మగరాల వరుల కగ్గలంబగు వేడుక బుట్టింపుచు, చిత్రకంబుగ నరణ్యంబులన్ గాంత్రింపుచు సుబ్బరేగి సంచరించు చెబ్బులుల రబ్బు మీరినఁ బొదరింట్ల గొబ్బు గొబ్బున నాదుగం జేయుచు, నక్కజంబగు వీరు వట్టున మప్పరంబునకుఁ గుప్పించి విరపుల వారు శేకృవాటుల కుదక క్రాంతిం జేయు వెంటమావు లన్ గర్భింపుచుఁ, దరుశాలల నెమ్మిఁ గుట్కుఁ గిసలయ సముదయంబుల బారణమ్ముఁ జేసి క్రొవ్వుచున్ ఉప్పవిత్తురిఁ జివ్వల నివ్వటిల్లు మవ్వంపు కోకిల మిథునంబుల కల్లవల్లవ గళస్వర నైపుణ్యం బుత్పాదింపుచు, మప్పరంబున గొప్పలగు విమానంబుల నొప్పుఁగుట్క వేల్పు మచ్చ కంటుల కప్పుకొప్పులన్ అల్లిన విప్పుగల మల్లె పూవరుల తండంబులన్ గవకవఁ గందం జేయుచు, పెల్లుమారుల పీరల మల్లంబుల రంజిల్లు మెల్ల మెల్లన విహరించుచు, సరోవర రోధంబులన్ బాధలు తోరంపు టీరంబులనల్లనం జేరి ఇల్లని పీటి కెమ్మరల కానందించు నిర్ఝర మిథునం బుల కత్యంత విరహోద్దీపనం బొనర్చి రతులకున్ గవియింపుచు, నిట్లు లీల ఇంతు మిథున సంపర్క సౌఖ్యదంబై, యపరిమిత కిసలయ కుసుమ ఫల భరితంబులైన వనంబుల జగంబు నలంకరించి సకలలోక సుందరంబై వసంతకాలంబు విరాజమానం బయ్యె నయ్యెడ. 50

తే. గీ. అట్టి వాసంత సమయమం దక్షముఖుని
సూనుఁ గొలువంగ నా సతి సుందరాంగి
ప్రేమఁ దళుకొత్త సౌధాగ్ర సీమ నుండి
వన విహారంబు సలుపంగ వాంఛఁ దగిలి. 51

క. చేడియల తోడనంపను
లాడుచు సౌధంబుఁ డిగి యొయ్యారము మెఱయన్
వేడుకలఁ జేసి చిలుకల
జోడుల ముద్దాడి మగువ సుందరి యంతన్. 52

ఉ. కొందఱు పైడి బెత్తములఁ గొందఱుఁ బల్కుపుకంపు పేటికల్
కొందఱు విద్యుటద్దములఁ గొందఱు బంగరు తాళవృంతముల్
పొందుగ సుందరాంగు లిటుఁ బూనిఁ గెంకులఁ గొల్చి రాగ నా
చందన గంధిఁ దా వెడలెఁ జయ్యన మోదముఁ బల్లవింపఁగన్. 53

## సతీదేవి చెలికత్తియలతోడ వనవిహారంబునకు వెళ్లుట

సీ. మగరాల కమ్మల సొగసైన కిరణముల్
        చెక్కుటద్దము లందుఁ జిక్కుటల్ల
చటులాళకముఁ గూడిఁ గుటిలాలకంబులు
        నిటల భాగంబుపై నటనమాడ
రమణీయమౌక్తిక రత్నహారచ్ఛటల్
        కుచ కుచాగ్రములందు గంతులిడఁగ
మహిత కంకణ యుగ్మ మణి సమూహద్యుతుల్
        హస్త పద్మములందు నావరింపఁ

చరణనూపుర కాంతులు ధరణిఁ గప్ప
చిలుఁ గొరికిన పండు రెంగేలఁబట్టి
మంద గమనంబుతోడ సఖ్యంబు వదన
వక్షోహారంబు లదరంగఁ జనియె నపుడు. 54

వ. ఇట్లుఁ జనుచున్న సమయంబున. 55

సీ. చెలులతోఁ గలకలఁ బలుకు నా సతిఁ జూచి
        పెను శుకంబుల సొగ్గు పెంటఁ దగిలె
నెఱగత్తె నడతలఁ బిలచు నచ్చెరిఁ గనిఁ
        గోకిల వ్యూహంబు తోకఁబొడిచె
తాను కొప్పెర నొప్పుఁదేరు నాయమఁగాంచిఁ
        బసనీలి పరిగలు పైనఁగ్రమ్మె
చక్కని నడయాడు నక్కొమ్మ వీక్షించి
        కోరి యంచలు పిండుఁగూడినడచె

బిగువుఁ దన మూర్తి స్వర్ణనైల్య నటనములను
చెక్కుఁ దనయందుగని యని చెమకొనంగఁ
తొలుత బెదురఁగఁ గొలువ నవ్వువ్వు తోడఁ
గరము సంతసముతో నహంతరము సొచ్చె. 56

## వన విహార వర్ణనము

వ. ఇట్లుండ వైభవంబున నద్దాక్షాయణి మందగమనంబునఁ సుందరదన లిరు వంకల వెంబడింపఁ గరివరదు కొమరుని యొరఁపెంకిన నెమలి రాచ తెరంగున మెరయుచు మెఱుంగుఁ దురంగరింపఁ దరళంబులగు నయన రుచి వికరంబులలో దిశల నబ్బురంబుగఁ బ్రబ్బికొన, దంత మీఱిన నవదంబుల నవహసింపఁ గరాంగుళంబులఁ దెలుంగు బంగరు మించు టుంగరంబులు మగరాలఁ దళుక్కుల నపరిమితంబుగఁ దరువముదయంబుల విందుకొనఁ జొక్కమగు నంపంగి కుసుమంబును ధిక్కరింపఁ జక్కని ముక్కు తుద నిక్కియాడు బులాకి ముత్తియంపుఁ దాలఁ గమ్మ వాతెఱపై గంతులిడ, మించు కావుల గుబాళింపుదు వంప భాగంబున నల్ల నల్లన గదలఁ గీలు కంటు సందులకిందు రతనంపు చేమంతి బిళ్ళ మెఱుంగు లంబరంబు నలంకరింప, సుందమ్మలగు శ్రోత్రమ్ముల నెమ్మిఁగులుకు గుందనంపు కమ్మల విగవిగలు గండ భాగంబులఁ జిందులఁ ద్రొక్కఁ గనులరేఖ లివకాంతంబులు పవనదంతు మిసిమిగలు బాహాయుగళంబున నెసంగు బంగరు బాజుబందుల ధగద్ధగ లిరుగడల నడతెంచు పదతుల కనుంగవలకు మిరుమిట్లుఁ గొలుప నల్ల నల్లన నవియాడు సన్నవి నెన్నడు ముఁ దెమ్మెఁగులుకు విద్దంపు పసిడి యొడ్డాణంపు దీధితులొప్పొంగి గుబ్బ గుబ్బల పరిగఁచు పీఠపైఁ గప్పుకొన నంతఁబాయక మెందుకొని దండన రండని విందు చేసుకొం తెలికత్తియలు కప్పుదప్పుఁదాక్షాపింపుచుఁ, గిఱఁగంటఁగంటి పెన్నవం జారిన వన్నంపు మొగలిరేకుఁ దెమ్మ మీఱు నేతకం గరంబునం జిరజికం ద్రిప్పి యుమ్ము యుమ్మన గ్రమ్ము కొని మ్రోగు గండు తుమ్మెదల నెగయం ద్రోపుచు, వక్కళంబుగ దేవియ బట్టినదుఁ జొక్కంపు పలుకుల నెక్కువంబుగఁ జక్కెరఁదిండి మొత్తం బుల ధిక్కరింపుచు, పేదుకలు మీఱఁ దొదనేతెంచుఁ దెరియబల్లపిల్ల ప్రోదులఁ బల్లవింపంజేయు మధురస్వరంబుల దండిమెఱయు గండు కోయిలల వాకేపించుచు, మిసిమిఁగల బసిడి యందియల మ్రోత ననువ రించి నెమ్మమీఱు మిన్నలగు చిన్నది నెన్నడల నేర్పున నిరుఁగెలంకుల నల్లనల్లనన్ గదియవచ్చు కొలకరి కలుగు పులుగుల నిలువరింపుచు, చివ్వలవలె విచ్చటిల్లు మచ్చంపు మల్లె తీవియల నల్లిబిల్లియగు ద్రాక్ష

సందిళ్ళ క్రింద నింపొందు చంద్రకాంత వేదికం దాటుచున్ బోటులన్ గూడి పీటునన్ గొలువు దీరుచు, బొండు మల్లియల పందిగొని దండి మీరన్ బెరిగిన బండి గురివింద తివియలన్ గలపి మెండున నెండ(జొర నివ్వక మెల్లమెల్లనన్ బ్రవేశించు బిల్లతెమ్మెరల గలకలం గదలు కన్నె కొమ్మ గున్నల నల్లరి పిదల పల్లవల్లవ విలుచుచు, నొప్పుగులుకు పులొప్పదుల కువ్వల నొరపి గొప్పలగు పోతమ్రాకుల మూలంబులన్ బొదలు వేంకిలవంగలుంగ లతా వితానంబులన్ దదుపుచు నవిరళంబులగు బరిమళంబులన్ జిమ్మమీము బచ్చిరి కొలువల నెపలీలం దాటుచు, సురటులవలె జివ్వొందు వేడాకు టరటుల నుండి ఘుమ్ము ఘుమ్మని తావుల నలరెడునన్ గ్రుమ్మరుచు గ్రేవలన్ దొరగి పన్నె మీము కపురంపు దిన్నెల నెక్కుచు, నెయ్యంబు మెఱయ నెమ్మిలగు నిమ్మలతోడ నెయ్యంబు గులుకు దియ్యమామిళ్ళ కొమ్మలన్ గలయనల్లుకొని యయ్యన గ్రిందికి జారిన బవరంపు తీగె యుయ్యేలల నూగుచు, తొలకరి చినుకు లకు కలతుగ నంకురించిన గఱికను జారుకు చురుకున మేయుచు దట్టంబు లగు బొదరింద్ల చెంతల దిద్దతనంబున సంచరించు గన్నెలేగ గాంబుల దప్పటుల చెదరం జేయుచు, గన్నులకు విందొనర్చు పన్నెజాజుల చెంత మన్నతంబులై యగణితంబులగు గుసుమ నికరంబుల భారంబువం దూలు బొగడ ప్రోకులకు బిరబిరన్ బ్రాకుచు, విందార బొదలి దండి మెఱయు గొరమ తుమ్మెదల తంతంబుల నందటిన్ గడలుచు నధికంబు లగు మధు రసంబులన్ జిలుకు చేమంతి విరుల సువిశాల పత్రాగ్రంబులన్ గిల్లుచు, బంతంబులు మీఱ వంతులన్ బోటులు జిదిమి తెచ్చిన గుసుమ సముదయంబుల పీటునన్ దోయిటన్ బూని నిగనిగని రతనంబుల సొగసు మీఱు విమానంబుల గగనంబున మెఱుగు నపురకాంతలపై బరిమళంబుల గ్రుమ్మకొన మాటిమాటికి గొబ్బు గొబ్బున నెగజల్లుచు, బంటదాయక పెంచ వంటి పచ్చ ముద్దు గుమ్మలద్భుతం బంప విచిత్రంబు లగు దోహద విశేషంబుల ననేక తరులతా నివహంబుల బుష్పింపం జేయుచు, బటువులై పండి బిటలి బొటజొటని రసంబు లొలుకు వ్రామ గంభీర దాడిమ ఫలంబుల నందుకొని దమ్ము నమ్మి కొలుచు గొమ్మల

కమర్తిన్ దించిపెట్టుచు, ఇట్లు జగన్మోహిని యమం తోరి వసంబున నెచ్చెలులన్ మద్రియాన్ గూడి పెద్దయున్ ప్రొద్దు విహరించుచున్న సమయంబున.

సీ. నెంత! నీ కమంతో పిటుగుఱెక్కడు మెట్ట
తమ్ముల వితఁ గొవ్వఁ దెమ్మటంచు
భామ! నీ బిగి గబ్బి పాలిండ్ల కీడైన
విమ్మ వండ్లివె వేగఁ గొమ్మటంచు
దావ! నీ యధరోష్ఠ సామ్యమూనిన దొండ
పండుఁ గోయుమెర ంతనవచుఁ
దనతి! నీ కరముల తాతిఁ జెన్నొందు బిల్
కిసలయమ్ములఁ గోట గిల్లుమనుదు
వితుఁ దమలోని వరనోత్తి లెవ్వఁగ మంద
గమన లందందఁ జెంగుచుఁ గడు ముదమునఁ
బుష్ప ఫల బృందములఁ గొంచుఁ బొలుపు మిగులఁ
దరయ కద్దేవి వెనుకొని వరచుటయును 58

వ. అంతఁ గ్రమ క్రమంబున 59

సీ. వారిపైఁ బ్రసరించు వేడి యూర్పుల సోకి
గర మొప్పుఁ గమ్మ వా తెరలఁ గంద
గుబ్బ గుబ్బన గ్రమ్మి యుబ్బ పెంజెమటల
విమలంబులగుఁ గంచుకములఁ దడియ
మెండుగా వ్యాపించు నెండ తాకున కప్పు
కొప్పుల విరిదండ లొప్పు దూలి
వాయానమున నపియాను నెన్నడుముల
కుదురైన వలువలు వదలి జార
బడలి నడుగులఁ దడబడ జరతఁ బొరము
వన విహారంబు సాలించి వనజనయన
లా సతీదేవి తోరఁ బద్మాకరంబు
వరవ తేరిరి మధ్యాహ్న సమయ మందు! 60

53550

## జలక్రీడా వర్ణనము

వ. ఇట్లు వనవిహారంబునన్ బరలి యా దాక్షాయణి, యా చెలికత్తియలుం దానును జలక్రీడాసక్తలగుచు నల్ల నల్లనం జల్లని విల్లకెమ్మెరల నల్లంబుఁ జల్లవింపం జేయు సరోవరంబుఁ బ్రవేశించు నవసరంబున. 61

సీ. వదనంబు పాలిండ్లతోఁ జతఁ బూనగా లేక
దెరలి కోకంబులు దరుల గ్రాఁగె
దావం కురులతో సరిగాంచగా లేకఁ
గంటగింపుమఁదేంట్లు మింట దెదరె
కోటులవరంతో సీటొంద వాలక
పెన మరాళము లొక్క దెసకుఁ జనియె
అలవల మీగాకులతో పాటి గనలేకఁ
దరబడి కమఠంబు లడుగుఁ బట్టె
హా! యని విర్ధరాంగన లంబరమున
నుండిఁ బొగడంగ నపుడు వేసందయాన
లానవంబులఁ జిరునవ్వు లంకురింప
హెచ్చు వేడుకఁ గొలఁకులోఁ జొచ్చుటయును. 62

తే. గీ. తరుణి చిరుగర వపుడుఁ గై దండ యొసఁగ
చెలికత్తెల దీధితుల్ జదలఁ బొదల
ముదముఁ దలకొత్త నా సతీ మోహనాంగి
గరము సుందరమగు సరోవరము సొచ్చె. 63

ఉ. చెలులన్ గూడి సతీ లలామ సరసిన్ జెన్నొందఁ గ్రీడింప న
ద్దివినుండి రత్న విమాన బృందములతో నిచ్చేసి దివ్యాంగనల్
లలితోత్ఫుల్లఁ బ్రసూనరాజములఁ జక్కన్ జల్లుచున్ మింట బం
త్తులుగాఁ దీరి నుతింపుచుండి రెలమిన్ దోరంపు వాక్యంబులన్. 64

ఉ. దండిగ మ్రోగు భృంగముల తండములన్ జెవరంగఁ జోషమున్
మెండుగఁ జిల్కలుల్ దెవర మీటఁగఁ బువ్వుల పేట రాల్చుచున్
మండిత వాతజద్యుత్తరా మందగతిన్ దరులందుఁ గ్రమ్మ స
త్యంతత యాన లత్తరి విహారము సల్పిరి యక్కొలంకునన్. 65

రగడ. అప్పుడు సురవరు లద్భుత మందగఁ
గప్పు గంధులఁ గడు ప్రమదమున
గర కంకణములు ఘల్లన మ్రోయఁగఁ
దరళ హారములఁ దళుకుగ మెఱయఁగ
మురువుగ పీఠను మునుగుచుఁ దేఁటు
గర మరుదుగ భృంగముల నదల్చుచు
నొద్దిక మెఱయఁగ ముద్దులు, దీరుచుఁ
దద్దయు వేడుకఁ దమలోఁ బొంగుచు
నొండొరు లొగి వరసోత్రం బలరుచు
మెండగు జలముల మెప్పుగ నీదుచు
తగు తగు నిటు నా దండకు రమ్మని
నిగుడి పట్టి బలు పీఁచము ముంచుచుఁ
దరుణిరో! నాతోఁ దరమా? పీనవిఁ
గౌఁగిలి పట్టఁ జెక్కిళ్ళనుఁ గొరుకుచు
వేఁ జూచి నీ వేగిర మఱచెదఁ
దాళుమంచుఁ బంతంబులఁ బల్కుచుఁ
జిక్కితి విదుగో! చెలి, యెటు వోయెదుఁ
జిక్కఁగ నిలుమనిఁ జతురతఁ బల్కుచు
మెండుగ నల్లిన మిరియపు తీగెల
పండిగ మెరసెడుఁ దరులకు నీదుచుఁ
దరగలఁ గదలెడుఁ దామరపువ్వుల
మెరయు వళుంబుల పెల్లన ద్రెంచుచు
నోహో! నిలుమని మోలలు పెట్టుచు
నాహా! తగదని యర్థము నిల్పుచు
పెంయఁగ మధురస వితతులఁ జిల్కుచుఁ
గలువ పువ్వులనుఁ గడువడిఁ గోయుచుఁ
దళుకుగ మకరందంబుల గ్రోలుచుఁ
జెలువుగఁ దీగెం బెనఁ గసలింపుచుఁ
గలకంఠులు నిటుఁ గమలాకరమునఁ
బల్గు చందంబులఁ గ్రీడలఁ జరించిరి

వ. అట్టియెడ. 67

సీ. వెలంపై పేరముల్ తెలుపొందగా జల్లిఁ
   తెలుపు జల్లిన పేల వెంటఁ దోఁగి
పతులపై పద్మముల్ పరవమాడుచు పైచి
   పతుల పైచిన పద్మ తతుల మెరపి
కొలఁకుల నిండ బుక్కాపులు మెండుగఁ గుప్పఁ
   కొలఁకులఁ గుప్ప పుక్కాపుల మునిఁగిఁ
వెలసల తెల్ల బూదేవియల్ ద్రావించిఁ
   వెలస లర్పణ పేయఁ దేనెలాది

యాటల జలకేళి సలిపి యద్యంద ముఖుల
శీల విరుగడ కదుప సతీ లలాము
మేటుమధ్యంబు వెడలఁ గ్రొమ్మెఱుఁగుఁ బోలె
నా సరోవర మల్లన వసుధ వెడలె 68

వ. ఇట్లు నా సరోవరంబు వెడలి సతీదేవి సకియలం దామెయుఁ
దత్తీరంబునఁ దెచ్చు మీఱు కొన్న మ్రానుల దండ మున్నతంబగు రత
నంపుఁ దిన్నెపై నెక్కి యచ్చట. 69

తే. గీ. రంగు మీఱిన ధౌతాంబరములఁ గట్టఁ
బసిడి జలతారు రవికెలఁ బరగ దొడిగి
రత్నమయ భూషణంబుల రహిని దాల్చి
గుంతు మాగరు గంధముల్ గోర్కె నలఁది 70

వ. ఇవ్విధంబునం దెలుపుం దాను దివ్యాంబరాభరణ భూషితలై యున్నయెడ
నా సరోవరంబు నందు. 71

తే. గీ. ఆ సతీదేవి కుచవేశ్ర యాన వేళ
కంఠు కొలిన యా వీటఁ గలయ మునిఁగి
బడసె జల్లకట్టు హంస బంధుర తయంబు
సకల దుర్నార కామంకనై ల్యములు 72

క. బింబోష్ఠుల వలగద బలు
చందములన్ గొలువ నపుడు సతిఁ గూర్చుండెన్
డెందము రంజిల తారా
బృందంబుల నడుమ చంద్రబింబము పోలెన్. 73

క. అప్పుడు వారి జనయనలు
నొప్పుల కుప్పయగు సతికి నొయ్యన పేరన్
మెప్పుగఁ జేసిరి తమ తమఁ
జొప్పగు సేర్పుల తెలంగ సురుచిర భక్తిన్. 74

చ. అంగనఁ దల్లి పంప నపుఁ డావర మొక్క మహాసతీమణుల్
బంగరు పాత్రలన్ బెరుగు పాలు ఘృతంబును పాయసాన్నముల్
రంగుగ పిండివంటలు మరన్ గొని పేర్కొలు సందరింప, సు
పొంగుచు వచ్చి రప్పటికిఁ బొల్పుగ నా సతి సంతసింపగన్. 75

చ. అంతఁ బ్రసూతిఁ బంపిన పదార్థచయంబుల నంది యా సతీ
కాంత సఖీజనాళిఁ గుతుకంబునఁ గ్రొన్నెల రాచ వేడుకన్
బంతులు దీర్చి వారల కపార దయన్ భుజియింపఁ జెప్పి వి
శ్రాంత తెలంగి దాను భుజించెఁ బ్రసంగ విరాజమానయై. 76

వ. ఇట్లు నెవ్వెలంత తోడ నా సతి లతాంగి మజ్జన భోజన తాంబూలంబులఁ దృప్తి నొంది యా సరోవరంబు చెంతఁ గదలి మేఘ బృందంబు మాటున నుండి గొబ్బున బయలుదేరుఁ జంద్రరేఖ చందనంబున సన్నుతంబు వెలసి. 77

సీ. తగ విద్యుల్లతల్ ధరియించి గొండలు
 పవిత బలయ పార్శ్వములను నడువఁ
బదతులకు గొండలు ప్రైది తెత్రము బూనిఁ
 బటువేగమున దరాదరుల వేయ
నిద్దంపు ముద్దియల్ శ్రద్ధయ భక్తితో
 రమణీయముగుఁ జామరములు వీవఁ
గంకణమ్ముల మ్రోయఁ గలకంఠి యొక్కతె
 బంగారు పత్రంబుఁ బట్టి నడువ

మఱియుఁ గొందఱు చెలులాకు మడుపు లొసఁగ
పాలిండ్లవత్తు పైఁగొంగు జారు మెలఁగ
నా సతీమణి భావిసోల్లాసి యగుచు
నమలఁ గొగిరంగ నిజగృహంబునకు వచ్చె.

క. మాతు రరు దెంచెనని య
త్యాతురతఁ బ్రమోదిఁ గొందఱతిశయ శోభన్
బ్రీతి నరుదెంచె నెదురుగ
నాతక కరుణామృతాబ్ధి యల్లన కొంగన్.

చ. ఎదురుగ వచ్చు వల్లభుని నెక్కుడు భక్తి నమస్కరించి యా
పదముల కీర్తిమైన సతి దారు గృహాంబున కేగి దన్ను న
మ్మదమునఁ గొల్చు నెచ్చెలుల మాన్యత నిల్లకుఁ బోవఁబంచి మం
చద చెలయంగఁ దల్లి కద భావిల చేర్చి సుంగు దుండగన్. ౭౯

సూర్యాస్తమయ వర్ణనము

సీ. అవర దిక్కాంత కృష్ణురంగఁ జెవి
తొందుఁ బూదివ్వెఁ దాఁడిఁ బువ్వమునఁగ
సప్తాద్రి శిఖరమం దమహోంద కొదువిడ
కోకమౌ-నవతంపు కొదయుడంగ
విశ్వమోంబురి తుండి బయిలుదేరి జరంబు
మరుపువర్చిన బాధలాగ్ని యుసఁగ
విరహంబు కెగదొంద చిఱ బ్రంస్తుల మూర
వ్యరుడుఁ బూజిత రత్న కాని మునఁగ

బుష్కరం బనుఁ గొదరింటఁ గొనఁగఁ గొత్తమిఁ
బరగ దారినఁ బలు దొంద వంతవంగ
వలిల బమంటఁ దోషుదు నప్పుడు వరుత
మంబు తెలుహోంద అరుణార్క బింబమొప్పె. ౮౦

క. అంతట. ౮౧

సీ. రమణీయత( దొరంగి కమలముల్ ముకుళింప(
గని బాసి చక్రవాకములు వగల(
దరు కోటరముల( బతంగముల్ చొరబార
జారబసి గణంబులు మూర్ఛ వడ్డ(జేర(
పిన్న కోకంబుల( బడి కేళ్లు గిస్పెట్ట
చోరులు సిరి(గళ్లు చోళ్లు వెదుక
సంధ్య వార్చగ ద్విజుల్ జలతటంబుల కేగ
మందానిలంబు లింపొంద వీవ

విట విటీ జన చెరలందు వేడ్క( బొదల(
గూబలకు నాలమగునట్టి చోటు దరయ
నంబరం బెల్ల జామీకరాంబరంబు
కప్పు దనరార మార్తాండు( డస్తమించె 82

వ. అంత. 83

మ. బలవంతుండగు రాజవీధి కటి దర్పం బేర్పడన్ దుర్జనుల్
బలు దండంబుల వేచి దేశవితతిన్ బ్రాపించు చందంబునన్
జలదాప్పుంతలు గ్రుంక భూధర ధరీ జాలంబు లందుండి చీ(కటుల్
బలరన్ వెల్వడి భువనాంతరమ్ములన్ వ్యాపించె( జెంజీకటుల్. 84

ఉ. నిండిన వేడ్క రాత్రియను నీరజనేత్రి విశాలమైన బ్ర
హ్మాండ కరాబ్జ మండలిక యందునుపై యన వెల్లడిక్కులన్
దండిగ( జక్కి వస్తు సముదాయము లెవ్వియు( దోప వీక ము
ద్దండ గతిన్ జెలంగె వితతంబగు దట్టమ ముంతకంతకున్. 85

గీ. చోరులెల్లను( గుటిల సంచారులగుచు
జార పురుషులు విరహార్తి జాలి(బడుచు
ధనమునకు( జేరియు లరిమి( జెనగుచుండు
నంత గొందుల( దొంగిరా నమయ మంచు. 86

చ. పరువడి నాకసం బనెడు( బాదిమ పెంపుగ నల్లి యవ్వి భా
వరి యను మల్లికాలతిక వావిగ( బూచిన పూవులో యనన్
విరివిగ గాంతులన్ జెలంగి విశ్వంబుపై( దనరారు మింట ము
ద్రమముగ( దారకల్ పొదమె( జెన్నుగ( గన్నులకున్ బ్రియంబుగన్. 87

వ. అప్పుడు. 88

ఉ. చింతమనంబులన్ బొరయఁ జెల్వముఁ దక్కి విదేశవర్తులౌ
కాంతుల నాత్మలం దలఁచి కాయజు బాధలఁ గోర్వ జాలకం
తంతనుఁ గుందు మత్తమ మృగాక్షులఁ జేరి పరోపరంబులన్
కాంతిఁ దొలంగి పొర్చు వరిగాడ్పున స్రుక్కుచు నుండెఁ బద్మముల్. 89

సీ. మల్లెపూవుల తోడ మైత్రి సంపాదించి
కొండ మల్లెల తోడఁ గొండు చేసి
సన్న జాజుల తోడ సఖ్యంబు పాటించిఁ
జేమంతి విరులతోఁ జెలిమి సలిపి
సంపంగి విరులతోఁ సంపర్కమొనరించి
మొగలి రేకులఁ గూడి మురువుఁ జెంది
పొగడ పువ్వుల తోడఁ బొసఁగ నేస్తముఁ బూని.
మరుపొన్న విరులతో పొందిఁ గదిసి

మెల్ల విరహుల మనములఁ దల్లడిల్లఁ
గొల్లలుగఁ దావి వెదఁజల్లి యుల్లసమున
తెల్ల దిశలందు నెరపి యుత్ఫుల్ల గతుల
సల్లలిత మారుతం బపుడు వీచె. 90

వ. అనంతరంబు. 91

సీ. పొక్కుచో రతికాంత చిక్కువడ్డముఁ బాసి
దంతైన మదుని వామంబుఁ దీర్చి
నెలవంకతో పోటిఁ గుదురు కప్పుల విల్లు
మెల్లన దాలిమి మేలవించి
విరహుల హృదయముల్ వెస వ్రక్కలింపఁ దాల్
ప్రకర సంతతుల నేర్పొదవఁ బట్టిఁ
బటువుల్లు జేసి తొలుక ముద్దులుఁగుల్కఁ
జిలుక వారువముపై చెలియ నెక్కి

తెలుపు మీరిన మగరాల దీవి వంకి
దిట్టమగుఁ బట్టుదట్టిలో వట్టెఁబాచ్చి
శృంగ పిగ సంపు రవము రాబ్బొంగఁ జెలఁగ.
దర్పకుఁడుఁ జాంద వయముపై దండు వెడలె. 92

వ. అవ్వడు. 93

తే. గీ. రేపెదంగుమ గర్భీకరించినట్టి
తొలు దిగంగన పెమ్మాము తెలుపగంగఁ
గరుడు గతి మున్న చీకటి గరగి చెదరఁ
దూర్పు దిక్కున ధవళిమఁ దోచె నంత 94

## చంద్రోదయ వర్ణనము

సీ. పూర్వ దిక్సతిఁ దన పాలపైన వదుటిపై
దీర్చిన కపురంపు తిలక మనఁగఁ
ప్రాగద్రిపై మందిఁబొలోయి వంకెలఁ
బట్టిన మగరాల బంతి యనఁగఁ
తొలుపు గుబ్బలి మీదఁ బొసఁగ విర్గుఱు లెత్తుఁ
జెలుపైన యమృతంపు కలశ మనఁగఁ
దొలఁ గట్టుపై వెలుపుల తేరు విర్మించు
మెచ్చైన వటికంపు మేడ యనఁగఁ

దనరిఁ జీకటి విరియంగ ధవళరుచుల
దెసలఁ బరువఁగఁ జాంధులు పెన్ఁదవింపఁ
గమలములఁ గందఁ గువలయ సముదయములఁ
బ్రీతిఁ దనకొంద నుదయించె శీతకరుఁడు. 95

క. చందరుఁ డుదయించిన తఱి
చెందుగ వచ్చెం జకోరా సమూహముఁ గడియన్
గ్రందుకొనెఁ జాందకములు
కుందటి వడి రతికి పతుల సంప్రార్థింపన్. 96

## చంద్రికా వర్ణనము

వ. ఇత్తెఱంగున నచ్చంద్రికా సముదయం బంతకంత కతిశయించి గంధ
గజేంద్ర సంఘంబు బొగరున ననేక శాఖా సముదయంబుల నతివిరి
తంబులై ధాత్రీతలంబులకు మందవిరవులగు కాంతంబులగు వనాంతంబుల
కవాటంబులగున్ గ్రమ్మురు. పటు భయంకరంబగు గిరాతక దర్శనంబున
వదలి మిన్ను ముట్టఁ గావక పట్టదవిని మిట్టిపోవు తురంగ నికరంబు
లతువున దిక్తటంబులకున్ దుప్పుందుచు. నటించ పరాక్రమంబున నెదుర
లేక సంచరించు మృగేంద్ర నివహంబు దాటి పట్రంతన శిఖర సముదయ
విరాజమానంబులగు మహాపర్వతోపరి ప్రదేశంబులకు లంఘించుచు,
ఉద్దండ పుండరీక బృందంబుల గుంభన సంలీల ప్రసూన నికర
పరిమళ మిళితంబులై మహోజ్జ్వలం బగు నానా లతా గృహంబుల
కగ్గలంబునన్ దూరుచు, సమధిక బల సత్త్వంబగు విహగేంద్ర సందో
హంబు సురపతి ననేక గ్రహ నక్షత్ర తారకా విలసితంబగు నంబరంబు
నాక్రమించుచు, సుదావనల కాశించుచు నల్లనల్లనఁ బొవరింద్ల మణిం
గుం తేగు దర్శకర నికరంబు చొప్పున వైడూర్య గవాక్ష మార్గంబుల
మహోన్నత సౌధాంతరాళంబులన్ ప్రవేశించుచు, భగీరథ ప్రార్థనంబున
హరి జటాజూటంబు నిర్గమించి నిమ్నోన్నతంబులగు మహాదుర్గమా
రణ్యంబుల నాక్రమించి నిఖిలలోక పవిత్ర తాకర్ణ్యంబుల నెల్ల దిక్కులన్
బల్లదు ననేక మార్గంబుల నేతెంచు గంగాప్రవాహంబు చెలువున విజృం
భించి మహారాజ పట్టణ ప్రాకార గోపురాట్టాలక వ్రాతంబులన్ బూర్విక
వజ్రవైడూర్య గోమేధికాది రత్నప్రభా పుంజంబుల వైశద్యంబుఁ దేనుకొని,
రమణీయ హాటక సౌధోపరి ప్రదేశంబులన్ దల్లడి మందమారుతంబుల
కానందించుచు మల్లికా కుసుమ తల్పంబులఁ బవ్వళించి విలాసయువ లిప్త
గంధ కస్తూరికా సౌరభంబులు ఘుమ్ముమన్ గ్రమ్ముకొన సకలాలంకార
యుక్తలగు పతులన్ గలసి మన్మథక్రీడా వినోదంబులందేలు మహారాజ
పురంధ్రీ మణులగుదాగ్రంబులం దులకించు హీరహార హార కాంతులతోడ
నెయ్యంబున వియ్యంబు నొంది, కుంద బృంద నిర్ధంబులై చందనోద
కార్ద్రంబులగుఁ బల్వ చప్పరంబుల నందంబు మీఱ శయనించి రతులకుం
గ్షయ్యగోష్ఠి పతుల సైగరవరతుండురవి మెల్లన విహరించి దర్పదార

వీందంబులుఁ గరాంగుళంబుల నొత్తుచు, నంతకంతకు మోహం బతిశయిల్ల మధురరవంబు లొలుకు మృదులగాన కళావిశేషంబునం జూపు శ్రోత్రాంగ నల శ్రోత్రంబు లందమగు మగరాల చికిలి కమ్మల తళ త్తళం హత్తుకొని కర్ణాంతంబుల శోభనాది కృత్యంబులు నిర్వర్తించి నూతన గంధ మాల్యంబరా భరణ భూషితలై తాంబూలంబులు బంగరు పళ్లెరంబుల నందుకొని, పద నూపురంబులు మొరయ సోపాన మార్గంబుల నున్నత ప్రాసాదాగ్రంబుల కరుగుదెంచి తమ కంటె మున్నవచ్చి యచ్చటఁ బ్రవాళ పర్యంకంబుల మనదాసంబుల వ్రాలి నిరీక్షించు భర్తలన్ గదిసి, దరవు పేసిన పేరంబు క్షమింపుడని పదంబుల కెరగి, జయ్యనం గూర్చుండి పరస భావంబుల నంతరంగంబులన్ గరగింపుచు ఘనసారార్ద్రంబులగు కర్పూర తం తాంబూలంబులం గోరఁ, దొనాకు మడుపు లొసంగు పతివ్రతల కరకమల సముదయ చ్ఛాయలం దొంతరఁగొని, పెందలకడన్ కదలి తాంబూలహస్తులై రహస్యంబున సరిహారికా గమకంబులకు సంకేత స్థలంబులకుం జని తద్దయుఁ బ్రొద్దు బుచ్చి కర్పూర పరాగాద్భాసితంబు లగుఁ బల్లవి పాన్పుల విరహవేదనన్ బొరలుచున్న విటకార్యం నెర్పరింప వచ్చిన నన్నర వర్తినులు వారల ముఖారవిందంబులన్ గల యబ్బట వేరకఁ బరస్త్రీ సంభోగ చిహ్నంబులన్ గనుగొనుచు నెవంబున హస్తంబులం బట్టి దూపు మెఱుంగు టర్దంబుల ధగద్ధగఁ గలయ కల్లుకొని, వ్యకార్యార్థులై పరదేశంబులకుం జనిన సొగసుకాండ్రు బహూకరములకు నిజ గృహంబుల కరుదెంచి, యతి వేగంబున మజ్జన శోభనాదుల, దీర్చి సకలాభరణ భూషితలై సంతసంబునం బొదలఁ దమ కార్యంబులం దోడ్కొనిపోయి మించు టుప్పరిగెల నధిక రత్నోజ్జ్వ లంబులగు బంగరుపట్టె మంచంబులన్ దనరు మెత్తని పెజ్జలం జేర్చి చిత్తజ క్రీడలం గదిసి, గొబ్బున నయ్యెదలు తొలగించి గంతుకంబులు నదలింప బిట్టులికి కౌగిలింపకొను నమ్ముద్దు గుమ్మల మందహాస ద్యుతుల ననంగి పెనంగి, విటశ్రేష్ఠు లఖిలాలంకారంబు లూని ధనాభరణంబులు సంగ్రహించి సమ్మతరాణ పిరుతులై యతి వేగంబునం జని గృహ ద్వారంబుల నిల్చి, దమ యాగమనంబు లచ్చోటి ముద్దియలం వలనఁ దెలియఁజేయనప్పుఁ, డెదురు నరుదెంచి వార లొసంగు ధనాదులకు

పెద్పెదు, సమరక్తిన్ దోడ్కొనిపోయి రమ్య శిఖాగ్రంబులం దేఁకిల్లి హంసతూలికా తల్పంబులం జేర్చి యనంగ క్రీడం దృప్తులం జేయు వేశ్యాంగనల విటుల స్థలంబుల నేర్పు మీఱ దీర్చిన కర్పూర తిలకంబులతోఁ దులఁదూగి, మహాపర్వత శిఖరాగ్రంబులం గదంగి పెంపెక్కి తెలుంగువ వల్లసల్లన మిన మినం గాలువారు విస్తంపు చంద్రకాంతపు వీటన్ బ్రతిఫలించి, రమ్యంబులగు సరోవర తీరంబులఁ బద్మాసనస్థులై సరువార విందంబుల ముకుళించి భగవన్నామంబుఁ జపియింపుచుఁ దదేక నిష్ఠా గరిష్ఠులైన మహామునులఁ గరాంగుళంబులం జెలంగు స్ఫటిక మాలికలపై సటనంబు సల్పి గిరి ప్రాంతంబునన్ జెన్నుమీఱు వదీతీరంబులన్ బారఁ దరు కదంబంబుల నల్లుకొనిఁ బరిమళంబుల వెదజల్లుచు. విందార వికసిత మల్లికాకుసుమ నికరంబులపై నర్తమిల్లి, మదిరాపానమత్తులై యున్మత్త యోరవంబులఁ జొక్కి, పవనంబు లడివోవ సరణ్య ప్రదేశంబుల నిద్రిందు శబర కాంతా గాత్రంబుల స్వప్నపరత్వంబు నిరూపించిఁ గాంపెల్లి సడలెవల మట్పెంగి రజనీతలంబు వావరించెనో యన నెల్లెడల విక్రమించి, నిరంతర భగవచ్చరణారవింద సంస్మరణంబునం బవిత్రంబైన సత్పురుషుని హృదయంబు చందంబున వతి స్వచ్ఛతరంబై, నిఖిలవేద శాస్త్ర పురాణ గ్రంథార్థ వ్యాపకంబైన మహావిద్వాంసుని మానసంబు తెలుంగున నాచ్ఛాదిత దిక్తటంబై, సజాతీయ విజాతీయ భేదరహితంబగు స్వరాపంబుఁ గలిగి, నిష్కామకర్మానుష్ఠానంబునం బరియించి భాగవతోత్తముండైన బండితుని స్వాంతంబు వడువున, బవిత్ర పవిత్ర స్థలగతంబై మనోవాక్కాయ కర్మంబుల సర్వం బెఱుంగక దీనానాథుని జగన్నాథుగా సేవించు బరమ పతివ్రతా చిత్తంబు పోలిక పతి దార్ఢ్యంబై యుల్లసిత మధురస బిందు బృందంబుల వెల్లిఁగొలుపుఁ బ్రఫుల్ల మందహాసంబున దేఁకిల్లు విలాసిని వదనారవిందంబు రీతి జగదాహ్లాదకరంబై విజ్ఞాన విరతఅర్థంబున వజ్ఞానులంబుగఁ గామాది శత్రువర్గంబుఁ దెగటార్చి నిర్భయంబున మెలంగు సాంఖ్య యోగి చాడ్పున, సకలంద రుచినికర విదళిత ధ్వాంతంబై యజాత శత్రుత్వంబును బూజ్యంబగు సకంద రాజ్యవైభవంబున నిరంతర విరాజమానంబగు మహారాజు చందంబున వాక్రమిత

సకల దరణీమండలంబై నకలదేవతా సముదయంబుం దనుక్త్రి మనవ
రతంబు విస్తీర్ణంబుల చరియింపంబగ్ర బ్రహ్మాండంబు కల్పవృక్షంబు తిరుమ
ఘోర తృష్ణాపహారంబై గ్రామ సమూహంబులకు నిఖిల వస్తు పరిజ్ఞానం
బొసంగుచు జగద్వ్యాప్తంబై విరాజమానంబయ్యె నయ్యెడ. 97

## సతీదేవి స్వప్నమందు సదాశివునిం గాంచుట

తే. అర్ధమెడఁ జంద్రకాంత సౌధాగ్ర సీమఁ
గనకపుఁ జెలువొందు బాలఁ జప్పరమునందు
మురువుఁ దనరొత్తు నా సతీ మోహనాంగి
యంత యంతరంగ ముదిద్రఁ జెందుచుండ. 98

సీ. మిన్నేటి తరఁగల వన్నెఁగుల్కెడు జటా
తిరమున నెలరేక చనఁదనర్పఁ
గళంబు చెన్నలరారు వరకంఠంబుపై
భసిత త్రిపుండ్రంబుఁ బరిఢవిల్ల
శ్రవణద్వయము నందుఁ జెంగటఁ గుండలరుచుల్
గండస్థలము లందుఁ గ్రమ్ముకొనఁగఁ
గమ్మని కరుదైన సన్నంపు రుద్రాక్ష
మాలిక యురమందు లీలఁ బొదల

డమరు శూలాదికములు హస్తముల మెరయఁ
జారుతరమగు భసితవస్త్రములఁ దాల్చి
ముద్దుమోమున దరహాస్య మొలకలెత్త
శంకరుఁడు స్వప్నమందు సాక్షాత్కరించె. 99

వ. అప్పుడు. 100

చ. నిరుపమ సుందరాంగు, సతీమణియ పవిత్రు, దయాళు, సన్నుతా
పురుషవరేణ్యు స్వప్నమున బొల్పుగఁ గాంచి సతీలలామ దా
వెరగున మోదమున్ పొందిఁ గడుభక్తిగఁ మ్రొక్కె యనంతరంబ
కామరహితు రత్నపీఠమున సొంపుగ సన్నిధిఁజేరి యుల్లమున్, 101

క. అనఘాత్మ! నీ సుదర్శన
మను సూర్యోదయముగాదు కల్మష తమమున్
మునుకొని విరించి మనం
బున సుజ్ఞానంబు మిగులఁ బొదలఁగ జేసెన్ 102

వ. మహాత్మా! నిష్కాములై భగవదర్పణంబుగ సుకర్మంబు లాచరింపఁ గర్మయోగులగుదురు గాక. సకాములై కర్మత్యాగంబు సేసి, సజ్ఞానం బుల సంచరింపఁ గపటయోగులకు నిష్కామ ధర్మంబు నెట్లుఁ బొంద నగు? పూర్వ సంచితంబగు భాగవత సేవానుష్ఠాన విశేషంబునం జేసి మజ్జన్మ పావనంబుగా భవద్దర్శనంబు సంప్రాప్తంబయ్యె దేవా! నను శ్రేయంబుఁ గోరి యొక్క ప్రశ్నంబు సేయవలసె నిర్గుణుండై, నిరా కారుండై, నిష్కళంకుండై, నిరుపాధికుండై, దేజరిల్లు పరబ్రహ్మం బేమి కతంబున గుణాకార కళంకోపాధి సహితంబగు జగద్రూపంబు ధరియించెఁ? దద్విధం బంతయుఁ దెలియం దగుదునేని గటాక్షంబున నానతీవలయు ననవుడు దరహసిత వదనుం డగుచు నమ్మహాత్ముం డిట్లనియె 103

## సతీదేవికి స్వప్నమందు సదాశివుం డధ్యాత్మయోగం బుపదేశించుట

వ. తనకుఁ దోడెవ్వియు లేక నేకంబగు నద్వైత బ్రహ్మంబు నుబుసుపోకకు సంసారవేషంబునం గ్రీడింపఁ దలంచి స్వాంశంబున సహామాయా మయుం డైనఁ బ్రకృతి నుత్పాదించె నా ప్రకృతికి మహత్తత్త్వంబుఁ బొడమె దానికి నహంకారంబు జనియించె. నా యహంకారంబునందు శబ్దగుణకం బైన గగనంబు పుట్టె నా గగనంబునందు శబ్దస్పర్శ గుణకంబగు వాయువు నుత్పన్నంబయ్యె నా వాయువునందు శబ్దస్పర్శ రూప గుణకం బైన తేజం బుద్భవించె నా తేజంబునందు శబ్దస్పర్శ రూప రసగుణకం బైన యుదకంబుఁ గలిగె నా యుదకంబున శబ్దస్పర్శ రూప రసగంధ గుణకంబైన పృథివి సంజాతంబయ్యె నిట్లహంకార జంబులైన పంచ భూతంబు లొకటికంటె నొకటి గుణాతిశయంబున నడయాచి భగవన్ని యోగంబున నా భూతంబులైదును గ్రమంబున నొకటి యొకటి

ద్వివిధంబై దళ అంశంబులగుచునందు నైదు ముఖ్యార్థంబులయ్యె
శేషార్థంబు లైదును గ్రమంబున నొకటి యొకటి చతుష్టయంబై వింశతి
అంశంబులగుచు గ్రమక్రమంబున సమ్ముఖ్యార్థంబులం జెంది పంచీ
కరణం బయ్యెనది యెట్లనిన 104

## సదాశివుండు సతీదేవికి పంచీకరణలక్షణం బెఱింగించుట

వ. గగనంబునం దర్ధంబు జ్ఞాతృత్వంబయ్యె తచ్ఛేషార్థంబు నాలుగు భాగం
బులై గ్రమంబున గుణప్రపంచ వైశ్వానర జల భూభాగంబులం గూడి
మనోబుద్ధి చిత్తాహంకారంబులయ్యె సమీరణంబునం దర్ధంబు వ్యాన
మయ్యె. తచ్ఛేషార్థంబు నాలుగు అంశంబులై యాకాశ హుతాశన సలిల
ధరిత్రీ అంశంబులం గలసి ప్రాణాపానోదాన సమానంబులయ్యె.
వహ్నియం దర్ధంబు నయనేంద్రియంబయ్యె తచ్ఛేషార్థంబు నాలుగు
శకలంబులై వ్యోమమారుత జీవన స్థిరా శకలంబుల మిశ్రమంబై
త్వక్ఛ్రోత్ర జిహ్వ ఘ్రాణంబులయ్యె నుదకంబునం దర్ధంబు రసం
బయ్యె తచ్ఛేషార్థంబు నాలుగంశంబులై యంతరిక్ష పవన వీతిహోత్ర
క్షోణ్యంశంబుల మేళనంబై శబ్దస్పర్శ రూప గంధంబులయ్యె వసుంధర
యందర్ధంబు వాయువయ్యె తచ్ఛేషార్థంబు నాలుగు తునియలై వలిప్రమీ
రాగ్ని భువనంబుల తునియలం జేరి వాక్పాణిపాదోపస్థంబులయ్యె నిత్తెఱం
గున ముఖ్యార్థంబులు శేషార్థ అంశంబు లన్యోన్యంబు నొంద జ్ఞానేంద్రియ
పంచకంబును, కర్మేంద్రియ పంచకంబును, విషయ పంచకంబును,
వాయు పంచకంబును, నంతఃకరణ చతుష్టయంబును నై చతుర్వింం
శతి తత్త్వంబులై భగవదాజ్ఞం జేసి మహా స్థూలంబులై సకల
చరాచర వస్తు సహితంబులగు చతుర్దశ భువనంబులయ్యె. నందు
జ్ఞాతృత్వం బిరువదేనవదియై జీవతత్త్వంబై క్షేత్రజ్ఞ భావంబునం
బ్రవేశించె, నిప్పగిది భగవత్పర బ్రహ్మంబు జీవ సంజ్ఞుడై మహామాయా
స్వరూపంబగు బ్రపంచంబు నందు వ్యాపించి సర్వక్షేత్రజ్ఞ భావంబున
బ్రకృతి తోడ సంసార సౌఖ్యంబు ఘటింపదు, గావున బూర్ణుండయ్యును
వ్యష్టి భావంబునం దనకి సర్వంబు స్వాంశంబని తెలియనేరక గ్రాహ్య
గ్రాహక విరూపణంబున మెలంగుచు నల్పబుద్ధిచేత మూగు బ్రాటం

గట్టినదు మహావృక్షంబు చందంబున మాయా గుణనిబద్ధుండై యనేక శాఖాకిసలయ కుసుమ ఫలభరితంబైన వనంబున సంచరించు ఖగంబు వడువున నానంద విహారంబు సల్పుచు, నింద్రియంబుల వలన విషయ సుఖంబుల ననుభవింపుచు, నిత్యంబును స్థూల సూక్ష్మకారణ శరీరంబులన్ బూని విశ్వతైజస ప్రాజ్ఞ నామధేయుండై జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థల ననుభవించుచు, నెంత కాలంబునకుఁ ఎపిపి వనకి సుఖదుఃఖాత్మకంబగు సంసార చక్రంబునం గ్రిడింపఁబడు సుకర్మ దుష్కర్మంబు లాచరించి యుత్తమ నీచ జన్మంబులఁ బ్రారబ్ధంబు లనుభవింపుచు, గామక్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులం గూడి మిత్ర శత్రు భేద వ్యవహారంబునం బ్రవర్తింపుచుండు నది జీవవ్యష్టి భావ ప్రవర్తనంబని విని మహాదాశ్చర్యంబు నొంది రత్నపీఠంబు నలంకరించు నా పరమపురుషుని పదారవిందంబులకుఁ దన శయనారవిందంబుల సోఁక నమస్కరించి భక్తివినయంబుల దీపింప నా సతీదేవి యిట్లనియె 106

క. సృష్టిప్రకార మెల్లను
వ్యష్టిగతిన్ జీవుఁడందు వసియించుటయున్
స్పష్టంబయ్యె మహాత్మ! స
మష్టి క్రమమింకఁ దెల్పు మహిత చరిత్రా! 108

క. అజ్ఞానులైన వారల
సుజ్ఞానులఁ జేయఁ గోరి సొరిది జగములన్
ప్రాజ్ఞతఁ జరియింతురు బుధ
సౌజ్ఞుల మిము బోటు లధిక సంతస మలరన్ 107

క. సరసద్వివేక యుష్మత్
సరసం వాగమృతధార శ్రవణసుఖములన్
మురద మొదవ నెంతఁ గ్రోలిన
మదిఁ గల్గునెఁ దృప్తి వెరగు మర్త్యునకైనన్. 108

క. గురువుల మమమునఁ గొండఱు
సరుదగు వేషములఁ దాల్చి యర్థాపేక్షన్

దర నుపదేశము లొసంగుడుఁ
గరము నీ యంతు రది మిథ్యగాదె మహాత్మా! 109

తే. గీ. ఉత్తమం బగు బ్రహ్మకు నుత్తరంబు
చెప్పఁ దగుకొత్త వివరింప నీకెఁ గాక!
యిల విచారింప నితరుల కలవి యగునె?
యఖిల విజ్ఞానసార మహానుభావ! 110

క. అని యిట్లు విన్నవించిన
మనమున హర్షంబు నొంది మగువా! విను నీ
వానతించిన ప్రశ్నమునకు
సమువుగ నుత్తరము నిత్తునని యతఁ డనియెన్. 111

తే. గీ. సర్వలోక స్వరూపుఁడై వెలుఁగుచున్న
యనఘుఁ బరమాత్ము స్థూలదేహంబుఁ దెలియ
విగత కల్మషవై వేగ విమల చిత్త
శోభనంబులఁ బొందెదు సుందరాంగి! 112

## సదాశివుండు సతీదేవికి భగవద్విరాడ్రూప విధంబుఁ దెల్పుట

వ. అని పలికి సర్వాత్మకుండును, సర్వేశ్వరుండును, సర్వగురుండు నగుఁ బరమాత్ముండు దాన తాను మహానందంబున నేత్ర కమలంబులు ముకుళించి యొక్కింతఁ దడవుఁ దన విరాడ్రూపంబును దాన ధ్యానంబు సేసి క్రమ్మఱ నయనారవిందంబులు విచ్చి దన యెదుటఁ గర కిసలయంబులు ముకుళించిఁ గూర్చున్న యా సతీదేవిపై యానందబాష్ప సహితంబులగుఁ జల్లని చూడ్కులు వెల్లిఁ గొల్పి యో ప్రమదోత్తమా! పురాణపురుషుం డగు భగవంతుని విరాడ్రూపంబుఁ దెలిసి వర్ణింప మనోవాక్కుల కగోచరం బట్టైనను, నీ భక్తి వినయంబులకు మెచ్చి నీ యందలి నెయ్యంబునం దెల్పెద. నిశ్చల చిత్తంబున నాకర్ణింపుము. సవిశ్వ శరీరంబునకుఁ బాదంబు లతలంబు, గుల్ఫంబులు వితలంబు, జంఘలు, సుతలంబు, జానువులు రసాతలంబు, నూరువులు మహాతలంబు, గటిప్రదేశంబుఁ లావ

తలంబు, గుహ్యంబు, నాగలోకంబు, నాభి భూలోకంబు, ఉదరంబు భువర్లోకంబు, వక్షంబు స్వర్లోకంబు, గళంబు మహర్లోకంబు, ముఖంబు జనర్లోకంబు, భ్రూమధ్యంబు దపోలోకంబు, మస్తంబు సత్యలోకంబు, బ్రహ్మదండి మేరువు, నేత్రంబులు సోమసూర్యులు, శల్యంబులుఁ బర్వతంబులు, నాడీ సముదయంబులు నదులు, తనూరుహంబులు వృక్షంబులు, వివహంబులు, గర్భాంతరాళంబు సముద్రంబులు, వస్త్రంబులు జలదంబులుఁ బ్రాణంబులు వాయువులు, ధ్యానకాలంబులు సంధ్యలునై యొప్పార నప్పురాణ పురుషుండు సమష్టి స్థూల సూక్ష్మ కారణ శరీరంబుల విరాట్పురుష హిరణ్యగర్భ వ్యాకృత నామధేయుండగుం ధరియించి సకల భువన స్థూల సూక్ష్మ ప్రాణి సముదాయాంతరంగంబుల వ్యష్టి భావంబున మనస్సహితుండై జీవుం డనంబడుచు జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థానుభవంబుల నయ్యైకాలంబుల సర్వవ్యాపక మనోయుక్తుండై యొక్కరుఁడ నెఱుంగుము, ఇట్లు సర్వక్షేత్రజ్ఞ భావంబున సర్వేంద్రియార్థంబుల దన యంతరంగంబున నాత్మారాముండై యనంత రూపంబునం దేజరిల్లు నమ్మహాపురుషుని ముఖంబున బ్రాహ్మణులు, బాహువుల క్షత్రియులు, ఊరుల వైశ్యులు, పాదంబుల శూద్రులు జన్మించి వర్ణాశ్రమ ధర్మంబులం బ్రవర్తిల్లి, [illegible] ద్రిగుణాత్మకంబైన ప్రకృతి సహితంబగు సృష్టి సమష్టి దేహప్రకారంబులు యని చెప్పి మరియు నిట్లనియె 113

ఆ. వె. ప్రకృతి సహితుఁడయ్యుఁ బ్రకృతిని బొరయక
సరిని మర్త్య కపుల దశము కదియఁ
దేజరిల్లుచుండుఁ దెలియని వారలఁ
బొందె నంద్రుఁ గానిఁ బొందఁ డతఁడు 114

తే. గీ. పరిస యోగుల కెల్ల సమాప్యుఁ డగుచు
సరయు నింధనముల నుండు నగ్ని వోలె
భూత సంతతులందు సంపూర్ణుఁ డగుచు
వెలుఁగు నా బ్రహ్మ మెటులకేఁ దెలియఁ దరమ. 115

## సదాశివుండు సతీదేవికి వ్యష్టి సమష్టి భావంబులకు సాక్షియగు పరబ్రహ్మ లక్షణంబుఁ దెల్పుట

సీ. జల కుంభములఁ దోచు సూర్యాంశబింబములకు
సంలికంబుగఁ దాన సాక్షి యగుచు
వెలుఁగు మార్తాండుని విధమున వ్యష్టి స
మష్టి వర్తనమున మాయ యందుఁ
బరగఁ దోచెడుఁ దన ప్రతిబింబముల కెల్ల
సాక్షియై యానంద సహితుఁ డగుచు
నిరుపమాకారుఁడై నిఖిల సంసేవ్యుఁడై
నిర్గుణ బ్రహ్మమై నిత్యుఁ డగుచు
నొక్కపరి సర్వజగముల నుక్కడంచు
నొక్కతరి జగము లన్నిటి నొనరఁజేయు
నొక్కవేళ సమబుద్ధి నూరకుండు
నెటుల వలసిన నా దేవుఁ డటుల నుండు. 116

క. ఆ బ్రహ్మమె పరమేష్ఠియు
నా బ్రహ్మమె కేశవుండు శివుం డింద్రుం
డా బ్రహ్మమె జగమెల్లను
నా బ్రహ్మమె యంతకంటె సవ్యము గందే! 117

తే. గీ. ఇట్టి యోగంబుఁ దెలిపి మునీంద్రు లెపుడు
నిశ్చల బ్రహ్మ నిష్ఠులై నేర్పు దనర
ప్రకృతి సుఖదుఃఖములఁ బాసి పరమ సౌఖ్య
కారణంబగు మోక్షంబుఁగందు రబల! 118

వ. అని పలికి యప్పరమేశ్వరుండు మరియు నిట్లనియె. సర్వ తత్త్వాత్మకంబై, సర్వవికారమయంబై చరాచర స్వరూపకంబైన జగత్తు క్షేత్రంబనంబడు, నా క్షేత్రంబు నీవ కావే! దృశ్యంబు గాక సవర భాగంబున నాధారించి ముకురంబునఁ జిత్ర కళల వెలుంగఁజేయు వస్తురసంబు దంపంబున నా క్షేత్రంబునందు సంబంధ భావంబునం గలయ వ్యాపించి

ద్రష్టనై సృష్ట్యంతఁ గాక సమృత ప్రకారంబుల దాని దేజరిల్లం జేయు క్షేత్రజ్ఞుండ నేన కానే! యని తాదాత్మ్య భావం బుపదేశించి, దన విశ్వరూపం బా సతీరత్నంబునకుఁ గను పఱచం దలంచి యాక్షణంబు దివ్యదృష్టి యొసంగి విలోకింపు మనవుఁడు నమ్మగువ చరాచర సహితం బగు బ్రహ్మాండంబు లమ్మహాదేవునందుఁ గనుంగొని మహదాశ్చర్య భయ సంతోషంబులు మనంబున బెనంగొనఁ గనుంగొన మోడ్ప్ర యాంతర్యంబున నమ్మహామూర్తిని దర్శించుచుఁ గొంతవడికి నానంద బాష్పంబులుఁ జిరిగొన నేత్రంబులు విచ్చి మహాప్రకృతిఁ గావున ధైర్యం బొక్కింత యవలంబించి నిటల తట ఘటిత కరాంజలియై గద్గద కంఠంబున నిట్లని స్తుతియించె. 119

## సతీదేవి సదాశివుని విశ్వరూపంబును గని స్తుతించుట

సీ. జయ సర్వలోకేశ! జయ శాశ్వతానంద!
జయ దీన మందార! శరణు! శరణు!!
జయ విశ్వలక్షణ! జయవిశ్వ కల్యాణ!
జయ భక్త నిర్వాణ! శరణు! శరణు!!
జయ రమ్యగుణధామ! జయ కల్మషవిరామ!
జయపావన సునామ! శరణు! శరణు!!
జయ శ్రీ మహాదేవ! జయకోటి రవితేజ!
జయ విశ్వరూపక! శరణు! శరణు!!

జయ నిరంకుశ శుభకర శరణు! శరణు!!
జయ సురార్చిత పాదాబ్జ శరణు! శరణు!!
జయ కృపాయుత పాథోధి శరణు! శరణు!!
జయ మహా తాపసారాధ్య శరణు! శరణు!! 120

క. బహు శిరములు బహు కరములు
బహు పదములు బహు ముఖములు బహు నేత్రంబుల్
బహు జగములు బహు తరముగ
బహు వింతగఁ దోచె నీదు భవ్యతమవునన్. 121

క. ఔదుంబర తరువున నా
హ్లాదంబుగ నెందు ఫలచయంబుల పగిదిన్
శ్రీదంబగు నీ తనువున
మోదమున నజాండ పంక్తి మనుకొని వెలిగెన్. 122

క. ఓయనఘ! చిత్తగింపుము
నేయేటికి సకలలోక వితతుల నరునన్
నీ యందు జనన మొందును
నీ యందు వసించుచుండు నీయందడగున్. 123

క. లోకంబుల నీ వుందువు
లోకంబులు నిన్ను బొంది లోంత వెలుగున్
శ్రీకర నీ మహిమోన్నతి
ప్రాకటముగ నెన్నఁ బద్మభవునకు వశమే! 124

తే. గీ. భూరి తేజోమయం బయిఁ బూర్ణమగుచుఁ
దేజరిల్లెడు నీ విశ్వ దేహమునకు
నాది మధ్యాంతములు గాన నలవియగునె
సచ్చిదానంద మయమూర్తి సాధు కీర్తి. 125

క. ఘోరితపో నియమంబుల
నారసి బొందంగ రాని యఖిలాత్మకమౌ
నీ రూపము గని ఘోరా
కార భవాంభోధి దాటగంటి మహాత్మా! 126

వ అని యిట్లభినుతించి యా సతీలలామ మరియు నిట్లనియె. మహా తేజోనిధీ! యనేక బ్రహ్మాండాశ్రయంబైన భవద్విశ్వ శరీరంబునందు దేవయక్ష కిన్నరగంధర్వ సిద్ధ విద్యాధరాదు లధిక భక్తి వినయంబుల నొక్కచాయనుండి నిన్ను నానావిధంబుల స్తోత్రంబు చేయుచున్న వారింద్రాగ్ని యమ వరుణాష్టదిక్పాలకు లనేక విధ్ధర సహితులై పరిశుద్ధ సముద్ధర తిండివాల కాలాద్యాయుధంబులు ధరియించి యొక్క పీను ద్వదాజ్ఞా బద్ధులై కృత్యాకృత్యంబులు సేయుచున్నవారు. మహా

యోగీంద్రులు యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధ్యష్టాంగంబుల తోడ వీరాసన, స్వస్తికాసన, పద్మాసన, యోగాసన, కూర్మాసన, భద్రాసన, సిద్ధాసన, సింహాసనంబుల నుండి విమ్ము మనః కమలంబుల విచ్చి విశ్వంభరై యొక్క భాగంబున ధ్యానంబు చేయుచున్నవారు, బ్రహ్మణులు దర్భాంబరంబులు ధరియించి యొక్క యోరన్ గూర్చుండి యజ్ఞ సూత్రంబు లంగుష్ఠంబులం జట్టుచు దనేక విధులై వేద శాస్త్రార్థ్యయనంబు చేయుచున్నవారు, దానవనాయకు లధిక సైన్యసమేతులై బలాక్రమంబున సకలాయుధంబుల కాంతులు నేత్రంబులకుం మిరుమిట్లు గొలుప నొక్కవంక నాదిత్యులపై మసవణంపు చున్నవారు. యాజక బృందంబు లగ్నులం బ్రజ్వలింపఁ జేయఁ దమ తమ కార్యలతోడ నేమంబులూని మహామునీంద్రు లొక్క దండనుండి భవత్సమర్పణంబుగా ననేక యజ్ఞకర్మంబు లాచరించుచున్నవారు. మహా సంపద్యుక్తులై బుణ్య పురుషునేకులఁ గల్ప వృక్షంబుల చందంబున నొక్క చెంతనుండి బ్రాహ్మణ సముదయంబుల విరతాన్న దానంబుల నమపుచున్నవారు. ఖేచరులు సకలాలంకారంబులూని ప్రధానహితులై రత్నమణి స్థగిత విమానంబులమీంది యత్యంత వైభవంబున నొక్కచోటి విహరించుచున్నవారు. హస్తంబుల చందాది సాధనంబులు వెలుంగ వాణి కమలంబులం గూర్చుండి దక్ష కశ్యపాదులు ఉభయ పార్శ్వంబులం జెలంగ వాణీ సహితుండై చతుర్ముఖుండు సృష్టి కార్యంబు నడుపుచున్నవాఁడు. శంఖ చక్ర గదాద్యాయుధంబులు హస్తంబుల ధరియించి నంద సునందాది నిజపార్శ్వచర బృందంబులు బలసి కొలువ పక్షీంద్రునుండి లక్ష్మీ సమేతుండై మహావిష్ణుండు జగత్పాలనం బొనర్చుచున్నవాఁడు. విమల కైలా సాగ్రాదులఁ గరంబులం జెలంగ రుద్రుఁడు శివానహితుండై ప్రమథగణంబులఁ గొలువ ముఖంబుల నుండి యనేక ప్రాణి సముదయంబుల రక్షింపు చున్నవాఁడు పశుపక్షి మృగకీటకాది స్థూల సూక్ష్మ జంతువర్గంబు లక్కడక్కడ సంచరించుచున్నవి సకల సాగర నదీ సముదయంబులఁ గటి సూత్ర స్ఫటిక మాలికల భంగి భాసిల్లుచున్నవి. దేవా! యాస్థ వవిద్వరాదిగ్రహంబు లందు నేను మహా గజేంద్రంబు సాధంబున నొక్క లోమ కూప భాగంబునం దణంగి యున్న హీన మశకంబు వలె

వివసించి ఁదవశ్చ్రిపాఁదిత దివ్యదృష్టి మాహాత్మ్యంబునం గొంత కొంత చూచుచున్నదాన; నట్లగుటం జేసి వర్ణ్యంబుఁ దెలిసి వర్ణింప శక్యంబుఁ గాదు, గావున నంతకంతకు వాశ్చర్యకయంబులు మనంబునం బొడము చున్నవి. దయానిధీ! యీ మహారూపం బుజ్జగించి డొల్లింటి వగిది సాధు శరీరంబునఁ బ్రసన్నుండ వగుమని బ్రార్థించిన నద్దేవుం డట్ల సేసి రత్న పీఠంబున నుండి దన పద్మాంబున ముకుళిత నేత్రయై బర వశంబు నొందియున్న యమ్మగువం దేర్చి వృషువవనంబుల నిట్లనియె. బ్రహ్మాదులకైన నెఱుంగరాని మద్విశ్వ రూపంబు దర్శించి ధన్యత్వంబు నొందితి వింక నొక్క విశేషంబు వివరించెద. భక్తి యోగంబునం జేసిఁ బ్రాకృత జనంబులకు నిఖిల కల్యాణంబు లొసంగం దలంచి యీ లోకంబునన్ బ్రసిద్ధంబగు పలంపుఁడంబు పట్టణంబున బాలబ్రహ్మేశ్వ రుండను నామంబు వహియించి వెలసిన వదాశివుండ. నీవు నన్ను వరియింపుటకై దక్ష బ్రసూతుల కుదయించి సతియను నామధేయంబు దాల్చిన మహాప్రకృతివి. గావున నిన్ను బ్రవంద క్రమంబున నేను వివాహంబుఁ జేసికొనియెద ననవుఁడు నమ్ముగ్ధయు లజ్జావనతవదనయై కుచంబున హర్షంబుఁ దొంగలింప దిగ్గన లేచి కరపద్మంబుల ముకుళించి యుల్లవి వినుతించె. 127

సీ. శ్రీధరార్చితపాద జీవనోద్భవ ధరాధర
రాజ కోదండ వర గుణాఢ్య!
భువన రక్షణ దక్ష భోగిరాడ్భూషణ
విబుధ లోక స్తుత్య వేదవేద్య!
యుడురాజ కోటీర యురు కల్పకోదార
ఘనవార్ధి కూబీర కలుషహరణ!
గౌరీ మనోనాథ ఘన నీలకంధర
నిరుపమాలంకార నిత్యశుభద

యమల చారిత్ర సోమ సూర్యాగ్ని నయన!
దారు గోరాట్తురంగ దుష్టారి భంగ!!

శ్రీధృత కరభృత్కురంగ దయాంతరంగ!
రమ్యమాహేంద్ర సంగ గోత్రజా తరంగ!! 128

తే. గీ. భవ్య సాత్త్విక మౌని హృత్పంకజములఁ
జారు భృంగంబు తెలుఁగున సంచరించు
దేవ దేవుఁడవగు నీకుఁ బ్రియుఁడ కలిత
నైన నేనెట్లుఁ దగుఁ దాన వనపు చరిత 129

వ. ఇట్లుఁ గొనియాడిన సంతసించి యత్తాయ్యాలి హస్తంబుఁ దన కరంబున నవలంబించి శీఘ్రంబున నిరిం కల్యాణయుక్తంబగు మత్పునర్దర్శనం బయ్యెడునని దీవించి భక్తియోగంబున నన్నేమముల నెమ్మది నుందుమని చెప్పి యద్దేవుం డంతర్ధానంబు నొందె, నంత నా సతీదేవి మనంబున నమ్మహామూర్తిని ధ్యానంబు సేయుచుండి, యొక్కింత దరవునకు పల్కెని. 130

ఉ. ఎన్నఁడు గాన నిట్టి కల నేమని చెప్పఁగ గోత్ర లోకమం
దెన్నఁగ నద్భుతం బిది మహేశుని విశ్వశరీర మాత్మలో
గన్నుల పండువౌ నటులఁ గాంచితిఁ బూర్వ భవంబునందు నే
నెన్నఁగఁ జేయు సత్తపముఁ బండెనటంచుఁ దెంగుదున్నెతన్. 131

చ. ఘుమ ఘుమ తావులెల్లెడలఁ గుప్పుచు గంధవహుండు వ్రైకొనన్
సుమ శరుఁ డగ్గలంబుగ నశోక ముఖప్రదరాశి మీఁట నే
ర్పమర శరాంబుధారల్ శిరజావళిపైఁ బ్రసరింపఁ జేయు నా
రమణి మనోజాతవమునఁ గ్రాగుచు వారలఁ గూర్చి యిట్లనన్. 132

## సతీదేవి పల్కని చంద్ర మన్మథ సమీరణుల దూషించుట

చ. విమల చరిత్రుఁడై తనరు విష్ణుని మానసమందుఁ బుట్టి యు
త్తమ విబుధాళి నెప్పు డమృతంబునఁ దెంపుచు మున్నవాఁడవై
సుమహిత వృత్తిఁ బోవిడిచి సొంపగుఁ గీర్తి నశింపఁ బొందుదున్
విమతుఁడు బోలె నే చెదపు సేయుదు వేకిఁ దారిమే శశీ! 133

సీ. కోరఁ బుట్టిన దాని పేరుకైన గృహంబు
గాసి చేసిన మేటి ఘాతకుఁడవు!
గురుజ యెంచక లేకఁ గన్నతండ్రి మనంబుఁ
గంక నొందించెడి కల్మషుఁడవు!
భువనపూజ్యుండైనఁ బురహరు శిరముపై
మొనసిఁ గూర్చుండిన ముష్కరుఁడవు!
కంధి గర్భము నందు ఘన విషానలముతోఁ
గూడి జన్మించిన కుత్సితుఁడవు!
గాన నీ కెట్లుఁ గలుగు మేలైన గుణముఁ
బొంద జన హింస పనిఁగాగ బ్రతుకు నిన్నుఁ
జూడ దోసంబుఁ గలుగుఁబో సుమతులకును
రట్టడికిఁ బుట్టవైతివిరా శశాంక! 134

తే.గీ. కల్ల గాదిది చంద్ర నీవెల్ల పొంద
గణము తలయొంపఁ దత్పాతకంబు నీదు
గాత్రమునఁ బొందె నల్లని కరుదు కరణి
నటులఁ గాకున్న నీకు నైర్మల్యంబుఁ గందె? 135

క. విరహుల నేపక ననిశము
ధరఁ బుణ్యులుఁ బ్రస్తుతింపఁ దద్దయు నీతి
స్ఫురణముల సంచరింపుముఁ
చిరముగ బొందెదవు యశముఁ దెలియుము చంద్రా! 136

ఉ. విరహుల నేచు పుత్రకుఁడు నీకని శ్రీహరి నిర్దయాత్ముఁడై
బురహరు కంటిమంటఁబడి బొక్కఁగ నిన్ బ్రతికింపకున్న ను
స్థిర మతియై రతీరమణిఁ జేసిన యా సుకృతంబు పెంపునన్
బరగ జనించి పొందులమ బాదలఁ బెట్టెద వేర మన్మథా! 137

మ. శరము ల్పువ్వులుఁ గార్ముకంబుఁ జెఱకున్ శాఖాపి సంఘంబు వి
స్ఫుర దంచ న్మృదు పల్లవంబులుఁ గదా బొల్పొంద నిర్మించి నీ
కరుదారన్ భగవంతుఁడిచ్చెనటు గాకా సాధనంబుల్ తగన్
గర మొక్కైకవనఁ జెందవే విరహులన్ క్రౌర్యంబులన్ దర్పకా! 138

ఉ. అగ్గలమైన తాపనము నాత్మ(దెలంగగ నీరు వారనే
యొగ్గుమ లేక( బాంధవుని నేచెదు భర్గుని నేత్ర వహ్నిచే
బొగ్గగ( గాలి నీ వకట బోలరినందు( గడంగదేమునన్
నిగ్గొత యంత లేక నిటు( జేయ(గ( జిత్తజ నీకు న్యాయమే? 139

తే. గీ. మాపతో( గూడి విరహుల మాటికిట్లు
బాధ నొందించుటిది నీకు( బాడి యగునె?
బుధుల వర్తింపు మార్గంబు( బొంది విమల
యశము( గను మింక లోకము దనపు బాణ! 140

క. సిరికిన్ గొమరుండవై కర
మరుదుగ( గమలాంచనుడగు నమజు(డవై నీ
వరయశ మగువల నిటు పలు
శరముల నొంపంగ( గీర్తి నమయదె మారా! 141

చ. అహహా! యిదేమి వింత, నకలాత్మ(డ వంచు జగంబులెన్నయా
విహితము మాని హీనమగు వృత్తికి లోనయి( బాంధకోటిపై(
దుహిన కరాద్ధ పాయమున( దోడుగ( జేకొని దూరెదొర! వి
న్నహింలకు మేత(జేసె( బరమాత్ము(డు( జాలదె శిక్ష మారుతా! 142

క. అని చంద్ర మన్మథా నిల
లను దూఱుచు మంద నంత లలి( బూర్వ దిగం
గన వాపికమున( దార్చిన
సువిశద రత్నమన వేగుచుక్క( దెలంగెన్ 143

## ప్రభాతకాల వర్ణనము

సీ. అరవిందముల నొంప నమృత దీధితి యశం
బడగె నా( జంద్రిక యడిగి పోవ
రతుల( జొక్కిన పతిపతుల నవ్వెవవంగ
వల్లన దీపికల్ వెల్ల(గాగ(
దమవుల విరహాగ్ని( దగ్గవో యన యుర
స్థల రత్నహారముల్ చల్ల(గాగ(
బాంధుల హింపించ( దావంబుచే వ్రాలె
వన మన్మథు(డు విద్ర వద్దె( దూ(గ

దాపు వేయుచు నిద్దుర లేపు మాగ
ధ నికరంబనఁ జరణాయుధములఁ గూయ
మహినిఁ బ్రాణులఁ బొందిన మాంద్యమెల్ల
నల్ల నల్లనఁ దొలఁగెనాఁ దెల్లవారె. 144

క. దినకరుఁడు పొడము వేళ
వ్యోమ నిద్దుర లేచి మీర లెండి గృహములన్
జనులారా! యనుచుఁ దీర్పం
దమ కంఠ విహగ రవము లత్తఱిఁ దెలిగెన్. 145

క. ఉడుగన వచ్చెను సూర్యుం
డుడుగోపతి యా ప్రభాతమును నెచ్చెలి దా
నడుగులకు నిడిన మడుఁగన
గడుపరిఁ దూర్పునను ధవళకాంతిఁ దనర్చెన్. 146

తే. గీ. శశిధరునిఁ బొంది యలయు నప్సర లతాంగి
గాత్రమునఁ బుట్టు ఘర్మంబు కణము లెల్ల
జాఱగ వ్యర్థమంబున నడఁగె నన్నఁ
దోఁచ నక్షత్ర సముదయ ద్యుతులు మలఁగె. 147

తే. గీ. అపరవారాశిఁ గ్రుంకింప నాఁడు బొడమిఁ
బటురయంబున నాకాశపథము నందు
నంచితంబుగఁ జను రాజహంసమనఁగ
నరిగె నప్పుడుఁ జరమాద్రి కమృతకరుఁడు 148

వ. అంత. 149

## సూర్యోదయ వర్ణనము

సీ. తలలు వంచి నిడేలుఁ దలఁపులోనఁ దలంతుఁ
బద్మినీ సమితి తపః ఫలంబొ!
యామినీ రుజ నొంది యలయు గోకములకుఁ
బోషకంబైన దివ్యౌషధంబొ!
మహిత నిద్రార్ణవ మగ్న జంతువులకు
ఘనతరార్థ జ్ఞానకారణంబొ!
ఘనతపోయుక్తి నన్తరితేంద్రియులైన
సాంఖ్యులఁ బ్రాపించు సౌఖ్యపదమొ!

కూఁడు వసుజాతుఁ గర్తలై యొనయు మూఁడు
విగ్రహంబుల కెనయైన విగ్రహంబో!
యని జనంబులఁ గొనియాడ నరుణ రుచులఁ
శ్రీ మలయాద్రిపై భాను బింబ మలరె 160

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు నత్తరి సకల జనులు నిత్య కృత్యంబులు నిర్వర్తింపుచుండి రా సతీదేవి, భగవంతుండును, సర్వాత్మకుండు నగు సదాశివుఁ జిత్తంబున నిల్పి తల్లిదండ్రులు మనంబు నుల్లసిల్ల సంతసంబున గృహంబున నుండె నని చెప్పిన విని శౌనకాది మహాముని లానందంబు నొంది నిఖిల పురాణాఖ్యాన నిపుణుండగు సూతుఁ జూచి బహుమాన్య సమేతులై యిట్లనిరి. 161

క. ఏ నయవాక్య స్ఫురణను
ఏమలు సపంత్వ మొందె నేర్పుఁ దలిర్పం
గా నవ్వలి వృత్తాంతము
నానతి యీ వలయు మాకు నవసు చరిత్రా! 162

వ. అని యడుగుటయు. 163

## ఆశ్వాసాంతము

॥సుగంధి వృత్తము॥

శ్రీరమా మనోజ్ఞ భృంగ సేవకౌఘ కల్పకా!
వారిజాక్ష భక్తలోక వందితాంఘ్రి పంకజా!!
ఘోర రాక్షసాంతకా! సుమోహన గోపపాలకా!
పీతదారగాత్ర సర్వ నిర్జర ప్రపూజితా!!

॥కవిరాజ విరాజితము॥

నిరుపమ గాన వినోద జగన్నుత నృత్యకళానిధి కృష్ణ హరీ!
సురవర వందిత సుందర విగ్రహ శోభన వేష కృపా జలధీ!
కురుపతి గర్వ విభంజన యాదవ కుంజర గోపక రంజన మం
దర ధర పాండుసుతావన బంధన దారుణరూప సురారి హరా!!

మాలిని॥

విమల గుణ చరిత్రా! విశ్రుత స్తోత్ర పాత్రా!
సుమహిత కమలాప్తా! సూరి చేతోబ్జ మిత్రా!
హిమకర రవినేత్రా! హీరహార ప్రదీప్తా!
సమర విమత జైత్రా! సమ్యగానందగాత్రా!

గద్య

ఇది శ్రీ పరమేశ్వర గురుకటాక్ష లబ్ధ కవితాచమత్కార నందవర వంశోద్భవ కౌత్స గోత్ర పవిత్ర బొడ్డివర్ల ఖ్యాంయామాత్య పుత్ర రంగయామాత్య పాలిత కుమారార్య పేరాధురంధర సరస పాండిత్య సుకవిజన విధేయ చన్నకృష్ణ నామధేయ ప్రణీతంబైన సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయంబను మహాప్రబంధంబునందు దక్షప్రజాపతికిఁ బ్రసూతియందు సతీదేవి జన్మించుటయు, బాలక్రీడా వినోదంబులును, సతీదేవి యౌవన ప్రారంభ వర్ణనంబును వసంతాగమంబును, చకోరి వర్ణంబును, సతీదేవి చెలికత్తెలం గూడి వనవిహారంబునకుం జనుటయు, వనవిహార వర్ణనంబును, జలక్రీడాది వర్ణనంబును, సతీదేవి సఖియలం గూడి వనంబున నుండి గృహంబునకు వచ్చుటయు, సూర్యాస్తమయ వర్ణనంబును, తమిస్రాళి వర్ణనంబును, చంద్రోదయం బగుటయు, చంద్రికాళి వర్ణనంబును, సతీదేవికి స్వప్నమందు శివుండు సాక్షాత్కరించి దివ్యజ్ఞానం బుపదేశించి నిన్ను వివాహంబు చేసికొనియెదనని చెప్పి చనుటయు, మన్మథ చంద్ర మధుకర దూషణంబును, ప్రభాత వర్ణనంబును, సూర్యోదయ వర్ణనంబును, సతీదేవి సదాశివుని మనంబున ధ్యానంబు సేయుచు గృహంబున నుండుటయు, నను కథలం గల సర్వము ప్రథమాశ్వాసము.

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

## ద్వితీయాశ్వాసము

క. శ్రీరాధాహృదయప్రియ
పారద దళ నేత్ర నిగమ సన్నుత రాజత్
భూరి గుణ భూషణోన్నత
సూరి జన స్తోత్ర పాత్ర శోభనగాత్రా! 1

తే. గీ. అవధరింపుము! శౌనకాద్యఖిల మునులు
నాదరంబునఁ జూచి యిట్లనియె సూతుఁ
డద్భుత ధ్యాన పరవశుం డగుచు మేను
నినద గంభీర వాక్కుల మనము లలర. 2

చ. మునివరులార! మీరుఁ గను మోదమునన్ రచియించు ప్రశ్నమున్
ముదకారి సర్వలోకముల ముఖ్యమునై తనరారుఁగాన నె
మ్మనమున వాసుదేవు నిటు మానక నిల్పి నుతించి చెప్పెదన్
వినుఁడు దగన్ సదాశివు పవిత్ర వివాహ కథాప్రపంచమున్. 3

వ. అని పలికి. 4

### సూతుండు భగవంతుని ధ్యానంబు సేసి కథఁ జెప్ప నారంభించుట

క. అలి జగదుత్పత్తి స్థితి
విలయము లెద్దేవునందు వెలయుచు నుండున్
సలలితముగ నద్దేవుని
సలలిత భజియింతు నఘము లడఁగెడు కొఱకున్. 5

క. లోకంబుల నేకేశముఁ
బ్రాకటముగ నిండి తెలియఁబడక వెలుఁగు న
స్తోకంబగు నా శేషము
నేకంబగు శక్తి నాశ్రయించెద నెపుడున్. 6

క. రవి చంద్ర వహ్ని నత
్రత విశాలము లేవని వలన రహిమెఱఁ గొందున్
ప్రవిమలమగు మానసమున
నవినయముగ నతని గూర్చి నమ్మతిఁ జేతున్. 7

క. సుమలగు యోగీంద్రులఁ దమ
మనముల నెవ్వని జపించి మహితంబగు మో
క్షన కైవల్యము నందెన
రనయము నా ప్రభుఁ జపింతు హర్షము తోడన్. 8

క. రూపంబు లేక బహుతర
రూపంబుల నొంది విశ్వరూపక మగుచున్
దీపించు వస్తు వెయ్యది
దాపగు నా వస్తువును సదా మది నెంతున్. 9

తే. గీ. ఆదిమధ్యాంత రహితమై యఖిలకార్య
కారణంబుల కాదిమ కారణంబు
నగుచు నెయ్యది వెలుఁగు నేర్పమర దాని
పదయుగముఁ దలంతు నమ్రతంబుఁ గనుట కొఱకు 10

వ. ఇట్లు సర్వేశ్వరుండును, సర్వగురుండును, సర్వాతీతుండు నగు పరమా త్మునిఁ దన మనంబున నుతియించి తదేక నిష్ఠాగరిష్ఠం దగుచుఁ జెన్నం దొరఁగె; నిట్లు సూర్యోదయం బగుటయు నా సతీలలామ ముఖప్రక్షాళన స్నానాది కృత్యంబులు నిర్వర్తించి దివ్యసౌధాంతరంబున మణిమయం బగు పీఠంబున నియమంబున నాసీనయై సర్వాత్ముండగు సదాశివు మనంబున ధ్యానంబు సేయుచున్నయెడ నచ్చటికి నఖీజనంబు లరుగు దెంచి యద్దేవి యుండు లక్షణం బాలోకించి విస్మయం బంది పురో భాగంబునం గూర్చుండి యట్లనిరి. 11

ఉ. అమ్మ! సతీలలామ! వినవమ్మ! యిదేమి విచిత్ర మమ్మ! చి
త్తమ్మున నెవ్వరిం దలఁచి దాలిమిఁ బూని జపించెదమ్మ! ని
క్కమ్ముగ నీ యభీష్టము సుఖమ్ముగ మా కెఱిఁగింపు మమ్మ! నీ
యుమ్మలికమ్ముఁ దీరు తెఱఁ గొప్పగఁ జేయుదుమమ్మ మానినీ! 12

## సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

ఉ. ఎప్పటితీరునన్ జెలం నేటికి నాదరణంబు సేయ నీ
చొప్పున మంటఁ జారఁ గడుఁ జోద్యము మా కిఁకఁ దేలవర్పు?
యొప్పుల కుప్ప యంచరుగ నొయ్యన వారలఁ గాంచి సంతసం
బప్పతిలంగఁ బల్కె మతయోక్తుల శే నగవంకురింపగన్. 13

### సతీదేవి దన స్వప్న వృత్తాంతంబుఁ జెలికత్తియలకుం జెప్పి విరహంబు నొందుట

ఉ. పారవనేత్రలార! గడు సంభ్రమ మొప్ప నిమంతుఁ దెల్పెదన్
శ్రీ రమణీయమూర్తి సురసేవ్యుఁడు శంకరుఁ డాదిమూర్తి వి
స్తార దయాపరుం డగుచుఁ జయ్యన నా కలలోన వచ్చి క
ర్పూరముఁ జిందు చందమునఁ బూరిత సుస్మితుఁడై, చెలంగుచున్. 14

మ. విమలజ్ఞాన సమగ్రహించి గరిమన్ విశ్వస్వరూపంబు నా
కమరన్ జూపి యనంతరంబ ధరయం దార్యాను మోదంబునన్
క్రమ మొప్పన్ నిమ్ముఁ బెండ్లియాడెద సుమీ గంజాయతాక్షీ! యటం
చు మనోజ్ఞంబుగ వానతిచ్చి చనె నీ చోద్యంబుఁ జింతింపరే! 15

వ. అని పలికి యచ్చెలికత్తియలం గలయ గమంగొని యంత కంతకు
మనంబున నతిశయించు విరహంబున మరియు నిట్లనియె. 16

క. శ్రీతిరూప చమత్కారో
న్నత తత్త్వజ్ఞాన ఘృణిం బరమతుఁ దతఁడున్.
రతిపతి గీష్పతి భాషా
పతి గంగాపతులఁ గెలుచుఁ బరవశ మొప్పన్, 17

తే. గీ. పుడమి నట్టివానిఁ బొడఁగన దుర్లభం
బహహా! నిఖిల శుభగుణాన్వితుండు
మగువలార! వాని మణిపురాదిక నేమి
సేతు నతఁడు నాకుఁ జేరు టెట్లు? 18

ఉ. ఎప్పుడు సన్మహాపురుషు నింపుగఁ గన్నులఁ గాంతునొక్కొ! య
న్నెపుడు సద్దయాపరుఁడు నిమ్మహిలోఁ బరిణయంచు నొక్కొ నే
నెప్పుడు నా ఘనుండగు మహేశునిఁ గౌగిలిందు నొక్కొ నే
నొప్పు మనంబునన్ మిగుల నోదనఁ జేసి కృపన్వహింపరే! 19

క. అని యిట్లు చింత నొందుచుఁ
గనుగవ సలిలమ్ముగ బాష్పకణములు దొరుఁగన్
విను మనుచు నొక్క చెలికే
లను నయముగఁ బట్టి సవినయంబుగఁ బలికెన్. 20

ఉ. ఎక్కడ నున్నవాఁడనుచు నేర్పడ నేఁగుదుఁగొందు వాని నే
నక్కడనంబు విట్టి దని సాధ్యముఁగాదు సహింపఁజెల్ల నా
చుక్కవఁదీర విప్పటికి మాన్యత నా విధుఁడేఁగడమ్మ యో
యక్కరొ! కాఁకఁబాల విరహాంబుధి నే కరడుం దరింతునే! 21

తే. గీ. స్వప్నమందు శివుఁడు సాక్షాత్కరించి, నా
మనముఁ దెలంగఁబలికి నదియె నరిగ
ఇతని నమ్మకెట్లు సఖియరో వివరింపఁ
దగని కార్యమయ్యెఁ దాళనెట్లు? 22

ఉ. ఏమని చెప్పుకొందుఁ బ్రజకే వగిచెప్పిన మాచరింతు, ను
ద్దామ మనోజ బాధ కెట్టుఁ దాళను నెమ్మనమారఁ బల్కి యా
ప్రేమఁ దొలంగి యీ గతిఁ దపింపగఁజేసెను నా మనోహరున్
నేమరు నే మనందు నిక ప్రేమయి వేగ గణింపు నెచ్చెలీ! 23

చ. అలివనీ! పైపఁబాల విరహంబు మహోజ్వలిఁ దోరి తెచ్చి నా
వెతఁ దొలఁగింగఁ జేయు మిదె వేడుకతో వెలలేని హారముల్
పతకము లిత్తు పీఠు దయఁ బాటిల నిప్పుడఁ జక్కఁబెట్టి యా
తత మగుఁ గీర్తి నొంది సుకృతంబున వర్ధిలు మమ్మ యిమ్మహిన్. 24

చ. తెలియుఁ! బరోపకారములు జేసినవారికి రెంట సౌఖ్యముల్
కలవని ప్రాజ్ఞులెన్నఁగఁ దగన్విమచుందుముఁ గాదె యిమ్మహిన్
చెలికన నేయకింకఁ గరు సొంపుగ నా ఘనుఁగూర్చి వేగ న
న్నలవడ బ్రోవుమమ్మ సునయమ్ము మనమ్ముననే బూని నక్కృపన్. 25

వ. అని చెప్పి చెలికత్తియల నందఱ నవలోకించి హృదయంబున నతిశ
యించు విరహంబునం బలింపుచు నిట్లనియె. 26

చ. చెలి యమ్ముద్రేమ యి మదిన సిద్ధముగాఁ గంనేవి వన్నికన్
దలవము లేవి సౌఖ్యముల సాంద్రముఁ జేసెదరేని మద్విభున్
గలయఁగఁ జెప్పి యుత్తరిఁ గావ్వుఁడుఁ గాచితిరేని మిమ్ము, న
ద్విలసిత భోగ భాగ్యములఁ దేల్చఁ బరాత్పరుఁ డాదరంబునన్. 27

చ. అనుపమ వంశయంబు మది నాయకమైఁ దనరారెఁగాని వి
న్నెంమి వరింతు నే నవిన నెచ్చట నెప్పఁ డదెట్లనఁటు నేఁ
బలుకఁగ నేరనైతిఁ గన భవ్యుఁడు శంకరుఁ డాదిదేవుఁడున్
దలఁకవఁ జేసి సన్నికముఁ జాచుకొ చూడఁగా విద్దయాత్ముఁడై. 28

క. కల యది మిథ్య యటంచని
వలదు సుమీ దల్చ నార్యవందితుఁ డతఁడున్
వెలయ మునవేళ నిచ్చిన
విలసద్బ్రత మిదె హృదయపీఠిఁ దెలంగెడిన్. 29

చ. నరసుంలోన నుత్తముఁడు నణుసుంన్ బ్రవరముండు మౌనులన్
బరముఁడు దేవతా తతుల భవ్యుఁడుఁ బూనన పర్గమందు న
ద్వరదుఁడు రూపవంతులను ద్రాకట మౌళి నిరుండు శంకరుం
దరయఁగ నన్ను బోటి యబల లాఁడమ కెట్లు ఘటించు నక్కటా! 30

తే.గీ. అహరహంబుఁ బ్రీతి నతని భక్తిఁ గొనియాడిఁ
జిత్తమెల్లఁ దమ్మఁ జేర్చి కొలుతుఁ
బరమమౌని తతుల భావంబులను బట్టి
వరనివాఁడు నాకుఁ బట్టుపడునె? 31

తే.గీ. విభుని నిటువేఁక మీర తెవ్వరిముద్రైన
కాంత లోవరించినను మదిఁ దక్క నరదు
బ్రదికి యుండిన భువిఁ ముఖముఁ బరయనబ్బ
నమట నినళిదె మోహింపఁ దలివలార! 32

చ. నరయుతఁ బద్మపీ దయముఁ దాలఁగఁ బ్రోవఁదె పద్మ మిత్రుఁడున్
నరలఘ మీరటుగ సవశ్యము నన్నిటుఁ బ్రోవకున్న మీ
రదయులుగాక నే నగిది వారసి చూపినఁ గార్యసంగతిన్
నరయఁ దలంచు మిమ్ము నిరఁ బయ్యెన నామది నమ్మ చెల్లగున్. 33

చ. విధి ప్రతికూలతన్ దనక చేయు కరంబులు( గల్గువా(రు నం
బుధి( బడలేరె వారు నిటు భూరి సహిష్ణత యెంత( గల్గినన్
ప్రథితముగా శివున్ గలయ( బ్రాప్తము వారిక లేకయున్న నా
పదలు పనంగు(లేరు సమ( బాయవ చేయ(గ నెవ్వరిత్యెరన్. 34

ఉ. ఎన్ని వ్రతంబులన్ సలిపె నేమొకొ( బూర్వ శరీరమందు నం
పన్నత నే తపంబు( గడు భక్తి నొనర్చెనొ లేదుపల్ల వ
త్సన్నతు(డైన యా హరుని( జారుకరంబున( జేరియుండి త
న్మన్ననగాంచె దాని( బలుమారు నుతింప( దరంబె యూరికిన్. 35

ఉ. కాంతం జన్మమేలా? వ్రతగాదే! స్వతంత్రము లేని దాని నా
కాంతవు( గన్మటందు గుణకాంత మహత్త్వము లెల్ల(బాపి యే
కాంతమునందు( గోరి యటు గాపిలు చుండగ( జేసితోయనన్
కాంతున కేమటన్ కొఱత( గల్గదు( గాంతకు(గాపె దుఃఖముల్. 36

ఉ. చల్లని చందనంబు ఘనసార జలంబులతోడ దేహమం
దెల్లెడ( బూసి మల్లె విరులింపుగ( జల్లుచు( జామరంబులన్
మెల్లన వీవ నా మదిని మేకొనె భూరి వియోగ వేదనల్
దల్లడి కాచియుంటు(డిక( జయ్యన జీవము విల్వరిత్తతిన్. 37

వ. అని పలికి( దన ముందర సదాశివ సన్నిధానంబు( గల్పించుకొని యిట్లనియె. 38

చ. అతివకు నాసపెట్టి యిది వ్యర్థము( జేసిన దోవ మింక నీన్
వితత దరిద్రతన్ దవిప భిక్షము నెత్తగ( జేసి ఘోరమై
యతులితమైన హాలహల మానగ( జేసి జగంబులందు నం
తత మొకచోటునం దవక సర్వగతుండుగ( జేయకుందునే! 39

వ. అని యిట్లాక్రోశంబునన్ బలికి యనంతరంబ విజ్ఞానంబునం జేసి యక్కటా! మహాత్ముండగు సదాశివుపయిన్ కినుకన్ దూషించి యింక నా కెట్టి సంప్రాప్తంబగునో యని చింతించి యపరాధం బొనర్చితినని( గరాంబుజంబులు ముకుళించి యో దైవశిఖామణీ! నీపై మోహంబునన్ జేసి హృదయంబునన్ బొరము విరహాయాసంబునన్ జాల(జాలక పలికితిం గాని యొండు విధంబు గాదు. క్షమింప వలయునని యిట్లనియె. 40

క. హా! శంకర! పరమేశ్వర!
సురనాయక! దేవదేవ! సుజ్ఞాన విధీ!
పరమాత్మ ప్రాణనాయక!
మురహర నుత! వేదవేద్య! మునిజన వంద్యా! 41

## సతీదేవి విరహంబున మూర్ఛ నొందుట

వ. అని యిట్లు వినయంబునన్ గొనియాడి యమ్మహామహాని దివ్య సౌందర్యంబు మనంబున నూహించుచున్న సమయంబున. 42

చ. విలు సవలీల నొంచి యళిపిండుల నారి యమర్చి మల్లికా
జలజ ముఖాస్త్రముల్ మిగుల సత్వరతన్ గదియించి మారు డ
క్షం బదరాక వక్షమున ఝల్లన వక్షముఁదోలి నేసినన్
చలనము నొంది బెగ్గడిలెఁ జారు దృఢిన్ విరనారి యత్తఱిన్. 43

వ. ఇట్లు దురంతంబులగుఁ జెఱుకు విలుకాని నెఱఁదమ్మి గోరకలఁ జార జార మరంబుఁ గారిన వస్మోఖంబుగు బోరి భరింపఁ దరమ్ముఁ గాకఁ గరమ్ము మలికిఁ గరువలి తాకునం గవలు మృదుల కదళిక చందంబున నవయవంబు లదర వడ వడ వడంకుచు మచ్చిక పిఱు నెచ్చెలుల మొగంబు లచ్చెగఁ గనుంగొనిఁ బరమేశ్వరుం డగు సదాశివమూర్తియం దంతరంతరు మోహాంబగ్గలంబయ్యె, సింక సనంగ పరితాపంబునం జేసి దేహంబునఁ బ్రాణంబులు నిలుపంజాలనని బ్రమగమ్మి మైచయు నంతరంగంబునన్ బొడము విరహ సముద్రం బతిశయించి యుంత విమ్ముఁ గాలక వెలికిం బొంగెనో యన గనుదమ్ములం దాను కజ్జలధారా సముదయంబులఁ జెక్కుటద్దంబులం బ్రవహించి గళంబునం జాతి పన్నంచు కంచుకంబు మాటనం దులకింపఁ గుచ కలశంబులపై పెల్లివిరియ నాసాపుటం బులం నిట్టూర్పు లెసంగ వరిగంచు బాలారు వయ్యెదఁ జనుకట్టునయుం దిగజారు వెన్ను విగుర్చి బాహుద్వయం బెత్తి కరాంగుళంబు లొంపొంటం జేరచి తూగుచు, హా పరమేశ్వరా! హా మృత్యుంజయా! నీకైన యౌవన పరిపూరితంబగు నీ శరీరంబు దుర్వారంబగు మన్మథ బాణాగ్నిచే భవదర్పితంబుగా దహింపంబడుచున్నది. ప్రసన్న వదనుఁడవై

గాగిటం జేర్చి రతిక్రీడలం దనిపి జల్లని సంతోషవార్థి నెన్నడు దేల్చెదవో
యని విలపించి యా సతీదేవి మూర్ఛనొంది చేష్టలుఁ దక్కి రత్నపీఠం
బునం బడియెనంత, హేమాంగియు, చంద్రవదనయు, సురంగాక్షియు,
పద్మగంధియు, మంజువాణియు, చందనగంధియుఁ, గోకిలవాణియు, మధుర
వాణియు, గీర్వాణియు, గజగమనయు, సుందరవదనయు, నీలవేణియుఁ,
పుష్పరాగయుఁ, చింతామణియుఁ, పూర్ణచంద్రికయు, శుభాంగియుఁ బల్లవ
పాణియుఁ, గంబుగంధియు, విద్యుద్వాసయు, శ్యామయు, కోమలయు నను
వాణ్యలుఁ గలఁ జెలికత్తియ లత్యంత భయంబునం గరంబుఁ బిసికి
కొనుచు నింక నేమి సేయుదము; సతీలలామ శివుని శరంబునం గలిగిన
విరహంబునం గ్రాగె; నింక దక్షప్రసూతులు వినిన నెంత పరితపిం
తురో, మీర లింతఁ జేసితిరని క్షణం బాగ్రహించి మనల నేమి శపింతురో
యని కొందఱ మందఱుండి రంతఁ గొంత వడికి వారలలోఁ గీర్వాణి
యనునదిఁ దన మనంబున యోచించి యందరం జూచి యిమ్మందిని
యిట్లనియె. 44

క. ఓ యమ్మలార! విన్నఁడిదె
చాయని దుఃఖమున మనముఁ బడియుండినచో
నీ యువతిఁ దేర్చ నెవరికిఁ
జేయుద మొక యోచనము విశేష మహీశన్. 45

తే. గీ. సదతి దేహమందుఁ బ్రాణంబు లుండినఁ
దదయశేసుఁ గార్య తంత్ర మెల్ల
నిర్వహింపనేర్తు నిక్కంబుగ మీరు
సుదతి యొదలఁ బట్టి చూడుఁ డనిన. 46

ఉ. అంతట నా చెలుల్గదిసి యా సతిదేహము నంటి చూచి న
ల్కాంతి దొలంగ కుండుటయు దారుణమై తనరారు యూర్పులం
తంతకు మించుచుండుటయు నవ్వడుఁ గన్గొని పంచ బాణ దు
ర్దాంత మహాగ్ని తాపమున దగ్ధయు మూర్ఛిలె నంచుఁ జెప్పగన్. 47

వ. అంత నక్కీరవాణి వారలం గనుంగొని మీర లింకఁ జింతింప వలవదు,
దైవయోగంబునం జేసి సతీదేవి మూర్ఛదేఱ సుఖంబున నుండంగల

చొక్క విశేషంబుఁ జెప్పెద వినుండు. కామరూపధరత్వంబును, సక
ల్పందార క్రమంబును, సంచరించు నెడల మహాత్మ్యలకుం దక్క నితరు
లకుం గానరాకుండుటయు నే దేవతలకైనఁ గమంగొను శక్తియు నివి
మొదలగు విద్యావిశేషంబులు మహా తపోధనుండగు మా తండ్రి యను
గ్రహంబునం బడసితి నీ వృత్తాంతం బింతకు మున్నెవరితోఁ జెప్పి
యెఱుంగ, నిప్పుఁ డతి విచారంబుఁ దొరముటం జేసి మీకుం జెప్పితి మీ
యానతిం జని యమ్మహాను భావుండగు సదాశివుం దెచ్చుటమంచినంగాంచి
వినయంబున నే తద్వృత్తాంతం బంతయుం దెలిపి, శ్రీఘ్రంబునం దోడి
తెచ్చెద ననవుఁడు సమ్మోదసమాకంబులగు వచ్చులకుం జావందించి సఖీ
మణు లందరు వక్కిరవాణిం గౌగిలించిఁ గన్నుల నానంద బాష్పంబులుఁ
దొఱఁగ నిట్లనిరి 48

ఉ. ఇన్ని దినంబులున్మనము నెంతయు నొద్దిక మీర నీ సరిన్
బన్నగ గొల్చి సన్నిధిని బాటల నాటలఁ దేలు చుండియున్
జెన్నగ నీ మహాత్వ మిటుఁ జెప్పనదాక నెఱుంగనైతి మో
సన్నుతకీర్తి ముమ్మికఁ బ్రసన్నతఁ బ్రోవుము సార్వకాలమున్. 49

చ. కొఱవుగ విద్దెలాదులకుఁ బొందన సాధ్యములైన విద్యలన్
వెలసుగ నే క్రియన్గనె భవజ్జనకుం డతఁడెట్లు నీకు ని
శ్చలత నమగ్రహించె నని యయ్యన మాకెఱుఁగంగఁ జెప్పి నీ
వలవడఁబోయి శంకరుని వానతి యొద్దకుఁ దెమ్ము వెవ్వెఱన్. 50

చ. అనవుఁడు నా సఖీమణుల నందరఁ గన్గొని గీరవాణిఁ బల్
విభయముఁ దోప నిల్చి స్తుతిపీఠిని నెవ్వరితోడఁ జెప్ప న
ద్దని యప్పుడావవెట్టి దరహాసము మోమున నంకురింప నె
మ్మతముగఁ దంద్రిపిం దలచి మామగ నారం తోడ నిట్లనెన్. 51

## కీరవాణిఁ దానభ్యసించిన విద్యల తెఱంగు సఖులకుం జెప్పుట

సీ. సఖులార! వినుఁడు మచంద్రుఁడన్మా తండ్రి
ఈ విద్యలన్నఁ బొంద నెమ్మిఁగోరి
భువన సన్నుతుఁడైనఁ బుణ్యనారదు గూర్చి
ముఖము తపం బొనరింప ముదితుఁడగుచు

సన్మహాత్ముండుఁ గార్యముఁ జూచి పేంచేయ
మా తంత్రి శక్తి సమ్మదము లంర
నర్ఘ్యపాద్యాదుల నర్పించి యుదిత
వచనంబు పలికి యనంతరంబ

చరణ సేవ యొనర్చుచు పాదునచన
రచన లిగురొత్తఁ గొలియాత మచరితుండు
నైన యమ్మౌని మెచ్చుచు నపుడొసంగె
వివిధులకు నైనఁ దెలియని విద్యలెల్ల. 62

వ. ఇట్లుపదేశించి దన్మంత్ర తంత్రానుష్ఠాన క్రమం బంతయుం దెలిపి దాని కార్యంబుఁ జింతించి సుచంద్రా! నీవు మహా తపోధనుండవు, సత్య వ్రతుండవు, బుధ జనసమ్మతుండవు, మహాధర్మపరుండ వగుట వలన నీ యందలి విశ్వాసంబునం జేసి దివ్యజ్ఞానంబున నెఱింగి నీవు మనంబునం గోరిన విద్యలు మొదలుగా దివిజాంబుం బడయ నసాధ్యంబులై నవిఁ దెక్క-లెఱింగించితి సంతుష్టుండ వగు మింక భవద్గృహిణి యగు ప్రేమవతి యందు నీకు సుగుణ విశిష్టయైనఁ గిరవాణి యనుఁ గూతురుద్భవించి యక్కన్యక సతీ పరమేశ్వర వివాహార్థంబై రాయబారం బొనర్పంగలదు గావున దానికి సాధనంబుగా నీ విద్య నుపదేశింపుమని యానతిచ్చి పునః పూజితుండై యమ్మహాత్ముండగు నారదుం డంతర్ధానంబుసేసె, నంతఁ గొన్ని మాసంబులకు నేను జన్మించినం జూచి సంతసించి నన్ను గారాబునం బెంచి మజ్జనకుండుఁ బూర్వవృత్తాంతం బంతయు నెఱింగించి యమ్మహాత్ముఁ డానతిచ్చిన తెఱంగున మంత్ర తంత్ర పూర్వకంబుగా నీ విద్యల నా కుపదేశించె. ఈ పరమ రహస్యం బిప్పుడు మీకుం జెప్పితి నింకఁ దడవు సేయుటఁ గర్తవ్యంబుఁ గాదు మీర లిందుండి సతీదేవి సువదారంబులం దేర్చుచుండుం డేను వదాన్య పాలికిం బోయి వచ్చెదనని వారలకు దండ ప్రణామంబు లాచరించి యాశీర్వాదంబులఁ గైకొని యక్కిరవాణి వారలం జూచుచుండ గగన మార్గంబునం జనియె నంత నిక్కడ. 63

సీ. ఘనసార పులినముల్గల కంబళంబుఁ బట్టి
దనువుగా నౌదలెల్లఁ దడుపు వారుఁ
గమ్మ తావులఁ గ్రుమ్మ కమలంబు లొగిఁ దెచ్చి
యొప్పుగా మైనిండఁ గప్పువారు
నాణిముత్తెపు పేరు లధికంబుగాఁ దెచ్చి
యొనరంగ నురముపై నుంచువారుఁ
బన్నీటి పదునుచేఁ జెన్నారు కరములఁ
గడుఁ దిన్నగాఁ గనుల్ దుడుచువారు
చెలిని మగరాజ కటులఁ జెంపు మిగిలి
విన్నఁ గలిగిన సురటుల విసరువారు
నగుచు శైత్యోపచారంబు లధిక భక్తి
నా సతీదేవి కొనరించి రపుడుఁ జెలులు. ౬౪

వ. అప్పుడు. ౬౫

సీ. చల్లన ఘనసార జలముఁ జిమ్మనఁ బొంగిఁ
గనఁగొనఁ దొడరెక యింకిపోయెఁ
దైవిందఁ గప్పినఁ బద్మ దంతతులెల్లఁ
గరువడిఁ దుక తుక నుడికి పోయె
ఘనముగా నురమందు నునిచిన ముత్తెంపు
పేరులుఁ గరుఁగ్రాఁగి చిటిలిపోయె
గన్నుదమ్ములఁ బూయఁ బన్నీటి పదునెల్ల
నశ్రూదకంబుల నఱఁగిపోయె
సురటులనుఁ బట్టఁ గాడ్పుల సొంపు దఱఁగి
కొంగు విట్టూర్పు గాడ్పుల పసుపిపోయె
నపుడుఁ గేతుఁగొని యా మన్మథాగ్ని యొప్పు
పెంపుఁ దెలియక నెచ్చెలుల్ పెలుగుఁ జెంది ౬౬

వ. ఇట్లు భయంబున జింతింపుచుండ నందుఁ జంద్రవదన యిట్లనియె. ౬౭

క. దహన కెంతఁగింతము మన
మీ కంబే వేగబోయు దాంతి యనన్తా

లక్షణమంది లేకున్నను
లక్షణవతులారా! కార్యఫలితముఁ దప్పున్. 58

వ. హేమాంగి యిట్లనియె. 59

క. చని వినయోక్తుల నింతయు
జననికి జనకునకుఁ దెలియ సతి సంగతి చె
ప్పిన మేలగు మన మిటు చె
ప్పని యెడలన్ మనకు మాటఁబాటిలు సుమ్మీ! 60

వ. వెండియుఁ బద్మగంధి యిట్లనియె. 61

చ. అది యవుఁగాని యైన మన మందర మీయెడ నీ సతీమణిన్
వదవుల వృక్షవాటికకుఁ జయ్యన వే కొని పోయి యచ్చటన్
పదిలముఁగాగ మంచినముఁ బయ్యెదపైఁ బ్రసరింప మేల్కనన్
మదవతులారా! యీ క్రమము మంచి దటంచుఁ దలంతు నెంతయున్. 62

వ. ఇట్లు చెప్పిరి క్షత్రియ లెందొరులుఁ దమ తమ యోచనల కొలందిఁ గొంతఁ దడవుఁ దలపోసి యీ సతీదేవి యంతఃపురంబునం దరింపరాని విరహ వేదనం బడి మూర్ఛనొంది యంతకుం దేరకుండె. ఆ సతీమణి కార్య భారంబు వహించి యక్రూరవాణి సదాశివుఁ దోడితెత్తునని యతి వేగంబునం జనియె. ఎన్ని దినగులం బైన యోగ్యంబునం దోడి తెచ్చుటఁ దథ్యం బగు, నైనను మధ్యాహ్న సమయం బగుచున్న యది, మనము శీఘ్రంబునం బోయి దత్ప్రసూతుల కీ వృత్తాంతం బెఱింగింపకున్న భావ్యంబుఁగాదని, యంద ఱొక్క నిశ్చయంబుఁ జేసి, కొందఱమ్మూర్ఛితం గాచి యుండిరి, కొందఱతి వేగంబునం జని యచ్చట. 63

ఉ. సుమచిర రత్నపీఠమున సొంపుఁ దలిర్పగ నుండి సమ్మతుల్
గురుతర శాస్త్రవాదముల కుంఠిత వృత్తి నొనర్ప విజ్ఞులన్
జిరతర భక్తి నమ్రతుల సేయఁ బరాంతకు వార్త నుండి వి
స్ఫుర దరుణాంకుఁడో యనఁగ గొలువు దక్షునిఁగాంచి రప్పుడున్. 64

వ. ఇట్లుఁ గాంచి సవినయంబున హస్తకమలంబులు ముకుళించి యిట్లనిరి. 65

## చెలికత్తియలు సతీదేవి వృత్తాంతంబు దక్షున కెఱింగించుట

ఉ. చూచి జనాగ్రగణ్య! విను, పోయిన రాత్రి భవత్కుమారికిన్
భీకర స్వప్నమందుఁ జనుదెంచి పరాశివుఁ డాత్మవిద్య వి
స్తారతఁ దెల్పి విన్న బుధ సన్మతి నే పరియాంతు నందు వి
ద్యావతి యొప్పఁ జెప్పనటఁ దద్దయుఁ గగ్గె వితర్కిన్. ౬౬

ఉ విద్దురలోన శంకరుని నేర్పుగఁ జూచి పతింలామ దాఁ
బ్రొద్దుటి నుండి నెవ్వగం దొందుచు నమ్ముకుఁ జేరఁ జేసి యా
బుద్ధులఁ జెప్పి చెప్పఁ గరు చోద్యముగా విరహార్తిఁ దూలుచున్
తద్దయు మూర్ఛనొందె నది దైన్యము మీర దయానయోనిధీ! ౬౭

క. ఎన్ని యుపచారములఁ దగు
నన్నియు నేమొనరఁ జేయ నవిఁ బలు విరహో
త్పన్నతఁ జాల నమ్మెయుఁ
బన్నగ యోచింపఁ దికఁ బ్రపన్న శరణ్యా! ౬౮

చ. అనవుఁడు దక్షుఁ డత్యతి మహాత్ముఁడుఁ గావునఁ గార్యమంతయున్
మనమునఁ గాంచి సమ్మతము మాన్యత వెన్కొని రాగ శిష్యులన్
వినయముతోఁ గణింపఁ గరుణ్వేగఁ బ్రసూతి ముఖాంగనామణుల్
పరమగుఁ జింతతో వెతలఁగాఁ జనుదెంచెఁ గుమారిఁ జూడఁగన్. ౬౯

వ. ఇట్లనేక జన పరివృతుండై దక్షుం డతి వేగంబునం గూతురిం జూడ
నంతఃపుర దివ్య సౌధాంతరంబునకుం జని యచ్చట. ౭౦

## మూర్ఛనొందియున్న సతీదేవిని దక్షుండుఁ జూచి చింతించుట

సీ. కనుఁ దమ్ముల జారు కజ్జలంబుల తోడ
పీడి జారిన నెఱివేణి తోడఁ
జాలఁ గందిన మల్లెపూల దండల తోడఁ
జెదరిన గంధంపు చర్చ తోడఁ

విడువక ప్రసరించు వేఁడియూర్పుం గోడఁ
బసరించు నధర బింబంబు గోడ
శివునందుఁ జేర్చిన చిత్తవృత్తము గోడ
నతిశయంబగు విరహంబు గోడ
రత్నపీఠంబుపైఁ గాంచ రహిఁ దనర్చు
బొమ్మపై ప్రేమఁ జేర్చి యష్టాంగయోగ
మొనరఁ జరించు నొక మహాయోగకరణిఁ
గదం బుండిన నా సతీకాంతఁ గనియె. 71

వ. ఇట్లుఁ గనుంగొని దక్షుం డాశ్చర్య భయ శోకంబులు మనంబునం బొడమ
సతీ విహ్వలాంగిఁ దన వెంట వేంచేసిన మునుల మహాజనంబుల మంద
నియమించి దానుం గూర్చుండి యంతకు మున్న దుఃఖంబునం
బొరలఁ బ్రసూతి మొదలగు కాంతల మనశ్శమన వాక్యంబుల నాదరించి
యప్పుడు — 72

తే. గీ. ఆ సతీమణి యొడలి చిహ్నములఁ గాంచి
దక్షుఁ డప్పుడు పూర్వుఁగాఁ దన మనమునఁ
దలఁచి యందరఁ గనుఁగొని ధైర్య మలరఁ
బలికె సభయెడఁ గార్యంబు వ్యక్తపడఁగ. 73

దక్షుండుఁ దనకుఁ బూర్వంబునఁ బితామహుం డానతిచ్చిన
వాక్యంబు సభవారికిం జెప్పుట

సీ. ఎవ్వండు శేద్యుఁడై యుపారుఁ ద్రిపురరాక్ష
స కోటులను వాఁడి సంహరించె
నెవ్వండు జగముల నేర్చి మిన్నందెడిఁ
గాలకూటముఁ బట్టి కడిగ్రమింగె
నెవ్వండు యము చేత వేపునఁ జెరకుండఁ
జేసి మార్కండేయు స్థిరుఁగ నిల్పె
నెవ్వండు మెచ్చి యక్షేశు దిగీశుఁగా
నానరించి నవనిధు లొప్ప నిచ్చె

కట్టి సర్వేశుఁ డరిక దయా సముద్రుఁ
డైన ధూర్జటి నీకల్లుఁడగు నతండుఁ
దొల్లి పరమేష్ఠిఁ బలికె నాతోడఁ దెలియ
న మ్మహాత్ముని వరముఁ దథ్యంబుఁగాదె! 74

వ. అని యమ్మౌనులందరు వినంబలికి దక్షుం దలిలక్షాండుఁ గావున రవిమ్మృత్కార్యక్రమంబంతయు మనంబున నెఱుంగుటం జేసి చింతింపక యంతసంబున సతీలోకారాధ్యుండగు బరమేశ్వరునిఁ దన మనంబున నారాధించి నిమీలితనేత్రుండై మహాత్మా! మాయావిబద్ధంబగు ప్రపంచం బింద్రియ సంచార మగ్నం బై విషయానుభవంబు లనుభవింపుచు

## దక్షుండు సదాశివుని మనంబున నుతించి తదనుగ్రహంబున సతీదేవిని మూర్ఛ వలనం బాపుట

వ. గర్మ శేషంబుల నశేక జంతు యోనిద్వారంబుల జన్మింపుచు నెంత కాలంబున కైన నొండు మార్గంబు గలదని చింతింపక నగాధంబగు నూతంబడి యున్నఁ గన్న చందంబున దారాది సుహృత్తుల పరివృతంబగు సంసార గహనంబునం దిరుగుచు మాయాతీతుండ వగు నిన్నుం దెలియం జాలదు. కురూప దేశంబునం బవిత్రులగుఁ బుణ్యపురుషులు విషయాసక్తంబై సకలేంద్రియాను గతంబగు మనం బవియెడఁ బఱువుమం దాలిమి యను యానంబునం గట్టి వైరాగ్య ఖడ్గంబున నిశసించి జ్ఞానానలంబున వ్రేల్చి సంకల్ప వికల్ప శూన్యులై నిరంతరానందంబున నిన్నె కాని యొండెఱుంగక యుండుదురుఁ గావున బ్రహ్మాదులకైన దుర్లభుండ వట్టి పురాణ పురుషుండవైన నీవు నా కూతురగు సతీదేవిన్ పత్నిగాఁ గోరుట నా భాగ్యంబు గాదే! శుభం బయ్యెడు నింక నిక్కాలన్దేర్చి, మమ్మందఱ రక్షింప మనిఁ బ్రార్థించి వికసిత వదనుండై కరకంబున మన్న యమ్మంత్రోదకమ్ముల మ్మూర్ధియ వయించల్లి నేత్రంబులుఁ దుడువ, నప్పుడా సతీదేవి మూర్ఛవాపి యల్లన నయనార విందంబులు విచ్చి యందఱం గనుంగొని లజ్జావనత వదనయై మనంబున వందనం బాచరించె నంత. 75

క. బృందారకు లపరిమిత
నందంబున విరులవాన లలరించి రాగిన్

కందళిత హృదయులై మఱి
యందఱు దక్షుని నుతించి రంచిత భక్తిన్ 76

క. అత్తఱిఁ బ్రసూతి మొదలగు
నుత్తమ కాంతాజనంబు లుదయతర గుణ స
మ్మత్త గజయానఁ దోడ్కొని
చిత్తము లలరంగ ఆవిరిఁ జెలు లరుదేరన్. 77

క. ముదమలరి విశయమ్మున ద
క్షుని తోడఁ గదలి యధిక శోభనయుతమై
యనుపమ మగు నాహ్నిగృహ
మునకుం జని యచటఁ జిత్తములు చిగురొత్తన్. 78

వ. అప్పు డందఱు చిత్రాసనాసీనులై సంధ్యావందనానుష్ఠాన వైశ్వదేవాది కృత్యంబు లనుష్ఠించి, రంతట మున్న సతీదేవిం జలకం బార్చి దివ్యాంబరాభరణ కుంకుమ గంధమాల్యాది శోభితఁ జేసి, నెచ్చెలులందోడి తెచ్చిన సమ్మృద్ధియ తోడ నందఱు సంతసంబున వివిధ రసోపేతంబు లగు నన్నంబులఁ గుడిచి తాంబూలంబు లందుకొని, రనంతరంబ దక్షుం డనేక మునిజన పరివృతుండై సభామంటపంబున నుచిత ప్రసంగంబున నుండె నంతఁ దల్లి యగుఁ బ్రసూతి యను మతంబునం జెలికత్తియ లంతఃపురంబున కా సతీదేవిం దోడ్కొని పోయి యెప్పటి రత్న పీఠంబునన్ బ్రసూనశయ్య నునిచిఁ దాము సమీపంబునం గద్దియలన్ గూర్చుండి హస్తంబుల బంగరు వీణ లమర్చి రత్న కంకణంబులు మొరయ మధురగానంబు సేయుచున్న యెడ నమ్మగువ సంతసింపుచుఁ గీరవాణి యెందుకోయె ననవుఁడు వారలు వినయంబున హస్తంబులు ముకుళించి యిట్లనిరి. 79

సీ. విరహవేదనతోడ వివశత్వ మొందిన
విమలాంగి మనముఁ గవికరమున
రంజిల్లు నీ మనోరథము ఫలింపంగ
దేవదేవుని శివుఁ దెత్తుననుచు

సీ. భువనారాముల్ నెమ్మితోఁ జేయంగ
నోగా మమ్మట మదిచిఁ దామఁ
దన తండ్రిచే మున్నుఁ దా నభ్యసించిన
విద్యాబలంబున వేగఁ గదలి

రత్న భూషణముల మేన రహి వెలుంగ
మమ్మ పీఠ్కాని యర్థిక సమ్మదము మెఱయ
మానితంబైన యన్న తో మార్గమందుఁ
జారు తరముగ నేగె చక్రవాకి! 80

ఉ. ఎన్నఁదెఱంగులన్ శివున కింపుగ నీ చరితంబు లెల్లఁ దాఁ
బన్నగ విన్నవించి కులశంబుగ సమ్మహితాత్మ దివ్య సం
పన్నతఁదోఁచి శిష్య నిక వందన సేయకఁ గీరవాణియో
మన్నతగాత్రి యూరకుమఁ జయ్యనఁగూరెదు నీ మనోహరున్ 81

చ. అమఁడు సతీలలామ హృదయంబున సంతసమందిఁ జెల్లరే!
మత మిలఁ గీరవాణి మహిమంబుయఁ గంటెనె యెన్నడైనఁ దా
ననయముఁ గూడియుండియు రహస్యముగా నయనన్ వచింపదీ
మనికువఁదెగనే సమ కులంబుల దేల్ప దయా సమేతయై 82

చ. అటఁజని కీరవాణి వినయంబున శంకరుఁజేరి మత్క్రమం
బెటువలెఁదెల్పునో విభుఁడు వింపొడవన్ విమనో గలంగి సం
పుటనఘుఁగాదు పొమ్మనుచుఁ గాంత స భంబును నొవ్వఁబల్కునో
దటుకున వీక్షయింపఁగ స్వతంత్రులమౌదుమె యెల్ల శంగులన్ 83

వ. అని చింతించుచున్న సమయంబున 84

తే. గీ. తప్పిదిఁ దెల్పెదనటఁ గీరవాణిఁ బోయి
యూరఁ దరవుండె నేనేగిఁ బోరితెత్తు
నమచుఁ జనియెరుఁగంచుఁకుందనగ నపుడు
పల్లవల్లవఁ జరమాద్రి కరిగె నినుఁడు 85

వ. అంత 86

తే. గీ. తర్క రసయుక్తమైన భావద్మమందు
నావరించిన జందరికాళి యనఁగ
నెందుఁజూచిన నిబిడమై యేపు మెఱసి
గటిక చీకటి నిండె జగంబు నందు 87

వ. తదనంతరంబ 88

తే. గీ. వరగ నాకాశమను పీఠవటమునందు
రమ్యముగఁ గూర్చివట్టి పత్రములనఁగ
గరము సత్తుల కానందకరము లగుచు
నవిరళంబుగఁ దారక లతీయయల్లె 89

తే. గీ. ఆ సతీదేవి నెమ్మనం బలర శివుఁడు
తమన పతివేగుదెంచిన తలఁపనంగ
దివ్యకాంతుల దిక్కులఁ దేజరిల్ల
నొప్పు గుఱ్ఱుచుఁ జందురుం డుదితుఁడయ్యె 90

వ. ఇట్లు చంద్రోదయం బగుటయు నారాత్రి సతీదేవి తల్లి యగుఁ బ్రసూతిఁ
బత్తెంచిన భక్ష్యభోజ్యాది పదార్థంబులఁ జెలికత్తియలం దానును భుజించిఁ
దనకిరుఁ గెలంకులఁ బరిమళంబులు వెదజల్లుచుఁ గర్పూరపు దివ్వియ లల్ల
పిల్ల నెచ్చెలులు గద్దియలం గూర్చుండి వీణల మ్రోయించుచు సదాశివ
కథాగానంబు సేయుచుండ నక్కీరవాణి రాక కెదురు చూచుచుండెనని
చెప్పిన విని శౌనకాది మహామును లాశ్చర్యానందంబుల మనంబులం
జెలంగఁ బరమహర్ష సమేతుండైన సూతు నవలోకించి యిట్లనిరి 91

చ. అతనిఁ దెత్తునం చతి రయంబున వేగినఁ గీరవాణి య
వ్విధు కథ కేగతిం బవి వివేకము మీఱఁగ విన్నవించె నా
త్రిభువన చిత్ర మిత్తెఱఁగుఁ దేటపడన్ వివరింపుమన్న నా
సుభగుఁడు సూతుఁడిట్లనియె సొంపుగ నమ్ముని పుంగవాళితోన్ 92

వ. ఇట్లా రాత్రి సతీలలామ నిద్రా వివర్జితయై నెచ్చెలు లొనరించు మనో
హరంబగు గానంబు నాకర్ణింపుచు సదాశివు పదారవిందంబు లంత
రంగంబున నునిచి పతీ శుభాగమనంబుఁ గోరుచుండ నారాత్రి మూడవ
యామం బతిక్రమించుటయు, నప్పుడు 93

## గీరవాణి సదాశివు సన్నిధి నుండి సతీదేవి దగ్గఱకు వచ్చుట

సీ. కప్పూర విచ్చిన యుత్పలంబుల కంటెఁ
గరము జెన్నగుఁ గన్నుఁగవ వెలుంగఁ
బూర్ణచంద్రుని కంటెఁ బొలుపారు ముఖమందు
నల్లనల్లన మందహాస మొదవ
నెఱిఁ గొప్పునందు బల్లేర్పుగాఁ జుట్టిన
బాదండ తారి రూపున నటింప
సన్నంపు వజ్రాల ఱవఁ గుబ్బఁ గమ్మల
ధగధగత్కుండలములఁ బొదల
రత్నహారాళి రుచు లంబరంబు నిండ
హస్తమున నిమ్మపండు నిండారఁ బూని
మేఘమధ్యంబు వెలువడు మెఱుగు కరణి
ధీరయై యప్డు దరుదెంచెఁ గీరవాణి! 84

వ. ఇట్లు క్షీరావతంబున నుండి ధరణీతలంబున కవతరించిన దివ్యాంగనయుం బోలె నఖండ తేజంబున వెలుంగుచుఁ గక్ష్యాంతరంబులఁ గడచివచ్చు నక్కీరవాణి వచ్చెఁ గమంగొని సంభ్రమంబున నెచ్చెలులం గూడి సతీ లలామ దిగ్గున గద్దియ నుండి డిగ్గి ప్రత్యుత్థానంబు సేసి, గౌరవం బెద్దఁ దరవుఁ గౌఁగిటఁ జేర్చి, చెక్కిలి ముద్దుఁ గొని, యతి వినయంబునం దోడి తెచ్చిన, నమ్ముద్దియ నంతనంబున జగజ్జనని యగు సతీదేవి చరణార విందంబులకు వందనం బాచరించి యనంతరంబ సఖీమణుల కందఱకు నమస్కరించిన వారలా సుచంద్రాక్షి నాలింగనంబు లొనరించి గద్దియల నుండి రంత, నా సతీదేవిఁ దన ముందట రత్నపీఠంబునఁ గీరవాణి నునిచి దాసమం బూర్చుండి సంతోష యుక్తంబగు నచ్చెలి ముఖార విందంబుఁ గని దన నయనారవిందంబుల నానంద బాష్పంబులఁ గ్రమ్ము దేర నేమియుం బలుకనేరక యున్న నా సతిం గని గీరవాణి సఖీజన లానందింప మృదుమధుర వచనంబుల విన్నవించె. 85

ఉ. మెచ్చెను శంకరుం డహహ! మేలగు నీ చరితంబుఁ జెప్పినా
కచ్చె ననేక జానకము లింపుగ మన్ననఁ జేసి యాత్మలో
హెచ్చిన వేడ్క తోడ పరిణయంబెద నా సతి నంచుఁ జెప్పి సం
దిచ్చెను నీ కొసంగు మను చేర్పడఁ గన్గొనుమో సతీమణీ! ౯౬

ఉ. ఏమని విన్నవింతు విబుధేశ్వరుఁడైన సదాశివుండు నిన్
బ్రేమఁ దలంచి చిత్తమున నేమరు మోహముఁ బల్లవింప న
క్కోమలి నెన్నఁడందముగ గౌఁగిటఁ జేర్తునంచు న
ల్కామ వికార మగ్నుఁడయి కంటికి నిద్దురఁగానఁ డక్కరో! ౯౭

వ. కావున నమ్మహానుభావుండు నిన్ను బెండ్లియాడుట తథ్యంబగు నింక మనంబునఁ జింతింప వలదు, నమ్ముము నీ యెంటి ఫలంబుఁ జేసి కొచ్చిన నందుకొనిఁ బరమేశ్వరుం డగు సదాశివుని పొందు నా కొనర్పం బనుపఁ దెంచిన ఫలస్వరూపంబగు జాతిక యని యత్యాదరంబునం గన్నుం గద్దుకొని, యక్కునం జేర్చి ముద్దుఁగొని మహానందంబున శరీరంబు పులకింప నక్కీరవాణిం గాగలించుకొని యో సఖీమణీ! వివాహాగ్నిం బరితపించుచున్న నన్ను నీ కృపామృత సముద్రంబు వెల్లిఁగొల్పి బ్రతుకం జేసితివి. నీ మహామహిమంబులు వర్ణింప నాకుఁ దరంబగునే! నీ వృత్తాంతం బంతయు నెచ్చెలులు వక్కాణింప నెఱింగితి, నొక్క ప్రశ్నంబు సేసెద, నిచ్చటినుండి నీ వతి వేగంబునం గదలి సదాశివ సన్నిధికిం బోవుటయు నమ్మహాత్మునకు నీకుం జరిగిన సంవాదంబును, నీతోడ నవ్విభుండఁ జెప్పిఁ బుత్తెంచిన యమోఘ వాక్యంబులును సవిస్తరంబుగా వినం గోరెద ననవుఁడు నక్కీరవాణి యిట్లనియె. ౯౮

కీరవాణి తాను సదాశివు పాలికింబోయి వచ్చిన వృత్తాంతంబు
సతీదేవికిం జెప్పుట

మ. శ్రీకరంబుగ విన్నవించెదఁ జెల్వగా వినవమ్మ వే
ప్రాకటంబుగఁ బోయి తెచ్చిన భవ్య శంకర వార్తయున్
నీకతంబున నమ్మహాత్ముని నేమఁ గాంచి జగంబులన్
వ్యాకృతిఁ గంటిఁ బురాకృతంబగుఁ గర్మరాశిఁ దొలంగగన్. ౯౯

సీ. కమలాక్షి! విను, భవత్కార్యంబు నెఱవేర్పఁ
తెలి రొవంగిన యుజ్జ్వల ధరించి
ఘన తపోధనుఁడు మజ్జనకుం డొసంగిన
లలితమౌ విద్యా బలంబు వలనఁ
గొమరొప్పు పటుల వీక్షింపి వార లంతంగ
విశదమౌ నక్షత్ర వీథియందు
వర విమానంబుల నరసెత విహరించు
ఖేచర బృందంబుల వేడ్కఁ గనుచు
గరుడ గంధర్వ కిన్నర కాంత లధిక
సంతసంబున గానంబు సలుప వినుచు
శ్రీ సదాశివు వాక్కులోఁ జేర్చి యుండ
మలరఁ గడు వేగ నే నపుఁ డరుగుచుంట. 100

సీ. జలపూరిత తటాకములు మంజులములై న
విలసితద్దంబుల రెట్టఁ దోచె
ఫలభరితారామ భవ్య తరుశ్రేణిఁ
దొంతరఁ బెంచిన వాయవలెమ్మఁ దోచె
గహనావృతోన్నత గ్రావసమూహముల్
వెన్నెల కుప్పల విధముఁ దోచె
నదముల ద్యుతులచే తెలఁగెడు నదులెల్ల
నాణిముత్తెపు చేరులట్లఁ దోచె
ధర నరంపరెల్లను దోఁ కృతిఁజల్ల
కరణి సుదధులు మంజుమేఘంబుల పగిదిఁ
దోచె నప్పుడుఁ జుక్కల త్రోవనుండిఁ
దోవు చింపినఁ జూడంగఁ బువ్వ బోణి! 101

ఉ. ధరణీ చక్రముఁ జక్రవాళగిరి చేతన్ వేష్టితం బౌచు సుం
దరమై యొప్పెను రావియాకు గతి సాంద్రం బౌ మహారణ్య వ
త్పుర పల్లీ నదులందనర్చి ఘనపాథోవాహ నప్రావృతో
త్కరమై భీషణ శబ్ద యుక్తమగుచుం దర్కాండె యత్యున్నతిన్. 102

సీ. అమర గంధర్వ యక్షాదుల కిరవులై
గొమరొందు దివ్యలోకములఁ గనుచు
నవరత్న రుచుల నా గగనముల్ వెలుఁగొంద
గములుగాఁ జను విమానములఁ గనుచు
మిన్నేటిఁ దమ్ముల మింటఁ దేనెలఁ గ్రోలి
మెఱయుచుఁ బోవు దుమ్మెదలఁ గనుచు
నూర్ధ్వరేతస్కులై యూర్పులు బంధించి
బొదవునఁ జనుచున్న మునులఁ గనుచు

నిగనుఁ దళుకొత్త నమ్మేరు నగముఁ జుట్టిఁ
దిరుగు చుండెడు గ్రహములఁ దివిరి కనుచు
భాసురంబగు నాకాశపథము నంత
సంతసింపుచుఁ జనుచున్న సమయమునను. 103

గీ. అమితముగఁ జైత్రరథ నందనముల నుండు
పారిజాతాది తరుపుష్ప పరిమళములు
ఘుమ్ము ఘుమ్మన నా మీదఁ గ్రమ్ముకొనఁగ
సాగిపోవంగ నటుదైవ యోగమునను. 104

## నభోమార్గంబునఁ గిరవాణికి నారదుం డెదురై సంభాషించుట

మ. తనుకాంతుల్ దిశలందుఁ జెంద్రికం చందం బొప్ప దారాళ ధో
రిన శుద్ధ స్ఫటికంపు మాలిక లెసన్ శ్రీలన్ వినోదింప స
ద్ఘన వీణారవముల్లసిల్లగ హరిన్ గంభీర వర్ణింపుచున్
వినువీథిన్ చనుదెంచె నారదుఁడుఁ దా విజ్ఞాన మగ్నాత్ముఁడై. 105

క. వచ్చిన నారదుఁ గని వే
నచ్చుగఁ బ్రణమిల్ల నమ్మహాత్ముఁడు మదిలో
నచ్చెరు వొందుచు నమ్మఁగని
మెచ్చుచు నిట్లనియె నవ్య మృదు వాక్స్ఫురణన్.

ఉ. ఎవ్వరి పుత్త్రివమ్మ! కమలేక్షణ! దుష్కర మార్గమంతు వి
న్నెవ్వరుఁ బంప నెచ్చటికి నేగెదవన్, బ్రమదంబు నా మది
నివ్వటిలంగ హస్తములు నేర్పుగఁ జాచి ముకుళించి భక్తితో
నవ్వన దేవతాత్మజాన కంతయుఁ జెప్పఁదలంచి యత్తఱిన్. 107

వ. ఇట్లంటి. 108

చ. పరమ తపోధనుం డతిం దివ్యగుణోన్నతుఁ డార్య సన్నుతుం
డురుతర కీర్తిశాలి యన నొప్పు సుమంత్రుని, కూతురన్ దయా
పర! నను గీరవాణి యనిఁ బిల్చెదు రందరు నీ సువర్ణితం
బిరుదుగఁ గర్గి నా కిక మహాత్మక! సంఘటిలెన్ శుభోన్నతుం. 109

వ. అని పలికి మునీంద్రా! సర్వరక్షకుం డగు సదాశివుండు దక్షాత్మజ యగు సతీదేవి స్వప్నంబున సాక్షాత్కరించి తత్త్వజ్ఞానం బనుగ్రహించి యనంతరంబ మృదుమధుర వచన రచన బల్లపిల్లఁ బ్రపంచ క్రమంబున నిన్ను వివాహం బయ్యెదనని చెప్పిపోవుటం జేసి యా సతీలలామ యమ్మహాత్మున్ దలంచి దురంతంబగు విరహవేదనన్ గ్రాగుచు మూర్ఛిల్లిన నంత దచ్చెలికత్తియల యనుజ్ఞ వడసి మహానుభావుం డగు సదాశివున కత్తెఱంగు వక్కాణించి తోడి తెచ్చెదనని పలికి మజ్జనకుం డొసంగిన విద్యాబలంబు పెంపున నభో మార్గంబునం గదలి యతి వేగంబునన్ బోవు చున్న దాన ననవుఁడు నమ్ముని పుంగవుం డతి సంతసంబునం బొదలి మొగంబున ముసిముసి నగవు లొలయ నమృతంబు వర్షించు చందంబున నిట్లనియె. 110

## కీరవాణికి నారదుండుఁ బూర్వవృత్తాంతంబుఁ జెప్పుట

సీ. విను, కీరవాణి నే వివరింతు నొకవార్తఁ
గొమరొప్పు మును బ్రహ్మ కొడుకునందు
ననఘులౌ పురముల నాలోచన మొనర్చిఁ
బరమేష్ఠి తవిలి సద్భక్తి మెఱయ

భూలోకమున నరుల్ పుణ్యం బెరుంగక
మరు భవాంబుధి బడియున్నవారుఁ
గావున వారు సద్గతిఁ జెందు విధమింక
చింతింప వలయు సుస్థితి వెలుంగ

నమ్రుఁడఁగరు సంతసమున నయ్యాలి సురలం
మునులఁ గమ్మఁగొని మీరలు వినుఁడటంచుఁ
దన మనంబున నొక కొంతఁ దలపుఁ జూపి
పలికె నయ్యెడఁ బరుఁడు సర్వజ్ఞ భవుఁడు! 111

క. బాలేందుధరుఁడఁ దలఁచు కడె
భూలోకమునందు జనులఁ బోషించుటకై
బాలబ్రహ్మేశ్వరుఁడన
లాలితముగ వెలయ గలఁ డలంపురి యందున్ 112

క. లోకస్వరూపిణియు బర
లోకోన్నత చరితఁ బ్రకృతి లోక జనని యీ
లోకంబులెల్లర సతి యనఁ
బ్రాకటముగ దక్షునకుఁ గృపన్ జనియించున్ 113

వ. ఇట్లా ప్రకృతిపురుషులు సతీ బాలబ్రహ్మేశ్వరులై ప్రపంచ క్రమంబున కార్యకర్తృ భావంబు నొంది, భక్తియోగంబున సేవించి, సకల జనంబు లొనర్చు పూజనంబులఁ గైకొనుచు వారల సకల పాపబంధంబులకుం దొలగించి సకలైశ్వర్యంబు లొసంగి, బరిపాలించి, గృతార్థులం జేయుదురని యానతిచ్చిన విని సంతసించి యున్నవారలు నమస్కరించి యనుజ్ఞఁగొని యా దేవముని ప్రముఖులు నిజస్థానంబులకుం జనిరి; గావున నమ్మహాత్ముని వచనక్రమంబున నయ్యాది కారణులగు ప్రకృతిపురుషు లిట్లు విలసిల్లి, రయ్యారుపుర వివాహంబునకు నీవొనర్చు రాయబారంబు ముఖ్యసాధనంబగు. తొల్లిఁ గార్యం బాలోచించి మీ తండ్రియగు సుచంద్రునకు నే నొసంగిన దివ్య విద్యావిశేషంబులు నేటికి నీ కతంబున ఫలియించె, నింకఁ దనయ జంప దిప్పుడే యలంపురినున్న బాలబ్రహ్మేశ్వరు సన్నిధి నుండి వచ్చి

చున్నవాఁడ, విదియె మార్గంబు, శీఘ్రంబునం బవి రాత్రికాలంబున సంతర్గృహంబున మందు సదాశివు సాన్నిధ్యంబునకుం బవి మృదుమధుర వచన చమత్కారంబుల నా సతీదేవి వృత్తాంతంబంతయుఁ దగు సమయంబున విన్నవింపుమని యానతిచ్చి యనంతరంబ పుత్రికా భావంబున నమ్మ మిక్కిలి సమీపంబునకుం జేరి కటాక్షవీక్షణంబు లొలయ ముద్దు పెట్టుకొని, సకల జంతు మనోభావంబును, సకలలోక వృత్తాంతంబును యోచించు మాత్రంబునం దెలియునటుల వరంబు లొసంగి యమ్మహానుభావుండగు నారదుం డంతర్హితుం డయ్యె; నంత నే నవలం బోవుచున్న సమయంబున 114

చ. ఇట్లు జనుచుండగా నెదుట హేమమణి స్ఫురితాయత ప్రభో
త్కట సముదాయ రాజిత సదాశివాద్య విరాజమాన స
త్ప్రభల కళా వివాసహిత పార్వణ చంద్ర సమానకాంతి మ
త్పటుతర సౌధవారయుత పట్టణ రత్నముఁ దోఁచె ముందటన్. 115

చ. అది గని నే నలంపురము నౌనని కాదని కొంతసేపు నె
మ్మదిఁ దలపోసి చూచి యనుమానతఁ దాల్చి యనంతరంబునన్
సదమల చంద్ర మండల కష ద్యుతి కేతన రాజిఁ గాంచి యౌ
నిదె యని సంతసం బొదవ నెంచి రయంబునఁ బోవ జత్తఱిన్. 116

### కీరవాణి తుంగభద్రా నదిం జూచుట

సీ. ఘుమ ఘుమ ధ్వని దిగంతములందు వ్యాపింప
ఘన తరంగములచేఁ గదలు దాని
సంఫుల్ల శతపత్ర చయరచోపేతమై
మించు తావుల గుబాళించుదాని
విమలంబులై యొప్పు సికతాంబుకణములఁ
గడుఁజల్లగా మిన్నుఁ దడుపు దానిఁ
దరళంబులైన మత్స్యపురాసులను బోలు
పరుగు బుడ్డల చేత మెఱయుదాని

మకర కూర్మాది జంతు సమాజములకు
సంచితంబుగ నుండ విమ్మైన దాని
మిన్నుమ్రోఁ దుంగ క్షీరాబ్ధిఁ గన్నదాని
నొక మహానదిఁ గనుగొంటి నుజ్జ్వలాంగి! 117

సీ. మును లనుష్ఠానంబు లొనరింప నిరవులై
    తానైన స్ఫటిక పాషాణ తతులు
సమరాంగ నారోహణావరోహణములఁ
    బవమింద రత్న సోపాన తతులఁ
దటములఁ గ్రమ్మి సంతతముఁ దేనియలొల్కు
    విమల భాసుర కల్పవృక్ష తతులు
వైరంబుఁ దక్కి జీవనముఁ గ్రాలెడి సింహ
    శరభ గజవ్యాఘ్ర హరిణ తతులు
గలిగి లోకములందుఁ బ్రఖ్యాతిగాంచిఁ
జూచు మాత్రంబునన జగచ్ఛోక ముడుపు
మహిమ దళుకొంద సజ్జనమాన్య యగుచుఁ
దనరు నన్నది మదికి సంతస మొనర్చె 118

సీ. రమ్యమౌ తరగల రహి వోలికా కేళిఁ
    దేలుచుండు మరాళ జాలములను
వికసిత శతపత్ర మకరందముఁ గ్రోలిఁ
    దెలఁగి మ్రోగెడు భృంగ సంఘములను
దరుల పొంతల నుండిఁ దమబోటులను గూడి
    బారుగాఁ జను కోకవారములను
మెఱుపుతీగల మాడ్కి మెఱసి మింటికి మిట్టి
    పడుచునుండెడు మీన పటలములను
నీట మునుగుచుఁ దేలుచు నెరయ మురువుఁ
జెందు బలుకొంగ కుక్కుట బృందములను
దూరమునఁ జూచి యరుదంది తోయజాక్షి!
వాసి తెక్కిన యన్నదిఁ దాపి యపుడు. 119

సీ. ఒక వంక నరయంగ నాగవధూ యుక్తులై
జంకెలఁదేలు నిర్జరగణంబు
ఒక చక్కఁ గనుఁగొన్న మరురత్న తలముల
సంధ్యవార్చెడి విప్రసముదయంబు
ఒక చాయఁ జూడంగ నొయ్యన నేత్రముల్
ముకుళించి జపియించు ముని చయంబు
ఒక యోర వీక్షింప నుదకము గ్గల
గాలిచే ముంచు విప్రయోషిద్వ్రజంబు

ఒక్క యెడఁ గాంత దీపుల నొప్పు మిగుల
మాటిమాటికి జాలికా మండలంబు
లగణితంబుగఁ గనుపట్టు నవ్వుఁదేమ
సొరిదిఁగనుఁగొను ప్రేయసిఁ జూచుచుండ 120

క. మఱియును 121

సీ. తరళంబులైన మత్స్యములఁ గన్నులఁ గాఁగ
నవనీరజము లాననములఁ గాఁగ
వరచక్రవాకంబు లురుకుచంబులుఁ గాఁగ
దీటు తుమ్మెదల బాహువులుఁ గాఁగ
నెఱయఁ జొప్పెడు సుడు లిమ్మన్న నాభులుఁ గాఁగఁ
గరమొప్పు దీవు లుత్కటులుఁ గాఁగ
నొలుపైన మరుగు లింపొను నవ్వులుఁ గాఁగ
రాయంచ గముల వస్త్రములుఁ గాఁగ

చారుశైవాలములు శిరోజములుఁ గాఁగఁ
దొరపై యొప్పు చుండు నా తుంగభద్ర
తెలుఁగు వద్యాళిపై సహస్రముల మార్కు
కంత నా మార్కు కానందమయ్యె నహహా! 122

## గిరవాణికి నభోమార్గంబున ధర్మవిదుండను నొక మహాపురుషుం డెదురుగా వచ్చుట

ఉ. ఆ సమయంబు నందొక మహాపురుషుం డకలంక వైభవో
ద్భాసితుఁడై మణి స్థగిత బంధుర దివ్య విమానమెక్కి ప
ద్మావసుఁడో యనన్ కడు రయంబున నంబర వీథియందు బ
ల్యాసఁ జెలంగఁ బోవుచు ధ్రువంబుగ వాణికెదుర్రై ప్రసన్నతన్. 123

ఉ. ఓ కమలాయతాక్షి! గడు నొప్పుగ నెవ్వరుఁ దోడు లేక నీ
వాకస మార్గమందతి రయంబున నేగుచు నున్నఁ దాన వి
శ్లోక మనస్కురాలవయి యెచ్చటి కెవ్వరుఁ బంప నేగెదం
దా కమనీయమూర్తి యన నప్పుడు నేవతి సంతసంబునన్. 124

చ. విమల గుణాభిరామ! పృథివీ స్థలి నారద శిష్యుఁ డార్య స
త్తముఁడు సుచంద్రుఁ డమ్మపతిఁ దద్దయుఁ గూరిమి తాతురన్ బుధో
త్తమ! ననుఁ గీరవాణి యని ప్రాతి జనుల్ గణియింప నొప్పుదున్
క్రమముగఁ గల్గినంతయు నుతమ్ముగ మీరు వినుండుఁ దెల్పెదన్. 125

వ. అని పలికి యమ్మహాత్మునకు దండప్రణామంబు లాచరించి నీ వృత్తాంతం బంతయు సూత్రంబున కణిముత్యంబులఁ గూర్చు తెఱంగున విన్నవించి యనంతరంబ గేలు మొగిచి యో దివ్యాత్మా! యాప్పరో భాగంబునం బ్రవహించు నదీజలామంబు క్షేత్రంబుల కానందం బొనర్చుచున్న యదిఁ గావున నీ నదీ మాహాత్మ్యం బంతయుఁ గ్రమంబుగ వినం గోరెద, నానతీవలయు ననవుఁడు నమ్మహామహుం డిట్లనియె. ఇచ్చటికిఁ బశ్చిమ దిగ్భాగంబునం దతి రమ్యంబై దేవ యక్ష కిన్నర గంధర్వ సిద్ధ చారణ సేవితంబై బహురత్న మణి సముదయ నిధానంబై బహు యోజనంబుల దూరంబునం దొప్పు సహ్యపర్వతంబు గందనేక పుణ్య తీర్థంబు లుద్భవించి యనేక ముఖంబులన్ బ్రవహించి బహుదేశ భూముల పావనంబు సేయుచు రత్నాకరంబునం గలయుచుండు, నన్నదుల యందుఁ దుంగానది, భద్రానది యను రెండు నదులు ప్రత్యేకంబుగాఁ బ్రవహించి పిదప నా రెండు నదు లేకంబై తుంగభద్రయను పేరవ్వరగి

యీ యలంపురంబునకుఁ బూర్వ దిగ్భాగంబుగా వచ్చి బాలబ్రహ్మేశ్వరాలయ పూర్వ ద్వార ప్రాకారంబు నొరయుచు నుత్తరవాహినియైఁ గొంత దవ్వుఁ బ్రవహించి యచ్చటఁ బశ్చిమ దిగ్భాగంబు నుండి యేతెంచుచున్నఁ గృష్ణానదిం గలయు. బాలబ్రహ్మేశ్వరాలయంబునకు దక్షిణ దిగ్భాగంబు నందుఁ గ్రోశ మాత్ర దూరంబున నంతర్గంగా తీర్థంబునుఁ బుష్కరిణిఁ గలదు ఆ తీర్థంబునకుఁ బశ్చిమ తటంబున నంతర్గంగేశ్వరుం డుండుటం జేసి యా పట్టం బంతర్గంగేశ్వర పట్టం బనం బడు ఆ తీర్థం బాగ్నేయ కోణంబునం బ్రవహించి పడమటంబున నున్న తుంగభద్రా నదిం గలయు ఈ క్రమంబున ఈ తీర్థం బాదిగా బాలబ్రహ్మేశ్వరాలయ ద్వారంబున కుత్తర భాగంబునం గ్రోశ మాత్ర దూరంబున నుండు కలశ తీర్థం బంతంబుగా నరువది నాలుగు తీర్థంబు లీ నదీ ప్రవాహంబునం దంతర్భూతంబులై యుండు, నవి యేవి యనిన

## శిరవాణికి ధర్మవిదుండుఁ దుంగభద్ర యందుండు తీర్థంబులఁ దెల్పుట

1. నంతర్గంగా తీర్థంబును, 2 పాపవినాశన తీర్థంబును, 3. ఛాయా మల్లికార్జున తీర్థంబును, 4. ప్రథమబ్రహ్మ తీర్థంబును, 5 వేదావతీ తీర్థంబును, 6. మోక్షేశ్వర తీర్థంబును, 7. స్వర్గద్వార తీర్థంబును, 8. బ్రహ్మ తీర్థంబును, 9 గణికా సిద్ధేశ్వర తీర్థంబును, 10 భుజంగేశ్వర తీర్థంబును, 11. రుద్రపాద తీర్థంబును, 12. బ్రహ్మనారాయణ తీర్థంబును, 13 జనార్దన తీర్థంబును, 14. వారదేశ్వర తీర్థంబును, 15 మంతమేశ్వర తీర్థంబును, 16 దక్షిణేశ్వర తీర్థంబును, 17. రామేశ్వర తీర్థంబును, 18. లక్ష్మణేశ్వర తీర్థంబును, 19. వారుణేశ్వర తీర్థంబును, 20. ప్రయోగమాధవ తీర్థంబును, 21 సిద్ధేశ్వర తీర్థంబును, 22. సప్తకోటీశ్వర తీర్థంబును, 23. సిద్ధేశ్వర తీర్థంబును, 24. ఇంద్రేశ్వర తీర్థంబును, 25. కుక్కుటేశ్వర తీర్థంబును, 26. రాజరాజేశ్వర తీర్థంబును, 27. వాగీశ్వర తీర్థంబును, 28. నాగేశ్వర తీర్థంబును, 29. భోగేశ్వర తీర్థంబును, 30. పాదావతీసంగమ తీర్థంబును, 31 సోమేశ్వర తీర్థంబును, 32. నవబ్రహ్మేశ్వర తీర్థంబును, 33. పంచరామేశ్వర తీర్థంబును, 34. సోమసిద్ధేశ్వర తీర్థంబును, 35. దేవద్రోణి తీర్థంబును, 36. అగ్నేశ్వర తీర్థంబును,

37. ఉత్క్లేశ్వర తీర్థంబును, 38 త్రిజటేశ్వర తీర్థంబును, 39. జలలింగేశ్వర తీర్థంబును, 40. కపాలేశ్వర తీర్థంబును, 41. చండీశ్వర తీర్థంబును, 42. పాశేశ్వర తీర్థంబును, 43 ఆదిదుర్గేశ్వర తీర్థంబును, 44. భగవతేశ్వర తీర్థంబును, 45 మయూరేశ్వర తీర్థంబును, 46. మాధవేశ్వర తీర్థంబును, 47. మణికర్ణికేశ్వర పుష్కరిణీ తీర్థంబును, 48. ఆదిసిద్ధేశ్వర తీర్థంబును, 49. దివ్యసిద్ధేశ్వర తీర్థంబును, 50. త్రిపురాంతకేశ్వర తీర్థంబును, 51. విశ్వేశ్వర తీర్థంబును, 52. కేదారేశ్వర తీర్థంబును, 53. కపిలేశ్వర తీర్థంబును, 54. సూర్య తీర్థంబును 55. నక్షత్ర తీర్థంబును, 56. మల్లినాథ తీర్థంబును, 57. అగస్త్యేశ్వర తీర్థంబును, 58. దూర్వాస తీర్థంబును, 59 ఘటికాసిద్ధి తీర్థంబును, 60. వామేశ్వర తీర్థంబును, 61. రామేశ్వర తీర్థంబును. 62. ఋణమోక్షేశ్వర తీర్థంబును, 63. భైరవ తీర్థంబును, 64. కలకల తీర్థంబును, అన నఱువదినాలుగు తీర్థంబులయ్యె, నాయా తీర్థంబుల చెంత నుండు దైవతంబుల కాయా తీర్థ నామంబులుఁ గలుగుటంజేసి యాయా పుణ్యంబుల కాయా నామధేయంబులు నియామకంబులై యుండు. 126

క. కావున నీ నదిలో బ్ర
ఖ్యాతములై వెలుఁగు చుండుఁ గడు చిత్రముగా
నీ తీర్థంబుల మహిమము
లాతతముగ నెంచి చెప్ప నజునకుఁదరమే! 127

వ. మఱియు నొక్క విశేషంబుఁ గల దాకర్ణింపుము. ఆ తీర్థంబుల లోపం బదునెనిమిది తీర్థంబులు ముఖ్య తీర్థంబులని చెప్పంబడు; నవి యేవి యనిన 1. అంతర్గంగా తీర్థంబును, 2 దత్పూర్వ భాగంబున పాపనాశన తీర్థంబును, 3. దత్సమీపంబునం బ్రథమ బ్రహ్మ తీర్థంబును, 4. దదుపకంఠంబున ఛాయామల్లికార్జున తీర్థంబును, 5. దదుత్తర భాగంబున వేదానదీ సంగమ తీర్థంబును, 6. దదుత్తర దిగ్భాగంబునన్ దశధనుః ప్రమాణ దూరంబున మోక్షేశ్వర తీర్థంబును, 7. దదుత్తర దిగ్భాగంబున భుజంగేశ్వర తీర్థంబును, 8. తదుత్తర దిగ్భాగంబున బ్రహ్మనారాయణ తీర్థంబును, 9. దత్పశ్చిమ భాగంబున మణికర్ణికాతీర్థ పుష్కరిణియు,

10. దదుత్తర దిగ్భాగంబునం బ్రయాగమాధవ తీర్థంబును. 11. దదుత్తర భాగంబున దేవద్రోణి తీర్థంబును, 12. దదుత్తర భాగంబున నగ్నేశ్వర తీర్థంబును, 13. దదుత్తర దిగ్భాగంబునం దశధనుః ప్రమాణ దూరంబున శుక్లేశ్వర తీర్థంబును 14 దదుత్తర దిగ్భాగంబున నాగేశ్వర తీర్థంబును. 15. దదుత్తర దిగ్భాగంబున సోమసిద్ధేశ్వర తీర్థంబును, 16 దదుత్తర దిగ్భాగంబున పాదావతీ సంగమ తీర్థంబును, 17. దదీశాన్య దిగ్భాగంబునం గలకేశ్వర తీర్థంబు నన నష్టాదశ తీర్థంబులయ్యె. దేవగంధర్వాదు లను దినంబుఁ బ్రదోషకాలంబున నచటుండువారై సంతసంబునం జనుదెంచి, యీ నదీ తీర్థంబులఁ గృతస్నానులై యాయాతీర్థ తటంబుల నుండు దైవతం బుల కభిషేక పూజనంబులుచేసి, నారికేళ గుడాది పదార్థంబుల నైవేద్యంబు లొసంగి, యనంతరంబ బాలబ్రహ్మేశ్వరు సన్నిధానంబున కేగి, యమ్మహాను భావున కభిషేక పూజనంబులు చేసి, నైవేద్యంబు లొసంగి, సంగీత నృత్యాది వినోదంబుల సలిపి, యనుజ్ఞగొని, స్వస్థానంబుల కేగు చుందురు. భూలోకంబునం బుణ్యాత్ములగు వారలతి భక్తిం జనుదెంచి యొక్కొక్క తీర్థంబున నొక్కొక్క నాడైన, నొక్కనాడన్ని తీర్థంబులం దైనను, గృతస్నానులై బ్రాహ్మణ సువాసినీ జనంబుల కనేక గో భూ హిరణ్య ధనధాన్య భూషణాంబర కంచుక శూర్పాది దానంబు లొసంగి బ్రహ్మేశ్వరు నారాధించి వీతదోషులై యిహపర సౌఖ్యంబుల నొందు చుందురింక వేయుం జెప్పనేల? నొక్క దివసం బిన్నటి నొక్క తీర్థం బునఁ గృతస్నానులై బ్రహ్మేశ్వరు నారాధించిన నదియుఁ గాశీక్షేత్ర మందొక్క సంవత్సరంబు నివసించి విశ్వేశ్వరు నారాధించిన పుణ్యంబు నొందు, మఱియుఁ బాపనాశన తీర్థంబును, 2 కలకేశ్వర తీర్థంబును, 3. సోమసిద్ధేశ్వర తీర్థంబును, 4 అగ్నేశ్వర తీర్థంబును, 5 భుజంగేశ్వర తీర్థంబును, 6. బ్రహ్మనారాయణ తీర్థంబును 7 శుక్లేశ్వర తీర్థంబు నన యేడును వారతీర్థంబులని చెప్పంబడు. ఏ తీర్థంబులందుఁ గ్రమం బుగా స్థిర భాను సోమాంగారక బుధ గురు శుక్రవారంబులఁ గృత స్నానులై బ్రహ్మేశ్వరు నారాధించు వారలఖిల సౌఖ్యంబు లనుభవించి శివసాయుజ్యంబు నొందుదురు. ఈ యలంపురంబున కుత్తర దిగ్భాగం బునం బ్రవహించు పాదావతీ నదియును దక్షిణ దిగ్భాగంబునం బ్రవ

హించు వేదావతీ నదియును, ఈ రెండుఁ బ్రత్యేకంబుగాఁ దుంగభద్ర నలయుటం జేసి యచ్చటి తీర్థంబులు వేదావతీ సంగమతీర్థంబని, వేదావతీ సంగమతీర్థంబని చెప్పంబడు. వెండియుఁ దానవాళేశ్వర పట్టంబున నున్న నృసింహుని దర్శించి యనంతరంబ గుడిగింజ మాధవస్వామి నారాధించు వార లఖిల పాపముక్తులై శివసాయుజ్యంబు నొందుదురు. ముందుఁ జెప్పిన యంతర్గంగా తీర్థంబును, మణికర్ణికా తీర్థంబును రెండునుఁ బ్రత్యేకంబుగఁ బుష్కరణులై ప్రవహించి తుంగభద్రా నదింగలయుఁ, దక్షిణ యిరువది రెండు తీర్థంబులు నదీ ప్రవాహంబునం దంతర్భూతంబులై యుండు.

శ్లో. బ్రహ్మేశోయం స విశ్వేశ స్సాక్షా ద్ధేమలాపురీ;
సాగంగా తుంగభద్రేయం సత్యమే తన్న సంశయః॥

వ. అని యిట్లు స్థలపురాణంబునం జెప్పంబడి యున్నది గావున హేమలాపురి యనందగు నీ యలంపురంబు దక్షిణ కాశీపట్టణంబై తేజరిల్లు. ఈ నదీ స్థల మాహాత్మ్యంబులు వర్ణింప బ్రహ్మాదులకైన నగోచరంబు లగుటను నీ వొనర్చు బ్రశ్నంబునకు సంతసించి దైవయోగంబున నాకుం గోచరించినంత వివరించితి; నింక నా వృత్తాంతంబు వినుము. భూలోకంబునందుఁ దొల్లిటి జన్మంబున క్షత్రియుండనై ధర్మవిదుండను పేరం బరగి దేవ హితంబులగు ననేక సత్కార్యంబు లాచరించి మనుష్య దేహంబు విడిచి దివ్యదేహుండనై యింద్ర దత్తంబగు నీ దివ్య విమానంబున నుండి స్వేచ్ఛం జరియింపు చుందును. నేఁడు నీతోడ నీ సుప్రసంగం బొనర్పుటం జేసి నాకు నీ దివసంబు సుదివసం బయ్యె. నో కీరవాణీ! యింకఁబోయి వచ్చెదనని రత్నవిమాన ద్యుతుల నలు దెసల వ్యాపింప నంతరిక్షంబునకుం జనియె. ఇట్లుఁ దన యం దతి పుణ్యంబులగు తీర్థంబు లుల్లసిల్ల జగత్ప్రసిద్ధంబై స్మరించు మాత్రంబున సకల జంతు పాపనిర్మూలనంబు సేయుచు నిస్తారంబు లొసంగుచు నుత్తర వాహినియై చెంగు నమ్మహానది నూరక చూచుచుండ నంత సూర్యాస్తమానం బగుటయు, సంధ్యాకాలంబున నల్లన సన్నదికిం దిగ్గి పాదప్రక్షాళనం బొనర్చుకొని దండప్రణామంబు లాచరించి మనంబున సదాశివుం దలంచుకొని యన్నదీశిలాతలంబుపైఁ జాడ్కఁడు విగుడించి హర్షంబున

వానందబాష్పంబులఁ గన్నులం దొరుగ వినయంబునఁ గరకమలంబులు
ముకుళించి యిట్లని వినుతించెం. 128

## కీరవాణి తుంగభద్రానదిం గొనియాడుట
(కందపద్యాష్టకము)

క. శ్రీకరమగు నీ మహిమము
బ్రాకటముగ నెంచఁ బద్మభవునకుఁ దరమే!
లోకముల నెల్ల బావన
లోకనములఁ బ్రోతువమ్మ లోకపుఁ దల్లీ! 129

క. దేహముం బట్టి దుఃఖ
క్లేశంబుల నొందకెపుడుఁ గేవల సౌఖ్యా
వేశంబగు నీ తటమున
వాశన్వృక్షమయి పుట్టుటది భద్రముగన్. 130

క. కుందంబులఁ గేరెడు నీ
బిందువులం దొకటి జంతు పృథు పాపములన్
బ్రుందింపదే సద్హృదయా
వందంబగు నీ చరిత్ర మలవియె బొగడన్. 131

క. మునుకొని భక్ష్యాదుల రుచి
గను నాల్క రసజ్ఞయగునె, కల్యాణి భవ
ద్ఘన మృదు చరితామృత రుచి
గను నాల్క రసజ్ఞ యనఁగఁ గడు నొప్పు నిలన్. 132

క. వ్రతములఁ దపము లొనర్చుచు
సతతంబుఁ గృశింపనేల సద్భక్తి నినున్
మతిఁ దలఁప నిహ పరంబులు
సతులితముగఁ గలుగుఁ గరతలామలకముగన్. 133

క. అఘ పూర్వ పాపముల నరు
లలయుచు నిమ్మఁగాయ నప్పుఁడయ్యానదలన్
తొలగించి శుభము లిడుటన్
పలియించెను పేరుఁ దుంగభద్రాఖ్యఁ దగన్. 134

క. తిరమైన నీ కటాక్ష
స్ఫురణముఁ బడయంగ నరిది సుర మౌనులున్
వరమముగఁ బడయని దత్తం
బరయఁగ నేనెంత దాసదాసున్ జననీ! 135

క. నినుఁ బ్రాతఃకాలంబున
వినయంబునఁ దలచు జనులు విశ్వోజ్జ్వలులై
ఘన సాయుజ్యము నొందుదు
రని బుధులెప్పుడు గణింతురది నిక్కమగున్. 136

వ. అని యిట్లనేక విధంబులఁ గొనియాడి యన్నదీరత్నంబునకుఁ బునః ప్రణామం బాచరించి జగజ్జనని యగు సతీదేవి కార్యంబు నెరవేర్పం బోవుచున్నదాన, నిక్కార్యంబు శీఘ్రంబుగ ఫలించునట్లుఁ గృపసేయ వలయు నని ప్రార్థించిన నప్పుడయ్యుదకంబులందు ఫేన యుక్తంబులై బుద బుద శబ్దంబుల ననేక బుద్బుదంబు లుత్పన్నంబులయ్యె, నప్పుడా చిహ్నంబు గనుంగొని నే నొనర్పుఁ బ్రార్థనంబునకు శుభ సూచకంబుగాఁ బ్రత్యుత్తరం బొసంగెనని నిశ్చయించి హస్తంబున నమృతోపమానంబులైన యుదకంబుఁ ద్రావి మెల్లన నన్నదీ లలామంబుఁ దాటి తటంబులం గుసుమ ఫల భరితంబులై రేజిల్లు తరులతా వితానంబులం గనుంగొని యరుదందుచు నల్లన గగనమార్గంబున నుద్గమించి యరుగుచు 137

క. వినవమ్మ! సతి ముదమ్మునఁ
గమలతుఁ బండువుగ నెదుటఁ గనుఁగొంటిని నే
తవ వాతదూత కాలాం
జన రుచి హిత సలిలధరము పదలంపురమున్. 138

## అలంపురీ పట్టణ వర్ణనము

వ. అది మఱియు వసంత చంద్రకాంత మణిప్రభాపటల భాసురంబులై దర్శన మాత్రంబున నెల్లకాలంబుఁ జకోర తృష్ణాపహారం బొనర్చుచు దిట్టంబగు కైదువం బట్టి గట్టుల చట్టువలం దెగఁ గొట్టిన జెట్టి పట్టణంబుఁ జుట్టున మెట్టిపారు వేల్పుఁటేర్లై యుప్పొంగి పట్టులేక భూమికిం దటంబుగ దిగి వచ్చుచున్నదో యనం దేజరిల్లు ధవళ విశాల సాలంబులును, మకర కమఠ కర్కటక మీనాది జంతు సంతాన యూర్జితంబులై సకల క్రియవృష్ట దీక్ష రంబులై గంధవహోద్ధూత తరంగ సంఘట్టిత మణితటంబులై విచిత్ర కమల కువలయ గంధమిళితంబులగు నుదకంబులం బూర్ణంబులగు నగాధ కేయంబులును, నిరంతర కుసుమ ఫలోన్నతంబులై మధురసంబుల వర్షించుచు భగవత్కృతాగారంబు లొనర్చు శుకపిక శారిక మయూరాది విహంగవ్రాతంబుల విరాజమానంబులగు నుద్యానవనంబులును, రత్న సోపాన విరాజితంబులై భృంగమరాళ కారండవ చక్రవాక బకాది జలద్విజ గరుజ్జాత సమీరంబులన్ కదలు మంజులోర్మి లితంబులగుఁ గనక కల్హార కుముదంబుల నుండి స్రవించు మకరందంబులం గలసి బరిమళించు జలంబుల నేత్రానందం బొనర్చు సరోవరంబులును మౌక్తిక సుధా లిప్తంబులై యకలంకంబులగు బాలిక్యమణి ప్రభాపుంజంబుల నంబరంబు నాచ్ఛాదించుచు, నప్పురంబునం బడుగు వింత లొప్పునం గనుంగొన సుప్ర రంబున నుండి విచ్చలవిడి నరుగుఁదెంచి నిల్చిన యప్సరలో యనన్ బారుగా నమర్చిన గనగ పాల ఛంటికా విపహంబుల మనోజ్ఞంబులగు మహోన్నత సౌధంబులును, గారుడోప లవిబద్ధంబులై యగణితంబులగు రుచి నికరంబుల దిగంతంబులకు నెరయల్లుచు వజ్రకీలితంబులై జనలన్ జను రవి సుధాంశు లంలుటన్ దీర్చుకొను నెంటున ననేక రూపంబుల మహాప్రదేశంబులందు నిల్చిరో యనం జెన్నొందు శాతకుంభ కలశ సముదయంబుల నుజ్జ్వలంబులగు గోపురంబులును, రుచిరంబులగు కుడ్య వ్రుటిక సోపాన మార్గంబులు సలదిక్కులం దేజరిల్లు మంజు రంభా స్తంభ లలితంబులగు జామీకర స్తంభ సముదయంబుల కాంతిజాలకంర ప్రదేశంబుల నావరించు ననేక రత్న తోరణంబుల ధగద్ధగ లాలాంగనలకుఁ

చిత్ర వస్త్రాద్యలంకారంబు లొప్పంగ నిఖిల కోశ ద్రవ్య పరిపూరితంబులై గతాగత సుజనజన సంకులంబులై, పరిమళధూప ధూమావృతంబులై మహాగజ దానోదక పంకిలాంగణ పరిష్కృతంబులై నిరంతర మంగళ మహావాద్య ఘోషంబు లుల్లసిల్ల దివ్యమణి సింహాసనాసీనులై వ్యవహారంబు లొనర్చు శ్రీమంతులగు రాజోత్తములచేత నొప్పుగుల్కు నాస్థాన మంటపంబులును, మృగమద గంధోదక మిశ్రితంబులై పరిమళంబుల వెదజల్లుచు నవపల్లవ శోభితంబులగు పూర్ణకుంభంబు లెదురి ప్రదేశంబుల వెలుంగ సన్నంబులై పన్నీరిను ముత్తెంపు రంగవల్లికల నలంకృతంబులగు గోమేధిక రత్న రచితంబులైన వేదికలును, కుంద బృంద మాలికా సుందరంబులై యపరిమితంబులగు పరిమళంబుల జిమ్ము మీరి మధు రసంబు లాస్వాదింపుచు నవిరళంబుగ విందుకొను భృంగ సంఘాతంబుల ఝంకారంబుల మేళనంబు సేసి వీణాగానం బొనర్చుచు దమకము సభుల మెప్పించు నింద్రసదన క్రమమున శోభఁ గుల్కు తల్పచప్పరంబులును, దివ్యవస్త్రాభరణ ధనధాన్య పదార్థ సమృద్ధంబులై వజ్ర వైడూర్య గోమేధిక పుష్యరాగ మౌక్తిక నీల ప్రవాళాది రత్నంబులు దేదీప్యమానంబులై వెలుంగఁ గ్రయ విక్రయ వ్యాపారంబుల విఖ్యాతంబులైన సౌగంధ మందిరాంగణంబులును, చిత్రపటాంచల జాలవాతంబుల వియన్మార్గంబున బుష్పక విమానారూఢులై విహరించు దేవతామిథునంబుల కాతప జనితంబగు నాయాసం బపనయించి సుఖం బొనర్చు మణిస్థగితంబులగు ద్వారకేతనంబులును, వజ్రమౌక్తిక తోరణాలంకృతంబులై వాయువశంబున మణిఘంటికా సహస్రంబులు ఘణఘణ శబ్దంబులు గదల వైడూర్య చక్ర కూబర స్ఫురితంబులై వరశయ్యాంకరంబులగు వృషభ సింహ వరాహ గజ వ్యాఘ్ర వానరాది ధ్వజ పతాకంబుల సరంబు నొరయు రథంబులును, రవికాంతోజ్జ్వలంబు లగు ధనకంబులఁ గంధరంబుల వెలుంగ గండస్థలంబుల వర్షించు మదధారా పరిమళంబు లానుచు, ఝుమ్ము ఝుమ్మున రొదలు సేయు గండుతుమ్మెదలఁ దుండాగ్ర ఫూత్కారంబుల జడియం జేయుచు మెఱుంగుల దురంగలించు నీలమేఘంబులో యనం గను పట్టు మహాగజంబులును, గనక రత్నాభరణ విభ్రాజమానంబులై వాయు

వేగంబునుం దిరస్కరించు గమన బల హరిహయుల మెచ్చకఁ దారాక్ర
మంబులం గరాళించుచు మందిర హజారంబులం జారుచు దీరి వాహనంబులు
వలుపు శ్వేతాశ్వంబులును, బాకు పట్ట సముద్గర భిందివాల శూలాది
నానాయుధంబులుఁ గరంబుల వెలుంగ దంతురునైన బట్టి గండ దంచెదు
క్రూరత్వంబున మహిష్యంగు ద్వారపాలకులును, సకలవిద్యా ప్రవీణులై
వేదోక్తంబులగు యజ్ఞాది కర్మంబు లీశ్వరార్పణంబుగ నాచరింపుచు
నిరంతర భగవద్ధ్యాన పరాయణులై లోకోపకారాసక్తులై సంచరించు
బ్రాహ్మణోత్తములును, దమ ప్రాణనాథుల జగన్నాథులుగా నెంచి సక
లాభరణ భూషితలై నిఖిలోపచారంబుల నలుపుచు ననేక జానపదుల నర
సాన్న పానంబులం దనుపు పతివ్రతాంగనలును, సువర్ణ శృంగంబులుఁ
దామ్ర పృష్ఠంబులు రజతఖురంబులు మెఱయ చౌరణనంబులకుఁ బాపక్ష
యంబు లగు క్షీరంబుఁ గాలత్రయంబున నొసంగుచు సవత్సంబులై
వీథుల సంచరించు సాధుధేనువులును గలిగి మహాభోగంబున నింద్రుని,
సదాచారంబున బృహద్భానుని, న్యాయ విచారంబున దండధరుని, సాహ
సాధిక్యంబున నైరృతిని, గరుణాతిశయంబున వరుణుని, బలవేగంబుల
ననిలుని, ధన విశేషంబునం గుబేరుని, నైశ్వర్యంబున నీశానుని, ధిక్క
రించుచుండెడు జనంబుల నొప్పు మిగిలి సకల సంపత్సహితంబగు నిందిరా
సుందరీ మందిరంబునుం బోలె నానందభరితంబగు నయ్యలంపురంబుఁ
గనుంగొని యరుదందుచు మెల్లన ధరణికిం దిగ్గి యప్పు డప్పురవరంబు
సొచ్చి రాజమార్గంబునం జను సమయంబున. 139

తే. గీ. దేవి! నీ కార్య మొనరింపఁ బోవు వాఁడఁ
దోరమగు నంధకారంబుఁ దోపకుండ
దివిజాలెత్తిన కపురంపు దివ్వెయనఁగ
గగన భాగంబునను సుధాకరుఁడు దోచె 140

వ. ఇట్లు చంద్రోదయంబగుటయు, నప్పుడే శశి వంశనంబునం దొడలి యా
రాజమార్గంబున నుభయ పార్శ్వంబులం దనరారు దివ్య మణిమందిర
హర్మ్యంబుల నేర్పునం దీర్చిన చిత్ర ప్రతిమా విశేషంబుల నవలో
కింపుచుం జని నది ముందట మహామణి గోపుర ప్రాకార శోభన పరివేష్టి

తఱచును, సముద్రఘోషం బనంచు వీరభట సింహనాద బాహుళ్యంబును, గజఘటాయ ఘీంకారహేషారవ స్ఫుటంబునై పరిపంథి హృదయభేదనం బొనర్ప శశికాంత రచితం బగు దివ్య సింహాసనంబుఁ గని యచ్చట. 141

## కరవాణి బాలబ్రహ్మేశ్వరుని గృహంబునకుం బోవుట

సీ. కంఠీరవవిజయ భాస్వత్కృతా విరుదాళిఁ
చదువు మాగధ భట్ట సంతతిఁ గని
వేదాంతవేత్తలై వెలయు మార్కండేయ
భృగ్వత్రి ముఖ ముని బృందముఁ గని
దర్శనాపేక్షలై ద్వారమందలి భక్తిఁ
గాచియుండెడు దేవగణములఁ గని
బలవంతులై బరాబరుల సేయుచు ముందు
నందీశ ముఖ గణనాథులఁ గని

వజ్ర పంజరముల నుండి వడల కెపుడు
శివ! శివ! యటంచుఁ బలికెడు చిలుకలఁ గని
సంశయము మాని యిదియె సచ్చరితుఁడైన
యమ్మహాదేవు మందిరం బనుచు నలరి. 142

వ. అంత నా మనంబున సంతోష భయంబు లుప్పొంగ రాత్రి ప్రథమ యామాంతంబునం గదలి జనసంచారంబుఁ గాకుండ నేర్పునం బోవు చున్న సమయంబున నచ్చటి దేవముని శ్రేష్ఠులు నన్నవలోకించి మహాత్ములఁ గావున నేనుఁబోవు కార్యంబు మనంబుల వెలుంగి యూరకుండి రంత వితర్కించుకుం దెలియబడక సతివేగంబునం జని యనేక దీపమాలికా రాజితంబులును, మహాభటనికరపాలితంబులును, సుందరీ సందోహ వీణాగాన వినోదంబులునై యొప్పు చతుర్దశ కక్ష్యాంతరంబులఁ గడచి ముందట సాంబ్రాణ్యగరు గంధధూప పరిమళామోదంబును, పారిజాత కుసుమ మాలికా తోరణ విబద్ధంబునుఁ జిత్ర రత్న ప్రతిమావళీ శోభితంబునుఁ గర్పూర దీపకళికా సహస్ర విరాజమానంబునుఁ జంద్రకాంత రచితంబునగు రహస్యాంతర్గృహంబున, 143

సీ. పసదంపు పట్టెం బాగుగాఁ బూన్చినఁ
గోమలైన పిలంపు కోళ్ళ తోడ
పన్నవ్రజపురాఁ జవులంచేఁ గరు సుం
దరములైన పైడి కంబముల తోడ
పరుదారఁగాఁ జుట్టఁ దిరిగిలాఁ గట్టిన
నవరైన మల్లెపూసరుల తోడ
వాటి ముత్తెపు కుచ్చులను వొందగాఁ గూర్చి
కట్టినఁ జలు మేలు కట్టు తోడ
సమరు నా దోమతెర మంచమందు నుంచి
సొరిది సన్నంపు పటువ ముసుంగు పెట్టి
విన్న మదిలోనఁ దంత్రము నెన్నరాని
చింతతో నున్న యా సదాశివునిఁ గంటి. 144

వ. ఇట్లుఁ గనుంగొని యచ్చట నెవ్వరు లేకునికి మనంబు ఝల్లనఁ గొంత వడి శరీరంబు మరచి యల్లనం దేరి ధైర్యం బవలంబించి మహామహాత్ముం డగు సదాశివుండు వియోగతాపంబునం జరింపుచు సేవక జనంబుల సంవర బహిర్ద్వారంబుల నునిచి దా నంతఃపురంబునం దేకాంతంబునఁ జింతింపు చున్నవాఁడని నిశ్చయించి మెల్లన లోపలికిం జని వసనంబున విర్చి ముసుంగిడిన యజ్జిరాకు వటానుండి గానంబును మహాభాషణ భూషితం బగు సమ్మోహనీయమూర్తి నగనుంగొని హర్షంబు నొందిఁ గనుంగన మూసి నిదురించుచున్న నా మహాత్ముని తోడ నీ వృత్తాంతం బెట్లు విన్నవింతు నని యోచించి యచ్చేరువ నున్న రత్నవేదికనూత్నుండి యద్దేవుని నిద్ర లేపు తలంపున నితరులతోడ సంభాషించునట్లుఁ బలుకం దొడంగెను. 145

## కీరవాణి యొక యుపాయంబున సదాశివుని నిద్రలేపుట

సీ. దక్షజాతురు సతి తరలాక్షి యను కన్య
మగువాళ్యఁ గలఁదతి సుందరాంగి!
చూ డాంతి స్వప్నమందఁ బవుండుఁ జొరసూపి
దివ్యమోగం బుపదేశ మిచ్చి

నిన్నుఁ బెండ్లి యాడెదనని చెప్పి చనెనంత
ఆ సతి మదిలోన నతనిఁ దలఁచి
విరహవేదనఁ జెంది వెన మూర్ఛనొందిన
ఆ కల్కి వృత్తాంత మతిరయమునఁ

జెప్పవచ్చితి భవునకుఁ జిత్తమలర
నమ్మహాత్ముండు నాపల్కు లాదరమున
నాలకించునొ లేక యనాదరమున
నాలకింపఁడొ యిదన నెట్లొకొ యెఱుఁగ 146

వ. అని యెంతయు నహోరాత్రంబులం జెలికత్తియలతో జాగరత్వ న్గాలిన విరహులకుఁ గన నలవిగాకఁ దల్లిదండ్రుల యనుజ్ఞ నంతఃపురంబున నున్న యా సతీదేవికి స్వప్నంబున సాక్షాత్కరించి, నిన్నుఁ బెండ్లి యాడెదనని యానవెట్టి చని పదలం బొడసూపక నమ్ముద్దుగుమ్మ యత్యంత విరహాంబుధిన్ మ్రోచిఁ గఠిన ప్రాణంబున నుండుట మహాత్ము లగు వారికిం దగునె? కటకటా! యా సదాశివుం డావరింపకున్న నమ్మగువఁ దమవునం బ్రాణంబులు విల్పవేర్చునే? యని పల్క నప్పలుకు మహేశు శ్రోత్రగతంబు లగుటయు నమ్మహాదేవుండు నెమ్మొగంబుపై ముసుంగుఁ దొలఁగించి దిగ్గున లేచి కూర్చుండి నేత్రంబుల కాంతు లావకంత స్తంభ కుద్యంబులకు వింత చెలువొసంగ నలుదిక్కులు నిరీక్షించి నిమీలిత నేత్రుండై కొంతఁ దడవుఁ జలింపక యానందంబు నొంది గ్రమ్మఱ నయనార విందంబులు విచ్చి పురోభాగంబున రత్నవేదికన్ గూర్చుండిఁ గరంబులు మోగిచియున్న నన్నాదరంబునం గనుంగొని యిట్లనియె. 147

సదాశివుండుఁ గిరవాణింజూచి పలుకుట

ఉ. ఎవ్వరిదాన నీ వౌరుల కెవ్వరికిం జౌంరాని మద్గృహం
బెవ్వరిఁ జొచ్చి వచ్చితివి యొంతటి ధాటివి మాటమాటికిన్
నవ్వులఁదేనె లొల్కఁగఁ బొంకముగా వతివార్త లింపు నీ
వెవ్వరితో వచించెదవొ యేర్పడ నాకెఱిఁగింపు మానినీ! 148

చ. బహు విధ పాలితంబులయి బ్రహ్మకునైన గమింపరాని యీ
మహిత వటీ ప్రభావటల మంజులతన్ దనరారు ద్వారముల్
విహిత గతిన్ గమించి బహువేగమునం జనుదెంచి తిట్లు నీ
మహిమ గణింప నెంత మహిమాధికురాలవు యజ్ఞగంబునన్ 149

క. వచ్చెనెద టులెతెలంగిన
తెచ్చెం నీ కరుణదేర శక్యమె యిటకున్
వచ్చిన చందముఁ గనఁగొన
నచ్చె నడెన్ కామరూపిణివి మా మదికిన్ 150

చ. అతివ! విమం గమం గొనగ హస్తముఁ జెందె మనంబు నీవు నా
సతి కథ లిచ్చటం దగఁ బ్రశంస యొనర్చుట కేమి కారణం
బతుల గుణాఢ్యుఁ డెవ్వఁ డిట కంపినవాఁడొ వినం దిరంబుగా
నతిమధురోక్తులం దెలుపు మంతయు దాచకమాకు వింతగన్. 151

వ. అని యిట్లా జ్ఞాపించిన నమ్మహాత్మునకు దండప్రణామంబు లాచరించి శ్రీయ వినయ వాస్పంబుల మనంబునం బొంగుచుండఁ గరంబులు ముకుళించి నిలిచి యిట్లని వినుతించిరి.

## కీరవాణి సదాశివుని నుతించుట

## (దండకము)

శ్రీమన్మహాదేవ! దివ్యప్రభావా! భవారణ్యదావా! చయూర్ధ్వి వ్యరావా! శివ ద్దివ్యమాహాత్మ్య మెన్నంగ బ్రహ్మాదులున్నోపరో దేవ! నేనెంత వాఁడన్ నమస్తే! బ్రహ్మాండ ఖాండంబులెల్లన్ తటాకంబు నందుండు మీనాలి బంతు ప్రకాండంబు లంగిన్ భవత్కుక్షిలో నుండగా నట్టి బ్రహ్మాండ పుష్పంబు లందెల్లదం దాను మధ్య స్థితంబైన సూక్ష్మాగ్ని చందంబున న్నుండి యున్నట్టి విన్మాత్మలన్ ధ్యాన యోగంబునం గానగా లేక మూఢాత్ములౌ గొందఱుం దైవ మిందుండు నందుండు నంచున్ వరిభ్రామ్యమాణాత్ములై మర్త్యలోకైక నాయానమును జెంది వేదోక్త కర్మంబు లెల్లన్ ఫలాపేక్షులై చేసి తత్కర్మ భోగంబులన్ బొందుచుం బుద్బుదం బట్టుచుం బెట్టు జన్మంబులై నన్ ఫలాసక్తి పాశంబులం ద్రెంచగా లేక నీవారు నావారు నీ సొమ్ము నా సొమ్మటంచున్ పృథగ్భావముం బొంది వర్తింతు రజ్ఞంతు

నంపుంబులం జెప్పఁగా నేల? విజ్ఞాన లోలాత్ములై సర్వభూతంబుల నీవుగా నెంచి సర్వాత్మకు నిన్నప్పు హృత్పద్మవాసుండుగా ధ్యానయోగంబునం గాంచి హర్షింపుచున్ వేఁయుక్తంబులై నట్టి కర్మంబులెల్లన్ భవత్ప్రీతిగాఁ జేసి నిష్కాములై నన్నమున్ బ్రహ్మమేకాని యన్యంబు లేదంచు నద్వైత భావంబునన్ నిత్య నంతుష్టులై యుండు ధన్యాత్ము లెల్లప్పుడున్ మంగళంబైన నీ దివ్యసాయుజ్యమున్ గందురయ్యా! మహాదేవ!! యీ మర్త్యలోకంబునన్ పూర్వ కర్మంబునం బుట్టి యజ్ఞానలోలాత్మనై గొంత కాలంబు బాల్యంబునం బుచ్చి దొల్లింటి సత్కర్మ మూలంబునం దేవదేవుండవై యాదిమధ్యాంత శూన్యుండవై నట్టి నిన్నుం గనం గాంటి, నా పాపముల్బాసె, నా కోర్కెలీడేరె, నే ధన్యనైతిన్ మహాత్మా! భవత్పాద పద్మంబు లెల్లప్పుడున్ నాదు చిత్తంబునం జేర్చి నన్నుం దయంజూడు నాకాది భోగంబులెల్లన్ భవత్సేవతో సాటిగానంచు నార్యుల్ గణింపంగ నెందున్, కటాక్షించి నన్నున్ భవద్ధ్యానలోకైకనిం దాసిగాఁ జేసి నీ దివ్యసాయుజ్య మింపార నాకుం బ్రసాదింపవే! భక్త హృత్పద్మవర్తీ! జగచ్చక్రవర్తీ! సదానందమూర్తీ నమస్తే నమస్తే నమస్తే నమః 158

## కీరవాణి సదాశివునితోఁ దాను వచ్చిన వృత్తాంతంబుఁ జెప్పుట

వ. అని యిట్లు వినయంబున నుతించి మహాత్మా! భవత్ప్రియ భక్తుండును, భాగవతోత్తముండునైన నారద మహీంద్రునకు ముఖ్యసేవకుండునుఁ దపోధనుండు నైన సుచంద్రుండను బ్రాహ్మణోత్తమునకు భార్యయగుఁ బ్రేమావతి యందు జన్మించి కీరవాణి యను పేరంబరగి మా తండ్రి యనుగ్రహంబున మంత్రపూర్వకంబుగా నభ్యసించార క్రమంబునఁ గామరూప ధరత్వంబు, నభశ్చరవిహారంబు నివి మొదలయిన విద్య లనేకంబులుఁ బడసి మహాతపోనిధి యగు దక్షప్రజాపతి తనంగు కూతు రగు సతీదేవికిం గల చెలికత్తియల యందే నొక్కఁ చెలికత్తియనై మెలంగుదు నిన్నటి రాత్రి మహాసౌధాంతరంబున నిద్రించు నా సతీదేవి స్వప్నంబునం దాను సాక్షాత్కరించి విజ్ఞానం బుపదేశించి యమృతోప మానంబులగు వాక్యంబుల మాకవం బరించి నిన్నుఁ బరిణయం బయ్యెద

నని చెప్పఁబోయిన కతంబున సంతసమంది యమ్ముద్దియయు. తద్వృత్తాంతం బంతయు నాప్తురాలగు మాతోఁ జెప్పఁ జెప్పి తత్సౌందర్య వాఙ్మాధుర్యాది విశేషంబుల మతించి, నుతించి మహావిరహంబునం దపించి తపించి యా సదాశివుండగు బాంబ్రహ్మేశ్వరు విటకుం దోడి తేఁదున్నఁ దాం బాలవని మతిపీఠంబునం బొరలుచు మూర్ఛం జెందె, నంత నచ్చెలికత్తియ లంద రత్యంత భయంబునం జింతింపుచుండ నేనుం గొంత వడి చింతించి యచ్చెలుల నందఱిం జూచి మీరలిందుండి పతికేని కుపచారంబు లొనర్పు చుండుం డేను శీఘ్రంబునం బోయి యమ్మహాత్ముండగు సదాశివున కీ వృత్తాంతంబుఁ జెప్పి తోడి తెచ్చెదనని వారల యనుజ్ఞవడసి నభోమార్గం బునం జనుదెంచుచు తపత్సన్నిధానంబు నుండి యేతెంచు వారనుం గాంచి నమస్కరించి యద్దయాళున కీ వృత్తాంతంబు విన్నవించి గొన్ని వరం బుల వడసి యమ్మునీంద్రు వీడ్కొని గడువేగంబున నేతెంచుచు జగత్పావని యగు దుంగభద్రానదిం గని సంతసించి యన్నదిం దొగడి, సాయంకాలంబున విష్ణుతంబు నొచ్చి విశిల చిత్రంబులం జూచుచు వచ్చి వచ్చి యుష్మన్మందిరంబుఁ గాంచి యచ్చట మున్న దేవముని సంఘంబుల దర్శించి చెట వికరంబులకుం దెలియదనక సద్వాక్య సంచా రంబునం జతుర్దశ కక్ష్యంతరంబుల గడచి మత్పూర్వ పుణ్యఫలంబున విష్ణుల మంజు తప్పంబునం బ్రవేశించి విదురించుచున్న మిమ్ముం బొడ గాంచి భయహర్షంబులఁ జెలంగ సమీపంబునం గూర్చుండి మిమ్ము విదుర లేక నుపాయంబు చింతించి పతీ వృత్తాంతం బొకఁడొనర్చిన ప్రశ్నంబున కుత్తరం బిచ్చు తెఱంగున వచించితి ననవుఁడు మొగంబునఁ జిఱునవ్వు మొలయ నతిసంతసంబునం బొడలుచు నావయఁ గటాక్ష వీక్షణంబుల విగుర్చి యిట్లనియె. 154

తే. గీ. తరుణి! నీ చర్య లధికాద్భుతములు నీదు
వాక్య సంతతు లమృత ప్రవాహ తతులఁ
గాన నామది సంతోష కలితమయ్యె
నోకరుఁ ప్రశ్నములకుఁ జెప్పు ముత్తరముల 155

సీ. కమలాక్షి! విను, సతీకాంత స్వప్నమునందుఁ
గను వేడ్క మముఁ జొడగాంచు టెట్లుఁ?
గాంచి నెమ్మనములోఁ గలుగు మర్మము లెల్ల
విగ్గడించి భాషించు టెట్లు?
భాషించి నంతనే బలువైన విరహంబు
చేఁ దాళలేక మూర్ఛిల్లు టెట్లు?
మూర్ఛిల్లినంతనే మోమాటమున మమ్ముఁ
దెచ్చెద నని నీవు వచ్చు టెట్లు?
ఓలన! యటువంటి చిత్రము ల్గలవె జగతి
సమలు నివి సైతురే యట్టి కార్యములను.
కన్ను మూయంగఁ గలలోనఁ గన్నవెల్లఁ
దలఁప మిథ్యలుఁ గాకఁ దథ్యంబు లగునె 166

క. కలలో మిమ్మఁ గనుఁగొని సతి
వలచిన దటు రమ్మఁటనుచు వచ్చిన నీ మా
టలు నమ్మ నెన్నఁ దెలుఁగని
తలమున కేమచ్చె రాఁగ దగవే చెపుమా! 167

వ. ఇందు కొక్క పురాతనం బగు కథఁ గలదు దాకర్ణింపుము. 168

కీరవాణికి సదాశివుం డొక్క పురాతనం బగు
నితిహాసంబుఁ జెప్పుట

సీ. అఖిల సంపదలకు నాటపట్టైనట్టి
యరుణాబ్జపుర మొక పురముఁ గలదు
దత్పట్టణం బేలు దవ్వుఁడు వృత్రగ్రీవుఁ
డతని కూతురు కాంచనాంగి యనఁగఁ
బరగి నెచ్చెలులతో ప్రయత్నమునఁ గొల్వఁ
బ్రమ్మ్యమ్ము వారన బాల మనఁగఁ
కేళిగల్లపు రత్నదేదీప్యమానమౌ
మేడపై వేడ్కతో మెలఁగు చెపుడు

సంచితంబుగఁ దనకు కీర్తైన వాఁడఁ
గాంచి తరియాంప పోరణగండ్ల నుండి
పురములోనికి వచ్చుచుఁ బోవుచున్న
పొగమకాంత్రమఁ దప్పక చూచుచుండు. 159

వ. ఇట్లుఁ జూచుచుండఁ గొంతకాలం బగిరె; నంత నొక్కనాఁ డమ్మానిని రాత్రి కాలంబున మేడపై నిద్రించుచుండఁ దా నెన్నండు జూడని మహా సౌందర్యవంతుఁడగు బురుషుం డొక్కఁ డల్లన నేతెంచి మోహంబునఁ గౌఁగిటం జేర్చి రమించినట్లు స్వప్నంబగుటయు. నంత మేల్కాంచి యత్యంతభావంగి మనంబున నది నిశ్చయంబ కాఁదలంచి వచ్చినట్టి రతిక్రీడం దేల్చిన పురుషుం డెందరిగనో యనిఁ జింతింపుచు నారాత్రి గడిపి మరునా డరుణోదయంబున నాప్తంగుఁ జెలికత్తియలకుం జెప్పఁ జొక్కుచుఁ జెన్ని దింగోలబోయినఁ దేవ చందంబున నప్పురుషుని వలని మోహంబునం బరితపించుచు నా యెమ్మెకాఁడెందుండి వచ్చునో యని గవాక్ష మార్గంబులం జూచుచున్న సమయంబున. 160

అరుణాబ్జమను పట్టణంబున నొక చమత్కారుండైన
మాంత్రికుండు వచ్చుట

సీ. భూరికాంతులఁ గుల్కు భూతి పుండ్రముఁ దిద్దిఁ
బచ్చ బొట్టు రుమాలు మెచ్చఁ జుట్టి
యుల్లిపిల్లఁ బసిండిఁ బొల్లుపోగులఁ బెట్టి
రమణీయ రత్నహారములఁ దాల్చి
బన మించు జలతారు పట్టుదోవతిఁ గట్టి
వలమూపుపై వల్లెవాటుఁ జార్చి
కటితటంబున జంట కనకసూత్ర మమర్చి
క్రియల గోతంబుఁ దాకేలఁ బట్టి
చోద్యమిది యనిఁ దను జనుల్ జూచుచుండ
వీమతపై నల్లి మృగములఁ గసురు కొనుచుఁ
దెక్కు చావలఁ బులుగులఁ బిలుచుకొనుచు
మహిమ నేతెంచె నప్పు డొక్క మంత్రవాది. 161

వ. మఱియు, సకల మంత్ర శాస్త్రజ్ఞుండును, సకల దేశభాషా విశారదుండును,
సకల జంతు వాక్యవిదుండునైన యమ్మంత్రవాది యగు బ్రాహ్మణుండుఁ
దన వచన రచనా చమత్కారంబులఁ గనుపరచుచు జనుల హస్తంబులం
జూచి భూత భవిష్యద్వర్తమాన కాలానుభవంబుల సూచింపుచు, ననేక
ధనం బార్జింపుచు నప్పుర వీథులం జరింపుచున్నయెడ 162

చ. అతని మొగంబుఁ గంఠమును నాతనిఁ గన్నుల బాహుయుగ్మము
న్నతని విశాలవక్షమును నాతనిఁ గౌనుఁ గటి ప్రదేశము
న్నతని యొయార మంతయును నప్పురిఁ గల్గిన కామినీమణుల్
సతత విమోహచిత్తలయి వేమఱుఁ గన్గొనుచుండ నత్తఱిన్ 163

కాంచనాంగి యను రాజకన్యక మాంత్రికుండగు
బ్రాహ్మణునిం జూచి మోహంబునఁ బరితపించుట

తే. గీ. అబ్బురంబుగ నక్కాంచనాంగి యతని
సోయగంబు నెగాదిగఁ జూచి మదన
తాపమున బిట్టు మూర్ఛిల్లి తల్లడిల్లి
దెలిసి దనుఁ గొల్చుచున్న నెచ్చెలుల కనియె 164

క. చెలులారా! స్వప్నమున నను
గలసిన పుమఁ డితఁడె దొరికె గ్రక్కున మీర
చ్చెలువునిఁ దోడ్తెచ్చి దయన్
వెలయింపుడు నన్ను సౌఖ్యవితతుల ననినన్ 165

వ. అప్పుడ చెలికత్తియలం దొకఁ గాదంబిని యనునది యత్తొయ్యలిం జూచి,
నీవుఁ జింతింప వలవ దతం డుండు చోటికేను సాయంకాలంబునం బోయి
నీ వృత్తాంతంబుఁ జెప్పి చమత్కారంబున నీ యొద్దకుం దోడి తెచ్చెదనని
యూరడింపుచుండ, నంతఁ గొంతవడికి సూర్యాస్తమానం బగుటయు,
నక్కాదంబిని బయనంబై చని పురంబు వెలపట నొక్క బావి సమీ
పంబునం దేజరిల్లు వటవృక్షంబు క్రింద దర్భాసనాసీనుండై యున్న
యమ్మాంత్రికునిం గని దండప్రణామంబు లాచరించి, యో భూసురో
త్తమా! యిప్పట్టణంబేలు ప్రభుండు వృషగ్రీవుం డతని కుమార్తె యగుఁ

గాంచనాంగి యనునది విన్నటి రాత్రి లోక సుందరులగు మిమ్ము నిరి యాంచినట్లు స్వప్నంబుఁ గని, దానికి మెఱుంగు, పెట్టిన ట్లీ దినంబున మిమ్ముఁ గన్నులారఁ జూచి విరహావేదనం బొరలుచు మిమ్ము నీ రాత్రి పొందంబు మీరికిం దోడితెమ్మని నన్నుఁ బుత్తెంచిన నేను వెదకుచు వచ్చి వచ్చి మిమ్మిచ్చటం గాంచితి.

మంత్రవాది యగు బ్రాహ్మణుండు మణిసోపానంబునఁ
గాంచనాంగి సౌధముఁ జేరకుండుట

వ. శీఘ్రంబుగ విచ్చేయుఁడలయనవిఁ బ్రార్థించిన నతండు వివేకి యయ్యుఁ గామాంధకార మగ్నుండై సప్పంబులు నిక్కంబులే యని తలంపక దాని వెంటం జనుదెంచి రత్న సౌధంబున నక్కాంచనాంగి తోడం బాల పాన్పున రతిక్రీడం డేయుచుండ నా రాత్రి నేకతంబున సంచరించు చారుల వలన నా వృత్రగ్రీవుండు విని గోపంబునఁ గన్నుం దివ్వ లురుల నర్ధంబు దరియించితి యవ్వేరువిం జంపుదు నని విలయకాలుండునుం బోలెఁ జనుదెంచి సోపాన మార్గంబున నెక్కి వచ్చుచున్నయెడ, న మ్మంత్రవాది యెఱింగి య మ్మగువం జూచి నీ తండ్రి నన్నుఁ జంపవచ్చుచున్నవాడు, యిందు కేమి యోచన గణించెద వనిన నప్పొలఁతుక కళవళం బంది యిట్లనియె. ఈ సమయంబున నాయందు నేరంబు మోపకొనిన నన్ను మాతండ్రి వధించుం గావున నీవచ్చి పొందితివని నీయందు నేరంబు మోపి చెప్పెద, నీ యోచన కొలందిఁ దప్పించుకొను మనవుఁడు నతండుఁ గటకటంబడి నేను సకల మంత్ర తంత్రజ్ఞుండ నయ్యును, గురు భక్తుండ నయ్యును, వివేక శూన్యుండనై గామాంధకారంబున నిమ్మగువఁ బుత్తెంచిన వాక్యంబులు నమ్మి యిట్టి దుష్కార్యంబునకు వచ్చుటంజేసి మోసంబు వాటిల్లెనని యన్నాతిం దూషించుచు, మనంబున రోసి దిగ్గన లేచి నిలిచి తొలంగి పోవుట కొండు మార్గంబు లేమిం జింతించి మహామంత్రజ్ఞుండుఁ గావునఁ దన కెదురై యర్థంబు రూపించుచు వచ్చుచున్న వృత్రగ్రీవుం గనిఁ దన మంత్ర సామర్థ్యంబున నతని కరచరణాద్యవయవంబులఁ గదలకుండం జేసి మెల్లన

కోపంబుఁ దిగ్గి దైవయోగంబున సురక్షితుండై చరియెం గావున సతి కుపిత
లగు యువతుల మనమ్ములు నమ్మి సంచరించు కాముకుల కావున లరు
దెంత యాశ్చర్యంబె? యని మఱియు నిట్లనియె. 166

తే. గీ. మామలెఱిఁగినఁ బాటిల్లు మానహాని!
ప్రభువు లెఱిఁగినఁ బాటిల్లుఁ బ్రాణహాని!!
గానఁ జన కూర దిటువంటి కార్యములకు!
వారిజానన! విను మెట్టి వారికైన!! 167

క. ఎక్కడి సతి యెక్కడి నీ
వెక్కడి వృత్తాంత మెవ్వరెఱుఁగుదు రిచటన్
నిక్కమని నీదు పల్కులు
మక్కువతో నమ్మఁదగదు మాకు మృగాక్షీ! 168

ఉ. అని యిటు లానతిచ్చిన మహాత్ముని పల్కుల కుల్కి నేను నె
మ్మనమునఁ గుంది కార్యమనుమాత్రము లేదిక దప్పె నక్కటా!
యని ధృతిఁ బాసిఁ గేల్మొగిచి యమ్మహనీయ చరిత్రుతోడ స
ద్వినయమునన్ వచించితి వివేకము వాక్కుఁ దెంగు చుండగన్. 169

వ. దేవా! సర్వజ్ఞు లెట్లుఁ బల్కినం బల్కుదురు. అందుకుఁ బ్రత్యుత్తరం
బొసంగ నేనెంతదాననైనను భగవద్భక్తుండగు నారద మహాముని యను
గ్రహంబు నంజేసిఁ గోచరించి నంత విన్నవించెద మహాత్మా! నిరాకారుం
డును, నిర్గుణుండును, నిస్సంగుడును నిష్ప్రపంచుండును, నిర్వ్యాపారుండు
నైన నీవు భవత్కల్పితంబైనఁ బ్రకృతిం గూడి యాకార గుణసంగ
ప్రపంచ వ్యాపార సహితుండవై వ్యష్టి భావంబున జీవుండనఁ గించిజ్ఞుం
డవై సమష్టి భావంబున నీశ్వరుండన సర్వజ్ఞుండవై సర్వకార్య కార
ణుండవై యద్వితీయుండవై పరిపూర్ణ భావంబునఁ "గ్రీడావ స్త్వఖిలం
జగత్తు" మ న్యాయంబునం జేసి నీయందలి సమస్తంబునుఁ బ్రకాశింపం
జేయుచు నానంద మయుండవై యాద్యంత రహితుండవై "ఏకోదేవ
స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా" యను న్యాయం
బున నిఖిల భూతవాసుండవై యంతర్బహిః ప్రదేశంబుల నెక్కడ
నిండినవయై నిగూఢంబునం దేజరిల్లుచుండుదు; నట్టి నీవు భూలోకంబు నందలి

జనంబుల భక్తియోగంబునం గృతార్థులంజేయు కొఱకు బ్రహ్మాది దేవతా ప్రార్థితుండవై సాంబ్రహ్మేశ్వరుండవ నీయలంపురంబున వెలసితి వమ్మహా ప్రకృతి యీ లోకంబున దక్షప్రజాపతికిం గూతురై సతి యను పేర విలసిల్లుచున్నది.

కీరవాణి శివుని ప్రశ్నంబుల కుత్తరంబు లిచ్చుట

అట్టి నీ యందనపాయిని యైన సతీదేవి విభుండవగు నిన్ను వ్యవస్థంబునం బొరగాంచుట కేమి యాశ్చర్యంబు? బొరగాంచినంతనే సర్వజ్ఞుండవగు నీ తోడ మర్మంబులేక భాషించుట కేమి సందియంబు? భాషించిన పిదప జగత్పూజ్యుండవగు నీ యందు మనంబుఁ జేర్చి విరహంబున వివశత్వంబు నొందుట కేమి యనుమానంబు? వివశత్వంబు నొందిన యా సతింగని యార్తసగు నేముఁ జింతింపుచు నా వృత్తాంతంబుఁ దెల్పుటకు భవచ్చరణారవింద సాన్నిధ్యంబున కేతెంచుట కేమి క్రొత్త యగు? మహేశ్వరా! సామాన్య జనంబుల వృత్తాంతంబులు దృష్టాంతంబులుగా వాజ్ఞాపించుటఁ దగునే? ప్రపంచంబు ననుసరించి పల్కెదరు గాని నీ రెఱుంగని యర్థంబుఁ గలదే? సంశయంబు మాని యప్పటికి వేంచేసి సతీదేవి నూరార్చి సంతసంబునం బరిణయంబై జగంబుల రక్షింపఁ దనవుఁడు నద్దయాపరుండు నన్ను దయావరంబునం గనుంగొని చిఱునవ్వు మొలకలెత్త నిట్లనియె ఓ కీరవాణీ! నీ మనోభావంబుఁ దెలియుటకై యట్లు పలికితిమి గాని నీ పలుకులు దథ్యంబులగు. నా సతీ వృత్తాంతం బంతయుం దెల్పి మద్హృదయ జనితంబైన తాపం బపనయించితివి నీ వనేక జన్మ సుకృత విశేషంబునం జేసి మహాత్ముండగు నారదుని యనుగ్రహంబు వడసి సతీకార్యంబునకై యిప్పటి కరుగుదెంచుట యెఱింగి గూఢవర్తనంబు మాని యెవ్వరికిం గాంచ నలవిగాని మద్దివ్య రూపంబు నీకుం గనుపఱచి సంభాషించితి మింక నొక్క విశేషంబుఁ గలం దాకర్ణింపుము. నీ తోడన మేమిప్పుడు వచ్చుట కార్యంబుఁగాదు. నీవు శీఘ్రంబునం జని, సతికిం సంతసం బొనర్చి, యొక విధంబున దక్షునకుం దెలియఁజేసి వివాహ ప్రయత్నంబు సేయింపుము కార్యసిద్ధి యయ్యెడు నని యాజ్ఞాపించి నీ కొసంగమని యొక్క దివ్యపుష్పం బిచ్చి వీడ్కొలిపిన,

నవ్వు దక్షజగదీశ్వరునకు నమస్కరించి యతివేగంబునం గదలిన
త్రోమార్గంబున మహార్తమూర్తంబు లోపల నిచ్చట కరుగుదెంచితి
ననవుడు నా సతీదేవి పరమాశ్చర్యంబు నొంది యక్కిరవాతం గాగిటం
జేర్చి యనేక దివ్యాంబరాభరణంబు లొసంగి బహువిధంబులం గొనియాడి
యానంద వార్థిం దేలుచుండె, నంత నెచ్చెలు లంద రధిక సంతసంబునం
బొదలుచు నక్కిరవాణి కిట్లనిరి. 170

సీ. బ్రహ్మిర్మఖులకైన బడయ సాధ్యము గాని
రమణీయమగు మహత్త్వము మించి
పరమయోగులకైన వరయంగ రానట్టి
వరదుఁడౌ బ్రహ్మేశ్వరునిఁ గాంచి
యా సతీవృత్తాంత మెలమి నా మహి తోడఁ
బడిలంబుగా నాత్మఁబట్టఁ జెప్పి
బ్రత్యుత్తరంబు కరంబుగాఁ గొనివచ్చి
దంబు మీరిన సుకృతంబు వడసి

విశదకీర్తుల మమ్మెల్ల వెలయఁ జేసి
మన సతీదేవి కధిక సమ్మద మొనర్చి
పెంపుఁ గంటివి మాలోన, బేర్మితోడఁ
జారు గుణ జాల శాలి! యో కీరవాణి!! 171

వ. అని బహువిధంబులం గొనియాడి రంతఁ బ్రభాతం బగుటయు, కాల్య
కృత్యంబులు నిర్వర్తించి యా సతీదేవి సూర్యోదయ సమయంబునఁ
గీరవాణి మొదలగు చెలికత్తియ లిరుగడలం గొలువ సుఖాసీనయై సదాశివ
కథా వినోదంబున నుండె, నిట్లుండుచు దినదినంబును జగదీశ్వరుండగు
సదాశివుని యందలి భక్తి విశేషంబున. 172

సతీదేవి సదాశివ ధ్యానానందయై యుండిఁ
బుణ్యాత్ములకనేక దానంబులు సేయుట

సీ. కలకంఠ మోహనాకారంబు మనములోఁ
జింతించి కమమాయుఁ గొంతఁ దడవు
మదనాంతకుని దివ్యమహిమంబు లమరక్తిఁ
గొనరుచుఁ గొనియాడుఁ గొంతఁ దడవు

వాసుదేవుని భవ్యనామ సహస్రంబు
గురుభక్తిఁ బఠియించుఁ గొంతఁ దడవు
శివుఁ గొల్చు భాగ్యంబుఁ జేకూరె నాకని
నుడివి యానందించుఁ గొంతఁ దడవుఁ

నేరి శ్రుతులకు నైనఁ జర్చింపరాని
యతఁడిక నాకు వల్లభుం డగునటంచుఁ
జింత నెనరించి పులకించుఁ గొంతఁ దడవు
సందముగఁ దోడి నెచ్చెలు లభినుతింప. 173

వ. మఱియును 174

సీ. శ్రీశైల కాశీక్షేత్ర రాజంబులఁ
గాంచఁబోయెడుఁ బుణ్యమానవులకు
గోదావరీ నర్మదాది తీర్థము లందు
స్నానమాడఁగ బోవు సజ్జనులకు
నిరంతరంబు శివకథల్ విస్తతో వినిపించుఁ
బరమ పావనులైన బ్రాహ్మణులకుఁ
త్రిపురాంతకునకు సత్ప్రీతిగా నాట్యముల్
సల్పుచుండెడు భవ్యసాధువులకు

తన్న పాలియము లొసంగి యాదరమున
వివిధ ధన భూషణాంబర వితతు లొసఁగి
బొంకముగ వారి మహిమలఁ బొగడుచుండుఁ
దాం సాపతి శివకథాలోల యగుచు 175

వ. ఇట్లా సతీలలామ సదాశివ భక్తియోగంబునం దేజరిల్లుచు, వివాహంబున కెదురు సూచుచుండెనని చెప్పిన విని శౌనకాది మహామును లానందంబు నొంది పరమహర్ష సమేతుండగు సూతుం జూచి మహాత్మా! యుష్మద్వక్త్ర వినిర్గతంబగు భగవత్కథామృతం బన్న చోఁ శ్రోత్ర ముఖంబుల నెంతఁ గ్రోలినం దనివిఁ దీరఁ దద్వరి వృత్తాంతం బంతయు నానతీ వలయునని ప్రశ్నం బొనర్చుటయు 176

## ఆశ్వాసాంతము

క. గిరి వంశాంబుధి చంద్రుఁడు
ఘనసుతుఁడా శేషకవి సహాయ్యమునన్
ఘనముగ నీ యాఖ్యానము
నొనరించెను బుధులు మెచ్చ పరుశర బుద్ధిన్ 177

పంచ చామరం :

ధరావరా కృపా సముద్ర దారితాఖిలాహితా!
పురారి వంద్య పద్యశః ప్రపూరితా ఖిలాదిగా!!
పరాత్పరా శిలాదినాథ! పన్నగారి వాహనా!
సురారి నందనా వనా! విశుద్ధ భక్త పావనా!! 178

మాలిని :

సురముని బరిపాలా! సుందరీ గానలోలా!!
వరగుణ గణహారా! వార్ధి గంభీరపారా!!
నిరుపమ జయశీలా! నిత్య సత్యప్రచారా!!
వరహృదయ విహారా! దివ్య గోపాలబాలా!! 179

### గద్య

వ. ఇది శ్రీ పరమేశ్వర గురు కటాక్ష లబ్ధ కవితాచమత్కార నందవర వంశోద్భవ కుత్సస గోత్ర పవిత్ర బొడ్డువర్ల జ్వాలయామాత్య పుత్ర రంగయామాత్య పాలక కుమారార్య సేవాధురంధర పరవపాండిత్య సుకవిజన విధేయ చెన్నకృష్ణ నామధేయ ప్రణీతంబైన సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయంబను మహాప్రబంధంబునందు, సతీదేవి దన స్వప్నవృత్తాంతంబుఁ జెలులకుం జెప్పి సదాశివుని యందలి మోహ విరహంబులం బరవశంబు నొందుటయు, గీరవాణి యను నెచ్చెలిఁ దన తండ్రి యగు సుచంద్రుండుఁ బూర్వంబున శారదానుగ్రహంబునం బడసిన విద్య లన్నియుందన కొసంగినఁ గ్రమంబుఁ దోడి చెలుల కందరకుం జెప్పుటయు, నెచ్చెలుల కంపించి, గీరవాణిం గొనియాడుటయుఁ జెలుల యనుమతిం గీరవాణి సతీదేవి యొద్దకు సదాశివుం దెత్తునని నభోమార్గంబునం బోవుటయు, సతీ

దేవి విరహాం ధార్పంణాలక నెచ్చెలులు భయంబు నొంది దక్షునకు విన్న వించుటయు, దక్షుం డాశ్చర్యంబుం దోఁచ సేతించి సదాశివుని ధ్యానంబు సేసి, దన్మంత్రోదకంబుల సతీదేవి కాయం బ్రోక్షించుటయు, నా సతీదేవి మూర్ఛాబాసి దల్లిఁ దండ్రులం గూడి లోకాపవిత్రత్యంబుల విన్నవిం చుటయుఁ గీరవాణి సదాశివు పాలికిం బోవుచు నభోమార్గంబున వారదుం గాంచి సతీవృత్తాంతంబు విన్నవించి, గొన్ని పదంబుల నడయుటయుఁ దుంగభద్రానదీ దర్శనంబును, దన్మహిమంతయు మహాత్ముండుఁ గీరవాణికిఁ దుంగభద్రా నది యందుండు తీర్థంబులం దెల్పుటయుఁ, దన్నదీ వర్ణనం బును, దుంగభద్రా నదీ స్తోత్రంబు, సలంపురీ వర్ణనంబును, దివ్య భవ నంబునం గీరవాణి సదాశివుం గాంచి యభివందన స్తోత్రంబు లాచరించి సతీ వృత్తాంతంబు విన్నవించుటయు, సమ్మహాత్ముండుఁ గీరవాణి తోడఁ బరిహాసంబుగా నొక్క యతిహాసం బాసతిచ్చుటయు, గీరవాణి మనం బునం గలంగి ధైర్యంబున సమ్మహాత్ముని వెండియు నుతించి ప్రార్థించు టయు, సదాశివుండు సంతసించి సతిం బరిణయంబయ్యెద నింక వివాహ యత్నంబు సేయింపుమనిఁ గీరవాణిం బంపుటయుఁ గీరవాణి సతీదేవి సాన్నిధ్యంబున కేతెంచి తద్వృత్తాంతంబు వివరించుటయు, సతీదేవి సంతసించిఁ గీరవాణి కనేక దివ్యాంబరా భరణంబు లొసఁగి గౌరవించు టయు, నెచ్చెలులుఁ గీరవాణిం బహూకరించుటయు, సతీదేవి శివకథా లోలయై వివాహంబుఁ గోరుచుండుటయు ననుకథలం గల ద్వితీయా శ్వాసము. 180

# సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయము

## తృతీయా శ్వాసము

క. శ్రీ గోపికా మనోహర
మాగధ ముర రిపు విదార మన్మథ జనకా!
యోగీంద్ర బృంద సన్నుత
నాగేంద్ర శయానా! నందనందన కృష్ణా! 1

తే. గీ. అవధరింపుము! శౌనకాద్యఖిల మునులఁ
గలయఁ గని సూతుఁ డానంద కలితుఁ డగుచు
నాత్మఁ బరమాత్మునందు లీనంబు సేసి
బలికె సమ్మోదమాన సంభాషణముల 2

క. శ్రీకరమై ఘనతర మో
క్షాకరమై సర్వదోష హరమై తగు, నా
శ్రీకంఠుని కల్యాణము
సాకల్యంబుగ వినుండు సన్మునులారా! 3

వ. అని పలికి. 4

సీ. ఏ దేవుఁ డనురక్తి నెలమి రజోగుణ
కలితుఁడై విశ్వంబుఁ గలుగఁ జేయు
నే దేవుఁ డాదరం బూది సత్త్వాఢ్యుఁడై
రహిని జంతువుల సంరక్షఁ జేయు
నే దేవుఁ డభయుఁడై యేపారు దమమున
సకల సత్త్వముం నాశనముఁ జేయు
నే దేవుఁ డవి మాని యారవొంద సాక్షియై
యనురూపమున పరీక్షణముఁ జేయు

అట్టి భగవంతుఁ డవ్యయుం డనఘ చరితుఁ
డప్రమేయుఁ డజేయుఁ డాద్యంత రహితుఁ
డ ద్వితీయుఁ డనంతుఁ డత్యాదరమున
బొలుఁగ నెపుడు మదాత్మలో వెలయు గాక! 5

సీ. సతతంబు భృత్యులై శ్రుతు లెక్కు డెవ్వని
గరుడుచే సాధు విర్ధరత గనిరి
యురు నిష్ఠచేఁ దాపసోత్తము లెవ్వని
భజియించి గడు మహత్త్వంబు గనిరి
భాగవతోత్తము ల్పరగంగ నెవ్వని
భజియించి సన్మోక్ష పదవి గనిరి
బహు జాతు లపార భక్తిచే నెవ్వని
బదము లర్చించి సంపదలు గనిరి

దివ్యగుణములగు నా ప్రజాపతులు నెవని
ప్రాంశమునఁ బుట్టి సృష్టించు శక్తి వడసి
రట్టి లోకైక గురుఁ బరమాత్ము నెపుడు
నాత్మఁ జింతింతుఁ గైవల్యమందు కొఱకు. 6

సీ. ఏ మహాత్ముని తేజ మిన చంద్రవహ్నుల
నెల్ల కాలంబు భాసిల్లఁ జేయు
నే శుభాఢ్యుని తేజమెల్ల యోషధుల నా
వేశించి రసముల వెలయఁ జేయు
నే పరాత్పరు తేజ మెల్ల పర్వతములఁ
జిత్రకాంతులఁ బ్రకాశింపఁ జేయు
నే యనంతుని తేజమెల్లఁ బ్రాణుల గూడి
యరుదుగా బొమ్మల ట్లాడఁ జేయు

సగుణమయి నిర్గుణంబయి సర్వకాల
మొక్క రీతిగ లోవెలి వ్రెక్కటిల్లి
ద్రష్టయై దృశ్య భావంబుఁ దనకు లేక
వెలయు నా ఘను తేజంబు నతి నుతింతు. 7

వ ఇట్లు సర్వేశ్వరుండగు భగవంతుని మనంబునం గొనియాడి యా సుతుం డధిక హర్ష సమేతుండై యట్లనియె, సమ్మహాప్రకృతి యగు సతీదేవి బసమాత్మ్యం ఒగు సదాశివుని యందు( జిత్తంబు( జేర్చి( దన్మక్తి మోహ విశేషంబు::ం జేసి దిన౦ బొక వత్సరంబుగా( గ్రమింపుచు వివాహ కాలం బున కెదురుసూచుచుండ నాషాఢ మాసాంతం బగుటయు నప్పుడు. 8

## ప్రావృట్కాల వర్ణనము

శా. రాయంచల్ కొలకుల్ త్యజింప శిఖివారం బాత్మ మోదింప న
త్రోయంబుల్ వహియించి మేఘములు మత్తంగంబులై పిం వం
ఛాయ మ్గల్కు(గ( జాతక వ్రజముని నిచ్చన్ బొంగ దావాగ్నులన్
మాయన్ లోకము సంతసింప(గ నభోమానంబు( దోచెన్వగన్ 9

వ. అప్పుడు 10

సీ సరసులంబుగ( బారు నదుల తోయము లెల్ల
యమునా జలంబు( గ్రమము( బూనె
ధాతు చిత్రితములై( దనరు శైలము లెల్ల
నంజనాద్రుల బింగి నమవు( దాల్చె
బహుళ కొంరులతోడ( బరగు వృక్షము లెల్ల
నాగి తమాలంబుల సొగసు( గవియె(
బలు జాతి భేదముల్గల శకుంతము లెల్ల(
గోకిలంబుల బాతి( గొమరు మిగిలె

సకిల మనుజాల నాశ్చర్య మావహింప
ధరణిపై పిష్ణుమూర్తుల కరణి( దోచి(
రిత్రమున శ్యామలాత్రుబు లావరింప
ఘన తరంబగు నవ్వాన కాలమందు 11

తే. A కటిమ( జెన్నారు వాకాశ గంగ యందు
మిట్టి పడియెడు వాలుగ మీలనంగ
సకల సత్వము లద్భుతంబంది చూడ
మేఘ బృందంబు వెలవడి మెఱుపు లడరె. 12

క. ఠీవిఁ జరియించఁ బ్రావృ
ట్కాలం మహాపురుషుఁ డలర గగనంబునను
ద్వేలముగ శేయ లవిని పు
శోలివ్ బ్రోయించి రన్నఁగ మణుసులఁ జెలఁగెన్. ౧౩

తే. గీ. స్వర్గణములైన గల్పవృక్షముల నుండిఁ
జెల్లు వాకటు రాలినఁ బిందె లనఁగ
ధవళ రోమలఁ బరమి యం దవిరళముగ
నొప్పు మీటంగఁ బడియె వర్షోపలములు ౧౪

క. తరుతరమగు నాకసమున
మరకత మణి తోరణములు మావితముగ వి
ద్ధరవరులఁ గట్టిరో యనఁ
గరమరుదుగ నింద్రకార్ముకంబులఁ దనరెన్ ౧౫

క. వరప్రావృట్కాల విభుం
డరుణంబగుఁ గుంకుమమున నయ్యెడ నలం
కరణం బొనరించె ననన్
గరములరుచు నింద్రగోపకంబులఁ బొరమెన్ ౧౬

తే. గీ. తోరమగు వారిదావం బోగిన గను
జెల్ల రాజిల్లె రుచి యుండెల్ల దిశల
శ్రీల దులకింపఁ బట్టాభిషిక్తు లగుచు
సల్లపిల్లెడు రాజన్యులో యనంగ ౧౭

తే. గీ. తోరయుఁ గ్రొక్కారువందు కానురము లయ్యె
వలిం సిక్తంబు లగుచు గావ్యల తలములఁ
దరచుగాఁ జిత్రరత్నముల్ దాపినట్టిఁ
జారుతరమైన యున్నత జగతు లనఁగ ౧౮

తే. గీ. పేటఁ గుల్కెడు నవ్యూన కాలమందు
నవని పెంపొందె మంజు సస్యముల తోడ
దివ్యమణి రత్న భూషణాంబరము లొలిఁ
దాల్పిఁ దులకించు యౌవన తరుణి బోలె ౧౯

వ. ఇవ్విధంబున నవ్వర్షర్తు సతీలోక సంపర్క సౌఖ్యదంబై జగత్సుందరం
బగుచుం దేజరిల్లె, నయ్యవసరంబున 0

## దక్షుండు సతీదేవికి వివాహంబు సేయ నూహించి యుపలాలింపుచు శాస్త్రోక్తంబులగు వివాహ లక్షణంబులఁ దెల్పుట

క. తన కూఁతురి సుగుణంబులఁ
గని దక్షుఁడు సంతసించి ఘనతరముగ నీ
వనజాక్షికి కల్యాణం
బొనరింపఁగ వలె నటంచు నూర్జిత వృత్తిన్ 21

తే. గీ. ఒక్కనా డెల్ల నెచ్చెలు లొప్ప మిగులఁ
గొలువ సుశీల మన్నయా కూర్మి తనయ
నంచితంబుగ రావించి యర్హపీఠ
మందుఁ గూర్చుండఁ బెట్టి యట్లనుచుఁ బలికె 22

క. అమ్మరో! నీ సుగుణమ్ములు
విమ్మహి నే కొమ్మలందు నెఱుఁగము, మా వం
శమ్మునఁ దీవు జనించుట
తమ్మునఁ బావనతఁ జెందెఁ దథ్యముఁ దెలియన్ 23

క. ఉత్తమురాలగుఁ దన సుత
నుత్తమునకు దాన మొసఁగి యురుకీర్తి పరుం
డుత్తముఁడగుఁ దమ పెద్దల
నుత్తమ లోకములఁ జెలఁగు చుండఁగఁ జేయున్ 24

తే. గీ. ఉత్తమాంగల సేవించి యాత్మ విభుని
మనము రంజిల్ల నటియించు మాన్యచరితఁ
జెన్నుగాఁ గోరి భువి యందుఁ దమ్ముఁ గన్నఁ
దల్లిఁ దండ్రులఁ గీర్తిచేఁ బరఁ జేయు 25

క. ఎవ్వఁడు నీ మృదుచిత్తముఁ
దవ్వక శంకరుని యందుఁ దగిలి నటించన్
మెచ్చిన లోకము, లొగ్గఁగ
నొవ్వం జెప్పనగు నీకు నొరులు సమంబె! 26

తే. గీ. అఖిల లోకము లందుఁ బ్రఖ్యాతిఁ గాఁగ
నెంచి వారిఁ గుమార్తెవై తెంచె కావఁ
బ్రాకటంబుగ నీరేడు లోకములను
బాలనము సేయఁ బుట్టినఁ బ్రకృతి వరయ. 27

తే. గీ. సుగుణ గణరాశివగు నీకుఁ దగిన వరుని
వెదకి తోడ్తెచ్చి సంతోష మొసఁగ నింకఁ
జెన్ను మీఱ వివాహంబుఁ జేయఁ గోరి
యున్నవారము బుధులు దల్పహింప. 28

సీ. ఇంపుగా ధనధాన్య సంపత్తుఁ గలవాఁడు
గుల గోత్రవర్యుఁడై వెలయువాఁడు
దర్పక తుల్య సౌందర్యంబుఁ గలవాఁడు
గోమరు ప్రాయంబుచే నమరు వాఁడు
శుభ చిహ్నముల చేత సొంపుదేరెడు వాఁడు
దీక్షం బోషింపఁ దివురు వాఁడు
వరగుణంబులచేత పన్నెకెక్కిన వాఁడు
బుధజనసంగుఁడై పొదలువాఁడు
సకల విద్యాప్రవీణుఁడై చెంగువాఁడు
వెదకిఁ దోడ్తెచ్చి బాంధవుల్ విశ్వసింప
సంచితంబుగ నిరులఁ బూజించి, కన్య
నర్థి నొసఁగుటఁ గర్తవ్యమండ్రు బుధులు! 29

వ. అని వాత్సల్యయుక్తంబుగా గారవించిఁ బూర్వంబునం దనకుఁ దిలామహాం
దానతిచ్చిన వాక్యంబులఁ దలంచి సతియు నిట్లనియె. "తల్లీ! సర్వ శుభ
లక్షణ సంపన్నవగు నీకుం దగిన వరు నెవ్వని విచారించి తెచ్చెదవో

యని మనంబునం జింతింపుచున్నవాఁడ. సర్వలోక వందితుండును, సర్వలోకేశ్వరుండునగు నయ్యీశ్వరుండు నీకు విధేయుండగుటకుఁ దగుంగాక! విశరు లగుదురే? యని పల్కిన సద్వాక్యంబు లాకర్ణించి సతీలలామఁ జిరునగవంకురింప ప్రసన్న వదనయై యూరకుండె నంతఁ; దత్సమీపంబున నున్న కీరవాణి యను నెచ్చెలి దక్షునకు నమస్కరించి వినయంబునఁ గరకమలంబులు ముకుళించి యిట్లనియె. 30

## కీరవాణి తాను సదాశివుని సన్నిధికిం బోయి వచ్చిన వృత్తాంతంబు దక్షునకుం జెప్పుట

చ. వినుము, మహానుభావా! యొక విన్నప మిత్తరళాయతాక్షికిన్
ఘనముగ స్వప్నమం దసితకంధరుఁడు దర్శన మిచ్చెఁ బిమ్మఁగా
విను వరియింతు నంచుఁ గరుణ నెయ్య మెసంగఁగ నీ మనంబులో
నను భజియింపు చుండుమని నమ్మికఁ దోపఁగఁ బల్కిపోవుటన్ 31

వ. అంత సతీదేవిఁ బరమాత్ముండగు సదాశివునిఁ దన మనంబున ధ్యానంబు సేయుచుఁ దత్సౌందర్య వజ్ఞాధుర్యాతిశయంబు లభివర్ణించి మహా విరహ వేదనం బొందుచున్న యెడ నప్పుడేను మనంబునం జింతించి మజ్జనకుని యనుగ్రహంబునం బడసిన విద్యాబలంబున నమ్మహాత్మునిం జూడ నతవు డిప్పటికిం దోడి తెచ్చెదనని బయలుదేరి నభోమార్గంబునం బోవుచు, దైవయోగంబున నఖిలజ్ఞుండగు నారదుం గాంచి నమస్కరించి, యమ్మహాత్మున కీ వృత్తాంతంబు విన్నవించిన సంతసించి యో కీరవాణీ! తొల్లిఁ బితామహప్రార్థితుడై భగవంతుండగు సదాశివుం డీలోకంబు నందలి జనంబుల భక్తియోగంబున ముక్తులం జేయు కొరకు నలంపురం బను పట్టణంబున బాలబ్రహ్మేశ్వరుండై యున్నవాఁ డమ్మహాదేవునిం బతిగా వరించుటకై జగజ్జనని యను మహాప్రకృతి దక్షప్రజాపతికిం గూతురై సతి యను పేరం బరగుచున్న దట్లుఁ గావున నీవు శీఘ్రంబున నలంపురంబునకుం బోయి యా వృత్తాంతం బద్దేవునకు విన్నవింపుము. కార్యసిద్ధియయ్యెడునని యాశీర్వదించి యమ్మునీంద్రుం డంతరిక్షంబునకుం జనియె. అంత నే నతివేగంబున నలంపురంబునకుం జని మహాసౌధాంతరాళమందైయున్న బాలబ్రహ్మేశ్వరు సాన్నిధ్యంబున కర్ధరాత్రి సమయంబు

సంజాత విస్మయంబున నందఱుం బాచరించి సతీవృత్తాంతం బంతయు విన్న వించిన నద్దయాళుండు సంతసిల్లి పతిం బరిణయం బయ్యెద వింక నీవు శీఘ్రంబున నని సతికి సంతసం బొనర్చి యొక విధంబున దక్షున కీ వృత్తాంతంబుఁ దెలిపి వివాహ యత్నంబు సేయుంతుమని యాజ్ఞాపించిన నప్పుడే సతి వేగంబున జనుదెంచి యీ సతీదేవి కంతయుం జెప్పిన నాకర్ణించి మహానందంబు నొందె. ఈ వృత్తాంతం బిప్పుడు భవత్సముఖం బున విన్నవించితిం గావున నీ సతీదేవి మనంబెప్పు డా చాంద్రబ్రహ్మేశ్వరు నందుఁ దగిలియుండునని చెప్పిన విని దక్షుం డత్యాశ్చర్యంబు నొంది సంతోషమగ్నుండై యక్కిరవాణి విన్నవించిన వృత్తాంతం బంతయుం దన యోగదృష్టి వలన నెఱింగి నెచ్చెలులతోడ సతీదేవి నంతర్గృహంబున కనిచి యాశ్రమవాసులగు మహర్షులం దోడితెండని శిష్యవర్గంబులం బనిచి పుత్రికా వివాహోద్యోగపరుండై యుండి మరునాడు సూర్యోదయంబున 32

తే.గీ. చంద్రకాంతోపల స్తంభ సముదయములఁ
జారుతరమగు మౌక్తిక తోరణముల
మహితమగుఁ జేజరిలు సభామంటపమునఁ
జిత్రమణి పీఠమందు వాసీనుఁడయ్యె 34

## వశిష్ఠ కణ్వ కశ్యపాది మహామునులు దక్షుని సన్నిధికి వచ్చుట

వ. ఇట్లు సృష్టికార్య నిపుణుఁడగు దక్షుండు సభామంటపంబునం బీఠాసీనుండై సకలవేదశాస్త్రార్థవేదులగు బ్రాహ్మణోత్తము లుభయ పార్శ్వంబుల నుచితాసనాసీనులై సుప్రసంగంబులను సంధింప ననిమిష సమూహంబు లతివినయంబునం జేరి బహువిధంబుల వినుతింప, ననేక పరిచారికా జనంబు లాడిగంబులు సలుప, నపరిమిత తేజోవిరాజమానుండై రెండవ సూర్యుండునుంబోలె నొప్పుఁదేరుచు, శిష్యజనసహాయమానులై శిష్య ప్రశిష్య సంఘంబులతోడ నప్పుడేతెంచిన వసిష్ఠ, కణ్వ, కశ్యపాగస్త్య శాండిల్య మౌద్గలాంగిరసాత్రి చ్యవన భృగ్వాది మహర్షుల నల్లంతనే కాంచి ప్రత్యుత్థాన పూర్వకంబుగాఁ దోడి తెచ్చి తత్సభామధ్యంబున

సుచితాసనాసీనులం జేసి యుక్తప్రకారంబునం బూజించె; నంత నా సరా
మంటపంబు సుదర్శనమంటపంబు చందంబునం దేజరిల్లుచుండె, నా సమ
యంబున నా దక్షుం డమ్మహర్షుల కిట్లనియె 34

సీ. శ్రీకర బ్రహ్మావలోకన వ్యాసంగ
పుణ్యులై నిత్య సంతుష్టులగుచు
మాధవార్చిత దివ్య మంగళాచార
కర్మఠులై భూతదయాళు లగుచు
శ్రీకంఠ చరణాబ్జ చింతనామృతపాన
మత్తులై నిర్మల చిత్తులగుచు
జగదీశ చారిత్ర సద్గ్రంథ వార్థి
విహారులై మోహ సంహారులగుచుఁ

దనరు మీరిందు వేంచేయుటను మదీయ
గృహము పావనమయ్యె సర్వహిత కీర్తి
మంగళంబులు సమకూరె మాకు నిపుడు
సతుల గుణధాములార! మహాత్ములార! 35

క. మీ మహిమాతిశయంబులు
వేయుఁ గొనియాడ నరుగ విభునకు వశమే!
తామసగుణ రహితములై
మీ మనములు బ్రహ్మమందు మెలఁగుచు నుండున్ 36

వ. కావున మహాతపోధనులు, విజ్ఞాన సంపన్నులును, సర్వభూతదయాళునైన మీ యాగమనంబు మాకతి మంగళప్రదం బనవుఁడు నమ్మునీంద్రులు సంతసించి యా దక్షునిం జూచి మహాత్మా! సర్వలోకపూజ్యుండును, సర్వాత్మకుండునగు నారాయణు నధిక తపంబున మెప్పించి తదనుగ్రహంబునం గైవల్యంబుఁ గరతలామలకంబుగ నార్జించి స్రష్టవై సర్వలోకంబుల సృష్టించి మహదైశ్వర్య తేజోవిరాజమానుండవై సుఖమ్మున సమాన భావంబున సత్కృష్టతం దనరు మీ దర్శనంబు మాకననేల! సకలలోక శుభప్రదంబుగాదే! యని పలికిన నమ్మౌని శ్రేష్ఠులకు దక్షుండు మరల నిట్లనియె. 37

### దక్షుండు మహర్షులతోడ సతీ వివాహాలోచనంబు సేయుట

చ. మునివరులార! మీరిపుడు ముఖ్యముగా ఏమదసమ్మతియ నం
దన సుగుణాఢ్యయౌ సతికి దద్దయు వేడుకతో వివాహమున్
ఘనముగఁ జేయఁగోరి, గడకవ్విమఁ బ్రార్థన సేసినాఁడ నే
మనవి కొనంగ మేలగుఁ దగన్ వివరింపుఁడుఁ జేతు నట్లుగన్ 38

క. లోకమున బుధుల యనుమతిఁ
జేకొని కార్యంబుసేయఁ జెల్వుగ ననిము
ల్లోకముల సమ్మతం బయి
ప్రాకటముగ ఫలమొసంగు భవ్య స్ఫురణన్ 39

వ. కావునఁ గార్యంబు నడుపు వారికి బుధుల యనుమతంబు వడయుటఁ బరమ శ్రేయంబగు; నిప్పుడేను మీ యనుమతిఁ గోరుచున్నవాఁడ; నీ ప్రశ్నంబునకు సదుత్తరం బొసఁగ పలయు ననవుఁడు నమ్మహర్షులు మనంబునఁ గొంతఁ దడవు యోచించి దక్షుని గని యో తపోధనా! సదాసమ్మతంబు వడయుటకై యిట్లు అడిగెదరు గాని, మీ రెఱుంగని రహస్యంబు లెందుమం గలుగ నర్హ్తైనను మా చిత్తంబులం దోచినంత వివరించెద; మఖిల లోకేశ్వరుండును; శాశ్వతుండునగు సదాశివుండు భూలోకంబునందలి జనంబులఁ గృతార్థులం జేయంగోరి బ్రహ్మప్రార్థితుండై యలంపురంబను పట్టణంబున బాలబ్రహ్మేశ్వరుండన వెలసియున్నవాఁడు. అమ్మహాత్ముని బతిగా వరించుటకై దదనపాయిని యగు మహాప్రకృతి భవత్పుత్రికయై సతీదేవి యనం దేజరిల్లుచున్నయది; గావున నమ్మహానుభావుండగు బాలబ్రహ్మేశ్వరునకు సతీదేవి నొసంగి జగత్ప్రసిద్ధంబుగా వివాహంబు సేయుటఁ బరమ సమ్మతంబని చెప్పిన నవ్వాక్యంబులకు సంతసించి దక్షుండయ్యాషాఢ కృష్ణపక్షంబున రోహిణీ నక్షత్ర యుక్తంబగు త్రయోదశియందు వివాహంబు సేయుటకు ముహూర్త నిశ్చయంబు సేయించి తత్కాలంబున బ్రాహ్మణ సువాసినీ జనంబుల కనేక గంధమాల్యాంబరాభరణంబు లొసంగి యమ్మునీంద్రుల సుచిత్రక్రమంబునం బూజించి భోజనాదులఁ బరితృప్తులం జేసి వీడ్కొలుప సంతసింపుచు నమ్మహామునులు నిజాశ్రమంబులకుం జనిరి. తదనంతరంబున 40

దక్షుం డలంపురంబునకు శుభలేఖా యుక్తంబుగా
బ్రాహ్మణులం బంపుట

ఉ. శ్రీకరమౌ నలంపురికిఁ జెన్నొదవన్ శుభలేఖ తోడ ను
ల్లాసం బ్రాహ్మణోత్తముల సొంపుఁ దలిర్పఁగఁ బంపఁ గోరి ము
ల్లోకము లేలి పెద్ద వరలోకుఁడు దక్షుఁడు కర్మపత్రమున్
చేకొని యందు పైనఁ గడుఁ జిత్రముగా లిఖియించె నత్తఱిన్ 41

శుభలేఖ

వ. "శ్రీమత్సర్వ జగదాధారుండును, సర్వజగదీశ్వరుండును, సర్వజగద్వ్యాపకుండును, సర్వజగద్రూపుండును, సర్వజగన్నుతుండును, సర్వజగచ్ఛ్రేష్ఠుండును, సర్వజగద్రక్షకుండును, సర్వజగదుపాస్యుండును, సర్వజగత్పూజ్యుండును, సర్వజగద్వరుండును, సర్వజగత్సృష్టి స్థితిలయకారణుండును, సర్వజగదాత్మకుండునై యలంపురి యందు వేంచేసియుండు శ్రీ బాలబ్రహ్మేశ్వరస్వామి చరణారవిందముల సన్నిధికి తదాజ్ఞా ప్రవర్తకుండగు దక్షుం డనేక దండప్రణామంబు లాచరించి చేయంగల విజ్ఞాపనం బిచ్చటకుశలం బచ్చటి భవత్సుఖం సామ్రాజ్యలక్ష్మైశ్వర్య విభవాతిశయంబు లప్పటప్పటికి లిఖితపూర్వకంబుగా విశదపరచుచుండవలయును. తదనంతరం బీ యాషాఢ కృష్ణపక్షంబున రోహిణీ నక్షత్రయుక్తంబగు త్రయోదశి యందు సుగుణగణ భూషణయగు మా కన్యకాపుత్రిక యగు సతీలలామ నొసంగి వివాహం బొనర్చుటకు వసిష్ఠ కణ్వ కశ్యపాత్రి చ్యవన భృగ్వాది మహర్షులు ముహూర్తము నిశ్చయించియున్నారు. కావున మీరు సకల బంధు జన సమేతముగా నట విట గాయక వందిమాగధ బృందంబులఁ గొలువ ముహూర్తంబునకుఁ దరలి రావలయునని కోరియున్నాఁడను.

— చిత్తగించవలయును."

వ. అని యిట్లు లిఖియించి తత్క్షణంబున 42

తే. గీ. తగ సమిత్ర సదేవులన్ ధరణి సురల
వేర్పడఁ దత్త రావించి నెయ్యమలర
విమల మణిరత్న రుచిర పీఠముల నునిచి
పలికె దక్షుండు గంభీర భాషణముల 43

ఉ. భూసురవర్యులార! ఘనపుణ్యులు మీరలె వేగరో యన
ద్భాసుర రమ్య హర్మ్యములఁ బ్రస్ఫుట గోపురమంటపంబులన్
వాసన లొల్కుఁ బుష్పవనవాటికలన్ సురలోకమో యనన్
వాసనఁ గొల్పు మంజు వినయంబునలంపురిఁ జేరి యచ్చటన్. 44

క. శ్రీ లొసగి భక్తులమ్ముఁ బరి
పాలింపుచు మౌని బృంద పరివృతుఁడై స
ల్లీలఁ గొలువుండెను వా
కాంద్రహ్మకుఁ జేరి భక్తిఁదలిర్పన్. 45

వ. దంతధావనంబు లాచరించి యచ్చటి వారు మెచ్చ నిచ్చటి శుభ నిశ్చయం బెఱింగించి శుభపత్రిక యొసంగి దగిన సత్కారంబులు వడసి రంతట దివ్యమాల్యాంబరా భరణాశ్వంబు లొసంగి శుభలేఖా యుక్తంబుగా విప్రవరుల నలంపురంబున కనిచి యింద్రాది దిక్పాలకులం బిలువ శుభలేఖలం దోడంగిన వారలం బనిచి సాయంకాలంబున నంతర్గృహంబు నకుం జని సాయాహ్నిక కృత్యంబులు నిర్వర్తించి విష్ణుగరిష్ఠుండై దక్షిం దేశాంతంబున నభిరా లోకేశ్వరుండగు నారాయణు నారాధించి వినయం బున నిట్లనియె. 47

దక్షుండు భగవంతుండగు నారాయణు నారాధించి
స్తోత్రంబు సేయుట

సీ. శ్రీరమానాథ! యాశ్రితలోక మందార!
పన్నగ రాట్తల్ప పరమపురుష!
భువన సమ్మతగాత్ర! పురుహూతముఖ మిత్ర!
ధృత చారుగోత్ర! సంతత పవిత్ర!
గురుతర మణిహార! మురదైత్య సంహార!
వర రత్న కేయూర! దురిత దూర!
భువన రక్షణదక్ష! భువనాంత రాత్మక!
భూరి విజ్ఞానద పుణ్యచరిత!

శంఖ చక్ర గదాధర! పాపహర!
విహగరాడ్వాహన! ముకుంద! వేదవేద్య!
కమలహిత సోమలోచన! మునిశరణ్య!
సచ్చిదానందమయమూర్తి! సాధువర్తి! 47

తే. గీ. తిరుతరా ఘాంధకార సూర్యోదయంబుఁ
బ్రకట దారిద్ర్య గహన దవానలంబు
పాపసవ్యూహ మోక్ష ప్రదాయకంబు
దర్శనీయంబు నగు భవద్దర్శనంబు. 48

తే. గీ. సింధుకన్యాలలామ సంసేవితంబు
భూరి వేదాంగనా శిరోభూషణంబు
ఘోర సంసార సాగరోత్తారణంబుఁ
బరమ పావనమౌ భగవత్పదయుగంబు. 49

తే. గీ. శంఖ చక్ర గదాంబుజ సంయుతంబు
వీరరాక్షస వంశ విదారణంబు
భక్త జన బృంద విశ్రుత భయహరంబు
ఘనతరోన్నతమౌ భవత్కర చయంబు. 50

తే. గీ. అఖిలలోక విధాన జన్మాలయంబు
సకలలోక విధాన వృద్ధ్యాలయంబు
సకలలోక విధాన లయాలయంబు
శిలఁ జెన్నొందు భవదుదరాలయంబు. 51

తే. గీ. మహిత కర్పూర దరహాస మండితంబు
వవన హవ్య సువాసనా ద్వారితంబు
విస్ఫుటోజ్జ్వల శతపత్ర విస్తృతంబుఁ
బరమ మంగళమైన భవన్ముఖంబు. 52

వ. దేవా! సర్వేశ్వరుండవై మాయాకల్పితంబైన సర్వప్రపంచంబును, బ్రకాశింపఁ జేయుచుఁ దత్ప్రపంచంబున కగోచరుండవై సచ్చిదానందమూర్తివై యవిచ్ఛిన్నంబుగ వెలుంగు నిన్నుం గనుంగొన నెవ్వరు సమర్థుండగు? లోకంబులం గొందఱు ధారాపుత్రాది యుక్తంబుగ

సంసారం బపేక్షింపక, బర్వతారణ్యంబుల సంచరించుచు వాకాంబు పర్ణాశనులై యింద్రియంబుల శోషింపం జేసి నిత్యంబు విష్ణు శంఖ చక్ర గదాధరుండుగా వనమాలికా విరాజమానుండుగా మనఃపీఠంబుల నిల్పి ప్రణవపూర్వకంబుగా భవన్నామంబుల జపింపు చుండుదురు. కొందఱు విష్ణు సూర్యమండల మధ్యవర్తిగా భావించి జగచ్చక్షువగు సూర్యుండే పరమదైవంబని నిశ్చయించి మహాభక్తియుక్తులై ధ్యాన నమస్కార స్తోత్రంబులు సేయుచుండుదురు. కొందఱు విష్ణు యజ్ఞపురుషుండని నిశ్చయించి వేదోక్తంబులగు యజ్ఞాది సర్వకర్మంబులు భగవత్సమర్పణంబుగాఁ జేయుచుండుదురు. కొందఱు భగవదవతార రూపంబులగా సువర్ణ రజత తామ్రాది లోహ ప్రతిమంబుల నిర్మించి వేదోక్తాచారంబులం బ్రతిష్ఠించి షోడశోపచార విధులన్ భక్తియుక్తంబుగా బూజింపుచుండుదురు. కొందరు ప్రతిదివ్యరూపుండుగా విష్ణు మనంబులం దలంచి కల్పోక్త ప్రకారంబుల నుపవాసయుక్తులై బహుదక్షిణల ననేక వ్రతోద్యాపనంబులు భక్తిప్రీతిగాఁ జేయుచుండుదురు. కొందఱు వామనగుణ ప్రధానలు మహాశక్తి స్వరూపంబుగాఁ దలంచి యనేక మంత్ర తంత్రంబుల నావాహనంబు సేసి ఘోరకృత్యంబుగా మద్యమాంసాది పదార్థంబులు బలి లొసంగి యజింపుచుండుదురు. ఇట్లనేకు లనేక దైవంబుల ననేక విధంబులగా నిష్టార్థసిద్ధి కొఱకు పూజింపు చుండుదురు. అట్లైనను "సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి" యను వాక్యంబునం జేసి సర్వదేవతలం జాచరించు నమస్కార పూజనంబులు సర్వాత్మకుండవగు నీకే సమర్పణంబగుం గావున నా యా జనంబు లొనర్చు భక్తిధ్యానంబులకుం దగిన యోగమాయా యుక్తంబులైన రూపంబులఁ బ్రసన్నుండవై యా యా జనంబుల కా యా యిష్టార్థంబు లొసంగుచుండుదు, వదియునుం గాక, కొందఱధ్యాత్మయోగులు లబ్ధ గురూపదేశులై, పంచముద్రల నభ్యసించి మూలాధారాది చక్రగతం బగు నూర్ధ్వ మార్గంబున ననుప్రహితంబుగాఁ బ్రాణాపానాది వాయువులం భ్రూమధ్య స్థానంబున కతిప్రయాసంబుగాఁ దెచ్చి నిలిపి యచ్చట దృశ్యంబగుఁ జంద్రమండలంబున విష్ణుగా భావించి తద్దర్శనంబున నానందమగ్నులగుచుండుదురు. కొందరు సద్గురూపదేశంబునం గృతనిశ్చయులై, జాపనం జాపు నైశ్చల్యంబు నొందించి నీం

మేఘ మధ్యస్థంబగు విద్యుల్లతం బంగి సర్వభూత హృదయాంతర్వర్తియై యతి సూక్ష్మ జ్యోతి రూపంబునం దేజరిల్లు చిన్మయుం గాంచి కృతార్థులగు చుందురు కొందఱు నియతాహార విహార చేష్టులై యేకాంత స్థలంబున శుచిభావభాసితులై యింద్రియంబులం జయించి గురూపదేశ లక్ష్యంబున జిత్తంబుం జేర్చి హస్తాంగుళంబుల శ్రోత్ర నాసా రంధ్రంబుల మూసి దశవిధ నాదంబు లాలింపుచు భవత్కృపా చిహ్నంబులగు దశవిధ ముద్ర లంబుల నాలోకింపుచు నిత్యసుఖం బనుభవింపు చుందురు. కొందఱుఁ దనను సాత్త్విక భావంబున నిన్ను సర్వభూతాంతరాత్మకుఁ దలంచి సర్వభూతాంతస్థుండగు నతండే తమయందు గలండని సుఖదుఃఖంబుల వలన వికారంబు నొందక నిత్య సంతుష్టులై విహరింపు చుందురు ఇట్లు గురూపదేశ సాధనంబుల నిన్నన్వేషించి కాంచు మహాత్ములందఱు రాజ యోగు లగుదురైనను నద్వితీయంబై యాది మధ్యాంత రహితంబై, యనంత తేజోవిరాజమానంబై నిఖిలవేద కర్మాతీతంబై యందు నందు ననక సర్వగతంబై మహా సముద్రజలం మధ్యంబునం దిరుగు మీనంబుల చందంబున జరాచర వస్తు సహితంబులగు ననేక బ్రహ్మాండంబులు లోపలం దిరుగుచుండ నలుక లేని దుగ్ధాంబుధి వడువున విశ్వంబై నిఖిల విలక్షణంబై యతి సూక్ష్మంబయి వెలుంగు నీ నిత్యస్వరూపంబు నెవ్వ రెఱుంగు నతండు రాజయోగి శ్రేష్ఠుం డనందగి భవత్ప్రియుండై యాత్మా రాముండై యుండుఁ గావున 53

సీ. లోలతఁ బ్రసరించు లోక వాసన లెల్ల
 జ్ఞానానలంబునఁ గాల్చి వైచి
మాతంగముల బాపి మాతవస్థల మీఱి
 మూటి కవ్వలి మార్గమున వసించి
నిత్య సంతుష్టుడై నిర్మల చిత్తంబు
 నానంద వార్ధియం దడఁగఁజేసి
కనుమూసినప్పుడుఁ గనువిచ్చినప్పుడు
 నీ దివ్యరూపంబు నెఱయఁగనుచు

తమదమోన్నతి తోడఁ బ్రశాంతమైన
యగ్ని తెఱఁగున వెలుఁగొందు నట్టి యోగి

సకల దుఃఖంబులను బాపి సత్యముఁ గను
విశ్వకల్యాణ విధివగు విన్నుఁజెందు. 84

తే. గీ. ప్రబలమగునట్టి సంసార పంకమందుఁ
గలసి కలయక మ్మత్కీటకంబు భాతి
సంచరింపుచు విజ్ఞాన చతురుఁడగుచు
నెవర విను గన్నవాఁడె పో యుత్తముండు. 85

వ. మహాత్మా! తొల్లి సృష్టి క్రమం బెఱుఁగుటకై యనేక సంవత్సరంబు లేను తపం బొనర్చినఁ బ్రసన్నుండవై సృష్టించు విధం బుపదేశించితివి. తత్ప్రసాదలబ్ధుండ నగుటంజేసి మోక్షంబు ముంగిటి కల్పవృక్షంబయ్యెఁ గృతార్థుండనైతి, నెవ్వఁడేనియు సంసారంబునందుండి, దత్పుణ దుఃఖంబులం బొరయక నిర్వికారుండై భవత్పాదారవిందంబుల నారాధించు నతండు భవత్ప్రియుండగు; నతనికి ధ్యానమాత్రంబున సాక్షాత్కరింతువు. నిఖిల భక్తజన సులభుండవైన నీకు నమస్కరించి యొక్క విన్నపం బాచరించెద. భగవంతుండు నాత్మారాముండునగు కాలబ్రహ్మేశ్వరున కస్మత్పుత్రికయగు సతీదేవి నొసంగి వివాహం బొనర్చుటకు వసిష్ఠాది మహర్షులీ యాషాఢ కృష్ణపక్షంబున రోహిణీ నక్షత్ర యుక్తంబగు త్రయోదశియందు ముహూర్తంబు నిశ్చయించి యున్నారు, గావున నిక్కార్యంబు సర్వంబు నెరవేర్ప నీవు సమర్థుండవుఁ గాక నితరు లగుదురే యని ప్రార్థించిన ననుమతించి సకల పదార్థంబుల దర్శింప నొక్క కామధేనువు నొసంగి వివాహకాలంబునకు విచ్చేసెదనని యాన తిచ్చి యప్పుండరీకాక్షుం డంతర్ధానంబు నొందె, నంత దక్షుండా బ్ర ముఖ నిద్ర సలిపి మరునాఁ డరుణోదయంబున కాలకృత్యంబుల నిర్వర్తించి యనేక బుధజన పరివృతుండై సభామంటపంబు నందుండి పౌర జనుల రావించి వివాహ వృత్తాంతం బెఱింగించి పట్టణం బలంక రింపుఁడని యాజ్ఞాపించిన వారలతి సంతసంబునం జని యప్పుడు. 86

పౌరజనులు దక్షనగరం బలంకరించుట

సీ. నవరత్న ఖచిత కాంచన రమ్య గేహముల్
కర్పూర జలములఁ గలయ నలికి
విమల మౌక్తిక వితానముల ముగ్గులఁదీర్చి
తపనీయ రుచిర కేతనము లెత్తి
క్రొత్తగా గోడలఁ జిత్తరువులు లిఖించి
యెల్లవాకిళ్ళ బందిళ్ళు పెట్టి
రత్నతోరణములు రమణీయముగఁ గట్టి
యరటులు ముంగిళ్ళ నమరఁ బూన్చి
సకల గోపుర మంటప స్థలములందు
భాసురోన్నత రత్న కుంభములు నిలిపి
సౌధ జన బృందములు మెచ్చ వీథులందు
విమల గంధోదకంబులు పెంపుఁ జల్లి. 57

క. రథ కరి తురగంబులవగు
విధములఁ గైసేసి రవుడు విభవోజ్జ్వలతన్
బుధులలర నప్పురంబు, వి
బుధనాథుని పురముఁ బోలె బొల్పుఁ దనర్చెన్. 58

తే. గీ. ఇట్టులా దక్ష నగరమం దెల్ల జనులుఁ
బొంకముగ నెల్ల యెడల నలంకరింపఁ
జారుతరమైన యొక మహాసౌధమెక్కి
కాంచి దక్షుండు సంతోషకలితుఁ డగుచు 59

వ. ఇట్లు సంతోషించి యా సౌధంబు డిగ్గి సభామధ్యంబున నున్న సమయంబున. 60

సుమిత్ర సుదేవులను బ్రాహ్మణు లలంపురము నుండి
యేతెంచి దక్షునిం గాంచుట

తే. గీ. లలిత మణి భూషణాంబర కలితు లగుచు
వరశుభోద్యోగ సూచక వదనులగుచు

పతులముగ సైంధవా యూధులగుచు విప్ర
వరులఁ బనుచెంచి రమ్యచలంపురము నుండి. 61

వ. అట్లు వినిపించిన యా సుమిత్ర, సుదేవులంగని దక్షుం డత్యంత సంత
సంబునం బొదలుచు నర్ఘ్యపాద్యాది విధులం బూజనంబులు సేయించిన
దనాసద్యంబున వారి నుచితాసనంబుల నాసీనులం జేసి( గుశలంబు లడిగి
శుభ వృత్తాంతం బడుగ వారలతి మృదుమధుర వచనంబుల నిట్లనిరి. 62

సీ. దేవ! మీ యానతి దెలుఁగున హేమలం
పురమున కతివేగఁ బోయి యందుఁ
ఇంద్ర కాంతోపల స్థగిత సౌధంబున
నార్యులు సురలు సంయములఁ గొలువ
శక్రాసనస్థుఁడై ప్రజలఁ బాలింపుచు
సన్నుతంబుగఁ గొలువున్న వాని
దా సదాశివుఁ గాంచి యనురక్తి దండ ప్ర
ణామ పూర్వకముగ నతు లొనర్చి
సవినయంబుగ నచ్చటి సతులెల్ల
వలర నిచ్చటి శుభ నిశ్చయంబుఁ దెల్పి
మీర లొసఁగిన శుభలేఖ మెచ్చఁ దోప
నిచ్చితిఁ దెంగి యాదరం బుప్పవదఁగ. 63

బ్రాహ్మణు లలంపురంబునం జరుపు శుభోద్యోగాది
లక్షణంబులు దక్షునకుం జెప్పుట

వ. అమ్మహాను భావుండగు చంద్రబ్రహ్మేశ్వరుండుఁ దగువారలచేత మా
కన్నఁ దర్ఘ్య పాద్యాది విధుల సత్కారంబుల సేయించి యుచితాసనంబుల
నుండ నియమించి యచ్చటి సతులం గనుంగొని మహాత్ముండగు
దక్షుండు బుత్తెంచిన శుభవృత్తాంతంబు వింటిరి గదా! యిందు కేమిఁ
బ్రత్యుత్తరం బనుపుదు వారల మ్మహాదేవు నాలోకించి దేవా! సర్వ
లోకేశ్వరులగు మీకుఁ బ్రత్యుత్తరం బొసంగ మేమెంత వారలమైనను
నిమ్మందని యాడిరి. 64

క. కరమరుదుగ నీ లోకముఁ
బరిపాలన సేయఁగోరి చంద్రమహే
శ్వరుఁ డన వెలసిన శివుఁ డవు
చిరముగ మిముఁ గలయఁగోరి ధృతి నిద్ధరణిన్. 65

క. సుతనై సతి యనఁగా, నా
తత మతి యగుఁ బ్రీతిఁ బొదమెఁ దగదక్షునకున్
మతిఁ దలఁప నా సతిమణి
సతి మోదమునన్ వరింప నగు మీ కరయన్. 66

క. అది యట్లు విన్నవించిన
మనమున హర్షించి శివుఁడు మాన్యత మెఱయన్
సనక భవ శత మఖాదుల
కనువుగ శుభలేఖలంపెఁ దతివేగమునన్. 67

తే. వర తపోధనులగు మునివరులఁ బిలువఁ
దగిన వారలఁ బంపెఁ దుత్కలిక తోడఁ
బుర మలంకార మొనరింప బుద్ధిమంతు
లైన వారల నియమింపఁ దమచుఁ బలికి 68

వ. మఱియు బంధుహిత సామంతాదుల సహకుటుంబ పరివారంబుగాఁ బిల
పింపుండని యా సభామధ్యంబున నున్న యుద్యోగుల కాజ్ఞాపించి యప్పు
డంతఃపురంబున కేతెంచి మాతల్యాంగనాది సత్కారంబులు చేయించి,
భోజనానంతరంబున దివ్యాంబరాభరణంబు లొసంగి వివాహ ముహూర్తం
బునకుఁ దరలి వచ్చెద మింకఁ జనుండని వీడ్కొలిపిన నమ్మహాను
భావుని సంతసంబు పొగడుచు తనత్పుర్నిధానంబున కరుగుఁదెంచి
మనవుఁడు దక్షుండానందభరితుండై వివాహంబునకు వలసిన వస్తుసముదా
యంబుల నాయత్తంబుసేయ శిష్యవర్గంబులం బనిచి ముదంబున నుండె
నంత. 69

సీ. ఇంద్రాది దేవత లెల్ల సజ్జనము
కర యోగి భక్తి సంకలితు లగుచు
మ్రొక్కి తదాజ్ఞచే దక్షాధ్వరం
దుఃఖానవాపీమరై యాత్మ లంర
పతిదేవ! దక్షుండు హరునకుఁ దన కూతు
నొసఁగి వివాహంబు నొనరఁ జేయఁ
దలఁచి పెండ్లికి వేగఁ దగ రంతటంచు
వినయముగా శుభలేఖ లంపె మాకు
గాన మీ తోడ వరుగంగఁ గాంక్ష సేసి
పారవతి నిన్నటికి వచ్చినార మనుచు
విన్నవించిన వారల పేర్కొఁ జూచి
పలికె సర్వేశ్వరుఁడు మంజుభాషణముల. 70

సీ. అఖిల లోకేశ్వరుండైన సదాశివుఁ
పెండ్లికి మనము సంప్రీతిఁ జనుట
మెలగు దక్షుండుఁ జాలతపోధనుం
డతని యాజ్ఞను మీర నర్హిఁగాదుఁ
గావున నిది మహత్కార్య మైనను
వినపింతు విమతౌక విధముఁ దెలియ
మన తోడ నవటికి మారవుం దరుగంగఁ
దలఁచునో దలఁచదో తెలియవలయు
సమ్మహోత్సవి సన్నిధి కతిరయమునఁ
బోయి యరుగంగ నిలింబు బోధసేయు
సమరు వారలతో జతురాననుండు
మోదమున నేగె సద్విష్ణుమూర్తి కడకు 71

శతానందుండు సకలదేవతా సహితుండై నారాయణుని
సన్నిధికిం జనుట

క. చని భోగిరాజ తల్పం
బున లక్ష్మిసహితుఁ దగుచు భువనము లెల్లన్

తన యాజ్ఞలోన మెలఁగగ
ఘనముగఁ గొలుచున్న విష్ణుఁగని భక్తిమెయిన్. 72

క. పరమేశ్వర! దామోదర!
కరివరద! కృపా సముద్ర! కల్యాణ గుణా!
కర మురదైత్యాంతక ముని
వర హృదయ సరోజమిత్ర! వారిజనేత్రా! 73

క. అవధారు! దక్షుఁ డలరుచు
భువనంబులు మెచ్చఁ దనదు పుత్రిక నిపుడున్
శివున కొసంగి వివాహము
సవినయముగఁ జేయఁగోరి యాతురత్వమునన్. 74

వ. మమ్మందఱ సద్వివాహంబునకు రండని కుంకుమలేఖం దోడం దగువారలం బుత్తెంచె, నింక నేమి యాజ్ఞ నొసంగెద, రన్నతికిఁ దా మరుగం దలంచినం దమ తోడ నరుగుఁడెంచు వారలని విన్నవించిన నమ్మాధవుం డలరి యాందుకు విచారంబుఁ బనిలే దఖిల లోక పూజ్యుండగు సదాశివుం డస్మత్ప్రభుండగు. మహా తపోధనుండగు దక్షుం డస్మద్భక్తుండగు, నిక్కార్యం బస్మత్కార్యంబుగా నెఱవేర్పవలయుఁ గావున నేము బయనం బయ్యెద. మీ రతివేగంబునం జని సకల బంధు సహితంబుగా నిప్పటికి రండని యాజ్ఞాపించిన వారలాతనిపంపునఁ దమ తమ నివాసంబులకుం జని సకలాభరణ భూషితులై కుటుంబ పరివార సహితంబుగా రత్నమణి ఖచిత విమానారూఢులై యేతెంచిన యా బ్రహ్మాది దివిజ వర్గంబులం గని సంత సంబున నన్నారాయణుండు 75

### బ్రహ్మాది దేవతలతోడ నారాయణుండు వెడలి దక్ష నగరంబునకు వచ్చుట

సీ. దివ్య మణిప్రభా దేదీప్యమానమౌ
ఘన కిరీటము శిరంబున ధరించి
సద్రత్న రచితమౌ చౌకట్లయొంటులు
శ్రవణ యుగ్మమునందు రహినమర్చి

నక్షత్రములఁబోలు నవ్యమౌక్తికహార
సంహతి నురువక్షమునఁ దాల్చి
శస్త్ర శ్రీకరమైన శంఖ చక్ర గదాది
సాధనోత్కరము హస్తములఁ బూని
పాటలాంబర రుచి దిక్కులావరింప
మహిత వైభవమున రమాసహితుఁడగుచు
గరుడ వాహన మెక్కి లోకములఁ జెలఁగ
వేడ్క నిగురొత్త సమ్మదోద్వృత్తి వెడలె. 76

వ. ఇట్లు వెడలి నంద సునందాది నిజపార్శ్వ చరులవెంటఁ బంపి కొలువ బ్రహ్మేంద్రాది సకల దేవతా బృందంబులు విమానంబుల నుండి, దోడ నేతేర మంగళ మహావాద్యనాదంబులు దిక్కులం బిక్కటిల్ల భూలోకంబున కేతెంచుచు, నవ్వ్యాంతరిక్షంబునఁ బరమేష్ఠిం గనుంగొని యిట్లనియె. సంనుసందాదులతోడ నేను దక్ష నగరంబునకుం బోయెద. నీవు సకల దేవతా సహితుండవై యలంపురంబునకుం బోయి యచ్చట నీవ యువ ద్రష్టవై సర్వశుభ కార్యంబుల నెరవేర్చుచు వివాహ ముహూర్తంబునకు సకల బంధు పరివార సమేతంబుగా నమ్మహాను భావుండగు బాల బ్రహ్మేశ్వరుం దోడి తెమ్మింక నొక్క విశేషంబుఁ జెప్పెద. స్నాతక కృత్య సమయంబున వటు రూపంబున నే నచ్చటం బొడచూపి యచ్చటి కార్యంబుఁ దీర్చి వచ్చెదనని యాజ్ఞాపించి, తాను నిజపరివార యుక్తుండై దక్ష నగరంబునకుం జని దక్షుని చేత నధిక సత్కారంబులు వడసి యుండె నంత; నా బ్రహ్మాది దేవతలా రమాపతి యాజ్ఞం జేసి యలంపురంబునకుం బోయి బాలబ్రహ్మేశు దర్శించి, యమ్మహాత్ముం బొనరించు నభివందన పూజావిధానంబులం బరితుష్టులై దర్శనయోగంబున సువిశాలాసీనులై యుండి రప్పుడు సమ్ముతులు పూతన కిట్లనిరి. 77

ఉ. సరస గుణాభిరామ! నిజైశ్వర్యముఁ గొల్వ రమాసమేతుఁడై
సురహరుఁ దక్ష కార్యమర ముఖ్యం జెల్ల ననంతవైభవ
మ్మ్రకట నలంపురంబునకుఁ బొందని యాజ్ఞ యొసంగెఁదాను మ
స్థిరమతి తోడ దక్షపురిఁ జేరుట కేమి యొసంగ జెప్పుమా!

## సూతుండు పూర్వ పురాణ వృత్తాంతం బొకటి చెప్పుట

వ. అనిన సూతుం డిట్లనియె. తొల్లి యాదికాలంబునఁ బరాశక్తి చేత సృష్టింపం బడిన యండత్రయంబునం దొక దానియందు నీలవర్ణంబున విష్ణుండును బార్వతియు నొక్కదాని యందు ధవళ వర్ణంబున శివుండును, సరస్వతియు, నొక్కదానియందుఁ బీత వర్ణంబునఁ బితామహుండును, లక్ష్మియు నీ క్రమంబునం బుట్టిరని పురాతన వృత్తాంతంబుఁగలదా క్రమంబు ననుసరించి సతీదేవి తనకుఁ జెలియలనియు, దక్షుండుఁ దండ్రి యనియు, మనంబున విచారించి యమ్మహా విష్ణుం డక్కార్యంబు దక్షుని పక్షంబున నుండి నెరవేర్పుటకై దక్షనగరంబున కతివేగంబునం జనియె; కల్లంపురంబునన్ బ్రహ్మాదిదేవతలా బాలబ్రహ్మేశ్వరు సన్నిధి మతి జానవాసీనులై యున్నయెడ 79

తే. గీ. శిష్యవర్గంబు లతి భక్తిఁ జేరి కొలువ
హస్తములఁ దీర్థ కలశముల్ శిష్యగుదిక
శంభుఁ దలఁచుచు దారాసహితులగుచు
మునులు నేతెంచి రధిక సమ్మోద మెసఁగ. 80

ఉ. భూతలనాథులెల్లఁ దగ భూషణ భూషితులై త్రిలోక వి
ఖ్యాతములైన వస్తువులఁ గాన్కలుగాఁ గొని మంత్రి సద్భట
వ్రాతము లోలిఁ గొల్వ ఘన వాహన చిత్ర రథాధి రూఢులై
యాతత వైభవం బలర సన్నిధికిం జను దెంచి రింపునన్. 81

వ. మఱియుఁ గవి నట గాయక పాఠక పరిహాసకాది సకల విద్యాప్రవీణు లేతెంచి రంత నఖిల మునిగణ సమేతుండై వస్యగర్గుం డబ్బాలబ్రహ్మేశ్వరున కంజలిఁ జేసి, మహాత్మా! వివాహ ముహూర్తంబునకు శీఘ్రంబునం దరలి పోవలయు; నింక మంగళ స్నానం బాచరించి వేదోక్తంబుగా స్నాతక కృత్యంబు సేసికొనవలయునని విన్నవించి మఱి మయంబుగఁ బీఠంబునం గూర్చుండఁబెట్టె; నంత సరస్వతీదేవి మొదలగుఁ బుణ్యాంగనా జనంబులుఁ బరివేష్టించి యున్నదు. 82

## బాలబ్రహ్మేశ్వరుండు మంగళస్నానం బాచరించి ప్రాతర్హోమం బొనర్చుట

ఉ. బంగరు పళ్ళెరంబులు కరంబుగ హస్తములం దమర్చి బల్
రంగుగ రత్నహారముల రంజిల సన్నుతనంబు నల్పు, సు
ప్పొంగుచుఁ గంకణ క్వణన పుంజము వీనుల విందు సేయ స
త్సంగున కిచ్చి రానతులఁ జయ్యన మంజుల యుక్తిఁబాడుచున్. 83

క. ఒరు తర తూర్యరవంబులు
వరుసం దెలంగంగ దేవవనితామణులం
దరు కౌతుకంపుఁ బాటలు
వరుడుగఁ బాడంగ దివ్యరాంగన లంతన్ 81

సీ. కమనీయమైన సుగంధ తైలంబుచే
వలువొంద నభ్యంగనం బొనర్చిఁ
గమ్మతావులఁ గ్రమ్ము ఘనసార రజమున
నలితంబుగ మేన నలుగు పెట్టి
స్నానంబు చేయించి జయ్యనఁదరి యొత్తి
పట్టు దోవతి కోడుఁ గట్టనిచ్చి
నుదుట కుంకుమబొట్టుఁ గుదురుగా వెసరించి
కర్పూర గంధంబుఁ గలయనలఁది
విమల మణి రత్నమయ భూషణములఁ బెట్టిఁ
బుష్పహారంబు లురమునఁ బొందుపరిచిఁ
బ్రేమఁ దళుకొత్త హాటక పీఠమందు
మంచిరవ్వుదు సుతుల నమంచితముగ 85

వ. అంత సకల దేవముని గణంబు లావందింప నార్యపురోహిత జనంబు లిరుఁ గెలంకులం బరివేష్టింప, జతురా ననుండుఁ దానయాజ్ఞికుండై విధ్యుక్త ప్రకారంబున వేదిక యందగ్ని ప్రతిష్ఠాపనంబు చేయించి వేదోక్తంబుగా మాతరిశ్వత్థ సమిత్సముద యాజ్యంబుల తోడ కుశ చరు ద్రవ్యంబు లాహుతి ప్రేల్పింపనప్పుడు భగవంతుం డగు హుతాశనుండు

సవ్యధూమయుక్తంబుగా శుభకీలం బెలింగె; నంత నా సదాశివుం డార్యాను
మతంబున దండుల గ్రంథి వామకక్షంబునం బూన్చి, దండకమండలు
కృష్ణాజిన ధరుండై, పాదంబుల నుపానహంబు లమర్చి మునిగణంబు
లరుగఁగ నేతెరఁ దీర్థయాత్రాభిముఖుండై గమ్యాంతరంబునఁ గదలిపోవు
చున్న సమయంబున 86

## విష్ణుండు వటురూపంబున బాలబ్రహ్మేశ్వరు సన్నిధిం బోధసూపుట

సీ. ఎదురుగా నురుటపై గొన గోటఁ దీర్చినఁ
తిన్ననామపుఁదాలు నెమ్మఁ గులుకఁ
చంద్రునివాల్పెదింతు యలరంబునదుపునఁ
చిటురముల్ హేమపైఁ జిందులాడ
బహారత్న ఖచితమౌ బంగారు కటకముల్
పాణి పద్మము లందు బాపిలంగఁ
దరణిఁ జాల్టి వెలుంగు వరిధి తోర్కిడిఁ గటి
తటమునఁ గనక సూత్రము వెలుంగ

వెరవుఁ దొవలుఁ బైఁడి జన్నిదము మెఱయఁ
బట్టు పుట్టంపు వ్రతి దట్టి వదరఁగ
విమలవారి కలశంబుఁ జేఁబూని వనరుహాక్షిఁ
దవలి కేతెంచె వటురూప మచ్చపడఁగ 87

వ. ఇట్లు గోవిందుం డప్పుడి యనంబు లైశ్వర్యంబు నొంద వటు రూపంబునం
దొరమాని తీర్థయాత్రోన్ముఖుండై పోవు నబ్బాలబ్రహ్మేశ్వరున కడ్డంబై,
మహాత్మా! నిఖిలలోక నిలయంబగు భవత్తనువు నంత, నిఖిల తీర్థంబును
దేజరిల్లుచుండఁ దీర్థంబుల సేవింపం బోయెద నన్న విన విచిత్రం బయ్యెడు
పరబ్రహ్మంబవైన నీవు లీలార్థంబుగా నీ జగత్కర్మ తంత్రంబుల
నంగీకరించితివి. తొల్లి బ్రహ్మాదిసురప్రార్థితుండవై భూలోకంబు నందవి
జనంబుఁ గృతార్థులం జేయ నిట్లు వెలసిన సదాశివుండవు గావున నొక్క
విశేషంబుఁ జెప్పెద. దేవా! పరాత్పరి యగు శక్తిదేవిని వివాహంబై

సుఖంబున లోకంబులఁ బాలింపుచుండుమని ప్రార్థించి కలశోదకంబులఁ బాదంబులఁ గడిగి మరల్చి తెచ్చి రత్నపీఠాసనాసీనుం జేసి, దివ్యాంబరాభరణంబులఁ దాను భూషితుండై యమ్మాధవుం డంతర్ధానంబు నొందె, నంత నయ్యీశ్వరుండా వేషంబుఁ బరిత్యజించి బ్రహ్మాదు లుల్లసిల్ల ననేక రత్నమణి ఖచిత కిరీటహార కేయూర కటిసూత్ర కటకాంగుళీయకాది నానా విధ భూషణ భూషితుండై యుదయాద్రి శిఖరంబునం దోచు బాల భానుండునుం బోలె నఖండ తేజోవిరాజమానుండై దేజరిల్లె, నయ్యవసరంబున 88

సువాసినీమణులు బాలబ్రహ్మేశ్వరు నలంకరించుట

సీ. శ్రీలొప్పఁ దులకించు నెఱపైన నుదుటిపైఁ
చక్కనౌ తిలకంబుఁ జక్క నొత్తి
కమనీయ కర్పూర కస్తూరికా గంధ
మలవడ నెమ్మేనఁ గలయ నలఁది
జనపు కుంకుమ తోడఁ బద పద్మముల యందు
నయ మొప్పఁ బారాయణంబుఁ దీర్చి
యద్దంబు లనఁగేరు నిద్దంపు చెక్కిళ్ళఁ
బోలు పొందఁ గాటుక బొట్టుఁబెట్టి

క్రొత్త పూవుల దండలు గ్రుచ్చి యురము
నందు దిగఁజారఁ గంఠము నందు వైచి
యంగుళంబుల నెఱ్ఱని రంగు పెట్టి
బొనఁగఁగ్రై వేసి రట్టులఁ బూవు బొండ్లు! 89

వ. ఇట్లలంకరించి శిరంబున సేసలు వెట్టిరా సమయంబున. 90

సీ. అకలంకమగు దుకూలాంబరంబులఁ గట్టి
వరరత్న భూషణావళులఁ దాల్చి
బరిమళ గంధమ్ము సురుచిరంబుగఁ బూసి
విమల ప్రసూన దామముల ముడిచి

పరమపావనమైన భవుని కల్యాణంబుఁ
గనఁగల్గె మనకని కాంక్షఁ గదలి
పుత్త్ర పౌత్త్ర సుహృత్కళత్త్రాది సహితులై
గరి హయ రథము లక్కజిక నెక్కి

భవ్యతర భూషణాంబర ప్రతతు లొప్పఁ
గామినులఁ గొందఱు భృత్యవర్గమ్ముఁ గొలువ
భూరి వాద్య రవంబులు భోరు కొనఁ
బౌరు లేతెంచి రధిక సంభ్రమము తోడ. 91

సీ. దారుమౌక్తిక రత్న తోరణావళులచే
రాజిల్లు రాజిత రథము లెక్కి
కనకరత్నఖచితమౌఁ గనకంపు సొక్కచే
రమణీయమగు మదేభముల నెక్కి
సొంపుఁదేరెడుఁ గుందనంపు జల్లెమంచేఁ
గొమరుఁ దీరిన తురంగముల నెక్కి
మణిమయ ఘంటికా ఘణ ఘణ ధ్వనులచే
దంటఁ గుల్కెడు శిబికంబు లెక్కి

పూర్వ భవములఁ జేసిన పుణ్యమెల్ల
నేకరూపంబుగ ఫలియించె నేఁడటంచు
సకల దేశాధి నాథులు సంతసమునఁ
బయనమై వచ్చి రవుడు సంపదలుఁ జెలఁగ. 92

## బాలబ్రహ్మేశ్వరుం డఖిల పరివారయుక్తుండై పెండ్లికి దక్షనగరంబునకుం దరలిపోవుట

వ. ఇట్లఖిల మంత్రిహిత బంధు సామంతాది పౌరజనంబులును, సకల దేశాధీశులగు రాజోత్తములుఁ బయనంబై తమ తమ పరిజనంబులతోఁ దగు విధంబునం బొరి సూపిన సంతసించి యబ్బాలబ్రహ్మేశ్వరుండుఁ దనకుఁ బ్రపంచ భ్రమంబున గురుండగు బుష్పగిరి శంకరుండుఁ

ఉత్తరించిన విభూతి ఘనమూతకంబులతో విపయంబునం గొని, వివాహ ప్రయాణోన్ముఖుండై శుభ ముహూర్తంబున నంతఃపురంబు వెడలి దివ్య రథారూఢుండై వివిధ బృందంబులు దారాని యందు యుక్తంబుగా విమానంబు లెక్కి యనేక విధంబుల మతియాంపఁ బుణ్యాంగనా జనంబు లరదంబుల నుండి సుస్వరంబులం బాటలుఁ బాడుచుఁ గుంకుమ హరిద్రా చందనాది పరిమళ శోభన ద్రవ్యపూరితంబులైన బంగరు పళ్ళెరంబుల హస్త పద్మంబుల ధరియించి కంకణ క్రేంకారంబులుఁ జెలంగఁ బుష్పాక్షతంబులఁ జల్లుచుఁ దిరుగంద నేతేర, నిఖిల మునీంద్రు లానంద కందళిత హృదయులై స్వస్తివాచక్య పఠనంబులు గావింప శివుండు జటా జూటంబు జల్లిసిల్ల భుజంగంబు లెక్కి యుభయ పార్శ్వంబుల నృత్తిఁ జెప్పుచుం బనుఁదేర, నిఖిలాభరణ భూషితులై బంగరు బెత్తంబులు హస్తంబుల ధరియించి, ప్రమథగణంబు లతి సంతసంబునం బరాబరులు సేయ, నఖిల సురశ్రేష్ఠుండగు చతుర్ముఖుండు దక్షిణ భాగంబుననుండి శ్రోత్రానందంబులగు వాక్యంబులు గోష్ఠి నృపుకుచుఁ గైదండ యొసంగ సహస్రాంబకుండు వికసిత సకలాంగ ప్రదేశంబుల నిండుకొన సకల దేవ వల్లభుండగు శచీవల్లభుండు శ్వేతచ్ఛత్రంబుఁ బట్ట, సింధు యక్ష నాయకులగు వరుణ, కుబేరు లిరుపంకల నృరివేష్టించి వింజామరంబులు వీవఁ బరశు పట్టస ముద్గర భిండివాల త్రిశూల చక్ర తోమరాద్యాయుధంబులు ధరియించి శౌర్యధైర్య స్థైర్యంబులు దిక్కులెల్ల నిండ భటు లనేకులు బలసి కొలువ్వ రత్న కటకంబుల కాంతు లంబరంబు నిండ హస్తంబులెత్తి జయజయ శబ్దంబుల వందిమాగధ బృందంబులు బహువారంబులఁ గైవారంబులు సేయ, మృదంగ తాళాది వాద్య స్వరంబుల తోడ రంభోర్వశీ మేనకా ద్యప్సరః కాంత లతి నైపుణ్యంబున నాట్యంబులు సలుప, సకల దేశంబులు, సకల శాస్త్రంబులు, హాస్యంబులుఁ జెప్పుచు ననేక పరిహాసకులు వినోదంబులు సలుప, నిట్లపరిమిత వైభవంబున సర్వేశ్వరుం డఖిల పరివారయుక్తుండై యల్లనల్లన మేఘ మండలంబు వెడలు నక్షత్ర పరివృతుండగు రాకా సుధాకరుండునుం బోలెఁ బురద్వారంబు నిర్గమించె; నప్పుడు. 93

సీ. వృతుండై యున్నందు శిశిరవంబులఁ
గుల పర్వతంబులఁ గలన మంద
కోరమైఁ దెంరేగు తూర్యవారంబులఁ
బొరి దిక్కరుల కర్ణపుటము లదర
దళిత స్యందన చక్ర ఘట్టనములఁ
బృథ్వీస్థలం బెల్ల బీటిలంగ
కటుల విరాలాప చటుల నిస్వనములఁ
జిన్నగా ధీరుండు చయముఁ జెంద

భూసుర స్వస్తి వాదముల్ పూవు లొంట్ల
కాటల విహారముల నొక్కఁ దంగిఁ దెంగి
దిశలు వింతంగ నపుడు మద్వేల మగుచుఁ
బ్రీతితో నేగుచుండె నప్పెండ్లి యనము. 94

సీ. చల్లని వాయువుల్ మెల్లగా వీతెంచె
రాజింపఁ బువ్వు వర్షములఁ గురిసె
పవనదుల్ విమలోదకంబుల రాజిల్లె
ఫలపుష్పయుతములై వనములలరెఁ
గం మోహనంబుల మధు బృందముఁ జెలంగె
రామఁదుగ్రంబుఁ బావక పెలింగె
శుకపికంబులు మంజుసూక్తులఁ బ్రకటించెఁ
బువ్వు పరాగము ల్ప్రదం నెగసె

మెండు కొని భృంగ సంఘముల్ మింట మ్రోసె
సకల పరివార మొగిఁ గొల్వ సంతసమున
మహిత మంగళ యుక్తుఁడై మదనహరుఁడు
మంజులంబుగఁ బోవు సమ్మార్గమందు. 95

వ. మఱియును. 96

క. వన దేవత లెద నెదగరు
వినయం బలరంగఁ జేరి విమతింపుచు, న
ర్తన పుష్ప ఫల చయంబుల
నమవుగఁ గామక లొవంగి రతి భక్తి మెయిన్. 97

## కాలబ్రహ్మేశ్వరుం డఖిల పరివారయుక్తుండై దక్ష నగరోద్యానంబుఁ బ్రవేశించుట

వ. ఇట్లు మంగళ గమనంబునం బోవుచు, నప్పటప్పటి దివ్యరథోపేతంబులగు
ఫలంబులు భక్షించి మఱియు మృష్టాన్న పానంబులఁ బరితృప్తులై సకల
పరివార జనంబులు సంతసంబునం బోవఁ, గాలబ్రహ్మేశ్వరుండా
రోజు సాయంకాలంబున దక్ష నగరంబు సమీపించి, దత్పూర్వ భాగంబున
నిరంతర ఫలిత కుసుమ భరితంబై యనేక రత్నమణివేదికా సహస్ర
కలితంబై నందన వనంబు భంగిం దేజరిల్లు నుద్యానంబుఁ బ్రవేశించి సకల
దేవ ముని బంధు హిత మంత్రి సామంతాదుల తోడ నుచిత క్రమంబున
నాసీనుండయ్యె. నప్పు డఖిల సేవకు లతిముదంబునం బేరి మృదంగ
కాహళాది వాద్యంబు లొక్క మ్రోగి మ్రోయించి రయ్యవసరంబున. 98

ఉ. ఉరుగుణవార్ధి శంభుఁడు సహస్ర సురాళి లసంగ నొప్పు భూ
సుర వరులం గనుంగొని విశుద్ధ మతిం జని మీర లింక దా
మరముగఁ గొల్చి కూటమున కోరిన దక్షునిఁ గాంచి మేము స
త్వరముగఁ దర్లి వచ్చిన విధంబు సమగ్రముఁ జెప్పరం డనన్. 99

చ. అతఁడును వారలప్పుడు రయంబున నప్పురిఁ జేరి దక్షునిన్
వినయము తోడఁ గాంచిఁ గరుపేరుకతోఁ బరివారయుక్తుఁడై
ఘనముగ శంకరుం డిదె సుఖంబుగఁ బెండ్లికిఁ దర్లి వచ్చి యు
వ్వనమున నున్నవాఁడు భటవర్గముఁ గొల్వఁగ నంచుఁ జెప్పినన్. 100

ఉ. అప్పుడు దక్షుఁ డందర ప్రియంబుఁ జెలంగఁగఁ బూచి శంకరుం
దొప్పుగఁ దర్లి వచ్చె నిక మజ్జ్వలిత వ్వనమేగి సంతసం
బొప్పితిలంగఁ బూజనము లున్నత రీతి నొసర్చి యా ఘనున్
దొప్పుగఁ దోడి తేవలయు సుందరత న్పరివార యుక్తుగన్. 101

చ. అని పతి మెచ్చఁ బల్కి విభయంబున నచ్యుతు తోడ నాక్రమం
బమరఁగ విన్నవించి పతివంచిత రీతి నలంకరింపు దం
చని, తగువారిఁ బంచి యపుఁ డాప్తపురోహిత బంధుమిత్ర స
న్మణి నికరంబు లోలిఁ గడుమోదమునం దన వెంట దర్లగన్. 102

ఉ. బంగరు పీఠమున్ మెఱయ మాణిక భూషణ భాసితాంగుఁడై
యంగన కెల్ల గోముఁ దరాక్ష రయంబున నిందెడి చెల్
వంగను చన్నులంబుల ఘనంబుగ హస్తములన్ ధరించి యా
గ్రాంగణ దీపరాగ వరపూజ యొనర్పఁగ చూపునంతగన్. 103

క. కంధ సుగంధాంబులు దయ
దంధములం గొనవఁ గార్యపాదుఁడై యా
నందంబుగ హరి దశవి
ముందర నేతెంచె విభవమున వంశముతోన్. 104

వ. అట్లంతట ఉత్సవమంతయు సముద్యంతుఁ గార్యతురంధరుండై యగ్రభాగంబున నగుచేర దక్షం తలిరి పరివార సమేతుండై కేతనాదంగ కార్పూర మంగళ వార్యతరంబుల తెలంగ నగరంబు వెడలి పటుతర శైలంబి క్షేత్రంబుగుఁ గరదీపికా సహస్రంబులు. వెలుంగ రంగుమీఱు శృంగార వనంబున కేగి యచ్చట దిగ్విజయాది పర్వంబు తిరుగఁ దలఁ జరిపెట్టిన విధి బంధుహిత మంత్రి సామంతాది జనంబు లధిక భక్తినాలుప, మణిమయంబగు సింహాసనాది యందుఁ జిత్రావాసీనుండై యున్న పరమేశ్వరుఁ గాంచి చేరంబోవ నెవ్వ రుఁదియ వలికు లన్యోన్య సముత్సారాలింగనంబులం బరితుష్టులై యఖిలలోక పూజ్యుండగు నిందిరారమణుని కందరు దండప్రణామంబు లాచరించి తదాజ్ఞ వచితావనంబుల నుంచిరంత, పరమేష్ఠి మంత్రంబులు నొడువఁ బ్రసూతి మొదలగు సంగవాహులు వేద మంత్రమంబున దివ్యచందన ప్రసూన హరిద్రా కుంకుమాక్షతంబుల నప్పెండ్లి కొడుకగు బాలబ్రహ్మేశ్వరున్ పూజించి నూతనంబగు జీయ త్రిపురంబులంబున్ మించి రయ్యవసరంబున. 105

క. కరివరదుఁడా యమమతిఁ గొని
నిరుపమ హర్షంబు తోడ నిర్జరవాహుం
గురుతర గుణుఁడై వ
వ్వరఁ బరుఁ గూర్చుంటబెట్టెఁ బొలుపుఁ దలిర్పన్. 106

తే.గీ. చారుతర మౌక్తిక చ్ఛత్ర చామరంబు
లొప్పఁ జాలవి నిర్జరు లొలిఁ గొలువ

మలయగిరి నెక్కి చంద్రుతో మద్ది యగుచుఁ
బరఁగ నా భద్రగజముపై శివుఁడు మెఱసె. 107

క. గరుడారోహకుఁడై బల
సురముచు లిరుగడలఁ దొగడ సురుచిర లీలన్
మురహరుఁడు వెంటనన్గన
బరివారముఁ గొలువఁ గదలెఁ బరమప్రీతిన్. 108

క. మురహరుని యాజ్ఞఁ గొని జను
లురుదండ తురగ వాహనారూఢులై
పరమేష్ఠి గదలె దాపల
వరముని వంశుండుఁ దను సహాయతఁ గొలువన్. 109

వ. అంత సతీ పరివారంబు దివ్యవిమాన గజ హయ స్యందన బృందంబుల
తోడ నొక్క మొగి నడచెను; సట్టియెడఁ గర్పూర దీపికా సహస్రంబుల
కాంతులు గగనాంతరంబు నిండి పట్టపగలుగా నాచరింప సువ్రతవ్యవ
కాంతా జనంబు లతికాంతలుగఁ జంద్రకాంత పాదంబు లెక్కి మంగళా
లంకారంబు తోడ మహోత్సవ మహ్యంబుగ భద్రగజా రూఢుండై వచ్చు నా
సదాశివుం గనుంగొని సంతసంబున నిట్లనిరి. 110

సీ. ఇతఁడెపో, నిఖిలదేవతలకు పేరయ్యెఁ
దొగఁదతఁ గన్నట్టి పురుషవరుఁడు
ఇతఁడెపో, తత్త్వం బెరవంత విష్ణుర్త
సముదయంబు లోనంగు పద్యకుండు
ఇతఁడెపో, త్రిపురంబు తీర్చి లోకంబులఁ
దగఁ బ్రోచినట్టి సద్ధార్మికుండు
ఇతఁడెపో, యోగీంద్ర వితతి చిత్తంబుల
సంచరించెడు మహాత్మకుండు

నిట్టి దేవుండుఁ దెలిసితో నట్టి తపము
మన సతీదేవి యే భవంబున నొనర్చె
నో యటంచును బురకాంత లొనరఁ గూడ
నిందు పేరుతఁ గీర్తింపుచుండ సపుడు 111

సీ. సంగొప్ప నఖిల సువాసినీ మణులెల్లఁ
దరుదుగాఁ గుసుమాక్షతములఁ జల్ల
భూసురోత్తములెల్లఁ బొలుపొందఁ దీరి
సుస్వరముతో మంగళ వ్యాప్తిఁ జెప్ప
భేరీ మృదంగాది పృథువాద్యంబులు
వింపుగా భటులు మ్రోయింపుచుండ
రంభాది దివ్యాప్సరః కాంతల్ గ్రక్క
గంబున రుచిర నాట్యంబు సేయ

గంధవతీ యుతయ సఖులు గలసి మెలసి
గుప్ప గుప్పనఁ బిడికిళ్ళఁ గుప్పచుండ
వందిమాగధు లుత్సాహ మందిఁ బొగడ
బిరుదుగడలఁ గంటకులు బరాబరులు సేయ. 112

వ. ఇట్లు దక్షుం డఖిల పరివార యుక్తంబుగ వసంత కల్యాణ గుణపరిపూర్ణుం డగు బాలబ్రహ్మేశ్వరుం దోడి తెచ్చి

దక్షుండఖిల పరివార యుక్తంబుగా సదాశివునిఁ
గల్యాణ మంటపంబునకుఁ దోడి తెచ్చుట

రమ్య స్ఫటిక సోపాన సమూహ దేదీప్యమాన ద్వార చతుష్టయాంచితంబును, రుచిర వజ్ర వైడూర్య గోమేధిక స్థగిత శాతకుంభ స్తంభ సహస్ర సంభృతంబును, విమల చంద్రకాంత విబద్ధ మంజులోజ్జ్వల కుడ్య విరాజితంబును, మరకతమణి సముదయ స్యూత గగన కనచ్చామీకర కేతన పరివృతంబును, గారుడోపల విబద్ధ ధర్మవేదికా వితాన శోభితంబును, విమలోన్నత చారు మౌక్తిక రంగవల్లి విరాజమానంబును, రమణీయ ప్రవాళ పుంజ రంజిత దివ్య మాణిక్య తోరణాలంకృతంబును, రవి కాంతి కాంత జాతరూప సింహాసన సహస్ర విరాజితంబును, బహువిధ రాజితాష్టాపద కుంభ సంఘాత మండితంబును, చందనా గరు కర్పూర కస్తూరికా పరిమళ ద్రవ్య పాత్ర కదంబ పూరితంబునగుఁ గల్యాణ మంటపంబున విధి యుంచె నప్పుడు, చతురాననుండుఁ గైదండ యొసంగి యల్లన నడుప

శ్వరుం దోడి తెచ్చి రుచిర రత్న మణిమయంబగు గల్యాణవేదిక యందు బ్రాఙ్ముఖుండుగా నాసీనుం జేసె. అంత నంద సునందాది నిజ పార్శ్వచర బృందముతోడ నారాయణుండును, సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాత, నారదాదులతోడ బ్రహ్మదేవుండును, వైశ్వానర, దండధర నైరుతి వరుణ వాయు కుబేరులతోడ నింద్రుండును, దేవ యక్ష కిన్నర గంధర్వ గరుడ సిద్ధసాధ్య విద్యాధరాదులును, వసిష్ఠ కణ్వ కశ్యపాంగీరస కౌశిక భరద్వాజ గౌతమ శాండిల్య మౌద్గల్య భృగ్వత్రి చ్యవన వరతంతు కౌత్స జాబాలి మంకణ మతంగ కాత్యాయన వామదేవ విభాండక జమదగ్ని కుంభసంభవ మార్కండేయ దూర్వాస గార్గేయ రోమశాది మహామునులును, వంగాంగ కళింగ బంగాళ కాశ్మీర కాంభోజ కేరళ కొంకణ మత్స్య పుళింద నేపాళ గాంధార సింధు సౌవీర కర్ణాట వరాట లాట మగధ మళయాళ ద్రవిడ చోళ కురు గూర్జర కేకయ కోసలాది సకల దేశాధీశులగు రాజోత్తములును, దేవముని భూసుర క్షత్రియాంగనా సమూహంబులును, బంధుహిత మంత్రి సామంత భూసురార్యజనంబులును బరివేష్టింప ననేక పరిచారజనంబు లధిక భయ భక్తులం జేరి యూడిగంబులు సలుప, భేరీ మృదంగ వేణు కాహళ శంఖాది వాద్యంబుల సేవాజన స్తోమంబులు మ్రోయింప, బరిహాసక జనంబు లలిత వాక్య హాస్యంబులు బ్రకటింప, రంభోర్వశీ మేనకా తిలోత్తమాద్యప్సర కాంతల వ్యక్త మధుర గానంబు లలర నాట్యంబులు సలుప, సుగంధ తైల దీపికా సహస్రంబులు రత్నమణిమయ స్తంభ కుడ్యాదులన్ బ్రతి ఫలించి నేత్రంబులకు మిఱుమిట్లు గొలుప నక్కల్యాణ మంటపంబు, కోటి చంద్ర ప్రభా భాసమానం బయ్యె నయ్యెడ. 118

## సతీ బాలబ్రహ్మేశ్వర కల్యాణము

క. పరమేష్ఠి భృగుమహర్షులు
గురుతర వేదోక్తవిధి సముంచితము గన్
బరవైవాహిక తంత్రము
లరుదుగ నొనరింపుచుండి రార్యులు మెచ్చన్. 119

వ. అప్పుడు 115

చ. వలపిన వస్త్ర సంతతులవారిగఁ గొట్టిడి తేగి తెచ్చి, మి
త్రులు వొడగూర్చ సందముగఁ దొయ్యలు లల్లన గోయుంచు పా
లుల మనువంగ దక్షుఁడు ద్విరంబుగ నా శివుఁ బూజసేసి తుం
జుం మధుపర్క మిచ్చె మధుసూదనుఁ దాత్కఁ జెంగి యూతగన్ 116

వ. ఇట్లు మధుపర్కం బొసంగి దక్షుండా సదాశివు నారాధించుచు నెమ్మ
నూర్చుండె; నంత ధాత్ర భృగువులు విధ్యుక్త ప్రకారంబునం దెరసట్టి
రయ్యవసరంబున దక్షునమతం బెఱింగి లక్ష్మీ సరస్వతీ శచీ ప్రముఖాం
గన లంతర్గృహంబునకుం జని యప్పటి నిఖిల మంగళాకార యుక్తయైఁ
గీరవాణి మొదలగుఁ జెలికత్తియ లిరుగడలం గొలువ రత్నంపు గద్దియ
మున్న పెండ్లికూతురగు సతీదేవిం దోడి తెచ్చి రప్పుడు 117

సీ. చెలువొంద మదుటఁ దీర్చిన కుంకుమపుఁదాలు
ప్రత్యూర్యము లందు సన్నె లీన
శ్రవణ యుగ్మము నందుఁ జెంగుఁ గమ్మల కాంతిఁ
దపిది కంబములందుఁ బ్రతిఫలింప
రహిసురంబునఁ గుల్క రత్నహార ప్రకర
గుప్పున జనముపైఁ గప్పుకొనఁగఁ
దరకంబముల ప్రోగుఁ దపిది యుండెం దీప్తిఁ
గొంకపై దరణి నలంకరింప

సల్లసల్లనఁ దెరమాటు కపుడు వచ్చి
జనకుఁడగు దక్ష దక్షిణోత్సంగమందుఁ
జారుతరముగఁ గూర్చుండె నంతసమున
నా సతీదేవి సదవాని ఛిమతింప 118

వ. ఇట్లు పెండ్లికూతురగు సతీదేవి పుణ్యాంగనా జనంబులుఁ బరివేష్టింపఁ జెలి
కత్తియలుఁ గొల్పిరా నేతెంచి పేరుల్బందంబు మాటున పొంగుఁ జంద్ర
రేఖ చందంబున యవనికాభ్యంతరంబున దక్షుని దక్షిణోత్సంగంబు
నందున్న యెడ నా ధాత్ర భృగువులుఁ గ్రమంబున సుముహూర్తంబులం

ప్రవరగోత్ర సూత్ర నామధేయంబులఁ బ్రస్ఫుటంబుగఁ బఠియించి
గన్యాదానంబును మహాసంకల్పంబు సేయించి తన్వుడు 119

సీ. శ్రీకరంబగు సదాశివుని పాదద్వయం
బపరంజి పళ్లెరం బందునునిచి
కార్యఁ బ్రసూతి వర్ధిత్రితో బంగారు
కలశంబుఁ జేఁబూని జలము పోయఁ
బ్రకాశన మెఱుపుఁ బరగు గంధాక్షత
పుష్పబృందంబుఁ బూజ సేసి
"కన్యాం సదా జగద్ధాత్రి మిదాం ప్ర
దాస్యామితే శుభదా"యటంచు
నిర్మల జ్ఞాన నిష్ఠులై నేర్పు మెఱయ
సకల లోకేశ్వరుండైన యా శంకరునకు
దక్షుఁ దన్వుడు చేర్మితో ధార వోసెఁ
గుసుమ వర్షం బవార్యమై గురియు చుండ 120

వ. అఖిల లోక పూజ్యుండగు సదాశివునకు దక్షుం డతి సంతసంబున సనేక రత్నమణి ఖచిత భూషణంబులతోడఁ గన్యాదానంబు సేసి దోడన నిఖిలాలంకార యుక్తంబులై నిరంతర క్షీరధారాప్రదంబులై సవత్సంబులైన ధేను గణంబుల నొసంగి పెండియు 121

దక్షుండు సదాశివున కనేక రథ గజాశ్వాదుల
నిచ్చుట

సీ. ఘనరత్న రుచిరకీలన విరాజితములౌ
దంతైన యరదముల్ రెండువేలు
ధవళోజ్జ్వల చతుర్దంత మందరములై
వలువొందు గజములు నాల్గువేలు
తుంగ ప్రవరమైన మంజు చిహ్నంబుల
వఱియించు హయములు నాల్గువేలు
నిఖిల కార్యములందు నిపుణులౌ నద్భుత
వీరులఁ బదువారువేల మంది

నప్పుడా దక్షిణ కరమున దర్పణంబు
సేసె నరవార లిది మహాచిత్ర మనుచు
నిమతు లొనరింపు మంత నవ్విధి భృగువులు
వంచితంబుగ వర్తిల నంచిరపుడు. 122

వ. తత్సమయంబున. 123

తే. గీ. ఒప్పఁ గుల్కెడు నరవు నేత్రోత్పలంబు
లా సతీ ముఖ చంద్రోదయమున నలరె
నా సతీదేవి చూడ్కులు నీవు పాద
కమలములఁ దేటి తంతంబు గతి సెలంగె. 124

తే. గీ. పరసతీ ఘన సౌందర్య వార్ధియందు
మెఱసె నవు చూపు లెదురెక్కు మీనకంగ
బరగు నవు దేహకాంతి ప్రవాహమందు
సొరిదిఁ బద్మంబులన తాను చూపులంతె. 125

క. ఇందునిభ వదన లచ్చట
మందంబుగ నేగి రమ్యమౌక్తికములు బల్
కుందనపు పళ్ళెరంబుల
నంద బుగ నించి తెచ్చి యందిచ్చిరొగిన్. 126

తే. గీ. ఎన్నఁగ సమ్మౌక్తికములు దోయిటను బూని
శివుఁడు సంతసమున సతీ శిరమునందు
బోయ నవి మేనఁ జారదుఁ బొలుపుఁదాల్చె
నన్నె కెక్కిన యమునా ప్రవాహ మనఁగ. 127

తే. గీ. అప్పు డతివయు శిరము నందతివ దోయఁ
జారు ముత్యంబు లెల్లను జారి మెఱసె
సొంపుఁ దళుకొత్తు దళుకా జూటమందు
పతిగ పెరలెడు గంగా ప్రవాహ మనఁగ. 128

వ. అయ్యవసరంబున సదాశివుం డా సతీదేవి కరంబు పట్టిఁ దన పీఠంబునం జేర్చుకొనియె; నిట్లవ్వధూవరు లేక పీఠంబున నుండ నప్పుడు మాధవాభ్యన పురందర వైశ్వానర.

## సతీ బాలబ్రహ్మేశ్వరుల కందఱుఁ దాముఁ దెచ్చిన కానుకలు సమర్పించుట

దండధర నైఋతి వరుణ వాయు కుబేర ఈశ దిగంతంబుల ననేక దివ్యమాల్యాంబరాభరణంబు లొసంగి రంతఁ, దక్కిన దేవతలును, బంధు మిత్ర మంత్రి సామంతాదులును, సకల దేశాధీశులగు రాజన్యులును, దాముఁ దెచ్చిన దివ్య వస్త్ర భూషణ ధనంబు లతి మోదంబున సమర్పించి రా సమయంబున నారాయణుండు నతియు నొక్క దర్శనీయంబగు మౌక్తిక హారం బయ్యతివ కొసంగిన నతం డద్దామంబు సర్వైశ్వర్యంబునఁ గొంతఁ దడవుఁ గనుఁగొని మోహంబున భార్యయగు సతీదేవి కిచ్చిన నమ్మగువ యల్లనం బతి ముఖారవిందంబు వీక్షించి, గనుసన్న నతనిఁ దన సమీపంబున నున్నఁ బ్రియులగుఁ జెలికత్తియల యందఱ ప్రియయగుఁ గిరవాణి కంఠంబున వైచె; నప్పు డఖిల జనంబు లా కీరవాణి పుణ్య విశేషంబు లనేక విధంబులఁ గొనియాడి రా సమయంబున. 179

క. హోమాది కార్యములఁ గడు
నేమంబునఁ దీర్చి శివుఁడు నిర్మలమతియై
భామామణిఁ గూడి బుధ
స్తోమము మెచ్చంగ నపుడు సురుచిర లీలన్. 180

వ. ఇట్లు మహోత్సవాంతరంబునఁ దత్కల్యాణదినమగ్నుం డగుచు శోభనంబు లతి విచిత్రయుండని యందఱు ప్రార్థింప ననుమతించి సతీ బాలబ్రహ్మేశ్వరులం దోడ్కొని వారలందఱు నక్కల్యాణ మంటపంబు వెడలి, నిఖిలాలంకార శోభితంబును, వివిధ రత్నమణి ఖచిత హాటక స్తంభ సుందరంబును, సుగంధ తైల దీపికా సహస్ర విరాజమానంబు నగు శోభనగారంబున కరిగి యద్భుత మగు పట్టుపట్టంబులు ధరియించి కనకాసనంబుల నుండి రంత, నా సతీసదాశివుల నిందుకాంత పీఠాసనాసీనులం జేసి సువాసినీజన సహస్రంబు లరుగెంచుకుల రతనంపు గద్దియలం గూర్చుండి రయ్యవసరంబున. 181

## సతీ బాలబ్రహ్మేశ్వరులం గూడి యందఱు
## భోజనంబు సేయుట

తే. గీ. కామధేనువు వర్షించు ఘనపదార్థ
జాలములఁ బళ్లెరంబులఁ జాలఁగొనుచు
స్వర్ణరంభా పలాశ పంతయములందుఁ
దాయ్యలాలఁ గూడి వడ్డింపఁ దొడఁగి రర్థి. 182

సీ. గుణహారిగల వరల్ కొమరైన మండిగ
లతిరసంబులు రేవె లప్పడములు
వడియముల్ గారెలు వప్పు పప్పులు
కర్జూరయ బిద్దెనలు కొక్కంపు లడ్లు
పారాన్నములఁ గాయకూరలు బచ్చళ్ళఁ
గమ్మని బొబ్బ బొంకమగుఁ బాలు
సద్యోఘృతంబులఁ జారులు మీగడల్
పానకంబులు పెర్లుఁ బాయసములు

బడిదములు నూరగాయలఁ బనస తొంల
వాదిగా గల సకల పదార్థ సమితిఁ
బళ్లెరంబుల విడుగొనిఁ బంతు లపుడు
తివిఁ దరు కొత్తఁ దీరి వడ్డించి రెలమి. 183

ఉ. ఎక్కడి పిండి వంటకము లెక్కడిఁ జక్రపు కూరలిట్లు మే
పెక్కడఁ గాన మందరి మతింపుచు శ్రీహరి శంభు కీర్తనల్
చొక్కపు రాగరీతులను శ్లోక కదంబముగా బఠింపుచు
న్నెక్కుడు పేడ్కతోడ భుజియించి రొక్కట భూసురోత్తముల్. 184

ఉ. అందరమౌ పతీశ్వరుల నంత్రిఁ దెలంగుచు వంతులాని బల్
సందడి మీర బాలలతి చాతురితోడ బువాళి మెప్ప వి
న్యంద మురంద బిందువుల చందము పన్నిదురోక్తి బాడుచున్
గందన గంధు లెల్లఁ గడు సంతస మొప్ప భుజించి రర్థిమన్ 185

వ. ఇట్లు కామదేవు ప్రవర్తితంబులగు నగర వరార్థ కోలాహలంబులఁ బరిశ్రాంతులం
జేసి యతం డనంతరంబుఁ దాంబూలంబు లొసంగినం గైకొని యందఱు
మండపమున శుభ్రత ప్రదేశంబున నుచితాసనంబులం బన్నిండి రిట్టిరు
దినంబు లమ్మహా ప్రకృతిపురుషు లగు సతీ బాల్యబ్రహ్మేశ్వరుల నానం
దంబునం గామదు మట్టన కోలవ తాంబూల సన్మానాది కృత్యంబులం బరి
తుష్టులై సుఖంబున నుండి రంత. 136

సీ. వెలయంగ నెచ్చోట వినవచ్చె సుస్వనం
గంబు లచ్చోట సౌఖ్యంబుగ నెవి
యెన్నదే వతలోన నెఱుఁగని శ్రీత హా
స్యంబు లా వతలోన తాల నెఱిఁగి
కాయమొంద నెక్కడ భక్తియందని రహాన్న
తమలెల్ల నక్కడఁ దగ భక్తియించి
యరవిందయుత్పుత గాంచ సతిదుర్లభుండైన
యమ్మహాదేవుని నంతఁ గాంచి

ఏతతమగుఁ బార్వత్యత తపోవ్రతము లెల్ల
పంచితంబుగ నేడు ఫలించె నమచు
సకల జనములు సంతోష సహితముగను
ప్రియముఁ దతుకొత్త మంది రప్పెండ్లిలోన. 137

వ. ఇట్లవ్వివాహంబుఁ బరిపూర్ణం బగుటయు, దక్షుండామోద భరితుండై
కేశవాబ్జభవ పురందరాదుల నెల్ల వినయంబున దివ్య వస్త్ర గంధ మాల్యా
భరణంబుల నర్చించి, యనంతరంబ వివిధ ముని కుమారోత్తముల సధూ
యుక్తంబుగ రావించి యనేక వస్త్రాభరణ ధనంబు లొసంగి. వివిధ దేశా
ధీశులగు రాజమ్యుల కధిక సమ్మాన పూర్వకంబుగా నవర్ఘ్యంబుక రత్నా
భరణంబు లొసంగిఁ దక్కిన యాచక సముదయంబులకు వలసిన వస్త్ర
వాహన ద్రవ్యంబు లపరిమితంబుగ బహుమానంబుల చేసి యవ్వు డల్లం
డగు సదాశివు నెల్ల సంతసంబునం బూజించి యాద బిడ్డయగు సతీదేవి

కనక సుముఖ్య ఉపదేశించి యపురూపంబగు వస్త్రాభరణంబు లొసంగి
శోభనంగి గృహ ప్రవేశంబున కా పరశివుని తోడ నలంపురంబునకు నరుగ
నంబు సేయ నప్పుడా సతీలాము దల్లిదండ్రులకు నగ్రజగిరి నముచితం
బగు కళ్యాణకంబు లాచరించి పిదప నిడెను. 138

## సదాశివుండు సతీసహితుండై దక్షాదులతోడ
## నలంపురంబునకు వచ్చుట

వ. అంత కాలబ్రహ్మేశ్వరుండు వధూ సహితుండై పద్మనాభ భవ
పురందరాదులతోడ నప్పుడు మన్న పరివార లందఱు దివ్య విమాన స్యందన
కరి తురంగ శిబికా రూఢులై తన వెంటవేరక నుత్తమాంగులు ప్రసూతి
దక్షుల నభివందన పూర్వకంబుగ దోడ్కొని దివ్యరథారూఢుండై, ఛత్ర
చామరాం దోళికంబు లిరు గెలంకుల మెఱయ భేరీ మృదంగ కాంస్య
కాహళ వేణు మురజారవ పణవ డిండిమాది మంగళ వాద్యంబులు
మ్రోయ సువాసినీ జనంబులు జల్లు కుసుమాక్షతంబులతోడ బుష్ప
వర్షంబు గురియ నెరనెర రంభాద్యప్సరః కాంతలు నృత్యంబులు సలుప
వందిమాగధులు గైవారంబులు సేయ నఖండ వైభవంబునం గదలి సుఖం
బున నచ్చటచ్చట రుచిరాన్న భోజనంబులు సేయుచు దినదిన ప్రయాణం
బున మూడవ దినపాంతంబున నలంపురంబు సమీపించి పురద్వారంబు
చేరవచ్చు సమయంబున. 139

చ. మదకరి రాజ గామినులు మారిక్కి తెలంగుచు నవ్వురాంగనల్
వదముల రత్నహార గణ దారు విగవ్విగ లల్లవల్లనన్
కుదురుగ గప్పి గుబ్బలను గోమున నవ్వటనంబు సల్పగా
నెదురుగ జెప్పి దారతులు నింపు దలిర్పగ నప్పురాధికిన్. 140

సీ. అంతః పురాంగన లందమౌ మేడ
ఇందుండి యప్పుడు లోలి జల్ల
భామరం బైవట్టి భామరాశీర్వాద
ఘోరి వినాదముల్ పొలుపు మిగుల

మాఙ్గల్యంగనా జన ల్గాన్యంబుగ వచింపఁ
కాహళ రవము నభంబు నిండఁ
గర్పూరంపు దివిటీల కాంతులు దిశలందుఁ
బ్రసరంబులై పట్టపగలు సేయ
రమ్యతరమైన మంగళవాద్య రవము లెల్ల
దఱఁదుగా నప్పి టావరణాంతరము నిండ
విహితమగు లగ్నమున వధూ సహితుఁడగుచు
నాత్మనిలయంబుఁ జేరె నయ్యభవుఁ డపుడు. 141

వ. ఇట్లు మహాదేవుం డతిలాలంకార యుక్తంబగు నాత్మమందిరంబుఁ బ్రవే
శించి యారాత్రి యందరతోడ భోజనాది కృత్యంబులు నిర్వర్తించె నంత
సువాసినీ జనంబు లతి సంతసంబునం బది విచిత్ర చంద్రకాంత మణి
మయంబును, సుగంధ తైల దీపికా వితాన విరాజమానంబును, బరిమళ
ధూప ధూమ సంవాసితంబునగు నంతర్గృహంబున 142

### బాలబ్రహ్మేశ్వరుండు సతీ సహితంబుగా
### నంతర్గృహంబునఁ బవ్వళించుట

సీ. పద్మరాగపు కోళ్ళఁ బట్టె మంచము నందు
నవఁ గుల్కు దెలిపట్టు పరుపుఁ బరచి
గపురంపు రజముఁ బొంకముగ నంతటఁ జల్లి
బరిమళ కుసుమముల్ పైన నెరపి
పన్నంపు తుంపలఁ బన్నీరఁ జిలికించి
మాపైన మృదులోపధానము లిడి
హారహీర వితాన తోరణంబుల తోడ
ఘనతరంబుగ మేలు కట్టమర్చి
పాలు లల్లనఁ గాఁచు వీటుఁ దనర
మురువుఁ దళుకొత్త నవ్యరూపరుల నపుడు
దోరమగు వైభవంబునఁ దోడి తెచ్చి
భవ్యతరముగ మంచి రప్పాన్పు నందు 143

వ. ఇట్లు బ్రహ్మాంగనామణు లయ్యాదిమ దంపతులగు సతీ కాలబ్రహ్మేశ్వరులం
గేళీ గృహంబునకుఁ దెచ్చి తెమ్మ మీఁదఁ బాంపాన్పున
గూర్చుండఁబెట్టి యున్నంత 144

సీ. నిద్దంబులై సెట్టి విద్యుత్తద్దంబులఁ
 గరమొప్పు శృంగారగృహమున మురిసి
పరిమళ గంధంబు పర్మిత వదుపుచే
 రంగుమీఱఁగ శరీరముల నలఁది
మల్లె తావుమన దారుమ యురంబులఁ దార
 దల్పమ్ముఁ గంతుని యందు వైచి
తనవిడు లాకమ్మంతయు మెల్లన తీవ
 వంకొమ్ము దరిత విభుఁ డొసఁగి
యాత్మ గ్రైకొనిరోయ రమ్యతన లంటి
కెదవుఁ దనకొ_త్త నా పతిని మంచ
గోష్ఠి లలరంగ రతులచేఁ గూడి మెలఁగి
కెలఁగి మంచిద్ర వర్చిరి వలితముగ. 145

వ. ఇట్లఖిలలోక గురుండగు కాలబ్రహ్మేశ్వరుం దమ్మహాప్రకృతి యగు సతీ
దేవితోడ విష్ఠాలాప తాంబూలచర్వణ రతిక్రీడాది వినోదంబుల నానం
దంబు నొంది యా రాత్రి యొక్క ఱుణంబుగ మంచిద్ర చేసి మఱు
నాడుఁ బ్రభాతంబున వందిమాగధుల మంగళవాద్య గీతంబుల మేలు
కొలుపున్నయ్యెడ లేచి కూర్పుండి యంతకుమున్న లేచి దన కెదుట నిలిచి
యున్న సతీదేవి నిద్దంపు చెక్కు టద్దంబులం దన మంజులంబగు
రూపంబుఁ గాంచి, యల్లనవ పాన్పుఁ దిగ్గి కాల్యకృత్యంబు లగు స్నాన
సంధ్యాముష్ఠాన పావనాదులఁ దీర్చి దివ్యగంధ మాల్యాంబరాభరణభూషి
తుండై నిలింపుని భూసురాశీర్వాదంబు లాదరించి యింద్రాది దిక్పాల
కుం దాలింగనాది కృత్యంబుల నన్నరించి సకలదేవాధిపు లగు రాత్రో_త్త
ముల సంతుష్టిరణ దృష్టి నవలోకించి బ్రహ్మాంగనా జనంబులు సేవ లిడ
సుందర తోడ స్వగృహీఁ గమ్యాంతరంబులు గడచి, వజ్రసోపాన సముంచిత
ద్వారాష్టక సంయుతంబును, దివ్యమా_క్తిక తోరణ సహస్రాలంకృతంబును,

### బాలబ్రహ్మేశ్వరుండు మాధవాబ్జభవ పురందరాదుల తోడ సభామండపంబునం దాసీనుండగుట

మాణిక్య స్తంభ దివ్యప్రభాచ్ఛాదిత దిగంతంబును, వైడూర్య పద్మరాగ ఖచిత శాతకుంభోరు కలశ సందోహాలంకృతంబును, నానా రత్న రచిత చిత్ర సాలభంజికా సమూహ విరాజితంబును, పురందర మణిఖచిత గాంగేయ కవాటగేహళీ పరివృతంబును, రవికాంత మణికదంబ సంఘటిత సువర్ణరుచిర కుడ్యోన్నతంబును, బహువిధ కుసుమ మాలికా గంధబంధురంబునగుఁ గొలువుకూట మంటపంబున కేతెంచి యచ్చటి కంతకుమున్న వచ్చి దర్శనంబున కెదురుచూచు బంధుహిత మంత్రి సామంత భృత్య వర్గంబు లనాదరించి యవ్వా రందఱ నుచితపీఠంబుల నుండ నియమించి తాను దత్సభామధ్యంబున రుచిరమణి పీఠాసనాసీనుండై సేవకజనంబు లిరుగడల రమణీయచ్ఛత్ర చామరాందోళితంబులు బట్టి యతి భక్తిజ్ఞాన నక్షత్ర పరివృతుండగు పూర్ణచంద్రుండునుం బోలెఁ దేజరిల్లుచు నప్పుడు 146

క. గురుతర మణిపీఠంబున
సురుచిరముగ నుండి దివ్యశోభన దృష్టి
స్ఫురణంబున నముఁ గముఁగొను
సురవరు వీక్షించి పలికె ముదముఁ దలిర్పన్ 147

క. గుణరాశి వరద మాధవ
సుజనావన భువన నమిత సురుచిర చరితా!
కుజనహర! నిత్య శుభకర
రజనీచర నికర హరణ రమ్య వితరణా! 148

### సదాశివుండు నారాయణు నభినుతించి దక్షుని మాహాత్మ్యం బెన్నుట

క. ఘనమగు విజ్ఞానముచే
నిను మనమునఁ జేర్చి కొలుచు నియతాత్ములకున్
వినుతింప దుర్లభంబై
యొనరెడు మోక్షంబుఁ గూర్చి యొసఁగుదువు హరీ! 149

క. అనఘాత్ములు భవత్ప్రియులగు
జనముల కెప్పుడైన నాపదఁ గలదే!
ఘన విజ్ఞాన నిపుణులై
యనుపమముగఁ దిరుగుదురు నిరామయు లగుచున్. 150

వ. మహాత్మా! యీ దక్షుండు భవత్పదారవిందంబులం గూర్చి యనేక వత్సరంబులఁ దపం బాచరించి భవదనుగ్రహంబున మోక్షంబు వడయుటయె కాక లోకంబుల ననేక ప్రాణి సమూహంబుల సృష్టించి యెంతయు పరమేష్ఠియై యుగంబులఁ దన యాజ్ఞన్ ప్రవర్తింప మహదైశ్వర్య సంపన్నుండై, నిర్మల జ్ఞానంబున ననంతారి యయ్యును సంసార చందంబున గృహంబునందు భార్యా సమేతుండై, క్రీడింపుచు, సుగుణ గణ ధన్యలగు ననేక కన్యలం గనిఁ బ్రియపూర్వకంబుగఁ దగువారల కొసంగి జగత్ప్రసిద్ధంబుగా వివాహంబులు సేసె, నిమ్మహానుభావుని సత్కృత విఘ్నంబులు గణింప శేషునకైన నలవిగా దింతయు భవత్కటాక్షంబు గాదె! భవన్నిగ్రహానుగ్రహంబులు సకలలోక నాశక్షేమకరంబులై ప్రవర్తిల్లుఁ గావున సర్వేశ్వరుండవు, సర్వగురుండవు, సర్వవ్యాపకుండవగు నీ మాయా ప్రభావంబు నీవ యెఱుంగుదువు గాక, నితరులు దెలియ నెంత వారని యనేక విధంబులం గొనియాడి దివ్యగంధ మాల్యాంబరాభరణంబులఁ బూజించి యభివందనంబులు సేసె నట్టియెడ. 151

క. సురముని ఖేచర కిన్నర
వరు లానందించి రతిని వాద్యరవంబుల్
పరిజెలఁగెఁ బుష్పవర్షము
గురుతరముగఁ గురిసెఁ బవనముఁ దొయ్యన వీచెన్. 152

సదాశివుండు దక్షునకు దివ్యాంబరాభరణంబు లొసఁగుట

వ. ఇట్లు నారాయణుం బూజించి తదనంతరంబున 153

క. చతురాస్యున కసుర క్తిన్
వితతంబుగఁ బూజసేసి విహితించి జగ
మ్మత దివ్యాంబర భూషణ
వితతుల నర్పించె నిబుధ వితతి సెలంగన్ 154

తే. గీ. ఇందు శేఖరుతోడ సౌందర్యశాలి
దిక్పతుల వోలి భూషించి దివ్యవస్త్ర
భూషణంబు లొసంగి సత్పూజ్యులైన
దక్షుఁ గనుఁగొని యుల్లసితాక్షుఁ డగుచు 165

క. సామజవరదుని కరుణన్
శ్రీమహామోహన్నతుఁడ వగుచుఁ జెలువొందితివో
మామా! యటు రమ్మని స
త్ప్రేమంబుగఁ బూజ సేసి ప్రభు భక్తిమెయిన్ 166

క. ఘనవస్త్రాభరణంబులు
వినయంబున నొసఁగి యంత విశ్వోజ్జ్వలరా
దన మంత్రులఁ బిలిచెను ద
క్కిన వారలఁ బూజసేయఁ గృపదనకొత్తన్ 167

వ. ఇట్లమ్మహాదేవుని యనుజ్ఞ వడసి మంత్రివరు లుల్లసిల్లుచు సకల దేవ ముని భూసుర సిద్ధసాధ్య యక్ష కిన్నర గరుడ గంధర్వాదుల సుగంధ మాల్యంబులఁ గ్రమంబునం బూజించి దివ్యాంబరాభరణ ధనంబు లొసంగి యెందియు నిఖిలదేశాధీశులగు రాజోత్తములకు సమర్యాదంబుగా దివ్య చందన కుసుమ చేల కలాపంబు లిచ్చి వివిధ యాచక బృందంబులకు వలసిన వస్తువాహన ధనంబు లవారిగ బహుమతులు సేసి రట్టియెడ నంతః పురంబున నమ్మహాదేవి యగు సతీలలామ వంతనంబున రమాసరస్వతీ శచీదేవుల దివ్యచందన హరిద్రా కుంకుమ కుసుమాక్షతంబులం బూజించి రమ్యవస్త్ర కంచుకాభరణంబులు సమర్పించి తదనంతరంబ దక్షునివారలం బూజింపఁ గిరవాణి మొదలగు సఖీజనులందఱుచు వారంతి ముదంబున దేవముని భూసుర యక్ష కిన్నర గరుడ గంధర్వ సిద్ధ విద్యాధర పౌర వాంగనల నుచిత క్రమంబున నర్చించి రుచిర వసన కంచుక రత్నాభరణ ధనంబు లొసంగి రా సమయంబునఁ గొలువు కూటంబు నందుండు సర వారలంత రానందంబునం బొంగుచు, నొక్కమొగి నా సదాశివు సవలోకించి సవినయంబుగ నిట్లనిరి.

## సకలవార లందఱు గొల్వఁగూటంబున సదాశివుం గొనియాడుట

సీ. జయ సర్వలోకేశ! జయకల్మషవినాశ!!
జయ సతీ ప్రాణేశ! జయమహేశ!!
జయ సత్కృపాపాంగ! జయవారిధి నిషంగ!!
జయదైత్య మదభంగ! జయ సుసంగ!!
జయవార్ధి గంభీర! జయజగన్నుత శూర!!
జయభోగి వరహార! జయ సుధీర!!
జయ రమ్య గుణజాల! జయభక్తజనలోల!!
జయమన్మథ విఫాల! జయశీల!!

జయమహాదేవ! శంకర! శశిశిఖ!!
జయపురాంతక! భూతేశ! పాదువరద!!
జయమహానంద! దివ్యవిజ్ఞాన నిలయ!!
జయ సదాశివ! సూర్యాగ్ని చంద్ర నయన!! 159

క. భూలోకమందు జనుల
బ్రోలింపగ నాశ్మనెంది భవ్యస్ఫురణన్
బాలబ్రహ్మేశ్వరుఁ డన
లాలితముగ వెలసితి వలంపురి యందున్ 160

తే. గీ. చెన్ను మీఱంగ మీ చర్య లెన్నుకొనుచు
భాసురంబుగ నిక మా వివాహముంకుఁ
బోయ విచ్చేశు మంచుమఁ బార్థకరుణ
చిర శుభాకార! సంతత శ్రీవిహార!! 161

వ. అని బహు విధంబులం గొనియాడి దండప్రణామంబు లాచరించిఁ దమ తమ వివాహంబులకుం బోవ సమజ్ఞ యాందసపుఁడు సమ్మోహన భావుండగు బాలబ్రహ్మేశ్వరుండు సంతసంబున పీఠు కొలువ నప్పుడుఁ గేశవాద్భవులు రమా సరస్వతీ సహితులై నిజ పరివారంబులఁ గొలువ భేరీ మృదంగాది వాద్యంబులు మ్రోయ గరుడ మరాళ వాహనారూఢులైఁ దమ

లోకంబునకుం జనిరి. వివిధ బృందారక బృందంబులు నిజవధూసమేతులై విమానంబు లెక్కి యుభయ పార్శ్వంబుల నేతేర జంభాంతకుండు శచీ యుక్తుండై మంగళ వాద్య రవంబులఁ జెలంగ నైరావతారూఢుండై త్రివిష్టపంబునకుం జనియె. వివిధ మునీంద్రులతి సంతసంబునం గదలి శిష్య ప్రశిష్య సంఘంబు లనేక వస్త్రాభరణ ధనంబులు మోచుకొని తోడం జనుదేర నిజపత్నులం గూడి నిజ నిజ యాశ్రమంబులు చేరిరి.

బాలబ్రహ్మేశ్వరుని యనుజ్ఞ వడసి యందఱుఁ
దమ తమ నివాసంబులకుం జనుట

వ. ఇట్లు దేశాధిపులగు రాజోత్తము లతి ముదంబున సభార్యులై మంత్రి భట వర్గంబులఁ గొలువ రథ గజ హయాదిరూఢులై భేరీ మృదంగ కాహళాది వాద్యరవంబులు మిన్నుముట్ట నెలంగుచు నిజదేశంబులకుం బోయి రంత దక్షుండు సభాయుక్తుండై గూఁతురు నల్లునిం దీవించి వీడ్కొని నిజ పరివారంబుతోడం గదలి శిష్య సంఘంబులఁ గొలువఁ దన నగరంబునకుం జనియె, ఇట్లు పలు నిజ నివాస స్థలంబులకుం జనిన వారల భక్తి స్నేహవిశేషంబులఁ గొంతఁ దడవు మనంబునం దలపోసి యనంతరంబున నాస్థానంబు వెడలి యంతఃపురంబునకుం జనియె, ఇట్లు సతీ యుక్తుండై యప్పరమాత్ముండగు బాలబ్రహ్మేశ్వరుండు మంత్రి సామంత మిత్ర భట వర్గంబులఁ గొలువ నఖండ వైభవమున భక్తజనుల కిష్టార్థంబు లొసంగుచు జగంబుఁ బాలింపుచుండెనంత. 102

సీ. విబుధేంద్రుని యాజ్ఞఁ బర్జన్యుఁ డవనిపై
తుష్టిగా నెపుడు సువృష్టి గురియ
మెండైన ఘాసము ల్మెక్కి ధేను గణంబు
లమలంబులైన క్షీరము లొసంగ
బుధమి నెల్లెడలందు నెడలేక సస్యముల్
పదవొంద సకల ధాన్యములుఁ బండ
ఈతిబాధలు లేక యెల్లకాలము లందు
సమముగా నారోగ్య మావహిల్ల

సర్వసిద్ధియు విధముల నరులకెపుడు
నొసఁగరు భోగభాగ్య సంయుక్తు లగుచుఁ
తెన్ను మీఱంగ నా సదాశివుని కరుణ
నింపుఁదలకొత్త సుఖముండి రెల్ల జనులు 163

మహాశక్తియగుఁ బ్రకృతి యష్టాదశ నామధేయంబుల
నష్టాదశ పీఠంబులందుండు విధంబు జెప్పుట

వ. మఱియు నొక్క విశేషంబు గలదు; వివరించెద, నమ్మహానుభావుండగు సదాశివుండు లోకంబున భక్తజనుల కిష్టార్థంబు లొసంగి రక్షింప నెప్పు డెప్పుడుఁ బ్రసిద్ధంబుగ వెలసియుండు, నప్పుడప్పుడ నమ్మహాప్రకృతి యగు దాక్షాయణి పార్వతీరూపంబున నప్పరమేశ్వరు సేవింపుచు మఱియుఁ బ్రత్యేకంబున ఘోరరూపిణియై వెలసి జను లొసంగు మద్య మాంసాది పదార్థంబు లాహారంబుగా నంగీకరింపుచుండు; నెట్లనిన 164

శ్లో. లంకాయాం శాంకరీదేవీ
కామాక్షీ కాంచికాపురే ।
ప్రద్యుమ్నే సింహళాదేవీ
చాముండా క్రౌంచపట్టణే ।

శ్లో. అలంపుర్యాం జోగులాంబా
శ్రీశైలే భ్రమరాంబికా ।
కొల్లాపుర్యాం మహాలక్ష్మి
మహుర్యాం రేణుకా తథా ॥

శ్లో. ఉజ్జయిన్యాం మహాకాళీ
పీఠాయాం పురుహూతికా ।
ఓఢ్యాణే గిరిజాదేవీ
మాణిక్యే చక్ర కోటికా ॥

శ్లో. హరిక్షేత్రే కామరూపీ
జ్వాలాయాం వైష్ణవీ తథా ।

ప్రయాగే ప్రముఖా దేవీ
గయే మాంగల్య గౌరికా॥

శ్లో. వారాణస్యాం విశాలాక్షీ
కాశ్మీరే చ సరస్వతీ ।
అష్టాదశేషు పీఠేషు
శక్తయో ముని సంస్తుతాః॥

శ్లో. తాసాం స్మరణ మాత్రేణ
మృత్యు దారిద్ర్య నాశనమ్ ।
శత్రోః పలాయనం చైవ
సర్వలోక వశంకరమ్॥

యస్మయా పఠతే స్తోత్రం
జనసిద్ధి మవాప్నుయాత్॥

వ. అని యిట్లు బూర్వాచార్య వచనంబులఁ గలవు గావున—

1. లంకాపట్టణంబున శాంకరీదేవి యనియు
2. కాంచీ పట్టణంబునఁ గామాక్షి యనియు
3. ప్రద్యుమ్న మందు సింహళాదేవి యనియు
4. క్రౌంచ పట్టణంబునఁ జాముండిక యనియు
5. అలంపురంబున జోగులాంబ యనియు
6. శ్రీశైలంబున భ్రమరాంబిక యనియు
7. కొల్లాపురంబున మహాలక్ష్మి యనియు
8. మాహురి యందు రేణుక యనియు
9. ఉజ్జయినీ నగరంబున మహాకాళి యనియు
10. పీఠాపురంబునఁ బురుహూతిక యనియు
11. ఓఢ్యానంబున గిరిజాదేవి యనియు
12. మాణిక్య నగరంబునఁ జక్రకోటిక యనియు
13. కురుక్షేత్రంబునఁ గామరూపి యనియు

14. జ్వాలా పట్టణంబున వైష్ణవి యనియు
15. ప్రయాగ యందుఁ బ్రమధాదేవి యనియు
16. గయ యందు మాంగల్య గౌరి యనియు
17. వారణాశి యనుపేరంగుఁ గాశీపట్టణంబున విశాలాక్షి యనియు
18. కాశ్మీరంబున సరస్వతి యనియు

నిట్లష్టాదశ పీఠంబులం దష్టాదశ రూప నామంబులు వహించి లోకంబున జను లర్పణంబు సేయు బలుల నంగీకరించి యిష్టార్థంబు లొసంగుచుండు గావున నీ యలంపురంబున జోగులాంబ యనం బ్రసిద్ధి వహించె, నిట్ల జగదీశ్వరుండగు చాంద్రబ్రహ్మేశ్వరుండు సకల పరివార యుక్తుండై లోక పాలనంబు సేయుచుఁ గ్రమంబునఁ గృత త్రేత ద్వాపర యుగంబులందుఁ బ్రహ్మాత్మకుండగు జను లొసఁగు నమస్కార పూజనంబులఁ బ్రత్యక్షంబున నంగీకరించుచు నిష్టార్థంబు లిచ్చుచుండు. కలియుగంబున మనుష్యు లల్ప బుద్ధులుఁ గావున గూఢ భావంబు నొంది పరివారం బంతయుఁ బాషాణ ప్రతిమలంబులై యుండఁ దాను లింగ స్వరూపంబు నంది నమస్కారాభి షేక పూజనంబులఁ గైకొనుచు జనంబుల కిష్టార్థంబు లొసంగుచుండు; నమ్మహానుభావుండు సర్వ స్వతంత్రుండుఁ గావున యోగమాయా వహితుండై స్వేచ్ఛా ప్రవర్తనంబున నుండు నని సతీ చాంద్రబ్రహ్మేశ్వరుల వివాహ క్రమంబంతయు సవిస్తారంబుగా రోమహర్షణ సుతుండగు వా సూతుండుఁ జెప్పిన విని శౌనకాది మహామును లత్యానంద మగ్నులై యా సూతుని మనీషా విశేషంబు లనేక విధంబులం గొనియాడిరి. 166

## కృతినాయకుండగు శ్రీకృష్ణుని గ్రంథకర్త ప్రార్థించుట

వ. ఈ వృత్తాంతం బఖిలలోకస్తుత్యంబును, బ్రహ్మవిద్యా విశారదుండును, విద్వజ్జన వయః పారావార రాకాసుధాకరుండును నగుఁ బోతన కవీంద్రుండు శ్రీమద్భాగవతంబను మహాపురాణంబునఁ జతుర్థ స్కంధంబు నందు దక్షుండు దన కూతురగు సతియను కన్యకను జన్మమునాటి నివర్తకుండగు పశుపతికిం బెండ్లి సేసెనని సంక్షేప రూపంబున నుదహరించుటం జేసి యా వృత్తాంతంబు ప్రపంచ క్రమంబునం జరిగియుండు

మని నా మనంబున నూహించి యయ్యీశుని బాలబ్రహ్మేశ్వరునిగా భావించి లోకంబునం దార్యజనంబులు సంతసింప నీ క్రమంబున బహుకంబుగ నీ ప్రబంధంబు భవత్కటాక్షంబున మదీయ స్వాంతంబునం దోచినంత రచయించితిం గావున 166

సీ. విరతంబు సుజ్ఞాన విస్ఫూర్తిఁ బొగడొందు
విదురుం డొనర్చిన విందు నందుఁ
గోమరొందు భక్తిచేఁ గుబ్జ యొసంగిన
లలితమౌ గంధమాల్యములయందు
గోర్కె నారాధించి గోపిక లర్పించు
ఘనమైన వెన్న మీగడల యందు
మోదమ్ముతోడ యశోదమ్మ యిచ్చిన
బాసురంబగుఁ జనుబాలయందు

నటఁ గుచేలుఁ డొసంగిన యటుకులందు
నెంతఁ బ్రియ మందితివొ యిప్పుడే నొసంగు
సరసమగు నీ ప్రబంధ భూషణమునందు
నంతఁ బ్రియముంచి దరియింపుమయ్యఁ గృష్ణ! 167

వ. షష్ఠ్యంతము. 168

సీ. విద్యార్థులకు సర్వవిద్యలు ప్రాపించు
నర్థార్థులకుఁ గాంచ నర్థమొదవుఁ
బరిణయార్థులకు సత్పరిణయంబు ఫలిల్లు
భోగార్థులకు మహా భోగమమరుఁ
బుత్రార్థులకు మంజుపుత్ర సంతతిఁ గల్గు
విజయార్థులకు భూరివిజయ మలరు
మోక్షార్థులకు నిత్యమోక్షంబుఁ జేకూరు
జ్ఞానార్థులకును సుజ్ఞానమబ్బు

ఏ ప్రబంధంబు నర్థితో నెవ్వరు వినిన
అడిగినను వ్రాసినను నర్థనమితిఁ దెలియఁ
జెప్పినను వట్టి జనులకుఁ జెప్పు మీఱ
ననుచు వరమివ్వు మీ గ్రంథమునకుఁ గృష్ణ! 169

మత్తకోకిలం:

పారహాస సురేంద్ర మిత్ర! విశాలవక్ష జనార్దనా!!
వారదాది మునీంద్ర సన్నుత! నవ్యమౌక్తిక భూషణా!!
ధీరతోషణ వారణార్చిత! దీర్ఘపావ విశోషణా!!
భూరి సద్గుణ రాజితానన! పుణ్యమానస మిత్రదా!! 170

తరళ:

భువనయప్రియ సన్నిభానన కోటి మన్మథ సుందరా!
నవసుధాకర మంజులానన నవ్య కౌస్తుభ కంధరా!
భువన మోహన విన్న నెవ్వరుఁ బూవి నే భజియించెదన్
భవ పివాకవ నా కొసంగుము భవ్యమోక్ష సుఖోన్నతుల్. 171

భుజంగ ప్రయాతము :

వరాకేల శ్రీకృష్ణ వంశీవిహారా!
పరోక్షత్వ మింకేల భవ్య ప్రచారా!
సురావీత రక్షిమమోఘా కటాక్షా!
ధరాభార శోషా! పదావీత దోషా!! 172

మాలిని :

నిరుపమగుణజాలా! నిర్మలానంద లీలా!!
కరతల ధృతశైలా! కామినీ కేళిలోలా!!
వరహిత నవహేలా! వర్ణ్యవర్ణ్యానుకూలా!!
గురు బుధ జనతోషా! గోకులాహ్లాద వేషా!! 173

## గద్య

ఇది శ్రీపరమేశ్వర గురుకటాక్షలబ్ధ కవితా చమత్కార నందవర వంశోద్భవ కౌత్స సగోత్ర పవిత్ర బొడ్డిపర్ల జ్వాలయామాత్య పుత్ర రంగయామాత్య పౌత్ర కుమారార్య సేవాధురంధర పరమ పాండిత్య సుకవిజనవిధేయ చెన్నకృష్ణనామధేయ ప్రణీతంబైన సతీపరిణయంబను మహాప్రబంధంబునందు సూతుండు భగవత్సంకీర్తనంబు సేసి కథా వృత్తాంతంబుఁ జెప్ప నారంభించుటయు, ప్రావృట్కాల వర్ణనంబును, దక్షుండు దన కూతురగు సతీదేవి రావించి వాత్సల్యంబునం గారవించి శాస్త్రోక్తంబులగు వధూవర లక్షణంబులు దెలిపి, "వత్సే! నీకుఁ దగిన వరు నెవ్వనిఁ దెత్తునో" యని పలుకుటయు, తత్కాలంబున సమీపమునందున్న గీర్వాణిఁ దానంతకుమున్న సదాశివు పాలికింబోయి వచ్చిన వృత్తాంతంబు దక్షునకు విన్నవించి యా సతీదేవి చిత్తంబు బాలబ్రహ్మేశ్వరునందు చెందియుండెనని విన్నవించుటయు, దక్షుండు సంతసించి యాశ్రమవాసులగు మహర్షుల రావించి వివాహలోచనంబు సేసి ముహూర్త నిశ్చయంబు సేయించి, యలంపురంబునకు శుభలేఖా యుక్తంబుగా బ్రాహ్మణులం బనిచి దిక్పాలకాది దేవతలకు శుభపత్రికలఁ బంపుటయు, పట్టణాలంకారంబును, దక్షుండు భగవంతుండగు నారాయణు నారాధించి యనేక విధంబుల నుతించి, పుత్రికా వివాహ నిశ్చయంబు దెల్పి, యీ కార్యంబు నెరవేర్ప నీవ స్వతంత్రుండవనిఁ ప్రార్థించుటయు, నారాయణుండు సంతసించి దక్షునకుఁ గామధేనువు నొసంగి యంతర్ధానంబు నొందుటయు, బ్రహ్మాదిదేవతలు నారాయణు సన్నిధికిం జని యోచించుటయు, బ్రహ్మాది దేవతా సహితుండై నారాయణుండు భూలోకంబునకుం జనుదెంచి యంతట నలంపురంబున కదలిఁ దాను నిజ పరివారంబుతోడ దక్ష నగరంబునకు వచ్చుటయు, సకల దేశాధీశులగు రాజోత్తము లలంపురంబునకు పరివార యుక్తులై యేతెంచుటయు, మహాముని సముదయా గమనంబును, బాలబ్రహ్మేశ్వరుండు స్నాతక కృత్యంబుఁ దీర్చి తీర్థయాత్రకుం జను సమయంబున విష్ణుండు వటురూపంబునం దొరసూపి మహోదరి యగు సతీదేవిని వివాహంబై లోకంబుఁ బాలింపు మనుచుఁ మరల్పఁ దాను బూజితుండై దక్ష నగరంబున కేతెంచుటయుఁ బాలబ్రహ్మేశ్వరుండు సకల పరివార యుక్తుండై దక్ష నగరంబునకుఁ బెండ్లికిం దరలి వచ్చుటయు, దక్షుండు సకలజన పరివృతుండై యా సదాశివుం బూజించి పరివారయుక్తంబుగాఁ గల్యాణ మంటపంబునకుం దోడి తెచ్చుటయు, సతీ బాలబ్రహ్మేశ్వరుల వివాహంబును, దక్షుం

తంతుల రోజవాడి కృత్యంబుల దృష్టాంతంజేసి దివ్యాంబరా భరణాదు లొసం-
గియు, కాలబ్రహ్మేశ్వరుండు వధూయుక్తుండై యందరితోడ సలంపురంబునకు
వచ్చి గృహప్రవేశంబగుటయు, మరువాతయీశ్వరుండు కొల్వుకూటంబున సందఱు
బహూకరించి దివ్యాంబరాభరణాదు లొసంగి వీడ్కొలుపుటయు, దేవాద్యమర
పురందరాదులు సపరివారులై స్వస్థానంబుకు జేరుటయు, బ్రహ్మేశ్వరుండు సతీ
యుక్తుండై సకల పరివారంబుల గొలువ లోకపాలనంబు జేయుచుండుటయు,
భోగులాంధ్ర వృత్తాంతంబును, యుగ చతుష్టయంబునందు క్రమంబున సూర్యం
బ్రహ్మేశ్వరుండు బహ్మాత్ములకు సాక్షాత్కరించు విధంబు జెప్పుటయు నను
కథలుంగల సర్గంబును తృతీయాశ్వాసము.

శ్రీకృష్ణ పరబ్రహ్మార్పణ మస్తు

సంపూర్ణము